
వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు
53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్ల "రైతు భరోసా -PM KISAN" సాయం.. 10,78,615 మంది రైతన్నలకు "వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు" క్రింద రూ. 215.98 కోట్ల వడ్డీ రాయితీ సొమ్మును నేడు బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM


వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు
వైఎస్సార్ రైతు భరోసా - PM Kisan, "వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు" పథకాల క్రింద రాష్ట్రంలోని రైతన్నలకు నేడు అందిస్తున్న మొత్తం సాయం రూ.1,294.34 కోట్లు..

విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
28-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 28 పేజీలు: 16 వెల: 6.50

దేశానికే ఆదర్శంగా అన్నదాతలను అన్నివిధాలుగా చేయి పట్టుకు నడిపిస్తూ.. ఎన్ని కష్టాలు ఎదురైనా..
చెప్పిన సమయానికి చెప్పినట్లుగా రైతన్నల సంక్షేమానికి గతంలో ఎన్నడూ జరగని విధంగా రైతు భరోసా కల్పిస్తూ
వ్యవసాయాన్ని పండుగ చేసిన జగనన్న ప్రభుత్వం..

వరుసగా ఐదో ఏడాది.. ఈ ఏడాదికి మూడో విడతగా..

# వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN

రైతన్నలకు ఒక్కొక్కరికి ఏటా రూ. 13,500 చొప్పున వరుసగా 4 ఏళ్ళు రైతు భరోసా -PM KISAN సాయం అందించడంతోపాటు ఐదో ఏడాది ఇప్పటికే రెండు విడతల్లో ఒక్కొక్కరికి అందించిన సాయం రూ. 11,500..

మూడో విడతగా ఒక్కొక్కరికి మరో రూ. 2,000 చొప్పున 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్లను జమ చేసే కార్యక్రమం.. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో నేడు ప్రారంభించనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఒక్కో రైతన్నకు కేవలం ఒక్క "రైతు భరోసా -PM KISAN" ద్వారా మేనిఫెస్టోలోచెప్పిన రూ.50,000 కన్నా మిన్నగా ఈ 57 నెలల్లో అందించిన మొత్తం సాయం రూ. 67,500

దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతన్నలతో పాటు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కౌలు రైతులు, RoFR (అటవీ), దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతన్నలకు కూడా "వైఎస్సార్ రైతు భరోసా" క్రింద ఏటా రూ.13,500 రైతు భరోసా సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే..

ఇప్పుడు అందిస్తున్న సాయం రూ. 1,078.36 కోట్లతో కలిపి ఈ 57 నెలల్లో రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం "వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN" సాయంగా మాత్రమే రూ. 34,288 కోట్లు..

**చెప్పిన దాని కన్నా ముందుగా.. మాట ఇచ్చిన దానికన్నా మిన్నగా రైతన్నలకు సాయం..**

- మ్యానిఫెస్టోలో చెప్పింది - ఏటా రూ. 12,500 X 4సం॥ = రూ. 50,000
- ప్రభుత్వం ఇచ్చింది - ఏటా రూ. 13,500 X 5సం॥ = రూ. 67,500
- మ్యానిఫెస్టోలో చెప్పినదానికన్నా ఒక్కో రైతన్నకు అదనంగా అందించిన మొత్తం రూ.17,500

**"రైతు భరోసా - PM KISAN" క్రింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి అందిస్తున్న సాయం రూ.13,500...**

| మొదటి విడత | రెండవ విడత | మూడవ విడత |
|---|---|---|
| ఖరీఫ్ పంట వేసే ముందు మే / జూన్ నెలలో రూ.7,500 | అక్టోబర్/ నవంబర్ నెలలో ఖరీఫ్ పంట కోత సమయం, రబీ అవసరాల కోసం రూ. 4,000 | పంట ఇంటికి వచ్చే సమయాన, జనవరి/ఫిబ్రవరి నెలలో రూ. 2,000 |

## ఈ 57 నెలల్లో రైతన్నలకు అందించిన సాయం..

| పథకం | రైతుల సంఖ్య (లక్షల్లో) | ఆర్థిక సాయం (రూ. కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN | 53.58 | 34,288 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 54.55 | 7,802 |
| ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం | 22.82 | 1,967 |
| ధాన్యం కొనుగోలు (నేటి వరకు) | 37.73 | 65,258 |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | 6.17 | 7,726 |
| 2014-2019 కి సంబంధించి చెల్లించిన ధాన్యం సేకరణ బకాయిలు | | 960 |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 43,744 |
| 2014-2019 కి సంబంధించి చెల్లించిన కరెంటు బకాయిలు | | 8,845 |
| పగటి పూట 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుకు.. | | 1,700 |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 3,497 |
| శనగ రైతులకు బోనస్ | | 300 |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 7.33 | 3,365 |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.53 | 248 |
| వైఎస్సార్ యంత్ర సేవా పథకం | | 1,052 |
| విత్తన సబ్సిడీ | 76.10 | 1,380 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (2014-2019 కి సంబంధించి చెల్లించిన బకాయిలతో కలిపి) | 84.66 | 2,051 |
| 2014-2019 కి సంబంధించి చెల్లించిన విత్తన బకాయిలు | | 384 |
| మొత్తం సాయం | | 1,84,567 కోట్లు |

వరుసగా నాలుగో ఏడాది

# వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాలు



రబీ 2021-22, ఖరీఫ్ 2022 లో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 10,78,615 మంది రైతన్నలకు రూ. 215.98 కోట్ల వడ్డీ రాయితీ సొమ్ము బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేడు నేరుగా జమచేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

**2014-15 నుండి 2018-19 వరకు పెండింగ్ పెట్టిన బకాయిలతో సహా..**

నేడు అందిస్తున్న రూ. 215.98 కోట్లతో కలిపి ఈ 57 నెలల్లో "వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు" క్రింద 84.66 లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ. 2,050.53 కోట్లు..

చక్రవడ్డీల పద్మవ్యూహంలో చిక్కుకొని అన్నదాతలు అప్పుల ఊబిలో పడిపోకుండా వారికి అండగా నిలుస్తూ.. ఈ-క్రాప్ డేటా ఆధారంగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకొని ఏడాది లోపు సమయానికి తిరిగి చెల్లించిన రైతన్నలకు వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం క్రింద వడ్డీ రాయితీని ప్రభుత్వం అందిస్తోంది..

**వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాల పథకాల క్రింద రాష్ట్రంలోని రైతన్నలకు నేడు అందిస్తున్న మొత్తం సాయం రూ.1,294.34 కోట్లు..**

వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు, ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నంబర్ 155251 ను సంప్రదించండి

శ్రీ. కాకాణి గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ & ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు
జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం




గగన్‌యాన్ వ్యోమగాములను అభినందిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ

# గగన్‌యాన్‌తో ప్రపంచానికి భారత సత్తా

>> నలుగురు టెస్ట్ పైలెట్లలో ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగర్ ప్రతాప్, సుభాంసు శుక్లా ఉన్నారు. ఈ నలుగురికి గ్రేడ్లు కూడా కేటాయించారు. గగన్‌యాన్ మిషన్ ప్రయాణం పురోగతి గురించి తెలుసుకున్న ప్రధాని నలుగురు వ్యోమగాములను ప్రత్యేకంగా అభినందించారు. వీరు నలుగురు ఒక తిరుగులేని శక్తిగా అభివర్ణించారు. భారత విశ్వాసం మరోసారి వెలుగులోకి వస్తుందని, మన సాహసాలు ద్విగుణీకృతం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ నలుగురు నాలుగు వందల మందితో సమానమని ప్రధాని ప్రశంసించారు. తిరువనంతపురంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు అడుగులు పడిన సమయాలను గుర్తు చేసుకున్నారు. ఆరు దశాబ్దాల ముందు సైకిళ్లపై రాకెట్ పరికరాలు మోసుకెళ్లిన దృశ్యాలను గుర్తు చేసుకున్నారు. ఇదే ప్రాంతం నుంచి తొలగి మినీ రాకెట్ ప్రయోగం జరిగిందని,ఇప్పుడు గగన్‌యాన్‌కు సంబంధించిన కీలక ఘట్టం ఇక్కడే వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు. బుధవారం తమిళనాడులోని తూత్తుకుడి సమీపంలో కులశేఖరపట్టణం వద్ద నిర్మిస్తున్న చిన్న రాకెట్ల ప్రయోగ కేంద్రానికి కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. మంగళవారం కార్యక్రమంలో కేరళలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్‌సెంటర్‌ను అందంగా ముస్తాబు చేశారు. ప్రధానమంత్రితోపాటు కేంద్రమంత్రి వి.మురళీధరన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్, ముఖ్య మంత్రి పినరై విజయన్,ఇస్రోచైర్మన్ ఎస్.సోమనాథ్,విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్ పాల్గొన్నారు.

# మళ్లీ విజయం సాధిస్తాం

>> ఎంపీటీసీ సభ్యుల నుంచి మండల అధ్యక్షులు వరకు,జెడ్పీటీసీ సభ్యుల నుంచి జెడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,అసెంబ్లీ స్పీకరు,మండలి చైర్మన్,క్యాబినెట్ మంత్రుల వరకు 80శాతం ప్రజాప్రతినిధులు,నామినేటెడ్ పదవులను ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ఇచ్చి చరిత్ర సృష్టించారు.దీంతో అత్యున్నత పదువులైన ఉప ముఖ్యమంత్రులుగా వెనుకబడిన అణగారిన వర్గాల నేతలను,సామాజిక సమీకరణలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.వెనుకబడిన వర్గాలతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిన పార్టీలకు చెంపపెట్టులా సీఎం జగన్ అధికారాన్ని అన్ని వర్గాలకు పంచారు.దీంతో పాటు ప్రత్యక్ష నదగు బదిలీ(డిబిటీ) పథకాలతో 80శాతం ప్రయోజనాలు బడుగు,బలహీన వర్గాలకే అందించారు.ఇప్పటి వరకు వైఎస్సార్‌సీపీ 63 మంది అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు16 మంది(25మందితో) పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు జాబితాను విడుదల చేయగా అందులో బలహీన వర్గాలకు పెద్దపీఠం వేసింది. ఎన్నికల నిర్వహణలో ఎక్కడా లోటు పాట్లు ఉండరాదనే లక్ష్యంతో బూత్ కమిటీలను పక్కాగా నియమించారు.ఈ క్రమంలోనే ప్రతి ఇంటిలోను పార్టీ కేడర్ మమేకం అయ్యేలా 15 మందితో స్దానికంగా బూత్ కమిటీలను ఏర్పాటు చేసారు. ఓ వైపు ఎంఎల్ఏ,ఎంపీ అభ్యర్దుల ప్రకటన, మరో వైపు పోల్ మేనేజ్‌మెంట్,బూత్ లెవెల్ క్యాంపెయిన్లు కోసం 47వేల బూత్ కమిటీల నియమించి 2024 ఎన్నికలే టార్గెట్‌గా వైఎస్సార్‌సీపీ ముందుకు వెళ్తుంది.41 ఏళ్ళ చరిత్రలో రాజ్యసభలో టీడీపీ సభ్యత్వం లేని పరిస్దితిలో ఉంది.ఇదే పరిస్దితి అసెంబ్లీలో ఆ పార్టీకి చూపించే దిశలో ప్రతి కార్యకర్త మన పార్టీ విజయానికి కృషి చేయాలి. రాష్ట్రంలో గత 58 నెలలుగా ప్రతి పేదింటి భవిష్యత్తును గొప్పగా మార్చేలా సీఎం వైఎస్ జగన్ సుపరిపాలన అందిస్తుండటంతో వైఎస్సార్సీపీకి ప్రజాదరణ రోజు,రోజుకు పెరుగుతుంది. 2019 ఎన్నికల తరువాత జరిగిన ప్రతి ఎన్నికల్లోను ఇది ప్రతి బింబించింది.సుపరిపాలనవల్ల ప్రతి ఇంటా, ప్రతి గ్రామం, ప్రతి నియోజకవర్గంలో వచ్చిన మార్పుల కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నాయి.2022 మే 11 ప్రారంభించిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంతో ఆరంభమైన మన ప్రజల ఇంటి ముంగిటనే వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే అంశం నిరాటకంగా జరుగుతుందన్నారు.ప్రజా ప్రతినిధులు అంటే ప్రజల మధ్య ఉంటారని,.నేరుగా సమస్యలు పరిష్కరిస్తారనే అభిప్రాయం ఇప్పుడు ప్రజలల్లో బలీయంగా ఉందన్నారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ప్రతివాగ్దానాన్ని మనం నెరవేర్చామన్నారు.అందరికి మంచి చేసే దిశంలో మనం ముందుకు వెళ్ళామన్నారు.మనంచేసినమంచిని ప్రజలకు వివరించాలన్నారు.విపక్షాల పొత్తులు ప్రజ లతో మనకున్న పొత్తుకన్నా ముఖ్యం కాదన్నారు.ప్రజలే మన బ్రాండ్ అంబాసిడర్లు, వారి అండ. దండతో,దేవుని దయతో మనం గెలుస్తున్నామన్నారు.పార్టీకి అండగా నిలిచి ప్రతి నేతకు నేను న్యాయం చేస్తానన్నారు.నేను ఇప్పుడు తీసుకున్న నిర్ణయం గునించి ఎప్పుడో చెప్పానన్నారు.మన పార్టీతో కలిసి నడిచిన వారు ఏపార్టీలో ఇమడలేరన్నారు.అవినీతి పారదర్శకతతో మన పార్టీ పనిచేసిందన్నారు. మనం ప్రజలు మంచి గురించి ఆలోచిస్తామన్నారు.విపక్షాలు అధికారం కోసం ఆరాటపడతాయన్నారు. చంద్రబాబు, లోకేష్ ఎవో,ఎవో మాట్లాడుతున్నారు.వాళ్ళబుద్ధి ప్రజలకు తెలుసునన్నారు.మనంప్రజలన నమ్ముకున్నామన్నారు.కార్యక్రమం ప్రారంభంలో వైఎస్సార్‌విగ్రహానికి జగన్ పూలమాలలువేసి నివాళులర్పించారు.



మంగళవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో కపిలేశ్వర్ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# రైతులకు ఊరట

>> దీంతో రైతులు హైకోర్టును ఆశ్రయించారు.ప్లాట్ల రద్దు,సీఆర్‌డీఏ చట్టం, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని నోటీసులను సవాల్ చేస్తూ రైతులు హైకోర్టును ఆశ్రయించారు.సీఆర్డీఏ చట్టంలో మార్పులు చేసామని ప్రభుత్వం తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు, ఇంద్రనీల్ వాదనలు విని పించారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం, కమీషనర్,డిప్యూటీ తహ సీల్దార్ ఇచ్చిన నోటీసులు చెల్లవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో నోటీసులు, ప్రొసీడింగ్స్ రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 28-02-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
చవితి తె.4.19, హస్త ఉ.7.32
వ.సా.4.29-6.16
దు.ఉ.12.05-12.52, శతభిష కార్తె
శుభసమయం ఉ.6.30-7.15
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన బరువు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. రుణాలు లభిస్తాయి.

**వృషభం :** ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు అమలు చేస్తారు. ఆత్మ విమర్శ చేసుకుంటారు.

**మిథునం :** కోపతాపాలకు దూరంగా ఉండటం చెప్పదగినది. దీర్ఘాలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం :** న్యాయంగా మీకు రావలసిన ధనాన్ని అందుకోగలుగుతారు.

**సింహం :** పర్యావేక్షణ లోపం లేకుండా ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు వహించండి.

**కన్య :** ప్రజా సంబంధాలు మరింతగా వృద్ధి చెందుతాయి. వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** సామాజిక సేవా కార్యక్రమాలకు గాను చందాలను వసూలు చేస్తారు.

**వృశ్చికం :** దురలవాట్లకు స్వస్తి చెప్పుతారు. కళా సాంస్కృతిక రంగాలపట్ల అభిరుచిని కనబరుస్తారు.

**ధనుస్సు :** అవసరాలకు సరిపడా ధనాన్ని కలిగి ఉంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**మకరం :** సేవా కార్యక్రమాలు చేస్తారు. ప్రత్యర్థి వర్గం మీ కన్నా బలహీనంగా ఉండటం లాభిస్తుంది.

**కుంభం :** ప్రయాణాలలో మెలకువలు అవసరం. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం.

**మీనం :** మీకు ఎంతమాత్రం సంబంధం లేని విషయాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బిజెపి నేతలతో ఎమ్మెల్యే కాపు భేటీ

>> మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిశాడు. కండువా కప్పుకొని పార్టీలో చేరలేదని బిజెపి వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా బిజెపిలో చేరి పొత్తులో భాగంగా అనంతపురం లోక్ సభ నుంచి బిజెపి నుంచి పోటీ చేయాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. పొత్తు లేకపోతే రాయదుర్గం నుంచి బిజెపి తరపున పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఇటీవల ఢిల్లీకి కూడా వెళ్లి బిజెపి పెద్దలు కలిసినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని ఎమ్మెల్యే కాపు కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సందర్భంగా ఎమ్మెల్యే కాపు రామ్చంద్రారెడ్డి తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసేందుకే వచ్చాను. మా జిల్లాకు సంబంధం లేని మీటింగ్ ఇక్కడ జరుగుతుంది. అందుకే మీటింగ్‌లో నుంచి నేను బయటికి వచ్చేసాను అని చెప్పారు.

**శ్రీ రెడ్డెమ్మ దేవతా దేవస్థానము**
చెర్లోపల్లి (గ్రా), గుర్రంకొండ (మం), అన్నమయ్య జిల్లా.
**e-Procurement Tender**
**NIT NO. P/COE/48/2024, Dt: 31.01.2024**
మండపం, ప్రహరీగోడ నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : కార్యనిర్వహణాధికారి

# పిఎం మోడీతోనే వికసిత్ భారత్ సాధ్యం

>> మోడీ ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లోనే ప్రపంచంలో అత్యంత బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. మరోసారి అవకాశం వస్తే పిఎం మోదీ హయాంలో వికసిత్ భారత్ ఏర్పడుతుందని స్పష్టం చేశారు. బిజెపి ప్రభుత్వం కుటుంబ పాలనను ప్రోత్సహించదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీని సరైన రీతిలో పరిచయం చేయడంలో విఫలమవుతూనే వుందని విమర్శించారు. దేశంలో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్తాన్‌కు తన భాషలోనే గుణపాఠం చెప్పిన ఏకైక వ్యక్తి పిఎం మోదీ అని కొనియాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం వ్యక్తిగతంగా 370 పార్లమెంట్ స్థానాలు, ఎన్డీఏతో 30 స్థానాలు కలిపి మొత్తం 400 పైచీలుకు స్థానాలను కైవసం చేసుకుని మూడవసారి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. అదే విధంగా ఏలూరు సభలో కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని తెలుస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అధ్యక్షతన మంగళవారం సాయంత్రం ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఏలూరు, అమలాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం పార్లమెంట్ బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనం కార్యక్రమానికి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాజ్‌నాథ్ మాట్లాడుతూ 1951వ సంవత్సరం నుండి నేటి వరకు బిజెపి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఎటువంటి హామీలు ఇస్తుందో అవి తు.చ తప్పకుండా అధికారం చేపట్టిన తర్వాత అమలు చేసిన ఏకైక పార్టీ బిజెపి ప్రభుత్వమేనన్నారు. మరోసారి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే మోదీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచంలో ఆర్థికంగా వెనుకబడి వున్న భారత్‌ను పిఎం మోదీ గత పదేళ్ళ బిజెపి పాలనలో ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఎదిగి భారత్ వైపు చూసే విధంగా చేశారన్నారు. రాబోయే 2027వ సంవత్సరం నాటికి భారత్‌ను ప్రపంచంలోనే 3వ శక్తివంతమైన దేశంగా ఏర్పాటు చేస్తామన్నారు. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం సమయంలో భారతదేశానికి చెందిన యువత ఆయా దేశాల్లో ఇరుక్కుపోతే వెంటనే స్పందించిన పిఎం మోదీ అమెరికా, రష్యా, ఉక్రెయిన్ దేశాధ్యక్షులతో మాట్లాడి తమ భారత్‌కు చెందిన విద్యార్థులను స్వదేశానికి తరలించాలని చెప్పిన 4.5 గంటల సమయంలోనే ఏకంగా 22 వేల మంది విద్యార్థులను ఆయా దేశాలు భారత్‌కు సురక్షితంగా తరలించాయని గుర్తు చేశారు. గతంలో పాలించిన అనేక ప్రభుత్వాలు అవినీతిని పూర్తిగా రూపమాపలేకపోతున్నాయని గ్రహించిన బిజెపి ప్రభుత్వం ఆధార్ కార్డును అమలులోకి తీసుకువచ్చి నేరుగా కేంద్ర పథకాలన్నీ లబ్ధిదారుల ఖాతాలోకే చేరే విధంగా చేసి అవినీతికి అడ్డుకట్ట వేశారన్నారు. దేశంలో 455 కి.మీ ఎకనామికల్ కారిడార్ కోసం అమెరికా ప్రభుత్వం నుండి 100 కోట్ల డాలర్ల పెట్టుబడులను పిఎం మోదీ దేశానికి తీసుకువచ్చారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న రామయ్యపట్నం పోర్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సముద్ర రవాణా పెరగడంతో పాటు సుమారు 60 లక్షల మందికి ప్రయాణ సౌకర్యాలు ఏర్పడుతున్నాయన్నారు. అమరావతి నుండి ఏర్పడుతున్న ఎక్స్‌ప్రెస్ హైవే వల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మరింతగా పెరుగుతుందన్నారు. బిజెపి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలను ప్రోత్సహించి స్వదేశ సాంకేతికతను వినియోగించి చంద్రయాన్-3ను విజయవంతంగా పూర్తి చేసి చంద్రుడి దక్షణ ధృవంపై విజయవంతంగా ప్రయోగించిన మొట్టమొదటి భారత్‌గా చరిత్ర సృష్టించామన్నారు. త్వరలోనే అంతరక్ష్యంలోకి స్పేషిప్‌ను తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తున్న భారత శాస్త్రవేత్తలను బిజెపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని వివరించారు. దేశంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం అవినీతిలేని సుస్థిరపాలన ఏర్పాటు కోసం కృషి చేస్తుందని, అందుకు అనుగుణంగానే గత పదేళ్ళలో 25 కోట్ల మంది పేద ప్రజలు ఆర్థికంగా పరిపుష్టి సాధించి పేదరికం నుండి బయటపడ్డారని చెప్పారు. పిఎం మోదీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం కోట్లాది మందికి పిఎంఎవై క్రింద ఇళ్ళు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ పేరిట రూ.5 లక్షల ఆరోగ్య సురక్ష బీమా, రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. పోలవరం నిర్మాణం కేవలం బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.50 వేల కోట్లు పోలవరం నిర్మాణానికి కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం పోలవరం నిర్మించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పేద ప్రజల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్రం జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.4 వేల కోట్లు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించకుండా ప్రక్కన పెట్టిందన్నారు. ప్రజా సంక్షేమంపై, రాష్ట్రాభివృద్ధిపై ఈ వైసిపి ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధిలేదని మంత్రి రాజ్‌నాథ్ విమర్శించారు. కేంద్రం రాష్ట్రాభివృద్ధికి నిధులు పంపిస్తుంటే రాష్ట్రంలోన వైసిపి చిత్తశుద్ధిగా ఖర్చుచేయడం లేదన్నారు. ఏపిలోని వైసిపి ప్రభుత్వానికి కేవలం మైనింగ్, భూకబ్జా, లిక్కర్ మాఫియాపై మునిగి తేలుతుందని ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ బిజెపిని ఒక బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని చెప్పారు. బిజెపిలో కార్యకర్తలకు గుర్తింపు వుంటుందనడానికి నిదర్శనంగా గత 10 ఏళ్ళలో దేశ ప్రథమ పౌరులుగా కొనసాగిన రామ్‌నాథ్ కోవింగ్, ద్రౌపతి ముర్ములే ప్రత్యక్ష సాక్షులన్నారు. సభకు అధ్యక్షత వహించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ 50 వారాల క్రితం 303 సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి ప్రభుత్వం మరో నాలుగు వారాల్లో 400 పైచీలుకు సీట్లు గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందన్నారు. ఆయుధాలు యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదిగి నేడు ఉత్తర ప్రదేశ్‌లో ఏకె 47, ఏకె 203 ఆయుధాలు ఉత్పత్తి చేసే స్థాయికి బిజెపి ప్రభుత్వంలోని భారత్ ఎదిగిందని కొనియాడారు.ఈ సభలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, జిల్లాధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, అంబికా కృష్ణ, ఇతర జాతీయ, రాష్ట్ర, జిల్లా బిజెపి నేతలు పాల్గొన్నారు. బిజెపి ఇచ్చిన మాట ప్రకారం రామ మందిరం నిర్మించిందని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించగానే సభలో వందలాది మంది బిజెపి కార్యకర్తలు శ్రీరామ్ అంటూ భారీగా నినాదాలు చేయడంతో ఒక్కసారిగా సభలో రామ నామస్మరణతో మార్మోగింది.

# సీఎం జగన్‌పై పోటీచేస్తా

>> స్తానని చెప్పారు. తనకు భద్రత కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పులివెందులలో అరెస్టు అయిన వ్యవహారానికి సంబంధించిన అన్ని వివరాలను సీబీఐకు ఇచ్చానన్న దస్తగిరి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. గన్‌మెన్లు, ఎస్కార్టు ఉన్నా తాను ఎలా కిడ్నాప్ చేస్తానంటూ ప్రశ్నించారు. కక్షపూరితంగా తనపై కేసు పెట్టి జైలుకు పంపించారని ఆరోపించారు. ఈ అంశం మీద సీబీఐ దర్యాప్తు జరిపి సీబీఐ అదికారులు తనకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. మరోవైపు ఓ అమ్మాయిని కులంపేరుతో ధూషించి, కిడ్నాప్ చేయబోయాడనే కంప్లైంట్‌తో గత ఏడాది అక్టోబరులో యర్రగుంట్ల పోలీసులు దస్తగిరి మీద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసులో కడప జైలులో 100రోజులు రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరి ఇటీవలే బెయిల్ మీద విడుదల అయ్యారు. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుండి దస్తగిరి విడుదల అయ్యారు. అయితే తనను కక్షపూరితంగా అరెస్టు చేసి జైలుకు పంపారని దస్తగిరి ఆరోపిస్తున్నారు.

# గ్రూప్-2 అభ్యర్థి ఉద్యోగం ఆశలపై నీళ్లు

>> వుంటే పట్టుబడుతాయని భావించి వందల కిమీమీటర్ల దూరంలో వున్న చిత్తూరును పరీక్షా కేంద్రంగా చూపించి నకిలీ హాల్‌టిక్కెట్‌ను సిద్ధం చేశాడు. ఈ మేరకు కర్నూలు జిల్లా నుండి ఆదివారం పరీక్ష రాయడానికి చిత్తూరుకు వచ్చిన ఆ అభ్యర్థికి ఇక్కడ హాల్‌టిక్కెట్‌లో వున్న పరీక్షా కేంద్రం జాడ కన్పించలేదు. దీంతో ఎపిపిఎస్‌సి అధికారులను ఆశ్రయిస్తే చిత్తూరులో గ్రూప్-2 పరీక్షకు అలాంటి పరీక్షా కేంద్రమే లేదని తేల్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రంగంలోకి దిగిన పోలీసులు గ్రూప్-2 పరీక్షకు సంబంధిం నకిలీ హాల్‌టికెట్ సృష్టించిన మీ-సేవా నిర్వాహకుడిని అరెస్టు చేసి కంప్యూటర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకొన్నారు. అడ్మిన్ ఎఎస్పీ ఆరీఫుల్లా చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష రాయడానికి నకిలీ హాల్‌టికెట్‌తో వచ్చిన కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం, కంబాలపాడు గ్రామంకు చెందిన హెచ్.సుదర్శనం గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షలకు కర్నూలు జిల్లా డోన్ పట్టణంలోని రాజ కాంప్లెక్స్‌లో వున్న మీ-సేవా కేంద్రంలో పని చేసే ఎం.ఇమ్మన్యూవల్ వద్ద తన వ్యక్తిగత వివరాలు అందజేసి పరీక్షకు దరఖాస్తు చేయాలని కోరాడు. అయితే ఇమ్మన్యూవల్‌కు హెచ్.సుదర్శనంకు మధ్య వ్యక్తిగత వైరం వుండటంతో ఇమ్మన్యూవల్ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయలేదు. ఈ క్రమంలో పరీక్షకు హాజరు కావడానికి హాల్‌టిక్కెట్లు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాల్సి వుండటంతో సుదర్శనం తన హాల్‌టిక్కెట్ డౌన్‌లోడ్ చేసి ఇవ్వాలని ఇమ్మన్యువల్‌ను కోరాడు. పరీక్షకు దరఖాస్తు చేయకుండానే హాల్‌టిక్కెట్ ఎలా చేయాలో తెలియక ఒక ఉపాయం ఆలోచించిన ఇమ్మన్యువల్ మీ-సేవ కేంద్రానికి అప్పుడే హాల్‌టిక్కెట్ డౌన్‌లోడ్ చేయడానికి వచ్చిన మండ్ల శ్రీనివాసులు ఒరిజినల్ హాల్‌టికెట్‌ను పిడిఎఫ్ ఫార్మట్‌లో మీ సేవా కంప్యూటర్‌లో సేవింగ్‌లో వుంచి ఇమ్మన్యువల్ మండ్ల శ్రీనివాసులు హాల్‌టికెట్‌ను మీసేవ కంప్యూటర్ నుండి పిడిఎఫ్ కన్వర్షన్ అప్లికేషన్ ద్వారా ఎంఎస్ వర్డ్ అప్లికేషన్‌లోకి మార్చుకొని ఎం.సుదర్శనం వ్యక్తిగత వివరాలు, ఫోటోను మండ్ల శ్రీనివాసులు హాల్‌టికెట్‌లో ఎడిట్ చేసి నకిలీ హాల్‌టిక్కెట్ తయారు చేసి సుదర్శనంకు ఇచ్చారు. కర్నూలులోనే పరీక్షా కేంద్రం ఇస్తే తన వ్యవహారం బహిర్గతం అవుతుందని భావించిన ఇమ్మన్యువల్ వందల కిలోమీటర్ల దూరంలో వున్న చిత్తూరు కేంద్రంగా చేసి హాల్‌టికెట్ సిద్ధం చేసి సుదర్శనంకు ఇచ్చాడు. ఇదేమి తెలియని సుదర్శనం గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష రాయడానికి ఆదివారం తెల్లవారుజాము చిత్తూరు చేరుకొన్నాడు. హాల్‌టికెట్‌లో పరీక్షా కేంద్రం వున్న చోట మర్రిమానువీధి, నారాయణ కళాశాల, చిత్తూరు అని వుండటంతో ఈ పరీక్షా కేంద్రం కోసం సుసదర్శనం వెతుకులాట ప్రారంభించాడు. ఎంత వెతికినా నారాయణ కళాశాలలో పరీక్షా కేంద్రమే లేకపోవడంతో తాను ఎపిపిఎస్‌సి అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై ఎపిపిఎస్‌సి అధికారులు చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ విశ్వనాథరెడ్డికి ఫిర్యాదు చేశారు.ఎస్పీజాషువా ఆదేశాలమేరకు డీఎస్పీ రాజగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు కర్నూలు డోన్ పట్టణానికి వెళ్ళి మీ-సేవాలో పనిచేసే ఇమ్మన్యువల్‌ను అరెస్టు చేసి సామాగ్రిని స్వాధీనం చేసుకొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:27/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 778103
2nd Prize Rs.7000/- 20841
3rd Prize Rs.3500/-
07530 12691 30299 38387 38559
40007 50855 70705 87973 92466
4th Prize Rs.200/-
0577 0677 1258 1296 5053 6317 6649
6829 7299 9136
5th Prize Rs.100/-
0996 1628 4624 5254 5357 6303 6727
7455 8048 9778
6th Prize Rs.50/-
0042 1557 3190 4702 6119 7911 9453
0094 1634 3319 4792 6159 7927 9489
0182 1661 3494 5011 6330 8010 9625
0261 1802 3529 5034 6345 8138 9634
0623 1956 3534 5038 6559 8403 9682
0711 2194 3610 5183 6569 8523 9837
0860 2235 3629 5214 6599 8534 9857
1148 2470 3654 5246 6878 8629 9870
1202 2492 3800 5276 7072 8632 9905
1214 2521 3894 5551 7156 8636 9942
1245 2593 4034 5695 7174 8643
1251 2612 4237 5699 7280 9019
1259 2728 4325 5715 7487 9105
1321 2864 4479 5786 7572 9223
1345 3142 4623 5952 7719 9331

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 968725
2nd Prize Rs.7000/- 75275
3rd Prize Rs.3500/-
18592 44240 47560 52602 58134
63642 70475 72701 80231 99175
4th Prize Rs.200/-
0627 3177 3316 3799 5541 5856 6049
7013 7943 9513
5th Prize Rs.100/-
0790 1240 1544 1852 1933 3650 5756
6892 7220 9536
6th Prize Rs.50/-
0336 1401 2663 3620 5277 7012 8591
0357 1574 2763 3636 5528 7144 8641
0362 1767 2768 3963 5539 7193 8827
0513 1850 2787 4016 5557 7336 8951
0563 1860 2843 4073 5763 7445 9159
0636 1879 2881 4127 5944 7508 9219
0663 2017 2904 4347 5964 7701 9405
0851 2255 2913 4386 6086 7727 9484
1045 2306 3131 4671 6120 7988 9592
1048 2407 3168 4705 6156 8137 9742
1158 2416 3345 4793 6274 8145
1161 2528 3368 4904 6429 8263
1165 2532 3381 5169 6441 8406
1220 2584 3568 5184 6450 8475
1235 2600 3589 5248 6612 8566

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:27/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 844471
2nd Prize Rs.7000/- 32715
3rd Prize Rs.3500/-
21445 37538 42752 44370 44966
68030 68194 80383 87946 95875
4th Prize Rs.200/-
2671 3242 5195 5615 6093 7161 7650
8174 8231 8359
5th Prize Rs.100/-
0273 2697 3339 3552 5912 6149 6510
9408 9548 9563
6th Prize Rs.50/-
0053 1838 3307 5317 6584 7937 8851
0137 1881 3465 5549 6733 8004 8918
0167 1920 3572 5570 6829 8037 9273
0238 1922 3938 5592 6937 8102 9441
0251 2406 3970 5723 6942 8103 9458
0268 2545 4104 5843 6949 8118 9630
0317 2596 4262 5937 7021 8263 9689
0715 2803 4373 6107 7179 8355 9866
0940 2919 4625 6120 7199 8421 9896
1097 3076 4716 6146 7314 8460 9986
1173 3124 4832 6210 7318 8619
1526 3136 4878 6283 7449 8626
1660 3183 5192 6315 7569 8633
1693 3194 5246 6339 7680 8637
1703 3291 5296 6541 7865 8800

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 881208
2nd Prize Rs.7000/- 94642
3rd Prize Rs.3500/-
11443 14730 17229 17700 55941
60642 61379 69393 77088 78114
4th Prize Rs.200/-
1803 1962 3299 3648 3756 4213 4890
6286 8395 8666
5th Prize Rs.100/-
0551 0944 0961 3469 3533 5683 6054
6214 6799 8236
6th Prize Rs.50/-
0003 1460 2960 4408 6273 7650 8878
0133 1593 2994 4425 6402 7871 8883
0458 1605 3444 4547 6406 8072 8944
0509 1639 3574 4553 6497 8133 8968
0638 1708 3683 4595 6501 8201 8978
0661 1755 3712 4703 6510 8209 9401
0701 1847 3721 4915 6583 8303 9636
0828 1900 3735 4927 6776 8363 9664
0866 2011 3839 5136 6867 8431 9895
0901 2317 3884 5139 6922 8436 9943
0997 2332 3955 5453 7047 8566
1000 2522 4103 5789 7201 8579
1085 2722 4237 6070 7347 8668
1248 2795 4272 6082 7412 8718
1382 2812 4286 6201 7532 8781

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:27/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 157180
2nd Prize Rs.7000/- 06597
3rd Prize Rs.3500/-
07960 12837 15547 19280 24201
27303 31213 39454 85458 86368
4th Prize Rs.200/-
0602 3272 3647 5260 5308 6139 6631
7517 7780 9505
5th Prize Rs.100/-
0012 0834 1056 1692 2106 2452 3188
4200 5152 9025
6th Prize Rs.50/-
0059 1973 3629 4829 6585 7762 9228
0153 2078 3658 4985 6586 7896 9298
0607 2103 3684 5015 6778 7907 9357
0697 2413 3845 5086 6789 7992 9530
0719 2560 3897 5102 6792 8037 9536
0762 2652 3983 5455 7048 8293 9653
0970 2739 3992 5480 7064 8436 9798
1093 2850 4108 5647 7112 8504 9861
1200 3070 4169 5657 7305 8514 9973
1216 3211 4171 5769 7328 8627 9978
1276 3248 4183 5829 7607 8667
1528 3292 4270 5874 7634 8747
1576 3300 4455 5931 7651 8967
1686 3574 4628 6098 7728 9137
1778 3584 4694 6149 7748 9170

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 241133
2nd Prize Rs.7000/- 62789
3rd Prize Rs.3500/-
00001 02801 17989 18344 31402
49732 55009 80131 80618 83818
4th Prize Rs.200/-
0305 2638 3113 3981 4970 6118 7027
9037 9045 9934
5th Prize Rs.100/-
0248 0391 0622 0714 0985 1613 2141
4986 5613 8020
6th Prize Rs.50/-
0091 1178 2877 4915 6359 7465 8462
0170 1234 2986 4939 6389 7478 8476
0179 1648 3879 5075 6634 7799 8695
0213 1675 3893 5230 6639 7860 9018
0339 1773 3916 5270 6687 7899 9350
0365 1789 3935 5502 6772 7947 9372
0415 1801 3977 5588 6827 7956 9420
0455 1869 4198 5669 6847 8001 9440
0649 1963 4303 5706 6864 8059 9460
0705 2161 4361 5836 6891 8085 9942
0848 2267 4380 5893 7177 8155
0959 2282 4499 5935 7326 8205
0964 2316 4522 6125 7328 8310
1034 2498 4534 6220 7357 8372
1160 2815 4796 6347 7397 8410

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:27/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 341407
2nd Prize Rs.7000/- 45213
3rd Prize Rs.3500/-
21287 30353 43556 63761 84174
86615 87339 89439 91685 96008
4th Prize Rs.200/-
0265 2693 4120 5206 5816 5958 8194
8517 9487 9604
5th Prize Rs.100/-
0015 0184 3105 4140 5627 6738 6885
8573 9265 9702
6th Prize Rs.50/-
0034 1730 3587 4526 5398 6708 8646
0070 1837 3630 4604 5479 6758 8692
0215 1915 3670 4607 5489 6767 9005
0673 2789 3709 4666 5516 6951 9347
1096 2930 3749 4711 5652 7135 9387
1103 2945 3786 4712 5694 7158 9584
1146 2972 3836 4755 5756 7182 9719
1193 3157 3979 4801 5767 7467 9730
1259 3265 3985 4880 5841 7595 9744
1314 3320 4121 4897 5882 7863 9928
1421 3397 4185 4971 6136 7943
1489 3496 4206 5011 6271 7996
1522 3521 4284 5191 6397 8382
1571 3554 4321 5341 6449 8558
1723 3574 4353 5371 6501 8596

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 417676
2nd Prize Rs.7000/- 50935
3rd Prize Rs.3500/-
16580 23662 25233 45343 52128
62152 65995 82997 85044 91227
4th Prize Rs.200/-
0755 0920 1083 1437 1780 4308 4768
4923 4952 6067
5th Prize Rs.100/-
3483 4149 4225 5047 5293 5369 5945
6959 7496 7962
6th Prize Rs.50/-
0061 1438 2982 5334 7012 8328 9330
0129 1500 3066 5390 7092 8334 9366
0293 1566 3292 5440 7356 8547 9496
0540 1655 3380 5672 7372 8658 9541
0562 1826 3480 5885 7500 8761 9544
0671 1906 3622 5924 7566 8773 9556
0694 2126 3937 6114 7664 8843 9848
0740 2251 4202 6131 7731 8866 9862
0771 2325 4521 6347 7770 8991 9960
0815 2494 4616 6430 7820 9001 9995
0842 2554 4758 6489 7821 9103
0869 2598 4854 6611 7892 9115
1212 2733 4894 6858 8029 9209
1283 2853 5111 6862 8164 9271
1432 2950 5307 6960 8172 9318

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:27/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 536954
2nd Prize Rs.7000/- 27677
3rd Prize Rs.3500/-
38983 42152 58996 59513 64209
72285 72542 86510 99204 99534
4th Prize Rs.200/-
0505 0985 1747 2954 3785 5500 6810
7149 8069 9406
5th Prize Rs.100/-
0148 0793 1106 1488 2195 2287 3636
6150 8833 9405
6th Prize Rs.50/-
0008 1480 2824 4664 6237 7424 9229
0023 1598 2825 4714 6340 7575 9231
0221 1628 2860 4811 6562 7617 9299
0532 1962 2873 4859 6592 7934 9531
0546 1984 2989 4965 6740 7961 9556
0560 2051 2998 5409 6771 8003 9593
0618 2127 3169 5469 7156 8112 9614
0626 2208 3222 5505 7176 8268 9665
0727 2264 3406 5748 7186 8703 9744
0857 2320 3453 5775 7243 8745 9825
0901 2416 3917 5869 7247 8872
0947 2427 4023 5929 7310 8876
1021 2514 4117 5958 7338 8883
1105 2599 4492 5993 7345 9036
1180 2756 4551 6047 7383 9131

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 657849
2nd Prize Rs.7000/- 45170
3rd Prize Rs.3500/-
05862 23753 26536 36047 38503
40273 45205 46386 88645 93850
4th Prize Rs.200/-
1198 3076 3228 6081 6244 6247 9040
9053 9828 9849
5th Prize Rs.100/-
0054 0867 1739 3219 4165 4865 5098
5533 8584 8667
6th Prize Rs.50/-
0132 1310 2936 5134 6390 7797 8892
0278 1330 3005 5169 6450 7954 8950
0287 1337 3186 5650 6487 8065 9015
0452 1355 3356 5663 6898 8165 9124
0519 1542 3526 5768 6980 8176 9345
0582 2090 3761 5840 6999 8185 9352
0599 2106 3762 5853 7104 8244 9464
0699 2188 3790 5879 7214 8249 9640
0786 2411 4070 5923 7270 8291 9761
0942 2427 4092 6036 7318 8359 9826
0951 2567 4127 6061 7352 8453
0972 2613 4706 6169 7422 8623
1095 2615 4713 6180 7466 8638
1157 2698 4928 6229 7478 8710
1267 2788 5093 6334 7636 8863

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:27/02/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 153825
2nd Prize Rs.7000/- 64378
3rd Prize Rs.3500/-
18592 29467 31501 42781 53479
75173 75991 86696 97304 97919
4th Prize Rs.200/-
0693 1530 3230 6110 6773 6888 7671
8059 8843 9450
5th Prize Rs.100/-
0334 0831 1498 2847 3181 3381 4184
4212 4448 8108
6th Prize Rs.50/-
0072 1436 2398 4119 5599 7402 8809
0124 1446 2419 4173 5630 7472 8950
0138 1511 2437 4229 5785 7536 9364
0349 1535 2765 4459 5793 7556 9378
0356 1707 2898 4605 6007 7853 9433
0769 1725 3035 4629 6245 7857 9435
0856 1794 3054 4656 6532 7893 9509
0909 1807 3107 4727 6551 7982 9536
0971 1997 3246 4729 6755 8096 9737
0983 2111 3414 4791 6771 8148 9742
1050 2130 3695 5074 7105 8251
1114 2177 3797 5157 7166 8558
1155 2182 3927 5296 7173 8630
1195 2257 3949 5431 7188 8700
1435 2351 3960 5532 7303 8789

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 139829
2nd Prize Rs.7000/- 85355
3rd Prize Rs.3500/-
17431 28335 28798 39120 41264
52427 63754 74987 85978 96167
4th Prize Rs.200/-
0161 1184 1393 1410 1962 3680 4624
5477 6733 8035
5th Prize Rs.100/-
1201 1276 4006 4470 5861 6801 7208
7693 8098 9744
6th Prize Rs.50/-
0056 1359 2320 3427 5609 7367 8695
0078 1381 2402 3492 5705 7572 8702
0152 1601 2414 3717 5741 7591 8740
0346 1652 2487 3889 5779 7633 8909
0559 1669 2582 4068 6033 7658 8979
0592 1824 2643 4281 6081 7669 9271
0670 1951 2670 4648 6160 7841 9582
0767 2096 2821 4806 6176 7872 9591
0823 2120 2839 4818 6439 8041 9798
0827 2142 3029 4949 6458 8090 9991
0944 2144 3142 5161 6468 8127
1099 2171 3173 5389 6988 8193
1278 2225 3241 5490 7034 8385
1279 2246 3252 5519 7123 8584
1298 2303 3301 5587 7155 8641



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 28 పేజీలు: 16 వెల: 6.50


## బిజెడికి 10వేలకు పైగా ధరఖాస్తులు

లోక్‌సభకు నిర్మలా సీతారామన్, జయశంకర్‌ల పోటీ

5లో


Government of India

మోదీ ప్రభుత్వ గ్యారెంటీ

గిరిజన వర్గాలకు సాధికారత

మొత్తం రూ. 24 వేల కోట్లతో పిఎం జన్ మన్ పథకం ద్వారా గిరిజన వర్గాల సామాజిక-ఆర్థిక సంక్షేమం సునిశ్చితం

మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి



మన సంకల్పం వికసిత భారత్

cbc 22201/13/0312/2324


# గగన్‌యాన్‌తో ప్రపంచానికి భారత్ సత్తా

## రూ.1800 కోట్లతో మూడు ఇస్రో ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ



గగన్‌యాన్ ప్రాజెక్టును నిశితంగా పరిశీలిస్తున్న మోడీ

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ అపరిమితమైన ఆసక్తి ప్రదర్శించారు. ఈ ప్రయోగం మొదలుపెట్టినప్పటి నుంచి ఇస్రో శాస్త్రవేత్తలకు ఎప్పటికప్పుడు సహాయసహకారాలు అందిస్తున్న ప్రధాని మంగళవారం మరో కీలక ఘట్టానికి చేరువ య్యారు. గగన్‌యాన్‌లో అంతరిక్ష యానం చేస్తున్న నలుగురు వ్యోమగాములను ఆయన పరిచయం చేశారు. కేరళలోని తిరువనంతపురం వద్ద విక్రమ్ సారాబాయ్ స్పేస్‌సెంటర్‌లో ఈ గఘన కార్యం జరిగింది. రూ.1800 కోట్ల వ్యయంతో నిర్మించిన ఇస్రోకు అతి అవరమైన మూడు సౌకర్యాలను ప్రధాని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. అసలు కార్యక్రమం అదే అయినప్పటికీ పూర్తి దృష్టిని ఆయన గగన్ యాన్‌పై కేంద్రీకరించారు. విఎస్ఎస్‌సిలో గగన్‌యాన్‌కు సం బంధించి వివిధ అంశాలను పరిశీ లించారు. ముఖ్యంగా క్రూమాడ్యూల్ వ్యోమగాములు వంటి కీలక వ్యవహారాలపై దృష్టిపెట్టారు. ఇస్రో శాస్త్రవేత్తలు సైతం విఎస్ఎస్‌సిలో గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన విలువైన సమాచారాన్ని నమూనాలతో సహా ఏర్పాటు చేశారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో కలిసి ప్రధాని ఈ నమూనాలను వీక్షించారు. అక్కడే ఉన్న యువ శాస్త్రవేత్తలు, మహిళా శాస్త్రవేత్తలతో మాట్లాడారు. రోబోల వంటి వాటిని తిలకించారు. అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నలుగురు వ్యోమగాములు ప్రధాన ఆకర్షణగామారారు. గగన్‌యాన్ టెస్ట్ పైలెట్లపై ఆయన ఈ సందర్భంగా వివరించారు. >>2

# మళ్లీ విజయం సాధిస్తాం

## వైనాట్ 175 లక్ష్యసాధనలో వెనుకడగు వద్దు

### రాబోయే 45 రోజుల్లో ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పనిచేయాలి

### 41యేళ్లలో రాజ్యసభలో టిడిపికి ఇప్పుడు సభ్యత్వంలేని స్థితి

### ఇదే అసెంబ్లీలో ఆ పార్టీకి చూపించాలి: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఘనవిజయం సాధించి తీరుతామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎన్నో కుట్రలు,కుతంత్రాలు. పొత్తులు, న్యాయస్దానాల్లో అభివృద్ధికి అడ్డుపడితే కేసులు గత అయిదేళ్ళగా మనం ఎదుర్కొంటునే వస్తున్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని మనం అమలు చేస్తున్నాం. ప్రజలపైన.ఆ దైవం పైన అత్యంత నమ్మకం విశ్వాసంతో ఎన్నికల రణరంగానికి సిద్ద మయ్యాయమన్నారు.దాదాపు అన్ని అసెంబ్లీ, లోక్‌సభ స్దానాలకు అభ్యర్దులను ఖరారు చేసామన్నారు.బూత్ స్దాయి నుంచి వీలైనంత తొందరగా యాక్టివేట్ చేయండి.రాబోయే 45 రోజులు మనకు కీలకం.బూత్ స్దాయిలో ఓటర్లను ఎన్నికలలోపు కనీసం ఐదారు సార్లు కలవండి. మనం చేసిన మంచి పనులు,చేపే మంచి పనులు చెప్పండి. విపక్షాలు చేసే విష ప్రచారాం తిప్పి కొట్టండి.గెలుపు దిశలో మన లక్ష్యం వైనాట్ 175 కచ్చితంగా సాధించేందుకు కలసికట్టుగా ముందుకు వెళ్దామన్నారు.ప్రతి నియోజకవర్గంలో పరిస్దితులపై అధ్యయనం చేసామన్నారు.ఎన్నికలకు ముందు ఏడాదిపై కాలం నుంచే ప్రతి నియోజకవర్గం గడపగడపకు,వై ఏపీ నీడ్స్ జగన్, జగనన్నసురక్ష వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం, జనంతో మన ప్రజా ప్రతినిధులు,నేతలను మమైకం చేసామన్నారు.ఆయా సందర్భాల్లో ప్రజల వద్దకు వెళ్ళని,పనితీరు మారని వారికి సీటు లేదని ముందుగానే చెప్పాను.పార్టీ ఎవ్వరికి అన్యాయం చేయదు.ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీలు.మైనార్టీలు, మహిళలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.అన్ని ఆలోచించాను. గెలవగలిగిన వారికి టిక్కెట్లు ఇచ్చాను.కొందరిని వ్యూహాత్మకంగా మరో చోటికి పంపించామన్నారు.మన పార్టీ వచ్చే ఎన్నికల్లో పెట్టు కున్న లక్ష్యాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.మంగళవారం మంగళగిరిలో వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు మేము పోలింగ్ సిద్దం కార్యక్రమాన్ని నిర్వహించింది.సీఎం జగన్ ఈ సమావేశంలో అత్యంత కీలక మార్గదర్శనం చేసారు.దిశా నిర్దేశనంచేసారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో గెలుపు లక్ష్యంగా సిద్దం పేరుతో భారీ క్యాడర్ మీట్‌లను నిర్వహించాం.ఎన్నికల లక్ష్యంగా వీటిని అత్యంత విజయవంతంగా నిర్వహించాం,మన సిద్దం కార్యక్రమంలో 50రోజుల ముందే పూర్తి చేయడం ఏపీ రాజకీయాల్లో సంచలనంగా నిలుస్తోందన్నారు.మనం ఎన్నికల ప్రచారంలో కార్యకర్తల పట్టుదల ఆకుంఠిత దీక్షతో ఇతర పార్టీల కన్నా ముందు నిలిచామన్నారు.ఇప్పటికే అభ్యర్దుల ఎంపిక ప్రక్రియ కసరత్తు జరుగుతుంది.ఇప్పటికే అభ్యర్దుల ఎంపిక ప్రక్రియ కసరత్తు తుది దశకు చేరడంతో సీఎం జగన్ కార్యకర్తలు సన్నాహంపై దృష్టి సారించారు. కార్యకర్తలతో సమావేశాల్లో ఇటీవల నిర్వహించిన రాప్తాడు వేదికగా సిద్దం సభకు భారీ స్దాయిలో హాజరైన క్యాడర్ నిర్వచనం అదే సమయంలో వైనాట్ 175 నినా దంతో ముందుకు వెళ్తున్న క్రమంలో మరో ముఖ్యనిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఇంత వరకు ఏ పార్టీ చేయని సాహసం చేసే సీఎం జగన్ కొత్తతరం రాజకీయాలకు దిక్సూచిగా నిలిచారు. అదే వైఎస్సా రేసీపీ పాలనలో ఏపీలో అమలు చేసిన సోషల్ ఇంజనీరింగ్ గ్రామస్దాయిలో వార్డుసభ్యులు నుంచి సర్పంచ్‌లు, >>2

# సిఎం జగన్‌పై పోటీచేస్తా

## రాజకీయాల్లోకి వస్తా: దస్తగిరి

**పులివెందుల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్ మీద పోటీచేస్తానని ప్రకటించారు. పులివెందులలో జగన్‌ను ఢీకొడతానని వెల్లడించారు. వైఎస్ వివేకా కేసు విచారణలో భాగంగగా నాంపల్లి కోర్టులో విచారణకు హాజరైన దస్తగిరి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం నుండి తనకు ప్రాణహాని ఉందని అన్నారు. అలాగే తన రాజకీయ ప్రవేశంపైన మాట్లాడిన దస్తగిరి పులివెందుల నియోజక వర్గంలో సీఎం జగన్‌పై పోటీచేయడానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఏదైనా రాజకీయ పార్టీలో చేరతారా లేక స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా అన్న విషయమై ఆయన క్లారిటీ ఇవ్వలేదు. ఇదే సమయంలో వైఎస్ఆర్‌సీపీ నుండి తనకు ప్రాణహాని ఉందన్న దస్తగిరి తెలంగాణ పోలీసులతో భద్రతకావాలని కోర్టును ఆశ్రయి >>2



ఏలూరులో మంగళవారం జరిగిన బిజెపి సమ్మేళనం బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి తదితరులు

# పిఎం మోడీతోనే వికసిత్ భారత్ సాధ్యం

### 2027నాటికి ప్రపంచంలోనే 3వ శక్తివంతమైన దేశం

### సార్వత్రిక ఎన్నికల్లో 370 స్థానాలు కైవసం చేసుకుంటాం

### రాహుల్‌ను పరిచయం చేయడంలో విఫలమవుతున్న కాంగ్రెస్

### ఏలూరు సభలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** అవినీతి రహిత పాలన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతోనే సాధ్య పడుతుందని కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేంద్రంలో పిఎం నరేంద్ర >>2

# గ్రూప్-2 అభ్యర్థి ఉద్యోగం ఆశలపై నీళ్లు

### నకిలీ హాల్‌టికెట్ సృష్టించి మోసం

### కర్నూలు నుండి పరీక్ష రాయడానికి చిత్తూరు వచ్చిన అభ్యర్థి

### హాల్‌టిక్కెట్‌లోని పరీక్షా కేంద్రం లేకపోవడంపై అనుమానం

### ఎపిపిఎస్‌సి అధికారులకు ఫిర్యాదు

### కర్నూలులోని మీ-సేవా నిర్వాహకుడిని అరెస్టు చేసిన పోలీసులు



నకిలీ హాల్‌టికెట్ సృష్టించిన నిందితుడిని అరెస్టు చేసి వివరాలను విలేకరులకు వెల్లడిస్తున్న అడ్మిన్ ఎఎస్పీ ఆరీఫుల్లా

**చిత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** గ్రూప్-2 పరీక్షకు హాజరై ప్రభుత్వ ఉద్యోగం సాధించుకోవాలని ఆ అభ్యర్థి ఆశలు గల్లంతు అయ్యాయి. గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షకు దరఖాస్తు చేయాలని తన వ్యక్తిగత వివరాలతో తనకు తెలిసిన మీ-సేవా కేంద్ర నిర్వాహకుడికి ఇచ్చిన అభ్యర్థి పూర్తిగా మోసపోయాడు. ఆ మీ-సేవా నిర్వాహకుడు పరీక్షకు దరఖాస్తు చేయకుండానే స్థానికంగా పరీక్షా కేంద్రం >>2

# అమరావతి రైతులకు ఊరట

## ప్లాట్ల రద్దు నోటీసులను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ.ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైతులకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది.రైతులకు ఇచ్చిన ప్లాట్లను రద్దుచేస్తూ జారీ చేసిన నోటీసులను హైకోర్టు కొట్టి వేసింది. రాజధాని కోసం భూములను ఇచ్చిన రైతులకు గతంలో సీఆర్డీయే ప్లాట్లు ఇచ్చింది. ప్లాట్లను రద్దుచేస్తూ 862మంది రైతులకు సీఆర్డీఏ, రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. >>2

# బిజెపి నేతలతో ఎమ్మెల్యే కాపు భేటీ

**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో** కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిలను రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో కలిశారు. రాయదుర్గం వైసీపీ టికెట్ మెట్టు గోవిందరెడ్డికి ఖరారు చేయడంతో వైసీపీ ఎమ్మెల్యే కాపు గుడ్ బై చెప్పి తటస్థంగా ఉన్న విషయం తెలిసిందే. అనంతపురం జిల్లా రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కేంద్ర >>2





ప్రవేశపెడుతున్నాము ఎల్ఐసి వారి ధన్ వృద్ధి

UIN: 512N362V02 | Plan No.: 869

నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్

సింగిల్ ప్రీమియం ప్లాన్

గ్యారంటీడ్ అడిషన్‌లతో స్థిరమైన వృద్ధి కోసం

పాలసీ వ్యవధి ఎంచుకునే ఆప్షన్ (10/15/18 సంవత్సరాలు)

అనేక ప్రయోజనాలు

బీమా సొమ్ము ఎంచుకునే ఆప్షన్‌లు (ట్యాబులర్ ప్రీమియానికి 1.25 రెట్లు లేదా 10 రెట్లు)

LIC/P1/2023-24/03/Tel

ఆన్‌లైన్‌లో కూడా లభిస్తోంది: డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in

మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి/ సందర్శించండి www.licindia.in లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి.

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

LIC లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా LIFE INSURANCE CORPORATION OF INDIA

ప్రతి క్షణం మీకు తోడుగా

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఏఐ బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడి పెట్టడం లాంటి పనులు చేయదు. ఇలాంటి ఫోన్‌కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీని విక్రయించడానికి ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.

వార్త

పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది. నిజం చెప్పడం అంటే శత్రువులను తెచ్చుకున్నట్లే.


-జార్జి హెర్బర్ట్

# అడుగంటుతున్న భూగర్భజలాలు

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటేఅక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడు ఎడ తెగక పారుయేరు...'ఉన్న చోటే ఎంపిక చేసుకొని ఉండమన్నారు సుమతీశతకకారుడు. బట్రెపోతే కానీ పాడి సంగతి తెలియదంటారు. అలా బావి ఎండిపోతే కానీ నీటి విలువ తెలియదంటారు. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకట ఆడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణమైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరి అధికారుల అవినీతి, అవగాహన రాహిత్యం, అసమర్థతతోపాటు ప్రకృతి సహాయ నిరాకరణ కూడా తోడు కావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటినితాగి రోగాలబారిన పడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా ఎంతో సాధించామని చెప్పుకుంటున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించలేని దురదృష్ట పరిస్థితుల్లో ఉన్నాం. అలాని నీటి సమస్య పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదని చెప్పడంలేదు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు. పెడుతున్నారు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏమేరకు క్షేత్రస్థాయి వరకువెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నదే ప్రశ్న. కరవుల్లోనే కాదు. వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాలలో మంచినీటి సమస్య తీవ్రంగానే ఉంటుంది. దేశవ్యాప్తంగా 150కి పైగా ప్రధానమైన జలాశయాల్లో నీరు అడుగంటే ప్రమాదకర పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. కేంద్ర జలసంఘం నివేదిక ప్రకారం ప్రస్తుతం దేశంలోని జలాశయాల్లో యాభై ఐదుశాతం నీరు మాత్రమే అందుబాటులో ఉంది. గత దశాబ్దకాలం సగటు నిల్వలతో పోలిస్తే నలభైశాతంలోటు కన్పిస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. గత యేడాది జనవరి చివరి నాటికి 82శాతం నీటితో కళకళలాడిన ప్రాజెక్టుల పరిస్థితి ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవక పోవడం, కొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టిగా కురిసినా ఆ నీరు వాగులు, వంకల ద్వారా సముద్రంలోకి వెళ్లిపోయింది. దేశ వ్యాప్తంగా 221 జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడం నీటి కొరత ఏర్పడినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం జలాశయాల్లో ఉన్న అతికొద్ది నీరును మళ్లీ నైరుతి రుతుపవనాలు వచ్చేవరకు అంటే మరో ఐదునెలల వరకు విని యోగించుకోవాల్సి ఉంటుంది. మరొకపక్క బోరుబావుల వినియోగం దేశవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపోతున్నది. విద్యుత్ డిమాండ్ అందుకోలేనంతగా పెరిగింది. అదే స్థాయిలో నీటి వృధా కూడా తక్కువ స్థాయిలో ఏమీలేదు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఉచిత విద్యుత్ నీటి వృధాను భారీగా పెంచుతుందని చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశంలో అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా భారత్‌లో యేటా 250 ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు వినియోగిస్తున్నారు. దీనిపై ఏదో నామమాత్రపు నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు. నిరాటంకంగా కొనసాగుతున్నది. వాస్తవంగా దేశంలో ఆరువేల ఐదువందల డెబ్బైరెండు భూగర్భజలాల బ్లాక్లు ఉండగా వాటిల్లో మూడో వంతు బ్లాక్లులను అవసరానికి మించి వాడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంత మయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సన్నకారు, చిన్నకారు, మధ్య తరగతి రైతులు కొంతమేరకు లాభపడిన మాట వాస్తవమే అయినా నానాటికీ బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తుంది. భూగర్భజల వినియోగం మూడింతలు పెరగడం నీటి నియమాలు నీరుగారిపోతున్నాయనేందుకు సజీవ సాక్ష్యాలుగా పేర్కొనవచ్చు. పంజాబ్ లో 75శాతం, రాజస్థాన్‌లో 60శాతం, కర్ణాటక, తమిళనాడులో 40శాతం భూగర్భజలాలు అధికంగా వాడుకుంటున్నట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీతో సహా పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో ఇష్టానుసారంగా లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భ జలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడో వంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్యమైనవి కావని కేంద్రమే గతంలో అంగీకరించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా దేశంలో రెండువందల యాభై జిల్లాల్లో ఇనుము, రెండువందల ఇరవై ఎనిమిది జిల్లాల్లో ఫ్లోరైడ్, నూట అరవై తొమ్మిది జిల్లాల్లో క్షారత, ముప్పైతొమ్మిది జిల్లాల్లో భూగర్భ జలాల్లో పాషాణ స్థాయి అధికంగా ఉన్నట్లు కేంద్రం గతంలో వివరించింది. ఇక పాతాళంలోకి దిగజారిపోతున్న జలాలనుపైకి తోడటానికి అటు విద్యుత్ కానీ, ఇటు డీజిల్ కానీ వాడకం పెరిగిపోతున్నది. మంచి నీటి కొరతను ఆసరా చేసుకొని కొందరు దళారులు మంచి నీటి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా నగరాలు, పట్టణాల్లో మంచి నీటి వ్యాపారానికి అదుపు లేకుండా పోతున్నది. ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలకు, పట్టణాలకేకాక మండల కేంద్రాలకు, గ్రామాలకు, చివరకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. భూగర్భ జలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. ఇంకొక పక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది. ప్రజలలో అవగాహన లోపించిన ఫలితంగానే భూగర్భజలాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.


దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.

ఉడ్రోవిల్సన్


మీరు చేయబోయే పని ఆధారంగా పేరు ప్రఖ్యాతులు పొందలేరు. చేసిన పని ద్వారా మాత్రమే.

హెన్రీఫోర్డ్

## ప్రజావాక్కు



### ఒక్కసారి ఆలోచించండి!

ఉచిత పథకాలు ఎన్ని చేసినా ప్రజలకు అవి మేలు చేయడంఅటుంచి, వారిబతుకులు మరింత భారమవుతున్నాయి. ఈపథకాలు వికలాంగులకు, వృద్ధులకు, పేద రైతులకు ఉపయోగకరంగా ఉంటాయి. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో ధరలు, స్కూల్, కాలేజీల ఫీజులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని అదుపు చేయడానికి ఏ రాజకీయ నాయకుడు ప్రయత్నించడం లేదు. ఎంతసేపు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికే ప్రయత్నిస్తున్నారే తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. దేశంలో ఎక్కడ చూసినా ఏదో ఒక సమస్య. ఆందోళన, అలజడి వీటి గురించి ఆలోచించనినాయకులు అధికారంకోసం ఉపన్యాసాలు మాత్రం ఇస్తుంటారు. ప్రజలకు కావలసింది ఉపన్యాసాలు కాదు.

- కె. నాగేంద్ర, హైదరాబాద్

### ప్రతి పంచాయతీలో బడి

నిరుపేద విద్యార్థులకు విద్య దూరం కాకుండా ప్రతి పంచాయతీలో బడి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. తగినంత మంది విద్యార్థులు లేకపోవడం, ఏకో ఉపాధ్యాయ పాఠశాలలు ఉండడం, ఉపాధ్యాయ ఖాళీలు, ప్రైవేట్ పాఠశాలల ప్రభావంతో పలు పంచాయతీల్లో గత రెండేళ్లుగా అనేకప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. ఇలా మూతపడిన పాఠశాలలు ప్రతి మండలంలోనూ ఉన్నాయి. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో పేద విద్యార్థులకు సర్కారు చదువులు అందుబాటులోకి వస్తున్నాయి. డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తే తిరిగి తెరుచుకోనున్న పాఠశాలలు విద్యార్థులతో కళకళ లాడుతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్లు బాగు చేయండి

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలసంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలుపడి ఉండటమే. ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా పాలకులు మాత్రం స్పందించడంలేదు. ప్రభుత్వం స్పందించి త్వరితగతిన రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం

### ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం వాడాలి

మనదేశంలో యేటా సుమారు3.10మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. 2030 నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ప్లాస్టిక్ మన జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. వీధులు, మురికికాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భజలాలు విషపూరితం అవుతున్నాయి. కాల్చితే పర్యావరణం కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యానికి హానికరం. ప్లాస్టిక్ వలన జరిగే హానిని అందరూ గుర్తించి, హానికరం కాని ప్రత్యామ్నాయాలు వాడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### నైతిక విలువల పతనం

నేడు సమాజంలో నైతిక విలువలు చాలా వరకు తగ్గాయి. ప్రశ్నించేవారు, సహాయం చేసేవారు, ఆ నలుగురు లేరు. ఎవరికి ఇష్టమొచ్చినట్లు వాళ్లుఉంటున్నారు. ఒక ఇంట్లో ఉండేవారు సెల్‌ఫోన్లతో మాట్లాడుకోవాల్సిన పరిస్థితి. అక్రమ సంబంధాలు, నైతిక పతనం షరామామూలే. గురుశిష్యులు, భార్యభర్తల సంబంధాలు సరిగ్గా లేవు. కనుక మారుతున్న సమాజాన్ని మార్చాలి. మోరల్‌సైన్స్ అనేది ప్రతి డిగ్రీ స్థాయిలో ఉండాలి. మోరల్ సైన్స్ పాస్ అయిన వారికే డిగ్రీ పట్టా ఇవ్వాలి. డిగ్రీ క్లియరెన్స్ కోర్సు అనేది ఉండాలి.

-కె.వీరప్రసాద్, విశాఖపట్నం

### వృధా నీటిని అరికట్టాలి

ప్రతిరోజు ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరు పది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. పండుగలు, పబ్బల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది. గత కొన్ని సంవత్సరాలుగా అతివృష్టి వర్షాలకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న చెరువులు ఇతర రిజర్వాయర్లోకి నీరు చేరుతుంది. ఎండకాలంలో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉన్ననీటిని వృధా చేయకుండా అవసరమైన వాటికి సరైపోయే నీటిని మాత్రమే వాడుకొని నీటి వృధాను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఒత్తిడిని జయిస్తే విజయం విద్యార్థులదే

**పంచ సూత్రాలు పాటించుకుంటూ సమయాన్ని వృధాచేయకుండా చదువుకున్నట్లయితే విద్యార్థులు వారు అనుకున్న గమ్యాలను చేయగలుగుతారు. భవిష్యత్తు విద్యార్థి చేతుల్లోనే ఉంది. ఒక వ్యక్తిని జయించే శక్తి ఏదీ లేదు, అందుకే అంటారు పెద్దలు, మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉందని, మీ తలరాతకు మీరే బాధ్యులు కాబట్టి, మంచి గమ్యం వైపు పయనించండి. కొన్ని కఠిన నిర్ణయాలు, నియమాలు పాటించి నట్లయితే విజయం మీ సొంతం అవుతుంది. శ్రమ నీ ఆయుధమైతే, విజయం నీ బానిస అవుతుంది. దీన్ని మరవకుండా ప్రయత్నించి నట్లయితేనే విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా సాధిస్తారు.**


మోటె చిరంజీవి

ఇది పరీక్షా సమయం, ఇటు వార్షిక పరీక్షలు, అటు సెమిస్టర్ పరీక్షలు మొదలుకావడానికి కొంత సమయం మాత్రమే ఉంది. విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. ఇంకాకొద్ది రోజుల్లో పదవ తరగతి, డిగ్రీ, అలాగే పిజి, మొదలైన పరీక్షలు మొదలు కానున్నాయి. ఈ పరీక్షల్లో విద్యార్థులు సరైన జాగ్రత్తలు తీసుకుంటే విజయాలు సాధిస్తారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఇటీవలే అయిపోయాయి. ఇక మెయిన్ పరీక్షలకు కొద్ది సమయం మాత్రమే ఉంది. ఇలా ముఖ్యమైన పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కొన్ని సూచనలను తప్పక పాటించినట్లైతే మంచి మార్కులు సొంతం చేసుకోవచ్చు. పరీక్షలు ప్రారంభమయ్యాయని ప్రణాళిక లేకుండా చదవకూడదు. సరైన నిద్ర లేకుండా నైట్ అవుట్ చేసి ఆర్యోగ్యాన్ని పాడు చేసుకోకూడదు. పరీక్ష రాసే విద్యార్థులు కొన్ని జాగ్రత్తలు పాటించినట్లయితే వారు రాసే పరీక్షల్లో మంచి విజయం సాధిస్తారు. విద్యార్థులు రాబోయేపరీక్ష సెంటర్ ముందుగానే చూసి పెట్టుకోవాలి. పరీక్షకు వెళ్లేటప్పుడు హాల్‌టికెట్, పరీక్ష ప్యాడ్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. ప్రశ్నపత్రం ఇచ్చిన వెంటనే గాబరాగా కాకుండా ప్రశాంతంగా ఒకటికి రెండు సార్లు ప్రశ్నపత్రం చదువుకోవాలి. తర్వాత అందులో చదువని ప్రశ్నలు ఉన్నా కంగారు పడవద్దు. ఎందుకంటే ఇంకా చాలా ఇతర ప్రశ్నలుంటాయి గనుక ప్రశ్నపత్రంలో అన్ని తెలిసిన ప్రశ్నలే రావు. చదివిన ప్రశ్నలే రావు. అలాంటప్పుడు మనస్సును నిర్మలంగా, నిశ్చలంగా ఉంచుకొని సమాధానాలను రాయాలి. విద్యార్థుల మేధస్సును పరీక్షించడానికి కొన్ని స్థాయిలలో ప్రశ్నలు అడగడం జరుగుతుంది. కావున ఎటువంటి టెన్షన్ లేకుండా, కూల్‌గా ఆలోచించినట్లయితే విద్యార్థులు పరీక్షలను బాగా రాయగలుగుతారు. పరీక్ష రాసేటప్పుడు ఇచ్చిన సెక్షన్, ప్రశ్న నెంబర్, స్పష్టంగా మార్జిన్‌లో మాత్రమే రాయాలి. విద్యార్థులు వారికి తెలిసినవి, వారు చదివిన ప్రశ్నలను మొదట ఎంచుకుని జవాబులను స్పష్టంగా రాయాలి. అలా మార్జిన్‌లో మాత్రమే రాయాలి. అలా రాసినప్పుడు విద్యార్థులకు కొంత ఉపశమనం కలిగి, నేను రాయగలను అనే నమ్మకం ఏర్పడుతుంది. అంతేగానీ మొదటనే కొట్టివేతలతో అసంపూర్తిగా సమాధానాలను రాయరాదు. మొదటగా పూర్తి జవాబులు వచ్చిన వాటిని రాసిన పిదప, మిగతా జవాబులను రాయాలి. అవసరమైన చోట జవాబులకు సంబంధించిన చిత్రాలు కొట్టివేతలు లేకుండా వేయాలి. వాటికి కూడా మార్కులు ఉంటాయి కాబట్టి అవసరం ఉన్న జవాబుకు మాత్రమే ఆన్సర్ షీట్‌లో చిత్రాలను గీయాలి. ఒక జవాబు పూర్తి అయిపోయాక పెన్సిలుతో కానీ పెన్నుతో కానీ అడ్డగా ఒకలైన్ డ్రా చేసి మరొక ప్రశ్నకు జవాబు మొదలు పెట్టాలి. పరీక్షా పత్రంపై మీ సొంత వివరాలు అనగా ఫోన్ నెంబర్, మీ అడ్రస్ లాంటివి రాయకూడదు. ఒక ప్రశ్నకు ఎంత వరకు సమాధానం రాయగలవో, అంత వరకు ఖచ్చితంగా రాయాలి. ఒకవేళ పూర్తిగా విద్యార్థులు రాయలేకపోయినా, రాసిన జవాబును బట్టి మార్కులు వేసే అవకాశం ఉంటుంది. ప్రశ్నకు కేటాయించిన మార్కులను బట్టి మార్కులు వేసే అవకాశం ఉంటుంది. ఎక్కువ మార్కులు ఉన్నదానికి ఎక్కువ పంక్తుల్లో సమాధానం రాయాలి. తక్కువ మార్కులు ఉన్న వాటికి తక్కువ పంక్తుల్లో సమాధానం రాయలి. పిల్లలు పరీక్షా కాలంలో పరీక్షకు వెళ్లే ముందు వారివారి వస్త్రధారణ మీదనే సమయం కేటాయించుతారు. త్వరగా తయారయ్యే విధంగా ఉండే దుస్తులను ఎంచుకొని వాటిని ధరిస్తే మంచిది. అలంకరణపై దృష్టి పెట్టడం ఇది ఎంత మాత్రం మంచిది కాదు. ఇక్కడ ఒక్క



విషయం మరువరాదు. సంవత్సర కాలం చదివిన అంశాలను గుర్తు పెట్టుకుని విజయవంతంగా పరీక్ష రాయడానికి, విద్యార్థులు తమ సమయం కేటాయించాలి. అంతే గానీ ఇతర అనవసర విషయాలపై మాత్రం దృష్టిపెట్టరాదు. సమయం ఉంటే రాయవలసిన దాని కన్నా ఎక్కువ జవాబురాస్తే మంచిది. ఇక ఇంటి వద్ద విద్యార్థులు సెల్ ఫోన్‌కు ఆటలకు దూరంగా ఉండాలి. దానివల్ల మనకు తెలియకుండానే ఎక్కువ సమయం వృధా అవుతుంది. పరీక్షా సమయంలో టీవీ, సెల్‌ఫోన్, సినిమాలు, కంప్యూటర్‌కు దూరంగా ఉంటే చాలా మంచిది. ఎంటర్టైన్మెంట్‌కు కాకుండా ఎడ్యుకేషన్‌కు ప్రయారిటీ ఇవ్వాలి. పరీక్ష సమయంలో సులువుగా జీర్ణమయ్యే ఆహారం తీసుకుంటే మంచిది ఎక్కువగా నూనె పదార్థాలు, జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉండాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులు తీసుకోవాలి. ఎక్కువ సమయం చదవడం వల్ల శక్తి ఎక్కువ ఖర్చువుతుంది. కాబట్టి వీలైనంత వరకు పండ్ల రసాలు, పండ్లు, సులువుగా జీర్ణమయ్యే పదార్థాలను ఆహారంగా తీసుకుంటే మంచిది. ఫాస్ట్‌ఫుడ్స్ తీసుకోవడం వల్ల, అనారోగ్యం పాలైతే ఈ సమయంలో పరీక్షలు మంచిగా రాయక, ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సెల్‌ఫోన్, స్మార్ట్ గడియారాలు పరీక్ష హాలుకు తీసుకు వెళ్లకూడదు. ఏదైనా పరీక్ష సమయంలో చిన్న అనారోగ్య సమస్య ఉన్ననూ ప్రతీ సెంటర్లో ప్రథమ చికిత్స ఏర్పాటు ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, అనుకున్న లక్ష్యాలను సాధించాలి. పోషకాలు కలిగిన ఆహారాన్ని మాత్రమే క్రమం తప్పకుండా తీసుకోవాలి. నీటిని బాగా తీసుకోవాలి. విద్యార్థులు తమ భవిష్యత్‌ను మంచిగా మలచుకోవటం వారి చేతుల్లోనే ఉంటుంటుంది. ఆ విషయం మరువరాదు. విజయం కావాలంటే దానికి తగిన శ్రమ చేయాలి. పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించాలంటే ఒక ప్రణాళిక ప్రకారం చదవాలి. పంచ సూత్రాలను పాటించాలి. నాలెడ్జి డిసిప్లేన్, కాన్సన్ట్రేషన్, హానెస్ట్ హార్డ్‌వర్క్ వీటితోపాటు అతి ముఖ్యంగా పంచువాలిటీ అనగా సమయపాలన పాటించాలి. ప్రణాళిక ప్రకారం ఒక క్రమశిక్షణతో నీతిగా, నిజాయితీగా ఏకాగ్రతతో జ్ఞాన సముపార్జన కోసం చదవాలి. ముందు నుండే విద్యార్థులు ఎప్పటికప్పుడు ఒక్కో చాప్టర్‌ను చదువుకొని, చదువుకున్న జవాబులను మరల చూసుకోవడానికి సమయం ఉండేట్టుగా చూసుకోవాలి. పూర్వపు ప్రశ్నపత్రాలను గమనించి చదవాలి. తద్వారా ఎటువంటి ప్రశ్నలు పరీక్షల్లో అడుగుతారో తెలుస్తుంది. గాబరా పడకుండా, పరేషాన్ కాకుండా పరీక్ష సమయంలో అతిముఖ్యంగా సమయపాలన పాటించాలి. ఒక్కో ప్రశ్నకు మార్కులను బట్టి కొంత నిర్దిష్టమైన సమయాన్ని పెట్టుకుని సమాధానం రాయాలి. పరీక్ష హాలుకు గంట ముందే చేరుకోవాలి. ఇచ్చిన నిర్దిష్ట సమయము కంటే ముందుగానే పరీక్ష మొత్తము పూర్తి చేసి, జవాబులను మరలా చూసుకోవాలి. వీలైతే సమయం ఉంటే ఎక్కువ సమాధానాలు రాయడానికి ప్రయత్నించాలి. విద్యార్థులు ఏమైనా చెడువ్యసనాలు కలిగిఉంటే వాటిని మానుకోవాలి. ముందుగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యం బాగుండాలి అంటే పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలి. నిద్రపోకుండా చదవడం ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి సమయానుకూలంగా నిద్రపోయి, చదివినంతసేపు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి. పరీక్ష ఆ సమయంలో ఇంట్లో ఉన్న పెద్దలు పిల్లల ముందు గొడవపడడం, ఇంటిసమస్యలను పిల్లలముందు చర్చించకుండా ఉంటే చాలా మంచిది. ఈ ప్రభావం కూడా విద్యార్థుల పైన పడి, పరీక్షను బాగా రాయలేకపోతారు. పరీక్ష విద్యార్థిలేకే కాదు, తల్లితండ్రులు, విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులకు, కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులకు ర్యాంకులు రావడానికి ప్రయత్నించే యాజమాన్యాలకు కూడా. ప్రణాళిక, పద్ధతి ప్రకారం చదువుకున్నట్లయితే విద్యార్థులు వారు అనుకున్న గమ్యాలను చేరగలుగుతారు. పంచ సూత్రాలు పాటించుకుంటూ సమయాన్ని వృధాచేయకుండా చదువుకున్నట్లయితే విద్యార్థులు వారు అనుకున్న గమ్యాలను చేయగలుగుతారు. భవిష్యత్తు విద్యార్థి చేతుల్లోనే ఉంది. ఒక వ్యక్తిని జయించే శక్తి ఏదీ లేదు, అందుకే అంటారు పెద్దలు, మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉందని, మీ తలరాతకు మీరే బాధ్యులు కాబట్టి, మంచి గమ్యం వైపు పయనించండి. కొన్ని కఠిన నిర్ణయాలు, నియమాలు పాటించి నట్లయితే విజయం మీ సొంతం అవుతుంది. శ్రమ నీ ఆయుధమైతే, విజయం నీ బానిస అవుతుంది. దీన్ని మరవకుండా ప్రయత్నించి నట్లయితేనే విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా సాధిస్తారు. ●

# రష్యా, ఉక్రెయిన్ ఏం సాధించాయి?


కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం రెండేళ్లు పూర్తిచేసుకుని మూడో యేటా ప్రవేశించింది. యుద్ధ నివారణకు దేశాలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దానికి తోడు రెండు దేశాలు పట్టువిడువటం లేదు. అటు రష్యా కాని, ఇటు ఉక్రెయిన్ కాని తగ్గడం లేదు. పరస్పరం దాడి చేసుకుంటూనేఉన్నాయి. కాని పౌరుల భద్రత ఏ దేశంలోనూ ఆలోచించడం లేదు. శాంతిని కోరుకునే ఐక్యరాజ్య సమితి సైతం చేతులు ఎత్తివేసింది. ఇక శాంతిఎక్కడా? మీ విమానాలు మేము కూల్చాం, మీ క్షిపణులు మేము కూల్చాం అని పరస్పర ప్రకటనలు రెండు దేశాలు గుప్పించుకుంటున్నాయి. రాజీ మార్గమేది కనపడటం లేదు. ఒక దశలో ఉక్రెయిన్, రష్యా స్వాధీనం చేసుకున్న మా ప్రాంతాలు మాకు ఇస్తేయుద్ధం ఆగుతుంది అంటే రష్యా, ఉక్రెయిన్ నాటో కూటమిలో లేను అనే భరోసా ఇస్తే యుద్ధం ఆపేస్తాం అని ప్రకటించాయి. కాని ఇవి ఏవి కుదిరేవి కాదు. ఇలా పొంతన లేని మాటల ద్వారా రెండు దేశాలున్నాయి. ఉక్రెయిన్‌కు అన్నివిధాలా సహాయం అందిస్తామని కెనడా, బ్రిటన్, అమెరికా ప్రకటించడంతో ఉక్రెయిన్ రెచ్చిపోతోంది. ఉక్రెయిన్ అమెరికా బలం చూసుకునే మిడిసిపడుతోంది. అమెరికా కూడా ఉక్రెయిన్‌కు ఆర్థిక సహకారం అందిస్తూ యుద్ధానికి పరోక్షంగా కారణమైంది. రష్యా ఉక్రెయిన్ బలబలాలు సమీక్షిస్తే రష్యానే బలంగా కనిపిస్తోంది. ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు సహాయ సహకారాలు లేకపోతే రష్యాదే పై చేయిఅయి ఉండేది. అమెరికా ఎప్పుడైతే ఉక్రెయిన్ పక్షం నిలిచిందో జెలెన్‌స్కీ ఉబ్బిపోయాడు. అదే అమెరికా చేసిన తప్పిదం. లేకపోతే ఉక్రెయిన్ కొంచెం ప్రతిఘటించిన రష్యా అణచి వేసేది. తద్వారా రష్యా ఆధీనంలో ఉక్రెయిన్ ఉండేది. సమస్య ఇంత వరకు వచ్చేది కాదు. అంటే అమెరికా అండ పుష్కలం. దానికి తోడు జర్మనీ ఒక అడుగు ముందుకేసి ఉక్రెయిన్‌కు సహాయం అందిస్తూనే ఉంటాం అని చెప్పడం గమనార్హం. ఇలా పలుదేశాలు ఉక్రెయిన్‌కు సంఘీభావం ప్రకటించారు. ఈపోరులో గెలుపు ఉక్రెయిన్‌దే అని పశ్చిమదేశాలు చెప్పడంతో ఉక్రెయిన్‌కు ఊతం లభించినట్లు అయింది. అందుకే రష్యా తనబలాన్ని పెంచుకుంటోంది. కొత్త, కొత్త మిస్సైళ్లను తయారు చేస్తోంది. అది చూసే కెనడా కొన్ని వస్తువుల ఎగుమతులను రష్యాకు పూర్తిగా నిషేధం విధించింది. ఎన్ని మిస్సైళ్లను రష్యా తయారు చేసినా దీటుగా ఎదుర్కొనే శక్తి ఉక్రెయిన్‌కు ఉంది. ఆ దిశలోనే రష్యా నిఘా విమానం నేలమట్టం చేశాం అని ఉక్రెయిన్ ప్రకటించుకుంది. అయితే రష్యాకు బాలిస్టిక్ క్షిపణులను సరఫరా చేసేందుకు ఇరాన్ విముఖత చూపింది. మేము శాంతికి ప్రాముఖ్యంఇస్తాం. యుద్ధంలో మా పాత్ర ఉండదు అని ఇరాన్ ప్రకటించింది. ఇది ఇలాఉండగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటేరస్ రష్యా ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టం అతిక్రమిస్తోంది అని తన ఆవేదన వెళ్లగక్కారు. శాంతి కోసం రెండు దేశాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఏదో ఒక పరిష్కారం రెండుదేశాలు వెతకాలి. లేకపోతే శిథిలమైనా దేశాలకిందకు రష్యా, ఉక్రెయిన్ వస్తాయి. ఇది మానవాళికి అతిపెద్ద ముప్పు. అప్పుడు దేశాల పునర్నిర్మాణం తలకుమించిన భారం అవుతుంది అని గుటేరస్ వేదనతో చెప్పడం గమనార్హం. అటు రెండు దేశాలను ఒప్పించాలి అంటే మధ్య మార్గంగా భారత్ ముందుకురావాలి. ఎందుకంటే భారత్ శాంతికాముక దేశం. భారత్ తీసుకువచ్చే ఫార్ములాను రష్యా, ఉక్రెయిన్ గౌరవించాలి. అప్పుడే యుద్ధం సమాప్తి కాగలదు. ●

# 'రామన్ ఎఫెక్ట్' విద్యార్థులపై ప్రభావం చూపేనా?

ప్రొఫెసర్ దేవరాజు మహారాజు

భారత రత్న, సర్ సి.వి రామన్ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి సాధించిన వాడిగా అందరికీ తెలుసు. కానీ ఒక మహోన్నతమైన వ్యక్తిగా జాతీయవాదిగా, దేశభక్తుడిగా చాలా కొద్ది మందికే తెలుసు. స్వలాభం కోసం దేశాన్ని అమ్మడానికైనా సిద్ధపడే కుత్రదారులు. పైరవీకారులు, కార్పొరేట్లు రాజకీయ నాయకులు, ఆధ్యాత్మిక గురువులు ఆయన జీవితంలోంచి ఎన్నో విషయాలు తెలుసుకుని ఆచరించాల్సి ఉంది. ముఖ్యంగా యువతీయువకులు ఆయన జీవితంలోంచి ఎంతో స్ఫూర్తి పొందాల్సి ఉంది. ప్రాయోగిక విజ్ఞానం కేవలం తమకే సాధ్యమని యూరోప్ దేశాలు విర్రవీగుతున్న దశలో బ్రిటిష్ ఇండియాలోని ఒక భారతీయుడు, ఏ అవకాశాలు లేని ఒక మారుమూల గ్రామంలో పుట్టినవాడు, నెలకు పది రూపాయల జీతంతో జీవితం వెళ్లబోస్తున్న ఒక కాలేజీ ట్యూటర్ సుపుత్రుడు విదేశాలలో పెద్దపెద్ద చదువులు చదవకుండానే, పెద్దపెద్ద ప్రయోగశాలలు చూడకుండానే తనకు తానుగా ఒక కాకలు తీరిన శాస్త్రజ్ఞుడిగా తయారై, నోబెల్ బహుమతి సాధించి, దేశంలో అనేక పరిశోధనా సంస్థలు స్థాపించి, సర్వస్వం దేశానికి అర్పించగలగడం కేవలం చంద్రశేఖర వెంకటరామన్ వంటి అద్భుత వ్యక్తులకు మాత్రమే సాధ్యపడుతుంది. తమిళనాడులో తిరుచునాపల్లి సమీపంలో 1888నవంబర్ 7న పుట్టిన సి.వి. రామన్‌కు ప్రపంచం గొప్ప శాస్త్రవేత్తగా గౌరవించింది. అయితే ఆయనలో చిన్నప్పటి నుంచి ఒక కవి, ఒక సంగీతకారుడు, ఒక భాషావేత్త ఉన్న విషయం ఎవరూ అంతగా పట్టించుకోలేదు. వివేచన, విశాల దృక్పథంతోనే ఆయన విశ్వమానవుడు అయ్యాడు. సంగీత ధ్వనులకు విపరీతంగా ప్రభావితమయ్యేవాడు. అయితే వాటి లయలో కొట్టుకుపోకుండా, వాటిని శాస్త్రీయంగా విశ్లేషించాలని అనుకునేవాడు. ఆరకంగా ఆయన దృష్టిధ్వని తరంగాలపైకి వెళ్లింది. రామన్ చదువుకునే పాఠశాల సముద్ర తీరాన ఉండేది. తరగతి గదిలోంచి చూస్తే లేచిపడే సముద్ర కెరటాలు కనిపిస్తూఉండేవి. బాల్యంలో రామన్ సముద్రాన్ని తదేకంగా చూస్తూ ఉండేవాడు. అలా సి.వి.రామన్ బాల్యదశలో విశాఖసముద్రం ఎంతగానో ప్రభావితం చేసింది. ఆ తర్వాత చాలా కాలానికి ముప్పైయవ యేట ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ కాంగ్రెస్‌లో పాల్గొనేందుకు ఇంగ్లాండ్ వెళుతున్నప్పుడు మధ్యధార సముద్రపు నీటి రంగు మళ్లీ అతనిని మేల్కొపిలింది. నౌకాయానం చాలా మందికి విసుగ్గా ఉంటే రామన్‌కు మాత్రం ఉత్సాహంగా, ఉత్కంఠభరితంగా సాగింది. ఎందుకంటే ఆయన నౌకనే ప్రయోగశాల చేసుకున్నాడు. డెక్ మీద నిలబడి ఆకాశాన్ని, చుక్కల్ని, నీలి సముద్రాన్ని




తదేకంగా పరిశీలిస్తూ వెంట తెచ్చుకున్న చిన్నచిన్న పరికరాలతో సముద్రపు నీటి నమూనాలు పైకి లాగి ప్రయోగాలు జరిపి చూశాడు. అప్పటి ఒక ప్రఖ్యాత శాస్త్రవేత్త లార్డ్ రేలై నీలాకాశపు ప్రతిబింబం సముద్రంపై పడడం వల్ల సముద్రం నీలంగా ఉంది అన్ని అన్నాడు. కానీ అది సత్యదూరమని రామన్ నిరూపించగలిగాడు. సముద్రం స్వతహాగా నీలంగా ఉందని రామన్ ఆ ప్రయాణంలో నిర్ధారించుకున్నాడు. అది 1921 తను భారతదేశం తిరిగి వెళ్లాక, ఆ విషయంపైనే విస్తృతంగా పరిశోధనలు జరపాలని నిర్ణయించుకున్నాడు. అంతేకాదు ఆ పని చేసి చూపించాడు. కేవలం ఆరేళ్ల కాలంలో అంటే 1927లో 'రామన్ ఎఫెక్ట్'ను ప్రపంచానికి ప్రకటించాడు. రెండు, మూడేళ్లు ప్రపంచవ్యాప్తంగా రామన్ ఎఫెక్ట్ మీద చర్చలు జరిగాయి. విశ్లేషణలూ, పరిశీలనలు జరిగాయి. విచిత్రం ఏమిటంటే 1930లో నోబెల్ బహుమతులు ప్రకటించడానికి కొన్ని నెలలముందే సి.వి. రామన్ స్టాక్‌హోమ్ వెళ్లి రావడానికి టికెట్స్ బుక్ చేసుకున్నాడు. అదొక పిచ్చిపనిగా అనిపిస్తుందికానీ, ఆయన ఆత్మవిశ్వాసం అలాంటిది. తెల్లవాళ్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న చోట ఒక నల్లవాడికి అందునా దక్షిణ భారత యువకుడికి నోబెల్ రావడం అయ్యేపని కాదని అందరూ అనుకుంటున్న సమయంలో, ఆయన తన అచెంచల ఆత్మవిశ్వాసాన్ని నమ్ముకుని ఉండడం సామాన్య విషయమా? కేవలం రికార్డుల కోసం కొందరు వెర్రిమొర్రి పనులెన్నో చేస్తుంటారు. కానీ ప్రపంచ యువతీయువకులెవరైనా, సరే సర్ సి.వి.రామన్ రికార్డులను అధిగమించగలరేమో పోల్చుకుని చూసుకోవచ్చు. వైజ్ఞానిక పరిశోధనారంగంలో రాజకీయాల జోక్యంఏమాత్రం సహించని సర్ సి.వి రామన్ బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌సైన్స్ డైరెక్టర్ పదవి తనకుతానై వదులుకున్నాడు. హాలెండ్‌లోని ప్రముఖ పరిశోధనా సంస్థ డైరెక్టర్ పదవి ఇస్తామని ఆహ్వానిస్తే మర్యాదగా సున్నితంగా తిరస్కరించాడు. ఎందుకంటే తన సేవలు జీవితాంతం మాతృభూమికే అర్పించాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు కాబట్టి. అలాంటి మరో అతి సున్నితమైన కారణం వల్లనే లండన్ రాయల్ సొసైటీ ఫెలోషిప్‌కు రాజీనామా చేశాడు. వీటన్నిటి కంటే మరెంతో ముఖ్యమైన విషయం మరొకటి ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి ఆహ్వానం వస్తే ఆయన ఏమాత్రం తొణకకుండా, బెణకకుండా వద్దన్నాడు. బాధ్యతాయుతమైన ఒక శాస్త్రవేత్తగా ఆయన ఉండదలిచాడు. రాజకీయాలు పరిపాలనా వ్యవహారాల మధ్య తనలోని శాస్త్రజ్ఞుణ్ణి ఆయన అణగదొక్కదలచుకోలేదు. ఏ కొద్దిపాటి ఆసరా దొరికినా, విదేశాలకు పరుగులు తీసేవారూ. ఏ చిన్నపాటి ఉన్నత పదవి లభిస్తుందన్నా నైతికంగా దిగజారేవారు ఇప్పుడే మన మధ్యే ఉన్నారు. 'రామన్ ఎఫెక్ట్' పేరుతో 28 ఫిబ్రవరి 1928 సి.వి. రామన్ తన పరిశోధనల్ని ప్రతిపాదించాడు. ఆ రోజును గుర్తు చేసుకుంటూ దేశ ప్రజలలో వైజ్ఞానిక స్ఫూర్తిని నింపడానికి అదే ఫిబ్రవరి 28ని మనం జాతీయ వైజ్ఞానికదినంగా జరుపుకుంటున్నాం. అయితే సర్ సి.వి.రామన్‌కు నోబెల్‌పురస్కార ప్రదానం 1930లో జరిగింది. ఇది మన భారత దేశానికే కాదు. మొత్తం ఆసియా ఖండానికే తొలి నోబెల్ బహుమతి అయింది. ●

# భారత్-బ్రిటన్ సముద్రగర్భ కమ్యూనికేషన్ కేబుల్‌పై హౌతీల దాడి



లండన్, ఫిబ్రవరి 27: ప్రపంచ కమ్యూనికేషన్ వ్యవస్థలకు జీవనాడి వంటి సముద్రగర్భ కేబుల్స్‌పై హూతీలు దాడులు మొదలుపెట్టినట్లు అనుమానాలు బలపడుతున్నాయి. తాజాగా భారత్-బ్రిటన్ మధ్య ఉన్న కమ్యూనికేషన్ లైన్ సహా నాలుగింటిపై దాడులు చేసినట్లు కథనాలు వెలువడుతున్నాయి. వీటిల్లో భారత్-ఐరోపా మధ్య సేవలు అందించేవి అధికంగా ఉన్నట్లు భావిస్తున్నారు. యెమన్ తీర జలాల అడుగు నుంచి పరిచిన నాలుగు కమ్యూనికేషన్ తీగలు ఈ దాడుల్లో దెబ్బతిన్నట్లు తెలిసింది. వీటిల్లో ఒక దానిని నిర్వహించే సంస్థ ఇప్పటికే ఈ అంశాన్ని ధ్రువీకరించింది. మొత్తం నాలుగు సముద్ర గర్భ కమ్యూనికేషన్ లైన్లు దెబ్బతిన్నట్లు కొన్ని కథనాలు పేర్కొన్నాయి. డేటా సెంటర్ డైనమిక్స్ ఇదే రకమైన అనుమానాలు వ్యక్తం చేస్తోంది. దెబ్బతిన్న వాటిల్లో ఎఎఇ-1, సీకామ్, యూరప్-ఇండియా గేట్‌వే, టాటా గ్లోబల్ నెట్‌వర్క్ అట్లాంటిక్‌కు చెందినవి ఉన్నట్లు తెలుస్తోంది. ఎఎఇ-1 కేబుల్: ఇది తూర్పు ఆసియాను ఈజిప్ట్ మీదుగా ఐరోపాతో అనుసంధానిస్తుంది. అంతేకాకుండా చైనాను ఖతర్, పాకిస్థాన్ మీదుగా పశ్చిమ దేశాలతో కలుపుతుంది. యూరప్ ఇండియా గేట్‌వే (ఇఐజి) కేబుల్: దక్షిణ ఐరోపా ప్రాంతం మీదుగా ఈజిప్ట్, సౌదీ, జిబూటి, యుఎఇ, భారత్‌కు కమ్యూనికేషన్ సేవలు అందిస్తుంది. సీకామ్ కేబుల్: ఐరోపా, ఆఫ్రికా, భారత్, దక్షిణాఫ్రికా దేశాలను అనుసంధానిస్తుంది. సీకామ్- టాటా కమ్యూనికేషన్స్ కలిసి పని చేస్తాయి. ఎర్ర సముద్రంలో నౌకల రక్షణకు అమెరికా సంకీర్ణసేనలు సిద్ధమైన వేళ, బాబ్-ఎల్-మండెప్ వద్ద నుంచి వెళ్లే సముద్ర గర్భ ఇంటర్నెట్ కేబుళ్లను ధ్వంసం చేస్తామని హూతీలు హెచ్చరించారు. ఈ మేరకు వారు టెలిగ్రామ్‌లో సందేశాలు ఉంచారు. కొన్ని అండర్‌సి కేబుల్స్ చిత్రాలను కూడా పోస్టుచేశారు. అదే జరిగితే ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్, బ్యాంకింగ్ వంటి కీలక సేవలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో 17శాతానికి సంబంధించిన కేబుల్స్ ఈజిప్ట్‌లోని సూయజ్, బాబ్-ఎల్-మండెప్ జలసంధుల మీదుగా ఐరోపా-ఆసియా ప్రాంతాలను కలుపుతున్నాయి. ముఖ్యంగా గేట్ ఆఫ్ టియర్స్‌గా పేరున్న యెమెన్-జిబూటీ, ఎరిత్రియా మధ్య సముద్రం వెడల్పు కేవలం దాదాపు 32 కిలోమీటర్లు మాత్రమే. ఇక్కడ కొన్ని వందల మీటర్ల లోతులో ఈ తీగలను పర్చారు. సాధారణ డైవర్లు ఇక్కడికి చేరడం దాదాపు అసాధ్యం. అమెరికా, రష్యా నౌకాదళాలకు మాత్రమే వీటిని కత్తిరించే సామర్థ్యం ఉంది. ప్రత్యేకమైన పరికరాలు, వాహనాలను దీనికోసం వాడాల్సి ఉంటుంది. హూతీలు డైవర్లు, నౌకలకు వాడే మైన్లను వినియోగించి వీటిని ధ్వంసం చేసే అవకాశాలుండొచ్చని అనుమానిస్తున్నారు. వేర్వేరు మార్గాల్లో ప్రపంచంలోని ఇతర ప్రాంతాలను అనుసంధానించే నెట్‌వర్క్‌లు ఉండడంతో ఈ దాడి వల్ల పెద్దగా సమస్య ఉండకపోవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే ఇంటర్నెట్ పర్యవేక్షక సంస్థ నెట్‌బ్లాక్స్ మాత్రం జిబూటీలో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడినట్లు ఎక్స్‌లో ధ్రువీకరించింది. సీకామ్ సంస్థ కూడా నెట్‌వర్క్ సమస్యలు గుర్తించినా, లోపాలను కచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు పేర్కొంది. మరమ్మతులకు అవకాశాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. తాజాగా దెబ్బతిన్న కేబుల్స్‌ను సరి చేయడానికి కనీసం ఎనిమిది వారాల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు.




# నైలు నదిలో బోటు మునక: 19 మంది కూలీల మృతి

కైరో, ఫిబ్రవరి 27: ఈజిప్ట్ రాజధాని కైరో శివార్లలో నైలునదిలో ఓ ఫెర్రీ బోటు మునిగిపోయింది. గ్రేటర్ కైరోలో భాగమైన గిజాలోని మోన్షాత్ ఎల్ కాంటెర్ పట్టణంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 19 మంది దాకా మృతి చెందినట్లు సమాచారం. ఈ పడవలో ప్రయాణిస్తున్న వారంతా దినసరి కూలీలే కావడం విషాదం. కూలీలంతా ఓ నిర్మాణ సైట్‌లో పనికి వెళుతున్నారు. ఈ ప్రమాదం నుంచి బతికి బయటపడ్డవారిని తొలుత ఆసుపత్రికి తరలించి తర్వాత డిశ్చార్జ్ చేశారు. పడవ ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 2 లక్షల ఈజిప్షియన్ పౌండ్స్, గాయపడ్డ ఒక్కొక్కరికి 20 వేల పౌండ్స్ నష్టపరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అప్పర్ ఈజిప్ట్‌లోని నైలు నది డెల్టాలో ప్రజలు ఎక్కువగా తమ రోజువారి పనుల కోసం ఫెర్రీ బోట్లలోనే ప్రయాణిస్తుంటారు. నిర్వహణా లోపాల వల్ల ఈజిప్టులో రోడ్డు, రైలు, బోటు ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయి. గతంలో జరిగిన బోటు ప్రమాదాల్లోనూ నైలు నదిలో మునిగిపోయి చాలా మంది మరణించినట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది.

# మహా అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి అజిత్ పవార్

ముంబయి,ఫిబ్రవరి 27:మహారాష్ట్ర అసెంబ్లీలో ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి అజిత్ పవార్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి 5 నెలలకు సంబంధించి తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మరోసారి బడ్జెట్ సమావేశాలు నిర్వహించి మిగతా బడ్జెట్‌ను ప్రవేశ పెడతామని తెలిపారు.వచ్చే ఏడాది మార్చికల్లా నయీ ముంబై ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తుందని తన బడ్జెట్ ప్రసంగంలో అజిత్ పవార్ పేర్కొన్నారు. రాష్ట్రం కోసంనూతన ఎమ్ఎస్ఎమ్ఇ పాలసీని రూపొందిస్తున్నామని చెప్పారు. జలజీవన్ మిషన్ కింద. 1.47 కోట్ల ఇళ్లకు మంచినీటి కనెక్షన్‌లు ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందరికీ ఇళ్ల పథకం కింద దివ్యాంగులకు 34,400 ఇళ్లను సమకూర్చనున్నామని వెల్లడించారు.అదే విధంగా అయోధ్య, శ్రీనగర్ నగరాల్లో మహారాష్ట్ర భవన్‌లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది అజిత్ పవర్ చెప్పారు. ఆ రెండు నగరాల్లో భూసేకరణ కోసం రూ.77 కోట్లను కేటాయిస్తున్నామని తెలిపారు. అంతేకాక స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్‌ను నెలకు రూ.10వేల నుంచి రూ.20వేలకు పెంచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అహల్యాబాయ్ హోల్కర్, జ్యోతి బాపూలే, లహుజీ సాల్వే తదితర మహనీయుల స్మారకాలను నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదన చేస్తుందని చెప్పారు.

# కెనడాలో భారత అధికారులకు బెదిరింపులొచ్చాయ్: జైశంకర్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: కెనడాలో గత యేడాది భారత దౌత్యాధికారులకు వరుస బెదిరింపులు వచ్చాయని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. అదే సమయంలో ఆ దేశ వ్యవస్థల నుంచి ఎలాంటి సహకారం లభించలేదన్నారు. అందువల్లే అక్కడ వీసా జారీ సేవలను నిలిపివేయాల్సి వచ్చిందని వివరించారు. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారత ఏజెంట్లే కారణమని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో నిరాధార ఆరోపణలు చేసిన విషయం విదితమే. దీంతో ఇరు దేశా మధ్య అప్పట్లో దౌత్యపరమైన విభేదాలు తలెత్తాయి. ఫలితంగా గత యేడాది సెప్టెంబర్‌లో భారత్ అక్కడ వీసా సేవలను నిలిపివేసింది. ఆ సమయంలో తలెత్తిన పరిస్థితులను వివరిస్తూ జైశంకర్ ఓ సమావేశంలో పై వ్యాఖ్యలు చేశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్, లండన్‌లోని హైకమిషన్‌పై దాడులు చేసిన వారితో పాటు కెనడాలో భారత దౌత్యాధికారులను బెదిరించిన దుండగులపై చర్యలు తీసుకోవాలని జైశంకర్ డిమాండ్ చేశారు. కెనడాలో ఖలిస్థానీ వేర్పాటువాదులు ఓ దశలో భారత దౌత్య కార్యాలయాలపై 'స్మోక్ బాంబు'లు విసిరారని తెలిపారు. వారికి అక్కడ అంత స్వేచ్ఛ లభించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇతర దేశాల ప్రతినిధులను బెదిరించే స్థాయికి వాక్‌స్వేచ్ఛ విస్తరించడం మంచిది కాదని హితవు పలికారు. యూకే, యూఎస్, ఆస్ట్రేలియాలోనూ ఈ తరహా దాడులు జరిగాయని జైశంకర్ గుర్తుచేశారు. తగినంత భద్రత లభించలేదని తెలిపారు. కానీ తర్వాత పరిస్థితులు చక్కబడ్డాయని పేర్కొన్నారు. ఇప్పుడు అక్కడ ఎలాంటి దాడులు జరిగినా చాలా బలమైన ప్రతిస్పందన వస్తుందని వెల్లడించారు. ఒక దేశ రాయబార కార్యాలయాలపై దాడులు జరిగినప్పుడు స్థానిక ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం తప్పుడు సంకేతాలను పంపిస్తుందని స్పష్టం చేశారు.



# నాటో సభ్యదేశంగా స్వీడన్!

బుడాపెస్ట్, ఫిబ్రవరి27: రెండేళ్ల సుదీర్ఘ చర్చల అనంతరం నాటోలో స్వీడన్ సభ్యత్వం పొందటానికి మార్గం సుగమమైంది. ఇందుకు చివరి అడ్డంకిగా ఉన్న హంగేరి పార్లమెంట్ ఆమోదించటంతో సమస్య పరిష్కారమైంది. హంగేరి పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో స్వీడన్‌కు అనుకూలంగా 188 ఓట్లు రాగా వ్యతిరేకంగా 6 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో హంగేరి మిత్రదేశాలు రెండేళ్లుగా చేస్తున్న కృషి ఫలించింది. 2022జులైలో హంగేరి ప్రధాని విక్టరి ఓర్బన్ ప్రభుత్వం స్వీడన్ ప్రవేశాన్ని ఆమోదించటానికి ప్రోటోకాల్ సమర్పించింది. దీన్ని పాలక పక్ష సభ్యులు వ్యతిరేకించటంతో ప్రతిష్టంభన ఏర్పడింది. కొత్త దేశాలకు నాటో సభ్యత్వం ఇవ్వాలంటే సభ్యదేశాలు ఏకగ్రీవంగా మద్దతు తెలపాలి. 31 మంది సభ్యదేశాలున్న నాటో కూటమిలో గత నెలలో తుర్కియే తన ఆమోదంతెలుపగా చివరిగా హంగేరి మద్దతు అవసరం పడింది. ఓటింగ్‌కు ముందు చట్టసభ సభ్యులనుద్దేశించి ఓర్బన్ మాట్లాడుతూ స్వీడన్, హంగేరిల సైనిక సహకారం, స్వీడన్ నాటో ప్రవేశం హంగేరి భద్రతను బలోపేతం చేస్తాయన్నారు. స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ హంగేరి రాజధానిలో ఆ దేశ ప్రధాని ఓర్బన్‌తో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిరి నట్లు ప్రకటించారు.స్వీడన్ నాటో బిడ్ ఆమోదాన్ని అధికారికంగా ఆమోదించటానికి అధ్యక్ష సంతకంఅవసరం.ఇది త్వరలో జరుగుతుందని భావిస్తున్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో నిర్మల, జైశంకర్‌ల పోటీ



హుబ్బళి, ఫిబ్రవరి 27: కేంద్ర మంత్రులు ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఇద్దరు మంత్రులు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభ ఎన్నికలకు పోటీచేస్తారని కేంద్ర మంత్రిప్రహ్లాద్‌జోషి తెలిపారు. అయితే ఎక్కడినుంచి వారు పోటీచేస్తారన్నది స్పష్టం చేయలేదు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కర్ణాటకనుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ గుజరాత్‌నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేబినెట్‌లో అత్యంత కీలకమైన శాఖలను వీరు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకూ రాజ్యసభలో ప్రాతినిధ్యం వహించిన వీరిని ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసేందుకువీలుగా బిజెపి హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. అయితే వారుప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలనుంచే లోక్‌సభకు పోటీచేస్తారా లేక మరే ఇతర స్థానం నుంచి అయినా పోటీచేస్తారా అన్నది మాత్రం స్పష్టం కాలేదు. రాజ్యసభకు కాకుండా ఈసారి లోక్‌సభకు పోటీచేయడం మాత్రం ఖాయం అని కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషీ స్పష్టం చేసారు.

# పతంజలి తప్పుడు ప్రకటనలపై సుప్రీం ఆగ్రహం




న్యూఢిల్లీ: ప్రముఖ ఆయుర్వేద సంస్థ పతంజలి ప్రకటనలపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం విచారించింది. అయితే తప్పుదోవ పట్టిస్తున్న పతంజలి ప్రకటనల విషయంలో ప్రభుత్వం ఇంతకాలం కళ్లు మూసుకుని కూర్చుందని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర స్థాయిలో మండిపడింది. అంతే కాదు. ఇలాంటి ప్రకటనల విషయంలో ఇంకా జాప్యం వద్దని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటూ కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది.పతంజలి తప్పుడు ప్రకటనలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇవాళ విచారణ జరిపింది. ఈ క్రమంలో తప్పుదోవ పట్టించే వైద్యం ప్రకటనల సమస్యకు పరిష్కారం కనుగొనాలంటూ కేంద్రం తరఫు న్యాయవాదిని అత్యున్నత న్యాయస్థానం కోరింది.ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్‌కు చెందిన పతంజలి ఆయుర్వేద సంస్థకు గతంలోనే సుప్రీం కోర్టు వార్నింగ్ ఇచ్చింది.హెర్బల్ ఉత్పత్తులపై మోసపూరిత ప్రకటనలు చేస్తే ఒక్కొక్క ఉత్పత్తిపై భారీ జరిమానా తప్పదని తెలిపింది. కంపెనీ చేస్తున్న నిరాధారమైన మోసపూరితమైన ప్రకటనలు ఆపివేయాలని, లేకపోతే ఒక్కొక్క ఉత్పత్తిపై కోటి రూపాయల చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరించింది. యాడ్స్‌ను నిలిపివేయాలని ఆదేశించింది.తమ ఉత్పత్తుల వల్ల కొన్ని వ్యాధులు నయం అవుతాయంటూ పంతంజలి కంపెనీ కొన్ని ప్రకటనలు ఇస్తూ వచ్చింది. ఈ ప్రకటనలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో కేసు వేసింది. ఆలోపతి వైద్యాన్ని, ఆ విధానాన్ని అనుసరించే డాక్టర్లను కించపరిచేలా నిరాధార ఆరోపణలు చేస్తున్న పతంజలి ఆయుర్వేద సంస్థ ఉత్పత్తులను, ఆ ఉత్పత్తుల వ్యాపార ప్రకటనలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. డాక్టర్లను కించపరిచేయాల ప్రకటనలను చేయవద్దని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ అసత్యప్రచారాన్ని అడ్డుకునే మార్గాన్ని కనిపెట్టాల్సిందిగా సుప్రీం కోర్టు కేంద్రం ప్రభుత్వానికి సూచించింది.

# సందేశ్ ఖాలీ పేదలకు భూముల అప్పగింత!



కొల్‌కత్తా, ఫిబ్రవరి 27:పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్ ఖాళీలో పేదలకు న్యాయం జరుగుతోంది. ఈ ప్రాంతానికి చెందిన పేదల భూములను ఆక్రమించిన వారి నుంచి 61 మందికి తిరిగి భూములను ప్రభుత్వం అప్పగించింది.పశ్చిమ బెంగాల్‌లోని ఉత్త 24 పరగణ జిల్లా సందేశ్ ఖాలీలో టీఎంసీ నేత షాజహాన్ షేక్ భూ ఆక్రమణలకు వ్యతిరేకంగా కొంతకాలంగా నిరసనలు కొనసాగుతున్నాయి. షాజహాన్‌షేక్,అతని అనుచరులకు ఇక్కడి పేదల భూమలను స్వాధీనం చేసుకున్నారని,మహిళలను లైంగికంగా వేధించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి.దీనిపై అధికారులు విచారణ చేపట్టి, 61 మందికి భూయజమాన్య హక్కులు అందేలా తిరిగి దక్కేలా చేశారని చూశారు. దీనికి ముందు పశ్చిమ బెంగాల్ పోలీసులు తృణమూల్ కాంగ్రెష్ నేత అజిత్ మైతీని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న తృణమూల్ నేత షాజహాన్ షేక్‌కు అజిత్ మైతీ సన్నిహితుడని సమాచారం మైతీని గ్రామస్థులు పట్టుకున్నారని ఒక అధికారి తెలిపారు.70కి పైగా ఫిర్యాదులు అందడంతో పోలీసులు షాజహాన్ షేక్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఎన్నికల వేళ బిజెడి టిక్కెట్లకు 10వేలకు పైగా దరఖాస్తులు



భువనేశ్వర్, ఫిబ్రవరి 27: సార్వత్రిక ఎన్నికలతో పాటు త్వరలో ఒడిశాలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేడీ నుంచి పోటీ చేసేందుకు 10 వేల మందికి పైగా దరఖాస్తు చేస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీలో 147ఎమ్మెల్యే స్థానాలు, 21ఎంపీ స్థానాలున్నాయి. వేలమంది బీజేడీ టిక్కెట్లను ఆశించడంపై ఆ పార్టీ హర్షం వ్యక్తం చేసింది.'రానున్న ఎన్నికల్లో ఎంతోమంది నిపుణులతో సహా 10 వేల మంది పైగా బీజేడీ టిక్కెట్ల కోసం ఎదురు చేస్తున్నారు. ఆరోసారి కూడా సీఎంగా నవీన్ పట్నాయక్ కొనసాగాలని ఒడిశా ప్రజలు కోరుకుంటున్నారు. వారి ఆశీస్సులతో ఎన్నికల్లో పార్టీ భారీ విజయాన్ని సాధిస్తుందని బలంగా నమ్ముతున్నాం' అని బీజేడీ రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి ప్రణబ్ ప్రకాశ్ దాస్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.2022 పంచాయతీ ఎన్నికల్లో బీజేడీ 52 శాతానికి పైగా ఓట్లను సాధించిందని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో తమ పార్టీ నంబర్ వన్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. నవీన్ పట్నాయక్ దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన సీఎంగా మొదటి స్థానంలో నిలిచినట్లు జాతీయ సర్వ నివేదించడమే నిదర్శనమన్నారు. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వేల మందిలో.. గెలుపు సామర్థ్యం,పార్టీ పట్ల విధేయత, ఇతర అంశాల ఆధారంగా ఎంపిక చేస్తామని బీజేపీ పేర్కొంది. వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో కాషాయ పార్టీ విమర్శలు గుప్పించింది. 'పరీక్షలు రాసేందుకు వేల మంది వస్తారు. కానీ, ఫలితాల్లో కొందరు మాత్రమే ఫస్ట్ దరఖాస్తులు రాగా.. కాంగ్రెస్ టిక్కెట్ల కోసం 3 వేలమంది ఆశిస్తున్నారు.

# దేశంలోనే వృద్ధ ఎంపీ షఫికర్ రహ్మాన్ బర్క్ కన్నుమూత



లక్‌నవ్,ఫిబ్రవరి 27: పార్లమెంటులో సీనియర్ సభ్యుడు, సమాజ్‌వాదీ పార్టీ నేత షఫికర్ రహ్మాన్ బర్క్ (93) కన్నుమూశారు.కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ..మొరాదాబాద్‌లోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుత పార్లమెంటులో అత్యంత వృద్ధ ఎంపీగా ఉన్న ఆయన.. యూపీలోని సంభల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో జులై 11, 1930న ఫికర్ రహ్మాన్ బర్క్ జన్మించారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన ప్రస్తుతం అదే స్థానం నుంచి పార్లమెంటులో కొనసాగుతున్నారు. అంతకు ముందు మొరాదాబాద్ ఎంపీగాను మూడుసార్లు పనిచేసిన ఆయన సంభల్ ఎంపీగా రెండోసారి గెలుపొందారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆ స్థానం నుంచి బర్క్‌ను బరిలో దించాలని ఎస్పీ ఇటీవల నిర్ణయించింది.పార్టీ సీనియర్ నేత మృతిపట్ల సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సంతాపం తెలియజేశారు. ఎస్పీ సీనియర్ నేత షఫికర్ రహ్మాన్ బర్క్ గతంలో పలు వివాదాస్పద వాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు.'వందే మాతరం'పై వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. తాలిబన్లను స్వాతంత్ర్య సమరయోధులతో పోల్చిన ఘటనలో కేసు కూడా నమోదయ్యింది. అఫ్గాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకోవడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు.


# రైల్వేలో సెంకండ్ క్లాస్, ఆర్డినరీ ఛార్జీల పునరుద్ధరణ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: భారతీయ రైల్వే శాఖ ప్రయాణికులకు ఊరట నిచ్చింది. కొన్నిరకాల రైళ్లలో పాత ప్రయాణ ఛార్జీలను పునరుద్ధరించింది.కొవిడ్ లాక్‌డౌన్ తర్వాత రైల్వే మెల్లగా ప్యాసింజర్ ట్రైన్ల పేర్లను మార్చడం మొదలు పెట్టింది. వాటి కొత్త పేర్ల ఆధారంగా ఛార్జీలు వసూలు చేస్తుండటంతో ఆర్డినరీ ఛార్జీలు పూర్తిగా అదృశ్యమయ్యాయి. దీంతో కనీస టికెట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సమానంగా ధరరూ.30కు చేరడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రైల్వేబోర్డు రివ్యూ మీటింగ్ నిర్వహించి కీలక నిర్ణం తీసుకుంది.తాజాగా సెకండ్ క్లాస్ ఆర్డినరీ రైళ్ల కనీస టికెట్ ధరను పాత రేట్ల లానే వసూలు చేయాని దిచీఫ్ బుకింగ్ రిజర్వేషన్ అధికారులకు మంగళవారం తెల్లవారు జామున సమాచారం అందింది. మెయిన్‌లైన్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్(ఎంఈఎంయూ)లో ఆర్డినరీ క్లాస్ టికెట్ ధరలు 50 శాతం వరకు తగ్గాయి. సాధారణంగా ఈ రైలు నంబర్లు సున్నాతో మొదలవుతుంటాయి. అన్ రిజర్వుడ్ ట్రాకింగ్ సిస్టమ్‌లోను వీటి ధరలు అప్‌డేట్ చేశారు. గతంలో ప్యాసింజర్ రైళ్లుగా సేవలందించి ఆ తర్వాత ఎక్స్‌ప్రెస్ స్పెషల్స్‌గా మారిన అన్నింటికీ ఈ మార్పు వర్తిస్తుంది.జూన్ 2022లో నైరుతీ రైల్వే మొత్తం 8 ప్యాసింజర్ స్పెషల్స్‌ను ఆన్ రిజర్వ్‌డ్ ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చింది. 2021 ఏప్రిల్‌లో ఇదే మొత్తం 20 రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లుగా చేర్చింది.200 కిలోమీటర్ల దూరానికి మించి ప్యాసింజర్ రైళ్లను నడపకూడదని నిర్ణయించింది. 2020లో మొత్తం 502 ప్యాసింజర్ రైళ్లను మార్చాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.

## రూ. 2.5 కోట్లు చెల్లించి 900 మంది ఖైదీలకు విముక్తి

# యుఎఇలో గొప్ప మనసు చాటుకున్న భారతీయ వ్యాపారవేత్త



దుబాయ్, ఫిబ్రవరి 27: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ప్రముఖ భారతీయ వ్యాపారవేత్త, మానవతావాది ఫిరోజ్ మర్చంట్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. సుమారు రూ. 2.5 కోట్లు చెల్లించడం ద్వారా యుఎఇ వ్యాప్తంగా 900 మంది ఖైదీలకు జైలు జీవితం నుంచి విముక్తి కల్పించారు. ఫిరోజ్ ప్యూర్ గోల్డ్ జువెలర్స్ యజమాని. వయసు 66 యేళ్లు. 2008లో స్థాపించిన 'ది ఫర్‌గాటెన్ సొసైటీ' కార్యక్రమం కింద ఆయన విస్తృత స్థాయిలో సేవలందిస్తున్నారు. ఖైదీలు చెల్లించాల్సిన సొమ్మును తాను చెల్లిస్తూ.. వారు కారాగారాల నుంచి విడుదలయ్యేలా చూస్తున్నారు. గత కొన్నేళ్లలో 20వేల మందికిపైగా ఆయన జైలు జీవితం నుంచి విముక్తి కల్పించారు. స్వదేశాలకు వెళ్లి పోయేందుకు వారిలో చాలామందికి ప్రయాణ టికెట్లుకూడా సమకూర్చారు. 2024లో మూడు వేల మంది ఖైదీలను విడుదల చేయించాలని ఫిరోజ్ లక్ష్యంగా పెట్టుకున్నారు.అందులోభాగంగా ఈ యేడాది ఇప్పటిదాకా 900మందిని కారాగారాల నుంచి బయటకు తీసుకొచ్చినట్లు ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# దేశంలో కరోనా తాజా కేసులు 125, మరో ఐదుగురు మృతి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి27: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 125 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,29,274కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,94,856మంది కోలుకోగా 934 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,484కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,007కి చేరగా,80,27,207 మంది వరకు కోలుకున్నారు.1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,17,574కి చేరింది.అందులో 68,45,460మంది కోలుకున్నారు.72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,962కి చేరింది.అందులో 40,55,471మంది కోలుకున్నారు.40,398మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,583కి చేరింది.అందులో 35,73,488మంది కోలుకున్నారు. 38,086మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,694మందికి కరోనా సోకింది. 21,21,916మందికోలుకున్నారు. 23,722మంది మరణించారు.

VMRDA
విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ
పత్రికా ప్రకటన
ఆన్‌లైన్ నెం.1167/0069/LP/VMRDA/2023, తేది. 26-02-2024
ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీ వేమనమండ వెంకట్ సీత రామరాజు మరియు ఇతరులు వారు విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి మండలం, కొండుపాలెం గ్రామం నందలి సర్వే సంఖ్యలు 49/9p, 14,15,16,17, 19p, 30, 31, 32, 33, 34, 35, 36, 37 & 50/20, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 40 & 551, 2, 3, 4, 5, 6, 7, 8, 9 to 30, 33, 34, 35, 36 లలో ఎకరములు 7.0073 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం. 1167/0069/LP/VMRDA/2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.
కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.
సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

SMFG IndiaCredit
SMFG INDIA CREDIT COMPANY LIMITED
(formerly Fullerton India Credit Company Limited)
కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై-400051.
డిమాండ్ నోటీసు
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ("ది యాక్ట్") క్రింద మరియు ఏర్పాట్లు అనుసరించి మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 ("ది రూల్స్") చట్టం క్రింద దిగువ సంతకందారుడు SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) (SMFG ఇండియా క్రెడిట్) యొక్క అధీకృత అధికారి అయినందున మరియు చట్టం సెక్షన్ 13(12) నిబంధన 3తో చదువబడే క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు) సంబంధిత నోటీస్(లు)లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ అందుకొన్న తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్(లు) జారీ చేసారు. దిగువ సంతకందారుడు, రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీస్(లు) యొక్క సర్వీస్ తప్పించుకొంటున్నాడు(ర)నే కారణం నమ్ముతుండడంతో నిబంధనల ప్రకారం నోటీస్ యొక్క సర్వీస్‌ను జిగురు అంటింపు మరియు ప్రచురింపచేయడం చేస్తున్నారు. డిమాండ్ నోటీస్(లు) యొక్క విషయాలు ఈ దిగువ పేర్కొనబడిన విధంగా:

| రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం |
| --- | --- |
| 1. శ్రీ వెంకటరమణ హెల్త్ కేర్ సెంటర్. 2. మలక వెంకట రమణ. 3. మలక భవానీ | 13వ ఫిబ్రవరి, 2024. రూ.26,36,657/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ముప్పై ఆరు వేల ఆరువందల మరియు యాభై ఏడు మాత్రమే) 06వ ఫిబ్రవరి, 2024 నాటికి |
| స్థిరాస్తి వివరణ/తనఖా పెట్టబడిన ఆస్తులు | |
| GVMC విశాఖపట్నం యొక్క పరిధిలో కంచరపాలెం వార్డు యొక్క సర్వే నం.9/1చే కవర్డ్ అయిన ప్లాట్‌నం. A-7 లో నిర్మించబడిన సాయి వెంకటేశ్వర రెసిడెన్సీ యొక్క మునిసిపల్ ASST నం. 69500/6943 ఇం.నం.36-46-4/14/12 కలిగిన 3వ అంతస్తులో 820చ. అడుగులు (700+120) కొలతల ఫ్లాట్ నం. 14 & 13 భాగంతో కలిపి 697.20 చ.గజాల యొక్క మొత్తం విస్తీర్ణంలో 34 చ.గజాల యొక్క విస్తీర్ణం యొక్క అనిర్దేశిత మరియు అవిభాజ్య స్థలం మొత్తం ఆస్తి అదంతా. మొత్తం యొక్క సరిహద్దులు: తూర్పు: వివి స్వామీనాథరెడ్డికి చెందిన ప్లాట్ నం. A-8. దక్షిణం : కంచరపాలెం యొక్క మెయిన్ రోడ్. పడమర : కె.వి.రామరాజు ప్రహరీ గోడ మరియు ఖాళీ స్థలం. ఉత్తరం : వి.రవీంద్రనాథరెడ్డికి చెందిన ఖాళీ స్థలం యొక్క ప్లాట్ నం. A-6. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నం. 14 & 13 భాగం యొక్క సరిహద్దులు : తూర్పు: కామన్ కారిడార్. దక్షిణం : మూడవ అంతస్తులోని ఫ్లాట్ నం. 13. పడమర : బహిరంగం. ఉత్తరం: మూడవ అంతస్తులోని ఫ్లాట్ నం.15. | |

రుణగ్రహీత(లు) ఇందుమూలముగా సూచించునది ఏమనగా డిమాండ్ నోటీస్(లు) అనుసరించి అందులో పేర్కొనబడిన దానిలోని డిమాండ్ మొత్తాన్ని, ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ధర మరియు ఖర్చులు చెల్లింపు యొక్క రియలైజేషన్ తేదీ వరకు చెల్లించవలసినదిగా తెలుపడమైనది. రుణగ్రహీత(లు) SMFG ఇండియా క్రెడిట్ ఒక సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకొన్న రుణ సౌకర్యం రుణగ్రహీత(లు)చే తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినందున స్థిరాస్తి/ఆస్తులు సెక్యూర్డ్ రుణం అని గుర్తించి గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దేశిత సమయంలో, వారి రుణబాధ్యతను నిర్వర్తించడంలో ఒకవేళ విఫలమైతే, SMFG ఇండియా క్రెడిట్ చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించే హక్కు ప్రకారం సెక్యూర్డ్ ఆస్తి(లు) స్వాధీనం చేసుకొనుట, చట్టం క్రింద ఆస్తి దాని విక్రయం ద్వారా బదిలీ లేదా చట్టం క్రింద అందుబాటులోని ఏ ఇతర రెమిడీ ఉపయోగించడం అందులోని నిబంధనలు ప్రకారం మరియు చెల్లింపు రియలైజ్ వరకు అపరిమిత హక్కు కలిగి ఉన్నట్టుగా తెలియజేయడమైనది. SMFG ఇండియా క్రెడిట్, ఆస్తి విక్రయం లేదా బదిలీ హక్కు అమలుపరిచే ముందుగానే, సెక్యూర్డ్ ఆస్తి(లు)ని అటాచ్ మరియు లేదా సీల్ చేసే అధికారం కూడా కలిగి ఉంది. సెక్యూర్డ్ (ఆస్తి(లు) విక్రయానికి సంబంధించి SMFG ఇండియా క్రెడిట్, ఇతర చట్టం క్రింద అయినా అందుబాటులో ఉన్న అన్ని ఇతర రెమిడీలు ప్రకారం స్వతంత్రంగా మరియు అదనంగా రెమెడీ అనుసరించి తనఖాపెట్టిన ఆస్తులు విలువ చెల్లింపవలసిన బకాయిల చెల్లింపుకు సరిపోకపోయినట్లయితే మిగిలిన రుణబకాయిలను వసూలు చేసుకోవడానికి SMFG ఇండియా క్రెడిట్‌కు ప్రత్యేకంగా చట్టపరమైన చర్యలను చేపట్టడానికి హక్కు కలిగి ఉంది. రుణగ్రహీత(లు) దృష్టికి చట్టం యొక్క 13(8) సెక్షన్ ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందగల కాల లభ్యత మరియు తదుపరి చట్టం యొక్క సెక్షన్ 13(13) వలన రుణగ్రహీత(లు) సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని/ఆస్తుల విక్రయానికి లేదా ఎటువంటి విక్రయ బదిలీలు, లీజు లేదా ఏమైనా (సాధారణ వ్యాపార వ్యవహారాలు తప్ప) SMFG ఇండియా క్రెడిట్ యొక్క ముందు రాతపూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ అసెట్స్‌పై వ్యవహరించడం నిషేధించడమైనది. SMFG ఇండియా క్రెడిట్‌కు విరుద్ధంగా వర్తించినట్లయితే సదరు చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద అటువంటి నేరాలకు శిక్ష అనుభవించక తప్పదు. డిమాండ్ నోటీస్ యొక్క కాపీ దిగువ సంతకందారుని వద్ద అందుబాటులో ఉంచడమైనది మరియు రుణగ్రహీత(లు) కావాలనుకొంటే కాపీని కార్యాలయ సాధారణ పనివేళలలో ఏ రోజైనా పొందవచ్చును.
ప్రదేశం : విశాఖపట్నం తేది: 28.02.2024 సం/- అధీకృత అధికారి.
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కం.లిమిటెడ్)

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానాలు



దేవాదాయశాఖ మంత్రికి శివరాత్రి ఆహ్వానం అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి జిల్లాలోని నాయకులతో పాటు రాష్ట్ర స్థాయి నాయకులకు ఆహ్వానాలు పలుకుతున్నారు.స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మరి కొందరు సభ్యులు కలసి ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు.మంగళవారం వారు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు ఆహ్వాన పత్రికను అందించారు. ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విమానాశ్రయంలో కలసి అందించారు. అలాగే జిల్లాకు చెందిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఆహ్వాన పత్రికలతో పాటు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,టిటిడి చైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ.ఎస్‌పి మల్లిక్ ఖర్గే కి ఆహ్వాన పత్రికలు అందించారు. గత ఏడాది ఉమ్మడి చిత్తూరుజిల్లాగా ఉండటంతో స్వామి అమ్మవార్లకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వామి అమ్మవార్లకు ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలను అందించారు.ప్రస్తుతం జిల్లా మారింది కాబట్టి ఎవరు పట్టువస్త్రాలు అందిస్తారనేది వేచి చూడాలి. మార్చి 3నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.మంగళవారం నెల్లూరుకు చెందిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రికలు అందించారు. అలాగే సంబంధిత దేవాదాయశాఖ మంత్రి సత్యనారాయణకు ఆహ్వాన ప్రతిక అందించారు.

**భక్తుల సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వండి: కొట్టు** మంగళవారం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందించినపుడు ఆయన స్పందిస్తూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడుస్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో మహాశివరాత్రికి లక్షలాది మంది భక్తి శ్రద్ధలతో కదలి వస్తారు. అధికారులు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మౌళిక సదుపాయాలతో పాటు సుదర్శనం, సత్వర దర్శనం ఏర్పాటుచేయాలన్నారు. విమర్శలు,ఆరోపణలకు అతీతంగా ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని పండగను నిర్వహించాలని సూచించినట్లు తెలిసింది.ఈ సందర్భంగా మంత్రులకు శివయ్య ప్రసాదాలతో పాటు శివరాత్రి ఆహ్వాన పత్రికలను అందించారు.వారితోపాటు ఎఇఒ ఏకే ధనపాల్, భోర్డు పార్టీ సభ్యులు నరసింహారాజు(నంద) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉండాలి

## -నారా భువనేశ్వరి పిలుపు

**సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఓటును ఆయుధంగా ఉపయోగించాలని నారా భువనేశ్వరి కోరారు. త్వరలో జరుగనున్న ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. సాలూరులో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌ను ఆమె మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి ప్రజలను, టీడీపీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ళుగా వైసీపీ ప్రభుత్వం టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించిందని ఆరోపించారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నారనే అక్కసుతో సాక్షాత్తూ నారా చంద్రబాబునాయుడినే అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో నిర్బంధించారని కూడా ఆరోపించారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని, ఓటును ఆయుధంగా మలుచుకుని వైసీపీని ఇంటికి సాగనంపాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చంద్రబాబు పాలన వస్తేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొంటూ పోలింగ్ సమయంలో అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వాటిని ఛేదిస్తూ ముందుకెళ్ళాలని ఆమె టీడీఈ క్యాడర్‌కు సూచించారు. సాలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గుమ్మిడి సంధ్యారాణి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 20 మంది వైఎస్సార్సీ నేతలకు గన్‌మెన్లు తొలగింపు

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లాలో 20 మంది వైకాంగ్రెస్ నేతలకు అనధికారికంగా ఇచ్చిన గన్‌మెన్‌లను ప్రభుత్వం తొలిగించింది. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలకు భద్రత కల్పించే అంశంలో ప్రభుత్వం వివక్ష చూపుతోందంటూ ఎన్నికల సంఘం(ఈసీ)కి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఫిర్యాదు చేసారు.అధికార పార్టీ వారికి 2+2 నుంచి 4+4 వరకు గన్‌మెన్‌లను కేటాయిస్తూ , ప్రతిపక్షాలకు 1+1 మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు.ఇది ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపుతుందన్నాని చెప్పారు.దీన్ని సరిదిద్దేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈసీ ఆదేశాలతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# ఎపి ఉపాధ్యాయ అర్హత పరీక్షలు -2024 ప్రారంభం

## - మార్చి 6వరకు కొనసాగింపు

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్షలు(టెట్)-2024 మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. నేటి నుంచి మార్చి 6వరకు టెట్ పరీక్షలు జరుగాయి. ఇందులో పేపరు- 1 నేటి నుంచి మార్చి1వ తేది వరకు జరుగుతంది .పేపర్-2ఏ మార్చి 2,3,4,6 తేదిల్లో పేపర్-2బి మార్చి 5న ఉదయం. పేపర్-2బీ మధ్యాహ్నం జరుగనున్నాయి.ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈ పరీక్షలకు 2,67,559 మంది అభ్యక్థులు హాజరవుతున్నారని పాఠశాల విద్యా శాఖ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు తెలంగాణాలో 3, కర్ణాటకలో ,తమిళనాడులో 2, ఒడిశాలో 2 చొప్పున పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్నొన్నారు.దివ్యాంగ అభ్యర్థులు పరీక్ష రాయ డానికి వీలుగా స్క్రైబ్‌ను ఏర్పాటు చేసా మని, గర్భిణులు సమీపకేంద్రాల్లో పరీక్ష రాసుకోవడానికి వెసులుబాటు కల్పించామని వెల్లడించారు.వారు ముందుగానే పరీక్షా కేంద్రం సమాచారం అందించాల్సి బాధ్యతను గుర్తించాలని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు.ఇక హైకోర్టు ఆదేశాన్ని అనుసరించి బీఈడీ అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు,డీఈడీ అభ్యర్థుల ఎస్‌జీటీ పోస్టులు టెట్ మాత్రమే రాయాల్సి ఉంది.టెట్ జరిగే అన్ని రోజులు ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు కమీషనరేట్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ 9505619127, 970565549లను సంప్రదించవచ్చు.టెట్ మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతుంది. కంప్యూర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో జరుగుతున్న ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 120 సెంటర్లు ఏర్పాటుచేసారు.

# ఆర్టీసి బస్సులో కొండకు మద్యంబాటిళ్లు

## - దొంగలెవరో తేల్చక ప్రయాణీకులకు అవస్థలు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు వస్తున్న ఓ ఆర్టీసి బస్సులో మద్యం బాటిళ్ళు అలిపిరి తనికీ కేంద్రంలో పట్టుబడ్డాయి, ఈ సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. అయితే ఏకంగా తనిఖీకేంద్రంలో భద్రత సిబ్బంది బస్సును క్రిందనే ఆపివేసి ప్రయాణీకులను తీవ్ర ఇబ్బందులు పెట్టారు. అయితే బస్సులో మద్యం బాటిళ్ళను ఎవరు తీసుకెళుతున్నారనేది తేల్చడంలో భద్రత సిబ్బంది తలమునకలయ్యారు. అసలు మద్యం బాటిళ్ళు స్థానికులు ఎవరో తీసుకొచ్చినట్లు తెలుస్తున్నా భక్తులను ఇబ్బందులు పెట్టడం మాత్రం ఆగ్రహానికి గురిచేసింది.

# పెనుగొండలో రెండవ అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సు

## స్థానిక కళాశాలలో ముమ్మర ఏర్పాట్లు, ప్రాంగణమంతా తెలుగు తోరణాలు




**ప్రభాతవార్త : పెనుమంట్ర (పెనుగొండ).** పశ్చిమ గోదావరి జిల్లా,పెనుగొండ ఎస్.వి.కె.పి.అండ్ డాక్టర్ కె.ఎస్.రాజు డిగ్రీ కళాశాలలో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు సంపద సంయుక్త ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం సందర్భంగా రెండు రోజులు పాటు మధుర భాషా తెలుగు తీయదనాలను పంచేందుకు తెలుగు భాషా పండితులను, ప్రముఖులను ఆహ్వానించారు ఈ నెల 28,29 తేదిలలో కార్యాక్రమాలను పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 9.30 నిమిషాలకు కళాశాల ప్రిన్సిపాల్ వై.వి.వి.అప్పారావు అధ్యక్షతన తొలి సభాకార్యాక్రమం జరుగుతుంది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ నడుపల్లె శ్రీరామరాజు ప్రారంభోపన్యాసం చేస్తారు.ముఖ్య అతిధిగా ఆచార్య కె.పద్మరాజు పాల్గొంటారు.తెలుగు భాషా చరిత్ర పరిణామం,తెలుగు భాషా పరిరక్షణ ఆవశ్యకత,సూచనలు,తెలుగు భాషా ఉద్యమం,ఆధునిక పోకడలు,తెలుగులో జరుగుచున్న పరిశోధనలు,సాంకేతికత వినియోగం తదితర అంశాలపై దాదాపు 20 మంది తమ పరిశోధన పత్రాలను అందించటమే కాకుండా మాట్లాడతారు.సప్తస్వర అవధానం,స్వరవీణాపాణి అందిస్తారు. తెలుగు సంపద సలహాదారు డాక్టర్ మూర్తి రేమళ్ళ ఈ కార్యాక్రమాన్ని నిర్వహిస్తారు. 29వ తేదిని జరిగే కార్యాక్రమంలో రాజరాజనరేంద్ర ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు మాతృభాషాలో బోధన సామాజిక ఆవశ్యకత అనే అంశంపై ఈశ్వర్ రెడ్డి,ఎల్.వి.కె.రెడ్డి,వార్తా అసోసియెట్ ఎడిటర్ హైదరాబాద్‌కు చెందిన ఎ.వి.వి. ప్రసాద్ మాట్లాడతారు.జనరంజకంగా తెలుగు భాషా వ్యాప్తి తెలుగులో ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై ఉపన్యాసిస్తారు.ముగింపు సభకు ప్రిన్సిపల్ అప్పారావు అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిదిగా నన్నయ్య యూనివర్సిటి రిజిస్ట్రార్ జి.సుదాకర్ ముఖ్య అతిదిగా పాల్గొంటారు. రంకిరెడ్డి రామమోహన్‌రావు,డాక్టర్ కె.వి.డి.వరప్రసాద్ సదస్సు నివేదిక అందిస్తారు.

# రైల్వేలో భద్రతకే అత్యధిక ప్రాధాన్యత

## - రైల్వే డివిజన్‌లో రూ.144 కోట్లతో 24 అండర్ పాస్ వంతెనలు ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ భద్రతకు సంబంధించి ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యత కొనసాగుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి. రైల్వే భద్రతా చర్యల్లో భాగంగా మానవ రహిత, సహిత లెవెల్ క్రాసింగు గేట్లన్నింటినీ తొలగించి వాటి స్థానంలో ఆర్‌యుబి/ఆర్‌ఒబిలను నిర్మిస్తున్నామని, ఇందులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో 24 ప్రాంతాల్లో సగటున రూ.4 నుంచి 06 కోట్ల రూపాయల చొప్పున రూ.144 కోట్ల రూపాయల వ్యయంతో అనంతపురం జిల్లాలో 08, అన్నమయ్య జిల్లాల్లో 08 కర్నూలు, 02, కడప 02, నారాయణ పేట02, తిరుపతి 01, చిత్తూరు 01 చొప్పున మొత్తం 24 ప్రాంతాల్లో నిర్మించిన రైల్వే అండర్‌పాస్ వంతెనలు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా కర్నూలు జిల్లాలోని, ఆధోని రెవెన్యూ డివిజన్ పరిధిలో నగరూర్-ఆస్సరి స్టేషన్‌ల మధ్య కిలోమీటర్ నెంబర్ 483/1-2 వద్ద గల సున్నితమైన ఎల్‌సి నెంబర్ 193ను ఆర్‌యుబిగా మార్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చీఫ్ టిక్కెట్ ఇన్స్‌పెక్టర్ కె.ప్రసాద్ మాట్లాడారు.

# టిడిపి సమన్వయ కమిటీ సమావేశంలో జనసైనికుల వీరంగం



అంబాజీపేటలో విలేకరులతో మాట్లాడుతున్న సుజన కృష్ణరంగారావు

## టిడిపి నాయకుడి కారు అద్దాలు ధ్వంసం.. కుర్చీలు, బల్లలను ఎగరవేసిన జనసైనికులు

## పార్టీ శ్రేణులు అభ్యంతరాలు, ఆందోళనలను అధిష్ఠానం దృష్ఠికి తీసుకువెళ్తాం..

## జోనల్ కో-ఆర్డినేటర్ సుజయ కృష్ణ రంగారావు

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త.:**టీడీపీ,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తల అభ్యంతరాలు,నిరసనలను టీడీపీ అధిష్ఠానం దృష్ఠికి తీసుకువెళ్తానని టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ సుజి కృష్ణ రంగారావు చెప్పారు.రానున్న ఎన్నికలను సందర్భంగా టీడీపీ,జనసేన పార్టీల ఉమ్మడి పొత్తులో బాగంగా పి.గన్నవరం అసెంబ్లీ ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థిగా టీడీపీకి చెందిన సరిపల్లి రాజేష్ ( మహాసేన రాజేష్) పేరును ఈ నెల 24న ప్రకటించడంతో ఇరు పార్టీలనుండి నిరసనలు వ్యక్తం అయ్యాయి. రాజేష్ అభ్యర్థిత్వాన్ని మార్చాలని పెద్ద ఎత్తున టీడీపీ,జనసేన పార్టీల శ్రేణులు ఆందోళనలు చేపట్టారు.రాజేష్ అభ్యర్థిత్వాన్ని మార్చకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటామని హెచ్చరించాయి.దీంతో టీడీపీ అధిష్ఠానం నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అమలాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గాల జోనల్ కో-ఆర్డినేటర్,మాజీ మంత్రి సుజి కృష్ణ రంగారావు మంగళవారం అంబాజీపేటకు వచ్చారు.స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ కళ్యాణ మండలంలో పి.గన్నవరం,అంబాజీపేట, అయినవిల్లి, మామిడి కుదురు మండలాల సమన్వయ కార్యకర్తలతో విడివిడిగా మాట్లాడు తున్న సమయంలో జనసైనికుల ఒక్కసారిగా సమావేశపు హాలులోకి వచ్చి కుర్చీలు,బల్లలను ఎత్తిపడేసారు.మహాసేన రాజేష్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. మహాసేన రాజేష్ మాకొద్దంటూ ఆందోళన చేపట్టారు.ఆందోళన వ్యక్తం చేస్తున్న జనసైనికులను సముదాయించేందుకు పి.గన్నవరం టీడీపీ కన్వీనర్ గంటి హరీష్ మాథూర్ ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.ఈ సమయంలో హరీష్‌మాథూర్ కారు ముందు,వెనుక అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు బద్దలు కొట్టారు.దీంతో మరింత ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది.స్థానిక పోలీసులు రంగప్రవేశం చేయడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. అనంతరం టీడీపీ,జనసేన పార్టీలకు చెందిన ఐదుగురు సభ్యులు చొప్పున పదిమందితో సుజన కృష్ణ రంగారావు సమాలోచన చేసారు. అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా కార్యదర్శి,ఉపాధ్యక్షుడు వాసంశెట్టి కుమార్, శిరిగినీడి వెంకటేశ్వరరావులతో కలిసి మీడియాతో మాట్లాడారు.టీడీపీ,జనసేన పార్టీలశ్రేణుల నుండి సేకరించేందుకు అభిప్రాయాలను పార్టీ అధిష్ఠానం దృష్ఠికి తీసుకువెళతానన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షులురాలు రెడ్డి అనంతలక్ష్మి,నియోజకవర్గ పరిశీలకులు సుభాన్,నాలుగు మండలాల టీడీపీ శ్రేణులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# భోళాశంకరుని సన్నిధిలో రంగవల్లులు: విద్యుత్ దీపాలు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** దక్షిణకైలాసంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబౌతోంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆలయంలో అడుగుపెట్టిన వెంటనే సంప్రదాయాలకు పెద్దపీట వేసినట్లు రూపుదిద్దుతున్నారు. వారం రోజుల నుంచి ఆలయం లోపల విద్యుత్ దీపాలంకరణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆలయం అంతా రంగు రంగుల ముగ్గుల మయం చేస్తున్నారు. ఇక విద్యుత్ దీపాలంకరణలో చూడటానికి వేయి కళ్ళు చాలవన్నట్లు మారింది. ఆలయంలో ఎటు చూసినా ముస్తాబులే ముస్తాబులు అన్నట్లు మారింది. ఇక బిక్షాల గాలిగోపురానికి అమర్చిన 'ఓం నమఃశివాయ'అనే నూయాన్ లైటింగ్,విద్యుత్ దీపాల తోరణాలు ఇటు తేరువీధి, అటు బజారువీధులను పాల వెలుగుల్లా మార్చేసింది. కృష్ణారెడ్డి మండపం వద్ద బస్సులు దిగే భక్తులకు ఆలయం ఎక్కడో మార్గదర్శక సూచకంగా ఉంది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి విద్యుత్ అలంకరణలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఊరంతా పండగ అన్నట్లుమారింది.ఆలయం నుంచి ఇటు కుమారస్వామి కొండ వరకు స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెనలపై నాలుగుమాడావీదుల్లో విద్యుత్ తోరణాలు పట్టణానికి ప్రత్యేకంగా ఉన్నాయి. ఈ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఇఓ వికె సాగర్‌బాబు సూచనల మేరకు ఇంజనీరింగ్‌అధికారులు పర్యవేక్షించుకుంటూ శివరాత్రిని బ్రహ్మాండంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత అభివృద్ధికి పెద్ద పీట వేసారు. ఈ ఏడాది గతంలో ఎక్కడా లేని విధంగా దేవస్థానం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. రూ.1.4కోట్లతో నాలుగు మాడావీధుల్లో విద్యుత్ దీపాలు, అలాగే సుమారు రూ.40లక్షలతో దిగువ సన్నిధివీధిలో తారు రోడ్డు, అంతకు ముందు మురుగునీటి కాలువలు, ఇక తేరువీధి నుంచి సన్నిధివీధికి కొత్తగా రోడ్డు ఏర్పాటు, ఇక వచ్చిన భక్తులు సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించటానికి ధూర్జటి కళాప్రాంగణాన్ని రాజగోపురం పక్కన ఏర్పాటు చేసారు. భక్తులు రాత్రి రాజగోపురం పక్కన రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని సాలకట్ల తెప్పోత్సవాలు -పలు ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయంసంధ్యవేళ ఐదురోజులు తెప్పలపై విహరించడం ఆనవాయితీ. ఈ ఏడాది మార్చి 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదు రోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటి రోజు మార్చి 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్ర మూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపుచేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు,జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరిలాహిరిలో"అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు మార్చి 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణినీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది. తిరుమలలో జరగనున్న వార్షిక తెప్పోత్సవాలకు సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారిచేసింది. గృహస్థభక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ఈ తెప్పోత్సవాల్లో పాల్గొనే భాగ్యం కల్పించారు.



## స్వామివారికి మొక్కులు తీర్చుకున్నా

### - తమిళనాడు దివంగత సిఎం జయలలిత సన్నిహితురాలు శశికళ



**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకుని ,అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత ప్రాణస్నేహితురాలు శశికళ తెలిపారు. అవినీతిఅక్రమాల కేసులో జైలుకెళ్ళి బయటకు వచ్చిన శశికళ రెండవసారి మంగళవారం తిరుమలకు వచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆమె మంగళవారం వేకువజామున వెంకన్న అర్చనసేవలో తన అనుచరులతో కలసి పాల్గొన్నారు. టిటిడి అధికారులు ఆమెకు దర్శనం ఏర్పాట్లుచేసి దేవదేవుడి ఆశీస్సులందజేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆమె మీడియాతో ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయారు. కాగా జయలలితకు చెందిన బంగారు నగలు, ఆభరణలు ,నగదు బెంగుళూరు న్యాయస్థానం వేలంకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శశికళ సోమవారం రాత్రి తిరుమలకు చేరుకుని మంగళవారం వేకువజామున అర్చనసేవలో పాల్గొనడం విశేషం.

## దాతల విజ్ఞప్తిమేరకే ముంబైలో శ్రీవారి కల్యాణం

### - విమాన ఖర్చులు దాతలవే: టిటిడి బోర్డు సభ్యులు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం ముంబైనగరంలో దాతల ఖర్చుతోనే జరిపించారని, ఇందుకు దాతల విజ్ఞప్తితోనే వారి ప్రత్యేక విమాన ఛార్జీలతోనే టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరయ్యారని టిటిడి బోర్డు సభ్యులు నెరుసు నాగసత్యం, యానాదయ్య, తిప్పే స్వామి, అశ్వర్థనాయక్ తెలిపారు. ముంబైలో స్వామికల్యాణానికి హాజరైన ఉదంతంపై టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి చేసిన విమర్శలపై బోర్డు సభ్యులు మంగళవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించి తీవ్రంగా ఖండించారు. టిటిడి స్వామివారి కల్యాణాన్ని నిర్వహించడం కొత్తేమీ కాదని, అయితే ఆ కల్యాణానికి టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరుకావడం కూడా రాద్ధాంతం చేయాల్సిన పనిలేదన్నారు. ఇందులో వాస్తవాలు తెలుసుకోకుండా ఆనం వెంకటరమణారెడ్డి విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. ఆయన ఆరోపణలు, విమర్శల్లో వాస్తవం లేదన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే విజ్ఞప్తి మేరకు హిందూ ధర్మప్రచారంలో భాగంగా దాతల విభాగంలో ఫిబ్రవరి 25న ముంబైలో కల్యాణోత్సవం జరిపించామాన్నారు. పూర్తిగా దాతల ఆధ్వర్యంలో ఏర్పాటైందన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న దేవులపల్లి అమర్

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న సేవలో క్రికెట్ క్రీడాకారుడు ఆశిష్‌రెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** క్రికెట్ క్రీడాకారుడు ఆశిష్‌రెడ్డి దంపతులు మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఫిబ్రవరి నెలలోనూ రికార్డు స్థాయి హుండీ ఆదాయం

### -వెంకన్నకు వరుసగా 4కోట్లు పైమాటే కానుకలు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా ఫిబ్రవరి నెలలో 28రోజులు మాత్రమే ఉంటాయి. ఈ ఏడాది 29రోజులు నెలగా రావడంతో లీపుసంవత్సరంగా పరిగణిస్తారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి లీపుసంవత్సరంలో ఫిబ్రవరి నెల హుండీ ఆదాయం 27రోజులకు సరాసరి వందకోట్లు రూపాయలు చేకూరింది. ఈనెలలో వరుసగా ప్రతిరోజూ 4కోట్లు రూపాయల వరకు కానుకల రూపంలో భక్తులు తమ మొక్కుబడులుగా హుండీకి సమర్పించుకున్నారు. ఈనెల 12వతేదీ 5.48కోట్లు రూపాయలు, 25న 5.09కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. ఇక 13వతేదీ హుండీకి కానుకల రూపంలో 4.55కోట్లు రూపాయలు, 4న 4.36కోట్లు, 9న 4.31కోట్లు, 15న 4.03కోట్లు, 17వతేదీ 4.17కోట్లు రూపాయలు, 18న 3.96కోట్లు, 22న 3.95కోట్లు, 26న 3.73కోట్లు ,19న, 20వతేదీల్లో వరుసగా ,3,61కోట్లు, 3,60కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. ఇలా 27రోజులకు సరాసరి 99కోట్లు రూపాయలు ఆదాయం హుండీలో కానుకల రూపంలో చేకూరింది. ఇక రోజువారీగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తుల సంఖ్య సరాసరి 75వేలమంది ఉన్నారు. 16వతేదఈ 77,483మంది భక్తులు, 25న 76,577మంది భక్తులు, 26న 70వేలమంది భక్తులు, మంగళవారం సాయంత్రానికి 49వేలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగలిగారు. 27వతేదీ వరకు 18లక్షలమంది భక్తులు ఏడుకొండల స్వామిని దర్శించుకున్నారు. లీపుసంవత్సరంలోనూ 22లక్షలమందివరకు భక్తులు సంఖ్య చేరుతుందని అంచనావేస్తున్నారు. కలియుగవైకుంఠవాసుడు ,ఆపదమొక్కులవాడు వడ్డీకాసుల వెంకన్నకు కానుకల రూపంలో భక్తులు సమర్పించుకుంటున్న హుండీ ఆదాయం రోజురోజుకూ రెట్టింపవుతోంది. ఇప్పటికే ప్రతినెలా 110కోట్ల రూపాయలు ఆదాయం తగ్గకుండా చేకూరుతున్న హుండీ ఆదాయం లీపునెల ఫిబ్రవరిలోనూ వందకోట్లు లభించింది. గత ఏడాది ఫిబ్రవరి నెలలో28రోజులకుగాను 18.42లక్షలమంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకోగా 114.29కోట్లు రూపాయలు హుండీ ఆదాయం చేకూరింది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 28 ఫిబ్రవరి, 2024


## వైజాగ్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడిగా కాయల వెంకటరెడ్డి



8లో

## శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతరోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు



8లో

## ఫ్లోటింగ్ బ్రిడ్జి అలలకు కొట్టుకుపోయింది..



### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సటైర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఇటీవల గొప్పగా ప్రారంభించిన ఫ్లోటింగ్ బ్రిడ్జిని అబ్బాయి ప్రారంభించిన బస్ బే గాలికీ ఎగిరిపోయింది. బాబాయ్ రిబ్బన్ కట్ చేసిన బీచ్‌రోడ్డు ఘనంగా ప్రారంభించిన ఫ్లోటింగ్ బ్రిడ్జి అలలకు కొట్టుకుపోయింది. మూడు ముక్కలాట బ్యాచీ పనులన్నీ ఇంతే అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సటైర్ వేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో బిజేపీకి ఓట్ బ్యాంక్ పెరిగింది

**బీజేపీ మతత్వ పార్టీ కాదు... దేశ నిర్మాణం మోదీ లక్ష్యం -ప్రాంతాల పేరుతో నష్టం కలిగించే ప్రయత్నాలు -యూపిఐ లావాదేవీల్లో భారత్ ప్రపంచంలో నెంబర్ ఒన్‌గా నిలిచింది -రాబోయే కాలంలో ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు -కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్**



8లో




## మార్చి 2న నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారుల టిడ్కో ఇల్లుల గృహప్రవేశం

**95శాతం పనులు పూర్తవడం జరిగింది -టిడ్కో ఇల్లుల లబ్ధిదారులకు స్పష్టం చేసిన ఆడారి ఆనందకుమార్**





8లో

## విశాఖ సిగలో మరో మణిహారం



8లో

**ఆర్కే బీచ్‌లో సముద్రంపై అలా తేలుతూ నడవచ్చు అనుకుంటే ఒక్కరోజుకే తేలిపోయింది -1.60కోట్ల వ్యయంతో నిర్మించిన ఫ్లోటింగ్ బ్రిడ్జిని ఒక్క రోజు వ్యాలీడితో దృఢత్వ నైపుణ్యం ఏంటో మరోసారి రుజువు చేశారు -ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సైటెర్**



క్లస్టర్ ప్రవాస యోజనలో భాగంగా భారత్ రైజింగ్ ఎలైట్ మీటింగ్ (మేధావుల సదస్సు) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి మంగళవారం విశాఖపట్నం విమానాశ్రయానికి మాజీ జాతీయ అధ్యక్షులు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ని కలిసి స్వాగతం పలకడం జరిగింది -విశాఖపట్నం, ప్రభాతవార్త



నారా భువనేశ్వరిని విశాఖ ఎయిర్పోర్టులో మర్యాదపూర్వకంగా కలిసిన గంటా శ్రీనివాసరావు గంటా శారద

## విశాఖలో విష సంస్కృతి జగన్‌రెడ్డి చలువే...

**తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి**



8లో

## అబద్ధాలు, మోసాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ..



**రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత**

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అబద్ధాలు మెసాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ అని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దండుపాళ్యం బ్యాచ్‌తో జగన్ సభలు నిర్వహిస్తున్నాడు విశ్వసనీయత అనేది లేని వ్యక్తి జగన్ అబద్దాలు మోసాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చని వ్యక్తి జగన్‌రెడ్డి అని అన్నారు. మద్యం లేకుండా చేసి జగన్ ఓట్లు అడుతానని అన్నారు. కొత్త మద్యం పాలసీ తెచ్చి అక్రమంగా సంపాదిస్తున్నాడు. రాష్ట్రంలో మిగతా 8లో

## మాడుగులకు ఎవరు సరిసాటి



8లో

**అనకాపల్లి, మాడుగుల పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థిగా ఎవరు పోటీ అభ్యర్థి.. మాడుగులకు ఎవరు సరిసాటి వైఎస్ఆర్సీపీ, టీడీపీ**

## అభివృద్ధి -సంక్షేమానికే పెద్ద పీట...

**23వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు -ఎంపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి**



8లో

## 20రోజులు నుంచి ఫోన్లు పని చేయకపోయిన స్పందించని బిఎస్ఎన్ఎల్ సిబ్బంది

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

సీతమ్మధార నక్కవానిపాలెం శివాలయ వీధిలో అబ్బిరెడ్డి వెంకట నాగ సుబ్రహ్మణ్యం 0891-2707277నంబరును బిఎస్ఎన్ఎల్ మీద అభిమానంతో ఎన్నో నెట్‌వర్క్‌లు ప్రస్తుతం అందుబాటులో ఉన్న గానీ ఇప్పటి వరకు ఉపయోగిస్తున్నారు. కానీ ఈ మధ్య బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ వారు తమ ఖాతాదారులకు సరియైన సేవలు అందించడంలేదు ఏదైనా కనెక్షన్‌లో ఇబ్బంది వస్తే తక్షణం స్పందించడం లేదు ఏవేవో కారణాలు తెలుపుతూ కాయాపన చేస్తున్నారుతప్ప ఖాతాదారునికి త్వరితగతిన సేవలు పరిష్కారం చేయడంలేదన్నారు. ఏవేఓ కుంటి సాకులు చెపుతూ కాయాపన చేస్తున్నారే తప్ప పరిష్కారం చూపడంలేదు ఈ సేవతలు నిలిచిపోవడం వలనసదరు ఖాతా దారుడు చాలా ఇబ్బందులతు పడుతున్నారు. సీతమ్మధార కార్యాలయానికి 4సార్లు వెళ్లి అక్కడి అధికారి ప్రేమ్‌నాథ్ నిప్రాదేయపడినా అదగో అయిపోతుంది ఇదుగో అయిపోతుంది అంటున్నారే తప్ప పరిష్కారం చూపడం లేదు. అలాగే చరవాణిలో సైతం వారి సిబ్బందితో మాట్లాడినా కనీసం స్పందించడంలేదు కావున ఈ విషయంలో ఉన్నతాధికారులు కల్పించుకొని తనకు న్యాయం చేయాలనిసదరు ఖాతాదారుడు ఉన్నతాధికారులను కోరుతున్నారు. మార్కెట్‌లో విపరీతమైన పోటీ ఉన్న తరుణంలో కూడా బిఎస్ఎన్ఎల్ మీద మక్కువతో అ కనెక్షన్ వాడుతున్న చాలామంది ఖాతాదారులు సిబ్బంది సకాలంలో స్పందించన కారణంగా ఇతర నెట్ వర్క్‌లకు మారిపోతున్నారు. ఈ విషయంలో సదరు డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు ఏమైనా స్పందిస్తారో లేదో చూడాలి అని ఒక ప్రకటనలో తెలిపారు.

## గాజువాక షాపింగ్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం



11లో

**అగ్నికి ఆహుతైన బైజూస్ ఆకాష్ విద్యాసంస్థ -సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది -ఊపిరి పీల్చుకున్న గాజువాక వాసులు -ఆస్తినష్టం తప్ప ప్రాణనష్టం లేదని వెల్లడించిన రెవెన్యూ సిబ్బంది**

## వయో వృద్ధులకు ఉపకరణాల పంపిణీ పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం



8లో

## వైజాగ్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడిగా కాయల వెంకటరెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

వైజాగ్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా సిహెచ్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా ఆర్వి చంద్రమౌళి ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా ఎంఎస్ఎన్ రాజు, కోశాధికారిగా ఎస్ఆర్ గోపీనాథ్, నియమితులయ్యారు. ప్రముఖ స్టార్‌మేకర్ ఎల్ సత్యానంద్ సభ్యుల్లో ఒకరిగా ఎన్నుకున్నారు.

## మార్చి 2తేదీన నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారుల టిడ్కో ఇల్లుల గృహప్రవేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

సోమవారం ఉదయం మర్రిపాలెం ఉడా లే అవుట్ లోని వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో టిడ్కో ఇల్లుల లబ్ధిదారులతో సమావేశమైన పశ్చిమ నియోజకవర్గం వైఎస్సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల రెండవ తేదీన టిడ్కో ఇల్లుల గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే రహదారులు విద్యుత్ మంచినీటి సదుపాయాలు 95శాతం పూర్తవడం జరిగిందన్నారు.మీరు ఎంత సంతోషంగా గృహ ప్రవేశం చేశారు అంతకుమించి బ్రహ్మాండంగా నివాసం ఉండే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంకా రాని వారికి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడో విడత ఇల్లుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు గాలిలో మేడలు చూపించి ప్రజలందరిని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడు మోసం చేశారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో ఇప్పటికే వంద కోట్లు రూపాయలు పైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఆయన ప్రజలకు వివరించారు. గృహప్రవేశానికి మీ కుటుంబ సభ్యులకు కూడా ఆహ్వానించుకొని ఘనంగా చేసుకోవాలని లబ్ధిదారులకు ఆయన తెలిపారు. అనంతరం ఆయనా లబ్ధిదారులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఆల్లా కృష్ణ 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్, నియోజకవర్గంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్చార్జ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, సీనియర్ నాయకులు, ఆర్పీలు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి -సంక్షేమానికే పెద్ద పీట...

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం 23వ వార్డు మద్దిలపాలెంలో మంగళవారం కెఆర్ఎం కాలనీ ప్రియదర్శిని కాలనీ వరకు పురాతన, మరమ్మత్తులకు గురైన భూగర్భ మురుగునీటి పైప్ లైన్లు మార్పు నిమిత్తం అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం లక్షల 77.20రూపాయల జీవీఎంసీ నిధులతో విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారితో విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్సీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్యారెడ్డితో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్, ఎంపీ ఎంవివిసత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక గుత్తేదారునికు ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏఈ రోణంకీజీవీఎంసీ సిబ్బంది గ్రామపెద్దలు సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, కన్వీనర్లు పాల్గొన్నారు.

## విశాఖలో విష సంస్కృతి జగన్‌రెడ్డి చలువే...

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

విశాఖలో విష సంస్కృతి జగన్‌రెడ్డి చలువే అని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబుకి బెదిరింపు ఫోన్లు వచ్చిన నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్‌ని మంగళవారం ఆయన కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ఈమీడియాతో మాట్లాడుతూ వచ్చిన బెదిరింపు కాల్స్ పై సిపి తెలియజేయగా ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. చరిత్రలో లేని విధంగా వైసీపీ అధికారులకు వచ్చిన తర్వాతే విశాఖలో విష సంస్కృతి నెలకొందని అన్నారు. ఈనెల 24, 25 తేదీల్లో రాత్రివేళ వచ్చిన ఇంటర్నేషనల్ కాల్స్ నెంబర్లతో లిఖితపూర్వకంగా ఈనెల 26న ఎంవిపి పి ఎస్ లో ఫిర్యాదు చేసినా ఇంతవరకూ ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఎవరు ఫిర్యాదు చేసినా విచారణ చేపట్టాలి ఫోన్‌లో తనను చంపేస్తామ. నరకోస్తామని అని దుర్భాషలాడారు నాకు ఫోన్ చేసిన వ్యక్తులు ఉత్తరాంధ్ర వ్యక్తులు కాదు ఇటువంటి విషసంస్కృతి నేను ఎప్పుడు చూడలేదు ప్రశాంతంగా ఉన్న విశాఖ సైకో పాలనలో గంజాయి వనంలా మారిందని అన్నారు.సైకో పాలనలో విశాఖలో సుమారు 50మర్డర్లు జరిగాయి రౌడీ షీటర్లు మరణిస్తే కత్తులు పట్టుకుని ర్యాలీలు చేయడం చూస్తున్నాము ముఖ్యమంత్రి పాలనలో ప్రజా ప్రతినిధులు కుటుంబానికే రక్షణ లేదుపోలీస్ కమిషనర్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై కేసులు లేకపోయినా బైండ్ ఓవర్ కేసులు పెడుతున్నారని చెప్పాయి నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని కమిషనర్ చెప్పారని తెలిపారు బెదిరింపు ఫోన్ కాల్స్ వంటి విషయాన్ని పార్టీలకు అతీతంగా ఖండించాలి మరో 2నెలల్లో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అప్పుడు చట్టం తన పని తాను చేస్తుంది. నాకు ఎవరితో వ్యక్తి గత తగాదాలు లేవు అని ఇది వైసీపీప్రభుత్వం చేస్తున్న కుట్రే అని ఖచ్చితంగా చెబుతున్నాను అని అన్నారు. ఆయనతో పాటు సిపి ని కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టాభి, బైరెడ్డి పోతన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలు,మోసాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ.....

7వ పేజీ తరువాయి..

నకిలీ తెచ్చి అక్రమంగా సంపాదిస్తున్నారు రాష్ట్రంలో నకిలీ మద్యం ముంచెత్తాడు 30లక్షల కుటుంబాల్లో ఆరోగ్య సమస్యలు తెచ్చిపెట్టాడు రాజధాని పోలవరం, హోదా జోన్ లేకుండా సిద్ధం అని ఎలా అంటారు విశాఖలో ప్రభుత్వ ఆస్తులన్నీ తాకట్టు పెట్టేసారు. మేం అధికారంలోకి వచ్చాక వాటి సంగతి చూసుకుంటాం ఏదాది పదుర్తి మళ్లీ జగన్ సీఎం అయితే జనాల అవయవాలను తాకట్టు పెడతాడు తేలేని చేవలేని మంత్రి ఎవరంటే టక్కున కొడిగుడ్డు మంత్రి అని చెబుతారు టికెట్ పీకేసిన గుడివాడ నా నియోజకవర్గం కు ఇప్పుమొచ్చిన్నట్లు మాట్లాడుతాడు గుడివాడ ఎక్కడ నేను అక్కడ నాకు పోటీకి నేను టీడీపీ టిక్కెట్ అడ్డుకుంటారని నేను పాయకరావు పేటలో పోటీ చేస్తున్నా సువ్వెక్కడ పోటీ చేస్తావో ముందు చెప్పు నీకు నియోజకవర్గం లేదు నీకు ఓ కేడర్ లేదు నిన్ను పరిగెత్తించి కొట్టేందుకు జనసైనికులు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. జగన్‌ని సైకో ఎందుకు అనకూడదో చెప్పు జగన్ ని సైకో అంటా ముందే చేసిన నీకు నీ పార్టీలో స్థానం లేదు ఫోటోలకు ఫోజులు తప్పా సువ్వు తెచ్చిన కంపెనీ పేరు చెప్పు నియోజకవర్గం వచ్చావా వెళ్ళావా అన్నట్లు ఉండాలి అంతేకాని ఇష్టానుసారంగా మాట్లాడితే గుడ్డు పగులుద్ది అంటూ లైవ్ లో గుడ్డు పగులకొట్టారు. దళిత మహిళను పరిగెత్తించి కొడతానంటే నీ పరిస్థితి అర్ధం అవుతుంది ముద్రపవ్వుకు ఎక్కువ గన్నేరు పప్పుకు తక్కువ నువ్వు పిడక పట్టుకున్న మిడతలా ఉన్నావు గుడ్డు అని ఎద్దేవా చేశారు.

## విశాఖ సిగలో మరో మణిహారం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అనాడు విశాఖ నగరంలో రూ. 40లక్షల వ్యయంతో నిర్మించిన మోడల్ బస్‌షెల్టర్ నాలుగు రోజులకే కుప్పకూలింది ఇప్పుడు ఇలా...మీరు ప్రతిదీ ఇలా కల్లుడం అవుతుంది ...వెనువెంటనే కూలడం కూడా అవుతుంది జగన్మోహన్‌రెడ్డి ప్రచారాలకు తప్ప అభివృద్ధికి, నిర్మాణాలకు పనికిరాని ప్రభుత్వమని మరోసారి నిరూపితం అయ్యిందని ఎద్దేవా చేశారు. ఒక చిన్న బస్ షెల్టర్ ఫ్లోటింగ్ బ్రిడ్జి నే సక్రమంగా కట్టలేని వాళ్ళు,రాజధాని, పోలవరం కట్టేస్తారంట...జనాలు నవ్వుకుంటున్నారు. జగన్నన్న....ప్రజలు అంతా గమనిస్తూనే ఉన్నారు. మీ ప్రచారాల ప్రభుత్వానికి ఇక సమయం 50రోజులే ఉంది అని అన్నారు. ఇక ప్రజలు బై బై జగన్..బై బై జగన్ అని చెప్పేసిన సమయం వచ్చేసిందని ట్విట్టర్ వేదికగా గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో బిజెపికి ఓట్ బ్యాంక్ పెరిగింది

విశాఖసిటీ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

దేశంలో బీజేపీ అధికారంలో ఉంటేనే దేశం భద్రతతోపాటు, పేదలకు సంక్షేమం అందుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మంగళవారం బీజేపీ ఫుడా చిల్డ్రన్ థియేటర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంగళవారం ఉదయం ఆయన విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు బీజేపీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన సిరిపురంలో గల ఉడాచిల్డ్రన్స్ థియేటర్‌కు చేరుకున్నారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత దేశంలో అభివృద్ధి జరిగిందని ప్రభుత్వ పాలన ఉందని కేవలం దేశం అభివృద్ధి జరిగిందని నేడు భారత్ కోసం ప్రపంచం అంతా మాట్లాడుకుంటున్నారని తెలిపారు. సౌత్, నార్త్ ఇండియా పేరుతో విభజన కోసం రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని భాష, ప్రాంతీయ వాదం పేరుతో సమగ్రతకు నష్టం కలిగించే చర్యలు అడ్డుకోవాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి ఓట్ బ్యాంక్ పెరిగింది, బీజేపీ ఉత్తరాదిపార్టీ కనుక దక్షిణాదిలో పనికిరాని అదురుకున్నారని హింది మాట్లాడని రాష్ట్రాలలోనూ తాము అధికారంలో ఉన్నామని తెలిపారు. అనేక రాష్ట్రాలలో సెంట్ పర్సెంట్ బీజేపీకి ఓట్ బ్యాంక్ పెరిగిందని, అవినీతిని కాంగ్రెస్ పార్టీకి అమ్మలాంటిదని ఆయన ఎద్దేవాచేశారు. రాఫెల్ విమానాలను అడ్డుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేసే దేశీయ వైఫల్యాంతో అధ్యక్షుడిగా ఉత్పత్తిని సాధిస్తున్నాం అని అన్నారు. యూపీఏ హయాంలో భారత్ ప్రపంచంలో నెంబర్ 1గా నిలిచిందని ఎన్నికలు, ప్రభుత్వం ఏర్పాటు కోసం కాని పనిచేస్తున్న ప్రభుత్వం బీజేపీ అని ఆయన స్పష్టం చేశారు. రాభోయే ఐదు ఏడ్లేళ్ళ కాలంలో ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు కానున్నాయని భారతీయ జనతా పార్టీ మతత్వ పార్టీ కాదు నిజాన్ని సెక్యులర్ పార్టీ అని ప్రపంచం గుర్తించిందని భారతీయ జనతాపార్టీకి ఆయన పేర్కొన్నారు. కేవలం రాజకీయాల కోసమే భారతీయ జనతాపార్టీ లేదని దేశాన్ని ప్రపంచ అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తోందని చెప్పారు. ట్రిపుల్ తలాక్, సివిల్ కామన్‌కోడ్, అయోధ్యరామాలయం, ఆర్టికల్ 377 ద్వారా కాశ్మీర్‌లో స్వేచ్ఛా వాయువులు లాంటి సాహసోపేత నిర్ణయం అన్నారు. 2027 నాటికి భారత్‌మూడో ఆర్థిక శక్తిగా నిలబడబోతుందని ఎలాంటి సందేహంలేదని 2047 నాటికి ప్రపంచ ఆర్థిక శక్తిగా అవతరించేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నామన్నారు. బీజేపీ నాన్, బీజేపీ ప్రభుత్వాలకు మధ్య వ్యత్యాసం ప్రజలు గమనించాలని దేశం దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కట్టుబడి ప్రణాళికలు రూపొందించడం తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. దేశ నిర్మాణం మోదీ లక్ష్యం అని ద్రవ్యోల్బణంతో ప్రపంచంలో అనేక దేశాలు అతలాకుతలం అవుతుంటే కరోనను డేకపిట్ చేసి దేశంగా భారత్ అవిర్భవించిందని తెలియజేశారు. ఖతార్‌లో గూఢచార్యం కేసులో చిక్కుకున్న శిక్ష అనుభవిస్తున్న భారత్ మాజీ నేవీ అధికారులను సురక్షితంగా స్వదేశానికి రప్పించిన దౌత్యనీతి ప్రధాని కారణంగా సాధ్యం అయిందన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న వేలాది మంది విద్యార్థులను స్వదేశానికి తెచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. పురందేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు బీజేపీ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. అవినీతి లేని పాలన బీజేపీ ద్వారానే సాధ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. సి.ఎం.రమేష్‌మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడా జరగలేదని ఆయన దుయ్యబట్టారు.ఎంపీ జీవీఎల్ నర్సింహారావు, కాశీవిశ్వనాథ్‌రాజు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతరోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతరోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు చేయాలని విశాఖపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి హుసేన్ సాహెబ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం దేవస్థానంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ విభాగాలు అధికారులు ముఖ్యంగా పోలీస్ రెవిన్యూ, అగ్నిమాపక శాఖ జీవీఎంసీ వైద్య ఆరోగ్యశాఖ తోపాటు ఇతర శాఖల అధికారులు ఈసమావేశానికి హాజరయ్యారు. మార్చి ఒకటి నుంచి తొమ్మిదో తేదీ వరకు ఉత్సవాలు జరుగుతున్నందున ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసులు అ ప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్కును క్లియర్ చేయాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఉత్సవాల రోజుల్లో అగ్నిమాపక శాఖ ఒక శకటాన్ని ఆలయం వద్ద ఉంచాలని చెప్పారు. మార్చి 1న రాట ఉత్సవం 7న తొల్లేళ్లు, 8న మహాశివరాత్రి వేడుకలు 9న వార్షిక జాతర జరుగుతున్నందున జీవీఎంసీ పారిశుద్ధ్యం విభాగం ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలను పరిశుభ్రపరచాలని ఆదేశించారు. రెవిన్యూ విద్యుత్ విభాగాల అధికారులు సిబ్బంది అన్ని అంశాలలోనూ సహకరించాలని ముఖ్యంగా భక్తులు ఇటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలని క్యూలైన్లు సౌకర్యంతంగా ఉండాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం సకల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వం విభాగాల అధికారులతో పాటు దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ ఫెస్టివల్ ఆఫీసర్ కె శిరిష ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శేఖర్‌బాబు ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాయని మల్లిబాబు ధర్మకర్తలు పాల్గొన్నారు.

## నేడు అమీనాబాద్‌లో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం : డా.యామినిప్రియ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ గ్రామంలో బుధవారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని జెడ్డంగి పిహెచ్‌సి డా.యామినిప్రియ తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్యశిబిరానికి వచ్చి వైద్యసేవలను పొందాలన్నారు. ఎండతీవ్రత పెరుగుతున్న రీత్యా చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తగుజాగ్రత్తలను తీసుకుని బయటకు వెళ్ళాలన్నారు.

## వయో వృద్ధులకు ఉపకరణాల పంపిణీ.. పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకంలో భాగంగా 60 ఏళ్లు దాటిన వయో వృద్ధులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేసే నిమిత్తం లబ్ధిదారులకు పేర్లు నమోదు ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. తూర్పు నియోజకవర్గం పరిధిలోని స్థానిక 19వ వార్డు పెదజాలారిపేటలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ వయో వృద్ధుల విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారి జె.మాధవి, జీవీఎంసీ ఏపీడీ దుర్గా ప్రసాదు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలింకో, జిల్లా అధికార యంత్రాంగ సహకారంతో 60సం. పైబడిన వారికి కావలసిన ఉపకరణాలు అందజేసే కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం కో-ఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పలు చోట్ల ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరాల్లో అలింకో సౌజన్యంతో తయారు చేసిన ఉపకరణాలను వృద్ధులకు ఉచితంగా పంపిణీ చేస్తారని చెప్పారు. కళ్ళజోళ్ళు, చెవి వినికిడి యంత్రాలు, వీల్ చెర్లు, ఊత కర్రలు, చంక కర్రలు, కృత్రిమ దంతాలు, ట్రైపాడ్స్ మొదలగునవి ముందుగా పేరు నమోదు చేసుకున్నవారికి అందచేస్తారని తెలిపారు. లబ్ధిదారులు తెల్ల రేషన్ కార్డు నకలు, ఆధార్ కార్డు నకలు, 2 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకురావాలన్నారు. బుధవారం దక్షిణ నియోజకవర్గంలోని ఒన్‌టౌన్ పరిధిలోని పోర్టు స్టేడియంలో ఈ శిబిరం జరుగుతుందన్నారు. వయో వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అలిమ్‌కో ప్రతినిధులు, బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులకు ఎవరు సరిసాటి?

### స్థానికులకు బ్రహ్మరథం పట్టే ఆలోచనలో ఉన్న అనకాపల్లి, మాడుగుల వాసులు -స్థానికేతరులకు ఇస్తే తీవ్ర నష్టం కలిగించే పరిణామాలు -రైతుబిడ్డ, విజ్ఞాన వంతులు అభివృద్ధికి వారధులు అంటున్న ప్రజానీకం -ముందు చూపు నాయకులకే ఇక్కడ అగ్ర తాంబూలం -చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారికి ఇక్కడ ప్రజలు నోఛాన్స్ -పార్టీ మరే వారికి ఇప్పటి నుండి చెక్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రాజకీయ రంగంలో ఎప్పుడు ఏమి జరుగుతుందా అని ప్రజలు రోజూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక్కడి రాజకీయాలు కూడ రోజుకో మలుపు తిరుగుతూ రసవత్తరంగా మారాయి. టీడీపీ అధిష్టానం మాడుగులలో ఒకరికి అసంబ్లీ టికెట్ అని తేల్చేయటంతో కొంత సందిగ్ధం ప్రజలకు తీరింది. అదే విధంగా చంద్రబాబునాయుడుపై కూడా విశ్వాసం పెరిగింది. కానీ పార్లమెంట్ అభ్యర్థి విషయంలో ఇంకా ఎటూ తేలని పరిస్థితి నెలకొంది. దీనికి ప్రధాన కారణం కులం. ఇక్కడ అభివృద్ధి అనేది కుల మతాలకు అతీతంగా ఎప్పుడు జరుగుతుంది. మాడుగులలో వైఎస్ఆర్సీపీ(బూడీ ముత్యాలనాయుడు) ప్రస్థానం చూస్తే ఒక్కసారిగా ఉప్పెన లాగా ప్రజల్లోకి వెళ్లి తన సత్తా చాటారు. దీనికి ప్రధానంగా ఆయనకు కలిసొచ్చిన అంశాలు స్థానికత, రైతు బిడ్డ అవటం అంతే కాకుండా విద్యావంతుడు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలిపించి మాడుగులను అభివృద్ధి పథంలో నడపాలి అనే దృఢ సంకల్పం కలగటమే.అంటే వైఎస్ఆర్సీపీ నేత ముందు చూపుతో అభివృద్ధి ఎలా చేస్తారో ఈయన రాజ కీయాలలోకి అలా చేశారు అంటే అతిశయోక్తి కాదు. ఈ అభివృద్ధి సేవా గుణం అంతటితోనే ఆగకుండా సమాజంలో అణగారిన వారికి కూడా ప్రభుత్వం అందించే ఫలాలు నేరుగా అందించి, తనవంతు సాయం చేయాలి అనుకుని ముందుకు సాగుతున్నారు. ఎందరో నాయకుల వద్ద పని చేసిన అనుభవం వెరసి మంచి నాయకునిగా ఎదగాలి అనే ఆకాంక్ష ఈయనను ప్రజలకు దగ్గర చేశాయి. ఈ క్రమంలో అనకాపల్లి ఎంపీ స్థానానికి, మాడుగుల అసెంబ్లీకి వైసీపీ నుండి పోటీలో ఉన్నారు. ఈ పరిణామాలతో వైఎస్సార్సీపీ అధిష్టానం అనకాపల్లి పార్లమెంట్ ఎవరికి టికెట్ కేటాయిస్తే బాగుంటుంది అనే సందిగ్ధంలో పడ్డారు. అధినేతకు, ఆయన ఆలోచనలకు, స్థానికతపై అన్ని అర్హతలు కలిగిన బూడి ముత్యాలనాయుడు కుటుంబంకు దాదాపు మొగ్గు చూపినట్లు విశ్వసనీయసమాచారం. కానీ మరో అభ్యర్థి (పార్లమెంట్) పోటీలో ఉంది కుల సమీకరణాలులో ఉండటంతో ఎటూ తేలని పరిస్థితి నెలకొంది. ఇప్పుడు అభివృద్ధి, అనుభవం ఉన్న వ్యక్తా లేక అభివృద్ధి ఎలా చేయాలో తెలియని వ్యక్తికి ఇస్తారా అంటూ అనకాపల్లి ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. మంచి కోసం ఎప్పుడు పోరాడతారు అనే నమ్మకంతో మంచి వారిని అభ్యర్థిగా ప్రకటిస్తారని కోటి ఆశలతో ప్రజలు ఉన్నారు. అంతే కాకుండా వైఎస్సార్సీపీ తిరుగులేని విజయఢంకా మాడుగుల అసెంబ్లీ, అనకాపల్లి పార్లమెంట్ స్థాయిలో మోగిస్తుంది అనటంలో ఎటువంటి సందేహం లేదని ప్రజలు భావిస్తున్నారు. టీడీపీలో మాత్రం ఎన్నో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు చేసి ప్రజల ముందు దోషిగా ఉంచి పదవి ఉన్న వ్యక్తికి టికెట్ కేటాయిస్తే అనకాపల్లి సర్వనాశనం అవుతుందని ప్రజలు గుసగుసలు అనుకుంటున్నారు. ఏదైనా పార్లమెంట్ అభ్యర్థికి బూడి ఫ్యామిలీ నుండి అయితే వైఎస్ఆర్సీపీకి-2 దశాబ్దాల పూర్వవైభవం వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పుడు ఆయన కార్యాచరణ, ప్రణాళికతో ఇట్టే ప్రజలకు తెలిసింది. ఇక అభ్యర్థుల ఖరారు అంతా బాబు దయ. అనకాపల్లిను ముందుకు నడుపుతారో లేక వెనక్కి నెట్టి టీడీపీ కనుమరుగైయ్యే విధంగా చేస్తారో వేచి చూడాలి.

## దిశా దివ్యాంగ సురక్షపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీపీ రవిశంకర్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



దిశా దివ్యాంగ సురక్షపై విద్యార్థులకు సీపీ రవిశంకర్ అవగాహన కల్పించారు. మంగళవారం ఆయన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఆర్ పురంలో ఉన్న ప్రియదర్శిని సర్వీస్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తున్న దివ్యాంగుల స్కూల్, కాలేజీ విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు. విద్యార్థులు అభ్యసిస్తున్న విధానం, వారి సైన్ లాంగ్వేజ్ తెలుసుకున్నారు. ముఖ్యముగా ప్రతీ దివ్యాంగ విద్యార్థికి వారితో వారు సంభాషించుకోవడానికి ప్రతీ దివ్యాంగ విద్యార్థికి పేరులాగా ప్రత్యేక సంజ్ఞ ఉంటుందని తెలిసి ఆశ్చర్యపోయారు. వారికి ఇప్పటివరకూ దిశా దివ్యాంగ సురక్ష టోల్ ఫ్రీ నెంబర్ 7337434422 పై ఉన్న అవగాహన తెలుసుకున్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు ఆపదలో ఉన్నప్పుడు వీడియో కాల్ లేదా వీడియో సందేశం ద్వారా పోలీసులను సంప్రదించినట్లయితే తక్షణమే లోకల్ పోలీస్ వారిని అప్రమత్తం చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా బాధితులకు తగిన రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. దివ్యాంగులు తమ సమస్యలను నేరుగా ఎదుటి వ్యక్తులకు చెప్పలేరు కాబట్టి సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణులను కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకూ ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు సుమారు 12 రాష్ట్రాల నుండి 52 పైగా కాల్స్ వచ్చాయని, అందులో ఇతర రాష్ట్రాలు ప్రాంతాల కాల్స్‌ను ఆయా ప్రాంతాల కంట్రోల్ రూంలకు తెలిపామని, అన్ని రాష్ట్రాలకు ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్నిస్తున్నట్లు తెలిపారు. సీపీ రవిశంకర్ దివ్యాంగుల విద్యార్థులతో సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణురాలు సహాయంతో మాట్లాడి యెటువంటి ఆపదలో అయినా పోలీసులు తమకు అండగా ఉంటామని తెలిపారు. ప్రజలకు 0891-2523408 నంబరు ద్వారా డయల్ యువర్ సి.పి కార్యక్రమం నందు ప్రతీ నెలా 1,15వ తేదీలలో ఉదయం 11గం.ల నుండి 12:00 గంటల వరకూ, వృద్ధుల ఫిర్యాదుల కోసం 12 నుండి 12:30 అదనంగా 30 నిమిషాలు కేటాయించడం జరుగుతున్న విషయం విదితమే అదేవిధముగా ప్రతి నెలా 02, 15వ తేదీలలో ఉదయం 11గం.ల నుండి 12గం.ల మధ్య దివ్యాంగుల సమస్యల నిమిత్తం వారికి 7337434422 నంబరుతో పాటుగా, సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణురాలు అందుబాటులో ఉంచి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేపడతామని తెలిపారు. అదేవిధంగా దిశా దివ్యాంగ సురక్ష కంట్రోల్ పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించడం జరిగినది.

## వ్యక్తి మరణానికి కారణమైన నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

ఓ వ్యక్తి మరణానికి కారణమైన నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష పడింది. 2014లో గాజువపుడా కాలనీలో జీవీఎంసీ పంపు వద్ద స్వీపర్‌గా పని చేస్తున్న ముద్దాయి శంకబత్తుల వెంకటరమణ ను ఒక వ్యక్తి పంపు హౌజ్‌నీ కూడా శుభ్రం చేయమని కోరగా ఇద్దరి మధ్య కొంత వాగ్వాదం జరిగింది. మరుసటి రోజు సాయింత్రం 7గం.కు ముద్దాయి ఎస్.వెంకటరమణ సదరు వ్యక్తితో మరోసారి వాగ్వాదానికి దిగి అతని తలపై రాయితో బలంగా కొట్టడంతో అతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఏ కేసుపై విచారణ ముగిసిన తర్వాత న్యాయమూర్తి జి.షణ్ముఖరావు ముద్దాయి ఎస్.వెంకటరమణకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

## ప్రజా ప్రతినిధులు లేని మండల సమావేశం

కశింకోట,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండల సర్వసభ్య సమావేశం అంటే అన్ని శాఖల అధికారులు,మండలంలోని సర్పంచ్‌లు ,ఎంపీటీసీలు,ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి నిర్వహించేది మండల సర్వసభ్య సమావేశం.ఈ సమావేశంలో మండలంలోని గ్రామాలలోగల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకొచ్చి, సమస్యల పరిస్కారం కోసం కృసి చేస్తారు.అలాంటిది,మంగళవారం కశింకోట మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధికారులు ఫుల్‌గా, ప్రజా ప్రతినిధులు నిల్‌గా హాజరయ్యారు.ఇంక అధికారులు ఎవరితో సమస్యలు పరిస్కారం చెప్పాలి.మండలంలోని 27 పంచాయితీలు,19 ఎంపీటీసీలు గల మండలంలోని సమావేశానికి పట్టుమని పది మంది కూడా ప్రజా ప్రతినిధులు రాకపోవడం ఒకింత ఆశ్చర్యం కలిగించింది.ఈ సమావేశంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రెవేన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది కార్యాలయాల్లో సక్రమంగా ఉండడంలేదని ఆరోపించారు.సచివాలయ సిబ్బంది కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండకపోతే సచివాలయాలకు తాళాలు వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు నమ్మి మీనా,పెంటకోట జ్యోతీశ్రీనివాసరావు,ఎంపిడిఓ శేషుబాబు,నమ్మి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షరాలుగా పెంటకోట జ్యోతి

కశింకోట,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త




వైసీపీ జిల్లా మహిళా కమిటి ఉపాధ్యక్షురాలిగా కశింకోటకు చెందిన పెంటకోట జ్యోతి నియమితులయ్యారు.ఈ మేరకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ నుంచి ఉత్తర్వులు అందాయని తెలిపారు.జ్యోతి ప్రస్తుతం కశింకోట మండల పరిషత్ ఉపాధ్యక్ష రాలిగా ఉన్నారు.ఆమే భర్త పెంటకోట శ్రీనివాసరావు గతంలో ఆర్ఈసీయస్ డైరక్టరుగా పని చేసారు.వీరు వైసీపీ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు.వీరి సేవలు పార్టీ గుర్తించి జిల్లా కమిటీలో స్థానం కల్పించారు.ఈ సంధర్భంగా జ్యోతీశ్రీనివాసరావు మాట్లాడుతూ పారీ నాయకత్వం ఏ భాధ్యత అప్పగించినా శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ పదవి రావడానికి కారకులైన మంత్రి అమర్‌నాధ్‌కు,జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు,ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు,జడ్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజుకు, అనకాపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## శరభవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరిగింది. 128 మందికి రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ, అడ్డతీగల ఆసుపత్రి చంటిపిల్లలు ప్రత్యేక వైద్య నిపుణులు డా.జీవన్ సంయుక్తంగా వైద్యపరీక్షలను చేసి మందులను ఇవ్వడం జరిగింది. కంటి వైద్యనిపుణులు నానాజీ 30 మందికి కంటి పరీక్షలను చేసారు. దోమలు వలన వచ్చే వ్యాధులు నివారణకు ప్రతీ ఒక్కరూ దోమతెరలను వినియోగించాలని మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ అవగాహన కల్పించారు. ఆరోగ్య వైద్యశిబిరసేవలనుయంపిడిఓ యల్ .యాదగి ంశ్వరరావు పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రాజేశ్వరి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు,డా.సుష్మ, డా.జీవన్, పంచాయతీ కార్యదర్శి కిషోర్, మాజీసర్పంచ్ లోతా లక్ష్మణరావు, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్,యంటియస్‌సోమరాజురెడ్డి, హెచ్‌వి ఎల్.లక్ష్మయ్య, ఎల్‌టి సిహెచ్.వెంకటలక్ష్మి,సిహెచ్‌ఓలు దేవి, జి.రామారావు,ఎస్.సంపత్,లక్ష్మణరావు,ఎఎన్ఎమ్ ఏ.సత్యవతి,104 డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివకనకరాజు,ఎఎన్ఎమ్ జి.సత్యవతి,ఆశవర్కర్లు టి.సత్యవతి,యం,.సరస్వతి, పి.వెంకటలక్ష్మి,యం.వెంకటలక్ష్మి,యం.రత్నం,వి.కిరణకుమారి, అంగన్‌వాడీ వర్కర్లు ఏ.రత్నకుమారి, పి.సుబ్బలక్ష్మి,జె,సత్యవతి,సిహెచ్.బాలామణి,లావణ్య పాల్గొన్నారు.

## మారేడుబాకలో సారాబట్టీపై పోలీసులు దాడులు

### ( 200 లీటర్లు బెల్లం ఊట ద్వంసం,: 20 లీటర్లు సారాతో ఒకరు అరెస్టు)

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక గ్రామ శివారున అటవీప్రాంతంలో సారా బట్టీపై మంగళవారం జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావుఆధ్వర్యంలో పోలీసులు దాడులను నిర్వహించారు. 200 లీటర్లు బెల్లం ఊటను ద్వంసం చేసి 20 లీటర్లు సారాతో అదే గ్రామానికి చెందిన ఓవ్యక్తిను పట్టుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చామన్నారు. పట్టుబడిన 20లీటర్లు సారాను సీజ్ చేయడం జరిగిందన్నారు. సారా బట్టీ వద్ద పట్టుకున్న వ్యక్తిని అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా 15 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.దోనెలపాలెంలో పోలీసు జనమైత్రి గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో మంగళవారం సాయంత్రం పోలీసు జనమైత్రి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ టి.రఘునాధరావు మాట్లాడుతూ ఆన్‌లైన్ అప్పులు చేసి ఎవ్వరూ మోసపోవద్ధని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కునువినియోగించుకోవాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సారా. గంజాయి తయారు చేయడం, అమ్మడం, రవాణా చేయడం నేరమన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## లాగరాయి పిహెచ్‌సిలో ఒకే వైద్యాధికారిణి

### మాతా,శిశు సంక్షేమ అవగాహనకు మహిళా సూపర్‌వైజర్లు కొరత

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే వైద్యాధికారిణి వైద్యసేవలను అందిస్తున్నారు. ఈఆసుపత్రిలో పరిధిలో గల 22 గ్రామాలకు చెందిన 8,400 జనాభాకు వైద్యసేవలను అందించాలి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ప్యామిలీ డాక్టరు, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి వైద్యశిబిరాలను వైద్యాధికారిణి వెళ్ళితే, పిహెచ్‌సిలో రోజు వారీ రోగులకు నాడిపట్టుకుని చూసే నాధుడే లేరు. ప్రతీ నెలా పిహెచ్‌సిలో ఐదు ప్రసవాలు జరుగుతాయని అంచనా. కాని మాతా, శిశు సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించడానికి మహిళా సూపర్‌వైజర్‌లు కాని స్టాప్‌నర్స్‌కాని లేరు. జెడ్డంగి పిహెచ్‌సి నుండి డిప్యూటేషన్‌పై వచ్చిన హెచ్‌వి చిన్నయ్యమ్మ మరలా యదాస్ధానానికి ఉన్నతస్ధాయి అధికారులు ఆదేశాలుపై వెళ్ళి విధుల్లోకి చేరడం జరిగింది.



లాగరాయి పిహెచ్‌సి నుండి డిప్యూటేషన్‌పై హెల్త్ ఎడ్యుకేటర్‌ను కూడా రంపచోడవరం డిప్యూటేషన్‌పై వెళ్ళి విధుల్లోకి చేరారు. పిహెచ్‌సిలో సిహెచ్‌ఓ ( మగ సూపర్‌వైజర్) మాత్రమే ఉన్నారు. ప్రతీ నెలా ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో మాతా, శిశు సంరక్షణ ఆరోగ్య కార్యక్రమాలపై సంబందిత ఎఎన్ఎమ్‌ల పర్యవేక్షణకు మహిళా సూపర్‌వైజర్ అనివార్యం.ఈ కొరతవలన జాతీయ ఆరోగ్య పరిరక్షణ పధకాలు కుటుంపడే అవకాశం ఉంది. మాతా, శిశు సంరక్షణలో గృహసందర్శనకు మహిళా సూపర్‌వైజర్ ఉండాలి.లాగరాయి పిహెచ్‌సిలో వైద్యాధికారిణి, వైద్యసిబ్బంది కొరతపై ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, జిల్లాకలెక్టర్, జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు యంపిపి, పిహెచ్‌సిల కమిటీ ఛైర్మన్ గోము వెంకటలక్ష్మి, లాగరాయి సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి అన్నారు. గతంలో పిహెచ్‌సిల వారీగా డివిజన్, జిల్లాస్ధాయి అధికారులు తనిఖీలు చేసి సమస్యలను తెలుసుకోవడం జరిగేది. ప్రభుత్వం ఆసుపత్రులు ప్రసవాలకుఅనేక ప్రోత్సాహాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు రాకుండా గర్భ వతులు, బాలింతలుకు ఇంటివద్ధకే అన్ని రకాల పోషక విలువలు పదార్థాలు అందించడం జరుగుతోంది. ఆస ుపత్రిలో ప్రసవాంతరం తల్లిబిడ్డను సురక్షితంగా తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో చేర్చుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ ప ధకాల వలన జరుగుతున్న ప్రగతి, జనాభావృద్ధిపై ఎక్కడా అవగాహన సదస్సు లు లేవు. అత్యవసరసేవలకు డిప్యూటేషన్లు అవసరమే కాని కనీసంఅవసరమైన సిబ్బందిని బదిలీ చేయడంలో ఆంతర్యమేమిటో ఆమాత్యులకే తెలియాలి.

# రీసెర్చ్ ఆర్టికల్స్‌లో అపోలో వైద్యుడు అబ్దుల్ డి ఖాన్ ప్రతిభ

ఆరిలోవ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మక ఎఫర్ట్ (యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ఆర్థోపెడిక్ అసోసియేషన్స్ ఇన్ ఆర్థోపెడిక్ అండ్ ట్రామాటాలజీ) వార్షిక సదస్సులోఆరిలోవ అపోలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ సమర్పించిన రెండు సైంటిఫిక్ రీసెర్చ్ ఆర్టికల్స్ సమర్పించబడడంతో డా॥ అబ్దుల్ డి ఖాన్ అరుదైన గౌరవం దక్కింది. దీంతో ఆయనకు జర్మనీలోని హాంబర్గ్ ఈ ఏడాది మే నెలలో జరుగనున్న ఎఫర్ట్ వార్షిక సదస్సులో మౌఖిక ప్రదర్శన కొరకు 2 శాస్త్రీయ కథనాలు ఆమోదించబడ్డాయన్నారు. ఇది విశాఖ అపోలో లో పనిచేస్తున్న వైద్యునికి దక్కిన అరుదైన గౌరవం నిలిచి పోనుందని,దీనికి సంబంధించి ఎఫర్ట్ కాన్ఫరెన్స్ సైంటిఫిక్ కమిటీ ఒక లేఖను పంపించిందని డా॥ ఖాన్ పేర్కొన్నారు. శస్త్రీయ కథనాలలో మన రాష్ట్రంలో మొదటిసారిగా డాక్టర్ అబ్దుల్ డి ఖాన్‌దేనని అరుదైన శస్త్ర ఉంది. ఆయన హర్షంద్ర వైకల్యం కోసం హిండ్ఫుట్ ఎండోస్కోపిక్ కాల్కాని యోపెనిని చేశారు.

# కొత్త కాంపాక్ట్ ఎస్యువిని ప్రకటించిన స్కోడా

ఆరిలోవ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

భారతదేశంలో మార్కెట్‌ను మరింత విస్తరించేందుకు, మరింత మంది వినియోగదారులకు చేరువ అయ్యేందుకు స్కోడా ఆటో ఇండియా ప్రణాళికలురూపొందించిందని అందులో భాగంగా స్కోడా ఆటో ఇండియా ఒక కొత్త కాంపాక్ట్ ఎస్ యు వి కోసం ప్రణాళికలను సిద్ధం చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు.ఇది 2025 ప్రథమార్థంలో భారతదేశంలో ప్రారంభం అవుతుందని ఇది కంపెనీ యొక్క మూడో మేడ్ - ఇండియా ఉత్పత్తిని కొత్త కారు కుషాక్ స్లావియా వంటి ఎం క్యూబి ఎ ఓ ఇన్ ప్లాట్‌ఫారమ్పై ఇది ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కొత్త లాంచ్, స్కోడా ఆటో ఇండియా 2026 నాటికి ఒక్క ఏడాదిలో 100,000 అమ్మకాలను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# డంపింగ్‌యార్డ్‌గా మారుతున్న రెజిమెంటల్ సెమెట్రీ

**జీవిఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలి**

జగదాంబ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త





జగదాంబ జంక్షన్‌లో గల రెజిమెంటల్ సెమెట్రీని ప్రస్తుతం డంపింగ్‌యార్డ్‌గా మారిందని. ఈ సెమెట్రీ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లోని నిర్మాణాలు, వ్యర్థపదార్థాలు, చెత్తాచెదారాలను ఈ సెమెట్రీలో పడవేస్తున్నారు. ఈ సెమెట్రీ 1700 సంవత్సరంలో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసారు. ఆర్మీ నుంచి ఇక్కడ అనేక మంది ప్రముఖుల సమాధులు ఇక్కడ ఏర్పాటు చేసారు. ఇది వార్తిక సమెట్రీకి అనుబంధంగా, సెమెట్రీ అధ్యక్ష,కార్యదర్శులు జార్జిభీడి, జీ.మాథ్యూపీటర్‌ల సారథ్యంలో నిర్వహణా భాధ్యతలను చేపడుతున్నారు. ప్రతి ఏటా రెండు,మూడుసార్లు పరిశుభ్రం చేయిస్తున్నారు.నిధులు లేని కారణంగా సెమెట్రీలోపల వ్యర్థాలు తొలగించలేకపోయామని ఆవేదనను వ్యక్తం చేసారు. రెజిమెంటల్ సెమెట్రీలో చుట్టుపక్కల వారు,బిచ్చగాళ్ళు,తాగుబోతులు ఏరుకునేవారు దీనిలో టాయిలెట్స్‌కి, వ్యర్థాలు వేయడానికి,మద్యంప్రియులు చేస్తుండడంతోపాటు,లోపల పేకాట స్థావరంగా చేసుకుని బల్లలు, పీటలు వేసుకుని కాలక్షేపం చేస్తున్నారు.అంతేకాకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.ఈ విషయమై జీవిఎంసి కమిషనర్ చర్యలు తీసుకుని, రెజిమెంటల్ సెమెట్రీకి రక్షణ కల్పించాలని అధ్యక్ష, కార్యదర్శులు జార్జిభీడి,జీ.మాథ్యూపీటర్,ట్రెజరర్ ,థామస్‌ఫుల్లెట్,ఇతర కార్యవర్గ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థులు సమతుల్య పౌష్టికాహారం తీసుకోవాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



డాక్టర్ వియస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 5 ప్రత్యేక సేవా శిబిరంలో ఆధ్వర్యంలో మంగళవారం గూర్చి వివరించారు. మనం ఎంత సంపాదించినా ఏం చేసినా ఆరోగ్యంగా ఉండటం కోసమే ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలి చాలా మంచి వ్యక్తులు తమ సంపాదనలో ఎక్కువ భాగం తిండిపైనే పెడతారు అనేది బహిరంగ రహస్యం మన రోజువారి డైట్‌లో పౌష్టికాహారం తీసుకోవాలని అందరూ అనుకుంటుంటారు అయితే మన డైట్‌లో ఎలాంటి పదార్థాలు తీసుకోవాలనే దానిపై చాలా మందికి స్పష్టత ఉండదు దీంతో ఏదో ఒకటి తినేస్తూ ఆరోగ్య ప్రమాదాలు తెచ్చుకుంటున్నారు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల వివిధ దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని వివిధ అధ్యయనాల్లో తేలాయని కానీ కురగాయల నూనెలు తృణధాన్యాలు చేపల్లో ఉండే మోనోఅన్‌శాచురేటెడ్ వంటి కొవ్వులు అందుతాయి పండ్లు కూరగాయలు టీస్పూన్ పాటు తృణధాన్యాలు నుంచి తయారైన ఆహారాలు మంచివి అని కార్బోహైడ్రేట్‌లను అందిస్తాయని వివిధ అధ్యయనాల్లో వెల్లడైందని ప్రముఖ న్యూట్రిషన్ సుబ్బలక్ష్మి అన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్కంఠభరితంగా సూపర్‌క్రాస్ రేసింగ్ లీగ్ చివరి రౌండ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఇండియన్ సూపర్‌క్రాస్ రేసింగ్ లీగ్ తో తన అద్భుతమైన భాగస్వామ్యాన్ని టొయోటా కిర్లోస్కర్ మోటర్ కొనసాగిస్తోంది. తమ ప్రతిష్టాత్మకమైన హిలక్స్‌ను దాని అధికారిక వాహన భాగస్వామిగా ప్రదర్శిస్తోందని టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ అన్నారు. భారతదేశంలో నిర్వహిస్తున్న ఐ ఎస్ ఆర్ ఎల్ ప్రపంచంలోని మొట్టమొదటి ఫ్రాంచైజ్ ఆధారిత సూపర్ క్రాస్ లీగ్‌గా గుర్తించబడిందన్నారు. ప్రతిష్టాత్మక హిలక్స్ మరుపురాని అనుభవాలను సృష్టిస్తూ ప్రేక్షకులను ఆకర్షించిందన్నారు.దేశవ్యాప్తంగా మోటర్‌స్పోర్ట్స్ ఆటోమొబైల్ ఔత్సాహికులకు కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేసిందన్నారు. వరుసగా పూణే అహ్మదాబాద్ లో జరిగిన మొదటి రెండువ రౌండ్ల తరువాత ఐ ఎస్ ఆర్ ఎల్ తన మూడవ దశను ఫిబ్రవరి 25న బెంగళూ రులోని చిక్కజాల ఓపెన్ గ్రౌండ్ లో ముగించిందన్నారు.ఈ చివరి రౌండ్‌కు 7వేలకి పైగా అభిమానుల పాల్గొనడం జరిగింది. భారతదేశంలో ఆఫ్ రోడింగ్ కు పెరుగుతున్న ప్రజాదరణ వెల్లడించిందనీ తెలిపారు.

# 50వ రోజు ఎంవీవీ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం

**పార్టీశ్రేణులు అభిమానుల మధ్య భారీ కేక్‌ను కట్ చేసిన ఎంవీవీ దారి పొడుగునా గజగజపకు మహిళలు హారతులు -తూర్పు నియోజకవర్గం 12వ వార్డులో 50వ రోజుకు చేరుకున్న ఎంవీవీ పాదయాత్ర**

ఆరిలోవ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 50 రోజుల నుండి చేస్తున్న విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ దారిపొడుగున మహిళలు హారతులు పడుతు న్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం సింహగిరికాలనీ, వినాయక నగర్, పెదగదిలి ప్రాంతాల్లో ఎంవీవీ సత్యనారాయణ, వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామ్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో 50 రోజుల నుంచి చేస్తున్న సుదీర్ఘ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వారి నుండి ఆదరణ అభిమానము ద్వారానే 50 రోజులు పాదయాత్ర చేశామని, గడపగడపకు వెళ్లేటప్పుడు వారి వారి సమస్యలనుతెలుసుకుంటూ సత్వర పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని ఎంవీవీ సత్యనారాయణ తెలిపారు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ సారథిగా గడపగడపకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని రానున్న ఎన్నికల్లో మరల ఏపీ సీఎంగా జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా స్థానికులను ఎంవీవీ కోరారు. ఈ సందర్భంగా ఎంవీవీ పాదయాత్ర 50 రోజులు పూర్తయిన నేపథ్యంలోఅభిమానులు కార్యకర్తలతో కలిసి ఎంవీవీ సత్యనారాయణ భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సీపీ నాయకులు సత్తిరామకృష్ణారెడ్డి, కన్నెటి సుబ్బారెడ్డి, ఇజ్జాడ సత్యనారాయణ, బొట్ట కనకరాజు, ముప్పల శ్రీను, తెలుగు కొండమ్మ, కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేడు విమ్స్‌లో క్యాన్సర్ శిబిరం.. ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్స



ఆరిలోవ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(విమ్స్)లో బుధవారం క్యాన్సర్ పై వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం నందు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, చర్మం, ఎముకులకు సంబంధించిన క్యాన్సర్, ఊపిరితిత్తుల అన్న వాహిక క్యాన్సర్ మొదలగు క్యాన్సర్ నిర్ధారించేవైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయటంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే క్యాన్సర్‌కు సంబంధించిన చికిత్సలు కీమోథెరపీ, క్యాన్సర్ సర్జరీలను ఉచితంగా చేయడంజరుగుతుందని పేర్కొన్నారు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు ఓపి బ్లాక్ నందు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని క్యాన్సర్ పై తమకు ఉన్న అపోహాలను పోగొట్టుకోవాలని కోరారు. ఉచిత వైద్య పరీక్షలు... ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్‌ను నిర్ధారించే ఎఫ్ ఎన్ ఏ సి మరియు అవసరమైన వారికి మెమోగ్రం ఉచితంగా చేయనున్నట్లుపేర్కొన్నారు. అలాగే నోటి క్యాన్సర్ ఉన్నవారికి బయాప్సీ, గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ నిర్ధారించేందుకు ప్యాప్ స్మియర వంటి వైద్య పరీక్షలకు ఉచితంగా చేస్తున్నట్లు డైరెక్టర్ రాంబాబు తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఓడించండి

**సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ పిలుపు**

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ఓడించాలని ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వై వి బి రాజేంద్రప్రసాద్ పిలుపు నిచ్చారు. ఆయన డాబా గార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 12,918గ్రామాల్లో గల 3-50కోట్ల ప్రజలు కొసం ఢిల్లీ వరకు ఉద్యమం చేస్తున్నాము అని గుర్తు చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి వీడడం లేదు 16న్యాయమైన డిమాండ్ల సాధనకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని జిల్లా కలెక్టర్ల కార్యాలయలు వద్ద నిరసన చేస్తున్నాము అన్ని రాజకీయ పార్టీల ఎంపిటిసి, జెడ్‌పిటిసి , కౌన్సిలర్లు కార్పొరేటర్లు ద్వారా అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో వైసీపీఓటమి కోసం పిలుపు ఇచ్చాం వైసీపీ ఓటమి తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుంది ఎన్ని పోరాటాలు చేసినా సర్కారు స్పందించడం లేదు ఇంటింటి ప్రచారం చేసి జగన్ చేసిన అన్యాయం వివరిస్తాము కేంద్ర ఇచ్చిన 6,848కోట్ల నిదులు దారి మళ్లించారు. ఉపాధి హామీ నిధులు కూడా పక్కదారి పట్టించి ప్రజలకు ఆ న్యాయం చేశారు. వైసీపీ ప్రభుత్వం సుమారుగా 50వేల కోట్ల నిధులు ఇవ్వకుండా స్వంత పథకాలకు వినియోగించారు. నవరత్నాల లో రెండు రత్నాలకు గ్రామాల నిధులు మళ్లించారు. గ్రామాల్లో తాగు నీరు సాగునీరు కాలువలు, రోడ్లు , వీధి లైట్లు వేయడం లేదు సర్పంచులు కి గౌరవం వేతనం ముష్టి మూడు వేలు ఇస్తున్నారు. వాలంటీర్లుకు రూ. 5వేలు వేతనం ఇస్తున్నారు. సర్పంచులు దమ్మీలు అవ్వడం వైసీపీ సర్కారు యోచన మూడో రాజధాని విశాఖ అంటున్నారు. సర్పంచులు వాలంటీర్లు ఎవరు కావాలో జగన్ తేల్చుకోవాలి నిధుల మళ్లింపు మీద హైకోర్టు లో కేసు వేసినా హియరింగ్ రాకుండా కుట్ర చేస్తున్నారు. రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీముత్యాలరావు మాట్లాడుతూ మూడేళ్లుగా ఉద్యమాలు నడుస్తున్నాయి రెండో దశ కింద అసెంబ్లీ ముట్టడి చేశాము. జిల్లా అధ్యక్షుడు ముత్యాలరావు మాట్లాడుతూ రాజ్యాంగ చట్ట బద్ధమైన పాలన చేయడం లేదు గ్రామాలకు మూడేళ్లుగా గ్రాంట్లు ఇవ్వడం లేదు వైసీపీ ఎన్నికల్లో వైసీపీ ఓటమి ద్వారా సత్తా చూపిస్తాం అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ రాజు, పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్ పీటిసి సభ్యుడు అమ్మోరు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బ్యాంకింగ్‌హెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్‌ను ప్రకటించిన సిటీ

జగదాంబ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

సిటీ తమ నూతన బ్యాంకింగ్ హెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్ నియామకాన్ని చేపట్టినట్టు వెల్లడించింది. విశ్వాస్ (విస్' రాఘవన్ సిటీకి బ్యాంకింగ్‌హెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్‌గా చేరనున్నారు. అతను ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి,కార్పొరేట్,వాణిజ్య బ్యాంకింగ్‌కు భాధ్యతవహిస్తారు. సిటీయొక్క ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్‌గా,సంస్థ విస్తృత వ్యూహాన్ని రూపొందించడంలో దానిని ముందుకు నడిపించడంలో విస్ సహాయం చేయడంతో పాటుగా కీకలకమైన వ్యూహాత్మక కార్యక్రమాలలో సహాయం చేయనున్నారు. ఈభాధ్యతలకు ముందు గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ హెడ్‌గా జెపి మోర్గాన్‌లో ఉన్నారు. తమ వెల్త్‌వ్యాపారాన్ని నిర్వహజంచడానికి మెర్రిల్ లించ్ నుండి సిటీలో ఆండీసీగ్ చేరుతున్నట్టు తాము ప్రకటించినట్లుగానే, విస్‌ను సిటీకి స్వాగతించడం తమ సంస్థకు అత్యుత్తమ ర్పతిభను ఆకర్షించడంలో మా నిరంతర సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందనీ ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఐదు ప్రధాన వ్యాపారాలలో ఒకదానిని నడిపించడానికి విస్ మరొక ముఖ్యమైన, వ్యూహాత్మక నియామకం అన్నారుప. అతను అద్భుతమైన కెరీర్‌ను కలిగి ఉన్నారనీ, బలమైన పోటీదారు నుండి సిటీలో చేరాలనే అతని నిర్ణయం సిటీలో చేరాలనే అతని నిర్ణయం సిటీలో ఉన్న అవకాశాలను గురించి తెలియచేస్తుందన్నారు.బ్యాంక్ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి తాము చేస్తున్న కృషికి గుర్తింపుగా చెప్పవచ్చునని అన్నారు.

# కాపులకు టిక్కెట్లు ఇచ్చే పార్టీలనే గెలిపిస్తామన్నారు: కాపునాడు జెఏసి నేతలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



విశాఖ జిల్లా కాపు నాడు ఆధ్వర్యంలో కాపు ఉద్యమ జెఏసి రౌండ్‌టేబుల్ సమావేశం మంగళవారం మేఘాలయ హటల్‌లోజరిగి ఈ సంద్భంగాజెఏసి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా కాపునాడు విశాఖ జిల్లా అధ్యక్షుడు తోటరాజీవ్ మాట్లాడుతూ కాపు ఉద్యమ జెఏసి 2015 నుంచి కాపులసంక్షేమకోసం పాటుపడుతుందని గుర్తుచేసారు. జాతీయస్థాయిలో ముద్రగడపద్మనాభం నాయకత్వంలో జైలుకు వెళ్ళి స్టేషన్లలో పడిగాపులు కాసిన నేతలున్నారన్నారు.చిత్తశుద్ధితో పోరాటంచేసి వెనక్కు చూస్తే భాధమిగులుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. కాపులకు ప్రభుత్వ భరోసా లేదన్నారు.న బిసి జాబితాలో చేరిస్తే మేలు జరుగుతుందని, తమ పోరాటంలో 80 శాతం సక్సెస్ అయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన రిజర్వేషన్ నివేదిక ఇవ్వాలి. 20 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కాపు ఓట్లుకవాలంటే తమ సమస్యలు కోల్డ్ స్టోరేజి నుంచి తీయాలని డిమాండ్ చేసారు. 28 శాతం జనాభా ప్రకారం టిక్కెట్‌లు ఇవ్వాలన్నారు. స్తానిక సంస్థల ఎన్నికల్లో కూడా సీట్లు నామినేటెడ పోస్టులు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. తూర్పుకాపులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. రాయలసీమలో కూడా కాపులకు ప్రాధాన్యత లేదు. కాపు జెఏసి ద్వారా మద్రగడ పద్మనాభంకు రాజకీయ పార్టీలు సముచిత గౌరవం ఇవ్వాలన్నారు. కాపునాడు నేత సాయిసుధాకర్ మాట్లాడుతూ కాపులకు 25 శాతం టిక్కెట్లు ఇవాలని కోరారు. ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ జెఏసిలో కాపు సమస్యల మీద చర్చ జరిగింది. కాపులను బిసిల్లో చేర్చాలి అని కుప్పుస్వామి కమిటి సిఫారసు చేసినా అమలుచేయలేదన్నారు. ఏటా వెయ్యికోట్లతో కోసం నిధులు ఇస్తామని మాట తప్పారన్నారు. కాపు కార్పొరేష్ ఏర్పాటు, విదేశీ విద్య, కాపుభవన్లు నిర్మాణంచేస్తామన్నారు. సిఎం జగన్ ఏటా రెండు వేలకోట్లు ఇస్తామన్నారు. తీరా ఇప్పుడు అన్ని పథకాలు కింద కాపులకు 30 వేల కోట్లు ఇచ్చామన్నారు. వైసిపి ప్రభుత్వం కాపునేతలు పేర్లుకొన్ని కొత్త జిల్లాలకు పెట్టలేదు అని విచారం వ్యక్తంచేసారు.ఇటీవల తైకా ్వండో పోటీల్లో కాంస్యపతకం సాధించిన అతని శిష్యుడుని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా కాపునాడునేతలు బిఎన్ మూర్తి, నక్కా వెంకటరమణ, తోటనగేష్, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ, శ్రీదేవి,నల్లావిష్ణు, వాసురెడ్డియేసుదాసు,చందుజనార్ధన్, రెడ్డి ప్రకాష్, ముత్యాలరామదాస్, కిక్కిరెళ్ల సంజీవ్ పాల్గొన్నారు.







# జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్ధిని గెలిపించండి

**మాజీ ఎమ్మెల్యే బుద్ధ నాగజగదీష్**

అనకాపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ పార్లమెంట్‌కార్యాలయంలో మంగళవారంఉదయం తెలుగుదేశం జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాలరామకృష్ణను తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అద్యక్షులు బుద్దనాగజగదీశ్వరరావు నాయకులకు కార్యకర్తలకు టిడిపిజనసేన ఉమ్మడి అభ్యర్థిని పరిచయ కార్యక్రమానికి పట్టన శాఖ అధ్యఓఉలు డాక్టర్ కెకెవిఎ నారాయణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నాగజగదాష్ మాట్లాడుతూపార్టీ ఆదేశాల ప్రకారం అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఎక్కడాఎటువంటి సమస్యలు రాకుండా ప్రజలకు చేరువుగా అభ్యర్థి గుర్తును గ్లాస్ విస్తృత ప్రచారం చేయాలని అనకాపల్లి తెలుగుదేశంపార్టీకి చంచుకోటగా ఉన్ననేపథ్యంలో జివిఎంసి పరిధి మండలాలు గ్రామాలు తెలుగుదేశం,జనసే కలిసి పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర భవిస్యత్ ఎన్నికలపైనే ఆధారపడి ఉందని సైకోజగన్‌రెడ్డిని తరిమికొట్టేవిధంగా వైసిపి పాలన అవినీతి అక్రమాలు దోపిడీలు, ప్రజలపై పన్నుల భారం తెలుగుదేశం మినీ మేనిఫెస్టో సూపర్‌సిక్‌సని భవిష్యత్ గ్యారెంటని ప్రతి కుటుంబానికి ఏవిధంగా లబ్దిచేకూరుతుందో వివరించాలని కోరారు. జనసేన అభ్యర్థి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో గెలివాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. అందుకు మనమందరం భాధ్యతగా ఇరుపార్టీలు కమిటీలతో సమన్వయం చేసుకుంటు వైసిపిప్రభుత్వం అరాచకాల నుండి ప్రజలకు విముక్తికలిగే విధంగా ప్రజల ముందుకు వెళ్ళాలని 50 రోజులు కష్టపడితే అధికారం వస్తుందని నాయకులకు, కార్యకర్తలకు మంచి భవిష్యత్ ఉంటుందని, నామినేటెడ్‌పదవులు ఇరుపార్టీలుకలిసి నిర్నయం ప్రకారమే జరుగుతాయని అపోహలకు తావులేదని రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, కోట్ని రామకృష్ణ, కుంద్రపు రామునాయుడు, బోడి వెంకటరావు, కుప్పిల జగన్మోహన్, మల్లగణేష్,గుడాల సత్యనారాయణ, ధనాల విష్ణుకుమార్ చౌదరి, పిళ్లా తారకేశు కడిమిశెట్టి నరసింగరావు, పొలిమేర నాయుడు, భక్తుల లక్ష్మిదాడి వీరవెంకట అప్పారావు, కర్రి మల్లేశ్వరరావు, మల్ల శ్రీరాములు, ఆడారి జగన్నాథరావు, కోనశ్రీనివాసరావు, జనసేన నాయకులు మల్ల శ్రీనివాసరావు, శ్రీరామదాసు గోవింద , దూలం గోపి, తాడి రామకృష్ణ, గళ్ళ కొండలరావు, పూడిత్రినాధ్, కోట్ని రాంబాబు చెక్కల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రహదారికి అడ్డంగా గోడకట్టడంతో ప్రయాణికులకు ఇక్కట్లు

**నిర్మించిన గోడను తొలగించాలని విజ్ఞప్తి**

జగదాంబ, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త



నగరంలోని దొండపర్తి వైర్లెస్‌కాలనీలో రైల్వేశాఖ రోడ్డుకు అడ్డంగా గోడనిర్మానంచేపట్టడంతోస్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీనుంచి అనేక మందిరైల్వేఉద్యోగులు సమీపంలోనున్న డిఆర్ఎం కార్యాలయానికి నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. కానీ, ఇటీవల రైల్వేశాఖ అధికారులు భద్రతాపరమైన కారణాలను చూసి ఆగమేఘాల మీద మద ్యరహదారిని మూసివేసి గోడ నిర్మించారు. దీంతో సుమారు అరకిలోమీటరుమేర చుట్టు తిరిగి రావాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. అందరికీ అందుబాటులో ఉండే రహదారికి అడ్డంగా నిర్మించిన గోడను తొలగించి రాకపోకలు యధాతధంగా సాగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, ఉద్యోగులు విజ్ఞప్తిచేస్తున్నారు.

# శాంసంగ్ నుంచి పీసీ లైనప్ గెలాక్సి బుక్ 4 సిరీస్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గెలాక్సీ బుక్ 4ప్రో 360, గెలాక్సీ బుక్ 4ప్రో గెలాక్సీ 4 360తో కూడిన అత్యంత తెలివైన పీసీ లైనప్ శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 సిరీష్ ఈరోజు నుంచి భారతదేశంలో విక్రమించబడుతోంది. గెలాక్సీ బుక్ సిరీస్ కొత్త ఇంటెలెజెంట్ ప్రాసెసర్ స్పష్టమైన ఇంటరాక్టివ్ డిస్ప్లే బలమైన సెక్యూరిటీ సిస్టమ్ తో వస్తుంది ఇది అతు ్యత్తమ ఉతాపదకత, చలనశీలత కనెక్టివిటీని అందించే ఏఐ పీసీల యొక్క కొత్త శకాన్ని ప్రారంభించింది. ఈ జోడింపులు పరికరాన్ని మెరుపరగమే కాకుండా మొత్తం శాంసంగ్ గెలాక్సీ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. పీసీ వర్గాన్ని అభివృద్ధి చేస్తాయి ఈరోజు రేపటి కోసం ఏఐ ఆవిష్కరణపై శాంసంగ్ దృష్టిని వేగవంతం చేస్తాయి. తదుపరి స్థాయి కనెక్టివిటి మొబిలిటీ ఉత్పాదకతను తీసుకువస్తూ గెలాక్సీ బుక్ 4సిరీస్ వినియోగదారులు తమ పీసీలు స్మార్ట్‌ఫోన్‌లు టబ్లెట్ లు ఇతర పరకరాలతో ఎలా ఇంటరాక్ట్ అవుతారో అదే తరహాలో నిజంగా కనెక్ట్ చేయబడిని తెలివైన అనుభవాలనుఅందజేస్తుంది. టచ్ ఆధారిత వినియోగదారు ఇంటర్‌ఫేస్ తో పూర్తిగా ఇంటకారిక్టివ్ గా ఉంటుంది. శక్తివంతమైన పనితీరు కోసం ఇంటెలెజెంట్ ప్రాసెసర్‌ను కలిగి వున్న గెలాక్సీ బుక్ 4 సిరీస్‌లు పలు ఆధునాతన సాంకేతికత పరిజ్ఞానం ఉన్నట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.


ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

ఓ.ఎ. నెం.2014 యొక్క 709 లోని ఆర్.పి.నెం.2017 యొక్క 226

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం
వర్సస్
హాచ్ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు

టు
(సిడిఆర్-1) హాచ్ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ జి. సాయి కిరణ్ గౌడ్, ఇ.నెం.31-23-20/12, ఫ్లాట్ నెం.301, హెరిటేజ్ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530049.
(సిడిఆర్-2) శ్రీ జి. సాయి కిరణ్ గౌడ్, తండ్రి : మహేష్ గౌడ్, డి.నెం.15-21-150/9/1, ఫ్లాట్ నెం.34, రెండవ ఫ్లోర్, వివేక్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్.
(సిడిఆర్-3) శ్రీ నిఖిల్ కులకర్ణి, తండ్రి : ఆర్‌వై కులకర్ణి, ఫ్లాట్ నెం.301, హెరిటేజ్ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్, ఐటిఐ రోడ్డు, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530049.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.709/2014లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.10,16,49,482.58 పై (అక్షరాల పది కోట్ల పదహారు లక్షల నలభై తొమ్మిది వేల నాలుగు వందల ఎనభై రెండు రూపాయల యాభై ఎనిమిది పైసలు మాత్రమే) + పెండెంటిలైట్ మరియు భవిష్య వడ్డీ @ 12.70% చొప్పున తేది:10-12-2014 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 01-04-2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 08వ రోజు జనవరి 2024న జారీచేయబడినది).

సం/- (బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్



ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

ఓ.ఎ. నెం.2016 యొక్క 986 లోని ఆర్.పి.నెం.2018 యొక్క 104

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం
వర్సస్
మెస్సర్స్ శ్రీ చైతన్య కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు

టు
(సిడిఆర్-1) మెస్సర్స్ శ్రీ చైతన్య కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్స్: శ్రీ రాచూరి కనక రావు & శ్రీమతి పాలూరి చైతన్య, డోర్ నెం.1-69-17, 2వ ఫ్లోర్, సెక్టార్-3, ఎమ్ఐజి-1, ఎమ్‌వీపి కాలనీ, విశాఖపట్నం.
(సిడిఆర్-2) శ్రీ రాచూరి కనకరావు, మెస్సర్స్ శ్రీ చైతన్య కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్, డి.నెం.8-1-63/33, స్వాతి నివాస్, విశాఖ ఐ హాస్పిటల్ ప్రక్కన, పెద వాల్తేరు, విశాఖపట్నం.
(సిడిఆర్-3) శ్రీమతి పాలూరి చైతన్య, తండ్రి : పాలూరి శ్రీనివాసరావు, భర్త : రాచూరి కనకరావు, మెస్సర్స్ శ్రీ చైతన్య కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్, డి.నెం.8-1-63/33, స్వాతి నివాస్, విశాఖ ఐ హాస్పిటల్ ప్రక్కన, పెద వాల్తేరు, విశాఖపట్నం.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.986/2016లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.5,35,99,452.75 పై + భవిష్య వడ్డీ @ 13.05% చొప్పున నెలవారీ వడ్డీతో మరియు రూ.4,90,011/- + భవిష్య వడ్డీ @ 9.50% చొప్పున నెలవారీ వడ్డీతో తేది:09-11-2016 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 04-03-2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 24వ రోజు జనవరి 2024న జారీచేయబడినది).

సం/- (బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

## 3న పల్స్ పోలియో కార్యక్రమం



పీఎం పాలెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖ పట్నం వారు, జిల్లా ప్రోగ్రాం అధికారులు మార్చి 3న జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో మార్చి 3న నిర్వహించబోవు పల్స్ పోలియో కార్యక్రమంలో 0–5సం.ల లోపు 2,08,163 చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నామని తెలిపారు. జిల్లా మొత్తంగా 1002 పోలియో కేంద్రాల ద్వారా వేయనున్నా మన్నారు. 74 మొబైల్ బృందాలు, 32 ట్రాన్సిట్ కేంద్రాలలో కూడా పోలియో చుక్కలు వేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో 6,51,702 గృహాలను మార్చి 4,5 తేదీలలో బృందాలుగా ఏర్పడి పరిశీలి స్తామన్నారు. ఏ కారణం చేతనైనా పోలియో చుక్కలు వేసుకోకపోతే ఇంటి వద్దనే వేస్తామన్నారు. జిల్లాలో 2,65,820 డోసులు వాక్సిన్ అందుబాటులో ఉందని తెలిపారు. కనుక ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, డా.ఎస్.జీవన రాణి, బి.నాగేశ్వరరావు, డెమో, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, డా.ప్రశాంతి, ఆర్.బి.ఎస్.కె డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఇంచార్జ్, డా.మురళీకృష్ణ, ఆరోగ్యశ్రీ కో–ఆర్డినేటర్, డా.జగదీష్ ప్రసాద్, డిఐఓ ఎస్ మురళీకృష్ణ, ఎస్ఓ రవిశంకర్, ఎంపిహెచ్ఈఓ, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసం ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేయండి

### రీజనల్ టెక్నికల్ లీడ్ ప్రకాష్,రీజనల్ టెక్నికల్ ఆఫీసర్ హేమసుందర



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయం భూసార పరిరక్షణకు మూలాధారమని, భవిష్యత్ తరాల కోసం ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేయాలని, ప్రకృతి వ్యవసాయ సంచాలకులు రీజనల్ టెక్నికల్ లీడ్ ప్రకాష్, రీజనల్ టెక్నికల్ ఆఫీసర్ హేమ సుందర్లు యువ రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర స్థాయి అధికారుల బృందం సభ్యులు మండలంలోని అన్నవరం, ఉమ్మడివరం గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాల్లో పలువురు గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేస్తున్న మిర్చితోట, వివిధ రకాల కూరగాయల తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు ఖరీఫ్ పంటలకు ముందు తమ పొలాల్లో నవధాన్యాలు వేసి, భూమిని 40 రోజులు తర్వాత కలియదున్నడం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. ఫలితంగా భూమిలో కర్బన శాతం పెరిగి భూసారం పెరుగుతుందని వివరించారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి తగ్గి మంచి దిగుబడులు వస్తాయని, భవిష్యత్ తరాలకు మేలు చేసినవారవుతారన్నారు. అధిక దిగుబడులు, ధనార్జన ఆశతో రైతులు పంటలు పై విచ్చల విడిగా మందులను పిచికారి చేయడం వల్ల తెలియకుండానే భూసారాన్ని దెబ్బతీయడంతోపాటు, సకల జీవరాశులకు తీరని నష్టాన్ని కలిగిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సొంత లాభాన్ని కొంత మానుకొని, భావి తరాల క్షేమం కోసం సహజ సిద్ధ ఎరువులతోనే పంటలు సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.సి.ఎన్.ఎఫ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీ బాబు, ప్రకృతి వ్యవసాయ జిల్లా స్థాయి అధికారి శ్రీనివాస్, చింతూరు డివిజన్ అధికారులు. పి.జ కొండ, ఎస్.ఎఫ్.ఎ జ్యోతిర్మయి, ఎం.టి భీష్మ, ఎ.ఎస్.డి.ఎస్ సిబ్బంది కల్యానరావు, రజని, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ -ఆదివాసుల ఉపాధిపై సదస్సు


### ముఖ్యఅతిథిగా ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ కార్యదర్శి తపస్వి ప్రహర్



అరకులోయ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఆదివాసీ ప్రాంత హక్కులు, చట్టాలు సహజ వనరులను బాడా సంస్థలకు దారాదత్తం చెయ్యడానికే బిజెపి సబ్కా సాత్, సబ్కా వికాస్ చేస్తుందని అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం జాతీయ కార్యదర్శి తపస్వి ప్రహర్ అన్నారు. మంగళవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ, ఆదివాసుల ఉపాధిపై సదస్సు జరిగింది. ఈ సదస్సు లో ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో రాజ్యాంగం కల్పించిన జల్, జమీన్, జంగిల్ సర్వ అధికారం ఆదివాసులదేనన్నారు. అయితే కేంద్ర, బిజెపి ప్రభుత్వం మాత్రం ఆదివాసుల అడవులు, సహజ వనరులను బడా సంస్థలకు అప్పగించడానికి, అటవీ పర్యావరణ సవరణ చట్టాన్ని మార్పిందన్నారు. ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్, హక్కులను బిజెపి, వైసిపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని చెప్పారు. జీ.ఓ.3కు చట్టబద్దత కల్పించి ఆదివాసులను వందశాతం రిజర్వేషన్స్ కల్పించాలన్నారు. ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలను కేంద్రంలో ఉన్న బిజెపి మతం, కులం పేరుతో విచ్చిన్నం చేస్తూ నాశనం చేస్తుందని విమర్శించారు. ఆదివాసీలకు ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు కల్పిస్తానని బిజెపి ఎన్నికల సమయంలో వాగ్దానం చేసి మాట తప్పిందన్నారు. బిజెపి ఒకవైపు ఆదివాసీ మహిళను రాష్ట్ర పతి చేసి, మరోవైపు మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీల మహిళలపై పాశవికంగా దాడులు అరికట్టడంలో తీవ్ర మైన అన్యాయం చేసిందని అన్నారు. ఆదివాసులకు ఆహార భద్రత ప్రకారం కుటుంబానికి 50 కేజీల బియ్యం నెలకు అందించాలని, విద్య, ఉపాధి, ఆరోగ్యం కల్పించాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలు తగ్గించాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. ఉజ్వల యోజన పథకం ప్రకారం ఆదివాసీ మహిళలకు ఉచిత గ్యాస్ అందించాలని, ఉపాధి హామీ పథకం గిరిజన ప్రాంతాల్లో 200 రోజులకు పని దినాలు కల్పించాలని, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, గిరిజన మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. ఎస్.హైమా, టి.కొసల్య, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వివి జయ, ఆశావ్ బ్యాంక్ డైరెక్టర్ భాగ్య, మహిళా సంఘం అనంతగిరి నాయకులు దేవుడమ్మ, కొసల్య, అరుకు మండల నాయకులు శశికళ, భాగ్యవతి, శ్రామిక మహిళా నాయకులు డి.నాగమ్మ, పి.వెంకటలక్ష్మి, కె.కొండమ్మ, సత్యవతి, పాల్గొన్నారు.

## సిమ్ డైరెక్టర్ విజయలక్ష్మికి హ్యూమన్ ఎక్సలెన్స్ సేవా ఎన్జీవో అవార్డు



అరకులోయ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ పిఓగా పనిచేస్తున్న సిమ్ డైరెక్టర్ వై.విజయలక్ష్మికి హ్యూమన్ ఎక్సలెన్స్ సేవా ఎన్జీవో అవార్డు లభించింది. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం సందర్భంగా విజయలక్ష్మికి బెస్ట్ హ్యూమన్ ఎక్సలెన్స్ సేవా ఎన్జీఓ అవార్డును అందజేశారు. విశాఖపట్నం దస్పల్లా నివేదిక సభా ప్రాంగణంలో అతిథులు మెడికవర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.కె.రామమూర్తి, వరుణ్ హెల్త్ సెంటర్ ఉపాధ్యక్షులు డా.బంగార్రాజు, ప్రజాపిత ఈశ్వరీయ విశ్వ విద్యాలయం బ్రహ్మ కుమారి బి.కె.రామేశ్వరి అక్క, వి 11 న్యూస్ ఛానల్ వ్యవస్థాపకురాలు దీపికా గుజులకు, ప్రముఖ దర్శకుడు డా.మణిభూషణ్ కుమార్ చేతుల మీదుగా జ్ఞాపికను, ధృవపత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించి నట్లు విజయలక్ష్మి విలేకరులకు ఫోన్లో తెలిపారు. కాగా విజయలక్ష్మి రెండు దశాబ్దాలుగా ఆధ్యాత్మిక, యోగా రంగాలలో చేస్తున్న సేవలను ప్రముఖులు కొనియాడారు. ఇదిలా ఉండగా విజయ లక్ష్మికు అవార్డు రావడం పట్ల కళాశాలల ప్రిన్సిపాల్లు డా.కె.భరత్కుమార్ నాయక్, డా.సి.హెచ్. రామకృష్ణలు, కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, సిమ్ వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ అభినందించారు.


## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్



నర్సీపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ను జిల్లా కలెక్టర్ రవిపట్టనెశెట్టి, జిల్లా ఎస్పీ కెవి. మురళీకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భం గా స్ట్రాంగ్ రూమ్ల వద్ద నిరంత రాయంగా విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ వంటి చర్యలు చేపట్టాలని ఎన్నికల రిట ర్నింగ్ అధికారి, ఆర్డీవో హెచ్వి జయరాంను ఆదేశించారు. అనంతరం ఆర్అండ్ బి బంగ్లా మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో కోర్సులు అందుబాటులోకి తీసుకురావాలి



నర్సీపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు డిగ్రీ కళాశాలలో పీజీ, ఎంబిఎ, ఎంసీఎ, ఎంఎస్సీ ఇతర కోర్సులు అందుబాటులోకి తీసుకు రావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ కోరారు. మంగళవారం నర్సీపట్నం వచ్చిన జిల్లా కలెక్టర్ రవిపట్టన్శెట్టికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గీతాకృష్ణ మాట్లాడుతూ నర్సీపట్నం ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ ఇతర కోర్సులు చదువుతున్న విద్యార్థులు సుమారు 5వేల మంది వరకు ఉన్నారన్నారు. వీరు డిగ్రీ పూర్తయ్యాక పీజీ చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దూర ప్రాంతాల వల్ల పీజీ చదువులకు వెళ్లలేని పరిస్థితులలో విద్యార్థులు చదువు ఆపివేయడం జరుగుతుందన్నారు. కావున ఎంఎస్సీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇతర కోర్సులను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్, మండల ప్రెసిడెంట్ రాజుబాబు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు అవార్డులు అందజేసిన చైర్పర్సన్



నర్సీపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపల్ చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పెదబడ్డేపల్లి శ్రీరామ్నగర్ కాలనీ సచివాలయం 7లో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ ఉత్తమ వాలంటీర్లుకు అవార్డులు అందజేసి సన్మానించారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరువ చేయడంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వారిని ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం వాలంటీర్లకు వందనం కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. అనంతరం వాలంటీర్లంతా చైర్పర్సన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగాలు పాల్గొన్నారు.

## మార్చి 3న విద్యుత్ సరఫరాకు అంతరాయం



నర్సీపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మార్చి 3వ తేదీన పాయకరావుపేట 132 కెవి సబ్ స్టేషన్, పెద్దాపురం132 కెవి లైన్లో మరమ్మ త్తులు చేయడం జరుగుతుందని, దీని కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నర్సీపట్నం విద్యుత్శాఖ డివిజనల్ ఇంజనీర్ తెలి పారు. దీని కారణంగా 33/11 కెవి పెదబడ్డేపల్లి సబ్ స్టేషన్తో పాటు గబ్బాడ, బలిఘట్టం, మాకవరపాలెం, రోలుగుంట, కోటవురట్ల, నాతవరం, పాము లవాక, కన్నూరుపాలెం, గొలుగొండ, ఏటిగైరంపేట, కేడిపేట సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు గ్రామీణ ప్రాంతాలలో (3 ఫేస్) వాడుతున్న వినియోగదారులకు విద్యుత్ సరఫంలో అంతరాయం ఉంటుందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## పశు బీమాతో రైతులకు ఆర్థిక భరోసా



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

పశు బీమాతో రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని పశు సంవర్ధక శాఖ ఏడి డా. రాజా రవికుమార్ అన్నారు. మండలంలో గల బాబుశ్యాల పంచాయితీ కేంద్రంలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహిం చారు. గాలికుంటు వ్యాధి టీకాలు 58 జీవాలకు వేశారు. పీపీఆర్ వ్యాక్సిన్ను 86 గొర్రెలు, మేకలకు వేశారు. అనంతరం వైఎస్సార్ పశు బీమా 1962, అంబులెన్స్పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు పశువులకు సంబంధించిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశు సంవర్ధక శాఖ ఏడి డా.రాజారవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చి పశుబీమాను ప్రతి ఒక్క రైతు చేయించుకోవాలని, స్వల్ప ప్రీమియంతో అధికంగా లబ్ది పొందవచ్చున్నారు. పశు బీమా వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. ప్రమాదవశాత్తు పశువులు మృతి చెందిన పశు వైద్యాధికారులకు సమాచారం అందిచాలని, నిబంధను ప్రకారం ఖచ్చితంగా బీమాను రైతులకు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. పశు వైద్య సిబ్బందికి రైతులు అంత సహకరించాలని ఆయన కోరారు. పశు వైద్యాధికారి సౌజన్యదేవి, పశు వైద్య సిబ్బంది రఘురాం, రఘునాథ్, రాజు రమేష్, వెంకట్, బుచ్చిరాజు, రైతులు పాల్గొన్నారు.

## జయప్రదంగా జెఎసి ఉద్యమం



పీఎం పాలెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఈ నెల 14 నుంచి 27 వరకు ప్రకటించిన ఉద్యమ కార్యచరణలో భాగంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షన ర్లందరూ పాల్గొని ఉద్యమాన్ని జయప్రదంగా నిర్వహించారు. ప్రభుత్వం జెఎసితో జరిపిన చర్చ లతో మన డిమాండ్ల పరిష్కారానికి సానుకూలం గా మినిట్స్ రికార్డ్ చేసి ఇచ్చినందున చలో విజయవాడ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది. అయినప్పటికీ చలో విజయవాడ కార్యక్రమాన్ని జరగనివ్వకుండా తాలూకా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జెఎసి నాయకులను దాని అనుబంధ సంఘ నాయకులందరి మీద పోలీస్ నిఘాతో పాటు నోటీసులు ఇచ్చి అక్రమంగా సంఘ నాయకుల మీద కేసులు పెట్టినందుకు నిరసనగా ఈ రోజు ఎపి ఎన్జీవో హెూమ్ నందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా జెఎసి కన్వీనర్ ఆర్.రవిశంకర్, ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, పెన్షనర్ల సంఘ నాయకులు ప్రసాదరావు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ పంచాయితీరాజ్ మినిస్ట్రీ యల్ అధ్యక్షులు సత్తిబాబు, వెటర్నరీ రాష్ట్ర సంఘ నాయకులు బోదం గోవింద్, ఐసిడిఎస్ జిల్లా సంఘ నాయకులు వైఎన్ ప్రసాద్, ఇరిగేషన్ జిల్లా అధ్యక్షులు అప్పలరాజు, ఉద్యోగు ఉపాధ్యాయులు పెన్షనర్లు పాల్గొన్నారు.

## వంచులలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా భాజపా ప్రజా పోరుయాత్ర

### భాజపా పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణారావు నేతృత్వంలో నిర్వహణ : ముఖ్యఅతిథిగా హాజరైన అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత




గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలో వంచుల పంచాయితీ మురగడ పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆదే శాల మేరకు భారతీయ జనతా పార్టీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు నేతృ త్యంలో మండల నాయకులు చల్లంగి అచ్యుత్, వనపల జోగిరాజు ఆధ్వర్యంలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా భాజపా ప్రజా పోరు యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైందని సంవత్సరానికి జాబ్ క్యాలెండర్ ఇస్తామని నమ్మబలికి నిలువెత్తు మోసానికి పాల్పడుతున్నారని ప్రజా స్వామ్య దేశంలో ఇది తగదని అన్నారు. మద్యపాన నిషేధం అంటూ ఊరికొక మద్యం దుకాణం నడుపు తున్న చరిత్ర వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చినటువంటి నిధులను పక్కదోవ పట్టించి రాష్ట్ర ప్రభుత్వమే మంజూరు చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం వైకాపా ప్రభుత్వానికి సిగ్గుచేటని ఇంతటి దారుణానికి ఒడిగడుతున్న వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే కాలం దగ్గరయిందన్నారు. గ్రామ పంచాయితీల అభివృద్ధికి 14 15వ ఆర్థిక సంఘం నిధులను సొంత ప్రయో జనాల కోసం ఉపయోగించుకొని ప్రజలకు మొండి చేయి చూపారని మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరు సంతృప్తిగా లేదని గ్రామాలలో సందర్శిస్తున్నప్పుడు ఎక్కడ అభివృద్ధి చేశారో కనిపించడం లేదని ప్రజా పాలన అంటూ ప్రజల కోసమే పాలిస్తున్నామంటూ అబద్ధాలు చెప్పుకోవడం వైకాపా ప్రభుత్వానికే సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పాడేరు అసెంబ్లీ కో–కన్వీనర్ జైతీ ప్రభాకర్రావు, భాజపా జిల్లా నాయకులు కాకూరు శేఖర్, త్రినాధ్, కిరణ్ కుమార్, ప్రభాకర్, లక్ష్మణరావు, రాము, చిన్నబ్బాయి, చింతపల్లి మండల అధ్యక్షులు సాగిన బాలకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గెంజి బాలరాజు, జిల్లా యువ మోర్చా కార్యదర్శి పోటుకూరి శ్రీను, మాతే లక్ష్మణరావు, శెట్టి శంకర్రావు, కోశాధికారి వస్పరి శ్రీను, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాఫీ మొక్కల సంరక్షణకు ప్రత్యేక చొరవ అవసరం


### మంగళ పాలెంలో కాఫీ రైతులకు అవగాహన కల్పించిన జేఎల్ఓ ప్రదీప్



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

కాఫీ మొక్కల సంరక్షణకు ప్రత్యేక చొరవ అవసరమని చింతపల్లి జెఎల్ఓ ప్రదీప్ అన్నారు. మంగళవారం మంగళపాలెం గ్రామంలో కాఫీ రైతులకు కాఫీ పెంపకం సంరక్షణ బాధ్యత అంశాల గూర్చి అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మార్కెట్లో ఎంత గానో డిమాండ్ కలిగిన కాఫీను నాణ్యమైన ప్రమాణాలతో పండించాలన్నారు. అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులతో గిట్టుబాటు ధరలకు విక్రయించవచ్చున్నారు. కాఫీ రైతులకు అందిస్తున్న రాయితీలను పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ కాఫీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## సైన్స్తోనే సమాజాభివృద్ధి : సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు




మాధవధార, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

సమాజాభివృద్ధిలో ప్రతి అడుగూ సైన్స్తోనే ముడి పడి ఉంటుందని సీతం ఇంజినీరింగ్ కాలేజీ డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు అన్నారు. నేషనల్ సైన్స్ డే ఉత్సవాలలో భాగంగా గురజాడ పాఠ శాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.మజ్జి శశి భూషణరావు మాట్లాడుతూ డా.సి.వి.రామన్ జీవిత చరిత్ర ద్వారా మనం ప్రశ్నించడం అలవాటు చేసుకుని ఆ ప్రశ్నలకు సమాధానం ఓపికతో వెతకడం వలన సమాజం, మనం ఎంతో అభివృద్ధి చెందుతామని తెలిపారు. నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకుని స్థానిక గురజాడ పాఠశాలలో ఈనెల 19న సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించిన విషయం విధితమే. ఇందులోని విజేతలకు పాఠశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన చేతులమీదుగా నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుదాడ పాఠశాల కరస్పాండెంట్ సరోజ, ప్రిన్సిపాల్ శేఖర్, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గాజువాక షాపింగ్ కాంప్లెక్స్లో భారీ అగ్నిప్రమాదం

గాజువాక ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

గాజువాక ప్రధాన రహదారిలో జిఆర్టి షాపింగ్ ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. షాపింగ్ కాంప్లెక్స్లో క్రింద అంతస్తులో వైభవ్ బంగారు నగల అమ్మకాల షాప్ ఉండగా, మధ్య అంతస్తులో బైజూస్ అకాష్ అకాడమీ సంస్థ నిర్వహిస్తుంది. ఆపైఅంతస్తులో ఉన్న బార్బీక్యూ హెూటల్ 3నెలల క్రితం ఖాళీ చేశారు. మంగళవారం తెల్లవారుజామున ఆకస్మాత్తుగా పై అం తస్తు నుంచి పొగలతో కూడిన భారీ మంటలు చెలరేగాయి. అక్కడనుంచి క్రింద అంతస్తులో ఉన్న బై జూస్ ఆకాష్ విద్యా సంస్థకు వ్యాపించడంతో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో స్థానికులు భయాందోళనకు గురైయ్యారు. సమీపంలోని సిబ్బంది, స్థానికులు అగ్నిమాపక శాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించడంతో ఆటోనగర్ వద్ద ఉన్న అగ్నిమాపక శకటాలతో సకాలంలో సిబ్బంది, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అత్యాధునిక యంత్రాలతో ప్రమాదాన్ని నియంత్రించారు. నిజానికి అకాష్ అకాడమీ విద్యార్థులకు నీట్లో శిక్షణ ఇస్తుంది. ఇక్కడ మెడికల్ ప్రవేశ పరీక్ష కోసం సిద్దమవుతున్న వంద లాది మంది ప్రతి రోజూ శిక్షణ ఇక్కడ పొందుతారు. అగ్నిప్రమాదం తెల్లవారుజాము కావడంతో విద్యార్థులు ఎవ్వరూ లేక పోవడం తో ప్రాణనష్టం తప్పింది. లేకుంటే ఘోర ప్రమాదానికి దారి తీసేది. ప్రమాదానికి కారణం విద్యుత్ షార్ట్సర్క్యూట్ అని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉందని ఆస్తి నష్టం తప్ప ప్రాణనష్టం జరగలేదని రెవెన్యూ అధికారులు తెలిపారు. వేకువ జామున జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించిన వివరాలను డీఎఫ్ రేణుకయ్య మీడియాకు వెల్లడిం చారు. వేకువ జామున ప్రమాదం జరగడం ఆ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఆధునిక యంత్రాలతో పాటుగా పోలీస్, నేవీ, ఇతర శాఖలకు సంబంధించిన అధికా రుల సహకారంతో రెండు గంటలకు పైగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చామని తెలిపారు. కాగా తెల్లవారు జామును చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం అనేక తప్పిదాలను బహిర్గతం చేసింది. జీవీ ఎంసీ టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా గాజువాకలో బహుళంతస్థుల భవనాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే చాలా నిర్మాణాలు జరిగిపోయాయి. కనీసం సెట్బ్యాక్లు లేకుండానే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాంచారు. ఫైర్ఫైటింగ్ బృందాలు ప్రవేశించేందుకు కనీసం సైడ్, రియర్ సెట్బ్యాక్లు లేవు. అలాగే కమర్షియల్ కాంప్లెక్స్లో ఫైర్ఫైటింగ్ ఎక్యూప్మెంట్ పనిచేయలేదు. అగ్ని ప్రమాదాల నివారణకు నీటి ట్యాంక్లో నీటిని కూడా సిద్ధంగా ఉంచలేదు. ప్లానింగ్ అనుమతి లేని భవనాలకు జివిఎంసి ఫైర్ విభా గం ఎలా అగ్నిమాపక అనుమతులు మంజూరు చేసిందో అర్థం కావడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ చట్టంలోని లొసుగులను సొమ్ము చేసుకోవడం మాని, గాజువాకలో జరిగిన అగ్ని ప్రమాదంపై జివిఎంసి అధికారులు తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సీరం నరసింహమూర్తిని పరామర్శించిన వైవి సుబ్బారెడ్డి : మంత్రి అమర్నాథ్



నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదానికి గురై ఇటీవల కోలుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తిని ఉత్తరాంధ్ర వైకాపా రీజినల్ కో–ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి సోమ వారం పరామర్శించారు. సిద్ధం కార్యక్రమం లో భాగంగా అడ్డు రోడ్డు వచ్చిన వైవి సుబ్బా రెడ్డి నివాసం ఉంటున్న నరసిం హమూర్తి ఇంటికి రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్లు కలసి పరామర్శించి నరసింహ మూర్తికి ధైర్యం చెప్పారు. ఆరోగ్యం విషయాలు అడిగి తెలుసుకున్నారు. రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు నరసింహ మూర్తి ఆరోగ్య పరిస్థితులను వైవీకి తెలిపారు. నరసింహమూర్తి కుటుంబీకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీకు శాసనసభ్యులు గొల్ల బాబురావు మంత్రి అమర్నాధులకు రుణపడి ఉంటా మని చెప్పారు. నరసింహమూర్తి విషయంలో పార్టీ చూపించిన చొరవ మరువలేనిదని నరసింహమూర్తి వైవితో అన్నారు. రాజం ఎమ్మెల్యే పాయకరావుపేట ఇన్ఛార్జి కంబాల జోగులు, ఉమ్మడి విశాఖ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, గొర్ల బాబురావు, మాత గురునాథరావు, జనపరెడ్డి శేషారత్నం దగ్గుపల్లి సాయి, సూరకాసులు గోవిందు, కురుందాసు నానాజీ, బచ్చల రాజు, ఉన్నారు.

## నేటి నుంచి 45 రోజులు వైసిపికి కీలకం

### ఎన్నికల నాటికి 5సార్లు ఓటర్ని కలవాలి -175 సీట్లు లక్ష్యం -విపక్షాల విష ప్రచారాన్ని తిప్పుకొట్టండి -వైసిపి విస్తృత సమావేశంలో జగన్ పిలుపు -చోడవరంలో పార్టీ పనితీరుపై ప్రశంసల జల్లు : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఈనెల 28 నుంచి 45 రోజులు వైసిపికి కీలక మైన రోజులని వాటిని పార్టీ యంత్రాంగ మంతా సద్వినియోగపరచుకోవాలని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చి నట్టు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. మంగళవారం విజయవాడ లో జరిగిన మేం సిద్ధం మా బూత్ సిద్ధం వైసిపి విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి పిలుపునిచ్చా రని ఆయన మంగళవారం ఇక్కడ విలేకరులకు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు కచ్చితంగా గెల వాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు పని చేయగలరని సూచించారు అన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చ మని, మనం ఎంతో అభివృద్ధి చేశామని వాటిని గడపగడపకు వివరించాలని సూచించారు. ఎన్నికల నాటికి ప్రతి ఒక్కరు కనీసం 5 సార్లు ఓటర్లను విధిగా కలవాలని చేసిన కార్యక్రమాలు అభివృద్ధి విధిగా వివరించాలని చెప్పారన్నారు. మన పరిపాలన చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న ప్రతిపక్షాల విష ప్రచారాన్ని తిప్పుకొట్టాలన్నారు. వాలంటీర్లను గృహసారుదలను సమన్వయపరచుకుంటూ ప్రతి బూతు పరిధిలో కనీసం 18 మందితో సొంత కమిటీ ఏర్పాటు చేసుకొని పనిచేయాలన్నారు. ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని, మన పరిపాలన ద్వారా 87% కుటుంబాలు లబ్ధి పొందాయని వారందరిని కలవాలని జగన్ సూచించారన్నారు. పూర్తి విశ్వాసంతో ప్రతి వొటర్ని కలిసి మద్దతు కోరాలని చెప్పారు అన్నారు. గ్రామ సచివాలయాన్ని ఒక యూనిట్గా మార్చుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ముఖ్యంగా అనకాపల్లి జిల్లా చోడవరం నియోజవర్గంలో పార్టీ పనితీరు చేస్తున్న కార్యక్ర మాలు ఎంతో చక్కగా ఉన్నాయి ముఖ్యమంత్రి సభా ముఖంగా ప్రశంసించినట్లు ఆయన చెప్పారు.ఏది ఏమైనా మరల పూర్తిస్థాయి మెజార్టీతో మనం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నామని అందుకు పార్టీ యంత్రాంగమంతా అంకితభావంతో పనిచేయాలని సూచించారు అన్నారు. ఈ నేపథ్యంలో చోడవరం నియోజకవర్గంలో పార్టీ శ్రేణు కష్టపడి పనిచేసి పార్టీ విజయానికి దోహదపడాలని ఎమ్మెల్యే కోరారు.

## గోవాడలో 1.38 లక్షలు చెరకు గాను గాట

### 1.14లక్షల క్వింటాళ్ల పంచదార దిగుబడి -మార్చి 5తో ముగియనున్న క్రషింగ్ : ఎండీ సన్యాసి నాయుడు




చోడవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గోవాడ షుగర్స్లో 2023–24 గానుగాట సీజను మార్చి 5తో ముగించ నున్నట్లు సుగర్స్ ఎండీ వి.సన్యాసి నాయుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు అందించిన వివరాల ప్రకారం గత ఏడాది డిసెంబర్ 29న గానుగాట ప్రారంభించి ఇప్పటివరకు 1లక్షా38వేల100 మెట్రిక్ టన్నులు చెరుకు గానుగాడి, 1లక్షా13వేల 823 క్వింటాళ్ల పంచదార ఉత్పత్తి చేసింది. అలాగే రోజువారి రికవరీ 10.01 రాగా, సరాసరి 9.04గా ఉంది. ఏపీట్రాన్స్కోకు విద్యుత్ను 12,16,600 యూనిట్లు ఎక్స్ పోర్ట్ చేయడమైనది. ఈ ఏడాది రైతులకు సౌలభ్యంగా కటింగ్ పేర్మిట్లు జారీచేసిన వెంటనే నేరుగా వారి ఫోన్కి మెసేజ్ ఇస్తున్నామన్నారు. పేమెంట్లు 29-12-2023 నుండి 15-01-2024 వరకు 8.72 కోట్లు 4936 మంది చెరకు సప్లయ్ చేసిన రైతులందరికీ వారి వారి అకౌంట్లో నేరుగా పైకం ట్రాన్స్ఫర్ చేయబడుతుందనీ, పేమెంట్లు బుధవారం నుంచి రైతులకు షెడ్యూల్ ప్రకారం జమ చేస్తామని ఆయన తెలిపారు. ఈ ఏడాది క్లీనింగ్ లేకుండా ఫ్యాక్టరీని నడుపుతున్నామని, గతంలో ఎప్పుడు లేని విధంగా చేసి రైతులకు, ఫ్యాక్టరీకి మంచి జరిగేలా ఎవపోరేటర్స్ పెట్టి, క్లీనింగ్ లేకుండా చేయడం జరిగింది. దీనివలన సుమారు ఒక సీజన్లో 15 రోజులు వ్యవధి వృధా కాకుండా ఉంది.రైతులకి ఎప్పటిలాగే విత్తనం, ఒంటికన్ను మొక్కలు వడ్డీ రహిత రుణాలుగా ఇవ్వబడుతుంది. కేంద్ర ప్రభుత్వం 2024-25 గానుగాటకు గాను మద్దతు ధర 9.5 రికవరీ వున్న ఫ్యాక్టరీలకు టన్ను ఒక్కంటికి రూ. 3151గా నిర్ణయించారని దీంతో టన్ను ఒక్కంటికి రూ.231 మద్దతు ధర పెరి గింది. ఫ్యాక్టరీ కష్టకాలంలో సహకరించిన రైతులకు, కార్మికులకు మేనేజ్మెంట్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయ్యాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది

విశాఖసిటీ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్లో నేషనల్ హెల్త్ మిషన్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు వివిధ కేడర్ లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు పారామెడికల్ ఆప్తలమిక్ అసిస్టెంట్లు,లాబ్టెక్నిషియన్స్. ఫార్మసిస్ట్లు వివిధ కేడర్ ల ఉద్యోగులు వారి ని రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు వలె సమాన పనికి సమాన వేతనం అంటే మినిమం టైం స్కేల్ అమలు చేయాలని అధికారులను కోరడం అయినది జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు సానుకూలంగా స్పందించి పై అధికారులకు సమన్యను పంపించి తగున్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తునని తెలిపారు.ఈ కార్యక్రమలో నేషనల్ హెల్త్ మిషన్ ప్రెసిడెంట్ శశి భూషణ్. వైస్,ప్రెసిడెంట్ అర్సురేష్, సెక్రటరీ వీర బ్రహ్మం,గోపీనాథ్,.నాగరాజు,పీటీవి సత్య నారాయణ, కేవి లక్ష్మి తదితరులుపాల్గోన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



చింతూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్డిసి), జిల్లా ఉపాధి కార్యాలయం, ఐటీడీఏ సంయుక్త ఆధ్వర్యంలో (ఏపిటి డబ్ల్యూఆర్ (పిటిజి-బి) ఎర్రంపేట స్కూల్ నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాపూరి చైతన్య (ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చింతూరు, రాహుల్ మీనా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చింతూరు విచ్చే శారు. ఈ జాబ్ మేళాలో సికిల్ సెల్ ఎనీమియా టెస్ట్ క్యాంప్ నిర్వహించి సికిల్ సెల్ ఎనీమియా టెస్టులు జాబ్ మేళాకు వచ్చిన 36 మందికి టెస్ట్ చేయటంతో నలుగురికి వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. సికిల్ ఎనీమియా గురించి యువతకు అవగాహన పరచడం జరిగిందని అదేవిధంగా ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించి కొత్తగా 50 మందికి ఓటర్ రిజిస్ట్రేషన్ చేయటం జరిగినది. ఈ జాబ్ మేళాను ఉద్దేశించి ప్రాజెక్ట్ ఆఫీసర్ వారు మాట్లాడుతూ యువత ఈ గొప్ప అవకాశం సద్వినియోగ పరుచుకోవాలని, ఇటువంటి జాబ్ మేళాలు మరిన్ని నిర్వహించి ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా వచ్చే విధంగా చూస్తామని అన్నారు. ఈ జాబ్‌మేళాలో మొత్తం 12 కంపెనీలు వచ్చాయి. ఈ జాబ్ మేళాలో 454 మంది రిజిస్ట్రేషన్ అవ్వగా 311 మంది హాజరు కాగా 144మంది ఉద్యోగాలకు, 48 మంది రెండో విడత ఇంటర్వ్యూకు ఎంపిక కావడం జరిగినది. ఈ కార్యక్రమంకి జిల్లా ఉపాధి అధికారి సంగీత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్‌కుమార్, ఏపి ఎస్సి కమిషన్ మెంబర్, జెడ్‌పిటిసి చిచ్చిడి మురళి, ఎంపీపీ అమల, వైస్ ఎంపీపీ చిన్ని, కళాశాల ప్రిన్సిపాల్ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన నియామక పత్రాలు అందజేసి వారిని అభినందించారు.

## జాబ్ మేళాలో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

చింతూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



చింతూరు ఐటీడీఏ పిఓ కాపూరి చైతన్య ఆధ్వర్యంలో మంగళవారం ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నాలుగు మండలాల జాబ్ మేళా కార్యక్రమానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వారి సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయడమైనది. జెకె సిటీ ట్రస్ట్ ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ స్టాల్ వద్దకు ఐటీడీఏ పీవో కాపూరి చైతన్య ఎస్పీ రాహుల్ మీనా మజ్జిగ సేవించి సేవ కార్యక్రమం బాగున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకెసిటి ట్రస్ట్ సిబ్బంది శేఖర్ ఎస్.మహబూబ్ బాషా అజీజ్ పాల్గొన్నారు.

## గిరిజనులకు మెరుగైన వైద్యం అందించండి: ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

అనారోగ్య సమస్యలతో కెజిహెచ్‌కు వచ్చే గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశించారు. మంగళవారం కెజిహెచ్లో ఉన్న ట్రైబల్ సెల్‌ను సందర్శించారు. రాజేంద్ర ప్రసాద్ వార్డులో వైద్యం పొందుతున్న గిరిజనులను, విద్యార్థులను పరామర్శించారు. కె.జి.హెచ్.లో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పొందుతున్న గిరిజనులు ఎవరూ ఆందోళ చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. వైద్య పరీక్షలు నిర్వహణకు, నాణ్యమైన మందులు సరఫరా చేయడానికి ఐటీడీఏ నుండి కెజిహెచ్‌కు పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పారు. ట్రైబల్ సెల్కు ఒక అంబులెన్సు ఉన్నదని, మరొక అంబులెన్సును కేటాయించామని చెప్పారు. బాధపడుతున్న 268 వివిధ ఆరోగ్య సమస్యలతో విద్యార్థులను కెజిహెచ్‌కు రిఫర్ చేయడం జరిగిందన్నారు. వారిలో 247 మంది పిల్లల పూర్తిగా కోలుకున్నారని డిశ్చార్జ్ చేయడం జరిగిందన్నారు. 13 మంది వైద్య సేవలు పొందుతున్నారని, పూర్తి స్థాయిలో వైద్యం అందించినప్పటికి 8 మంది పిల్లలు దురదృష్టవశాత్తు మృత్యువాత పడ్డారని చెప్పారు. ముగ్గురు పిల్లలను ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. పాడేరు జిల్లా జనరల్ ఆసుపత్రి నుండి వైద్యాధికారిని కెజిహెచ్‌కు డిప్యూట్ చేశామన్నారు. ట్రైబల్ సెల్ వైద్యులు డా.సంపత్ నిరంతరం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. చిన్న పిల్లలకు అవసరమైన శస్త్ర చికిత్సలు చేయడానికి తిరుపతి పద్మావతి ఆసుపత్రి అధికారులతో చర్చించామని చెప్పారు. పాడేరు డివిజన్ పరిధిలోని గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్‌బాషా, ట్రైబల్ సెల్ వైద్యాధికారి డా.సంపత్, కెజిహెచ్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు కనీస వసతులు కల్పించండి: జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట ఆదేశాలు

పాడేరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాలకు విద్యుత్, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు వంటి కనీస వసతులను సమకూర్చాలని జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట ఆదేశించారు. పాడేరు నియోజక వర్గం తహశీల్దారులు, సెక్టార్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఉన్న సౌకర్యాలపై కచ్చితమైన సమాచారం అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ సిబ్బంది రవాణాకు అవసరమైన బస్సులు, జీపులు ప్రతి పాదనలు ఇవ్వాలని, ఆయా రూట్లలో బస్సులు జీపులు వెళ్లడానికి అనుకూలంగా ఉన్నది లేనిది పరిశీలించాలని సూచించారు. పోలింగ్ అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన వెలుతురు ఉండే విధంగా విద్యుత్తు సౌకర్యం కల్పించాలని స్పష్టం చేసారు. మరుగుదొడ్లు లేక పోతే కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడానికి నిధులు విడుదల చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రూ.20 వేల వ్యయంతో మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. ముందుగా రూ.10 వేలు అడ్వాన్సు ఇస్తామని, నిర్మాణం పూర్తయిన తరువాత మరో రూ.10 వేలు విడుదల చేస్తామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పైకప్పులు సక్రమంగా లేక పోతే మరమ్మతులు చేయడానికి నిధులు ఇస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలు గ్రౌండ్ ఫ్లోర్‌లో మాత్రమే ఉండాలని స్పష్టం చేసారు. పోలింగ్ కేంద్రాలకు రెండు వందల మీటర్ల దూరంలో పొలిటికల్ పార్టీల కార్యాలయాలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్, పాడేరు నియోజక వర్గంలోని తహశీల్దారులు, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి

### గ్రీవెన్స్‌లో ఇచ్చిన సమస్యలు పరిష్కరించండి -గిరిజన ప్రాంత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం డిమాండ్


పాడేరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల గ్రీవెన్స్‌లో గిరిజన ప్రాంతంలో వైద్యారోగ్య శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గిరిజన ప్రాంత వైద్యారోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శెట్టి నాగరాజు, సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు అధికారులకు విన్నవిస్తూ కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగుల రెగ్యులర్ ప్రక్రియను వేగవంతం చేయాలని, జనవరి నెలలో ఇవ్వాల్సిన జీతాన్ని ఇప్పటివరకు ఇవ్వలేదనీ వెంటనే జీతం చెల్లించాలని, 100% గ్రాస్ సేలరీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు తక్షణమే అమలు చేయాలని, తాత్కాలిక బదిలీలకు సరైన విధానం పాటించాలని, ఉద్యోగి సేవలు ఎక్కువ అవసరమైన చోట కాకుండా ఉద్యోగికి ఇష్టమైన చోట తాత్కాలిక బదిలీలు చేపడుతున్నారని, దీనివలన ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో వైద్య ఆరోగ్య సేవలు సరిగా అందడం లేదని, నిజమైన కష్టాల్లో ఇబ్బందుల్లో ఉన్న ఉద్యోగులకు మాత్రం తాత్కాలిక బదిలీలు చేపట్టడం లేదని, పీహెచ్‌సీలో జనాభా ఎక్కువగా ఉన్న చోట సిబ్బందిని అదనంగా నియమించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్స్ అవకాశం కల్పించాలని, గిరిజన ప్రాంతంలోని ఏఎన్ఎంలకు ప్రమోషన్లు కల్పించాలని, పని ఒత్తిడి తగ్గించాలని, ఏఎన్ఎంలకు రావలసిన ఇంక్రిమెంట్స్, ఇతర ఎలవెన్స్‌లను మంజూరయ్యేలాగా చూడాలని, రెండవ ఎఎన్ఎంలకు 100% గ్రాస్ సెలరీ ఇస్తూ ఎన్ఆర్‌హెచ్ఎం నుండి కాంట్రాక్ట్ బేసిక్‌లో మార్చాలని, రెండవ ఎఎన్ఎంకు శాశ్వత ఉద్యోగుల మాదిరిగానే అన్ని అవకాశాలు, సదుపాయాలు కల్పించాలని, గిరిజన ప్రాంత ప్రత్యేక పరిస్థితులు దృష్ట్యా ఎఫ్ఆర్ఎస్ పద్ధతిని తొలగించాలని, వాయిదా పడిన ఆశ వర్కర్ల నియమికాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల కోసం పెట్టిన మొట్టమొదటి గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎటువంటి రిసీవ్డ్ కాఫీలు గాని రిజిస్ట్రేషన్ రిసిప్స్ గాని ఇవ్వకపోవడంతో గ్రీవెన్స్‌లో పాల్గొన్న ఉద్యోగుల్లో కార్యక్రమా నిర్వహణ తీరుపై నిరాశ వ్యక్తం అయింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే.లక్ష్మణ్ రావు, రమేష్, బాలు, వై.వి.రమణ, గోవింద్, శంకర్‌రావు, మత్యలింగం నాయుడు, భూపతి పాల్గొన్నారు.

## విజయవాడ సభకు తరలి వెళ్లిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు

పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధుల సమావేశం మంగళవారం విజయవాడలో నిర్వహించారు. ఈ సభకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వాహనంలో పార్టీ కేడర్ తరలి వెళ్లారు. క్షేత్రస్థాయిలో ఎన్నికలకు సిద్ధం కావడంపై ఫోకస్, నియోజకవర్గ స్థాయి కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్న సీఎం వైస్ జగనన్న కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పాడేరు నియోజకవర్గ 5 మండలాల మండల పార్టీ అధ్యక్షులు, మండల సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## మాతృభాష విద్యా వాలంటీర్లకు 2024 మార్చి ఏప్రిల్ రెన్యువల్ చేయాలి

### 24గం.ల ధర్నా ముగింపులో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

పాడేరు, ఫిబ్రవరి27, ప్రభాతవార్త



మాతృభాష ఉపాధ్యాయులకు 2024 మార్చి ఏప్రిల్ నెలలకు రెన్యువల్ చేసి సమస్యలు పరిష్కారం చేయాలని మాతృ భాష ఉపాధ్యాయుల సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 24గం.ల ధర్నాలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్కు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. మాతృభాష ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన 24గం.ల ధర్నా ముగింపు కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ మాతృభాష ఉపాధ్యాయుల సంఘం పోరాటం ఇంతటితో ఆగదని సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపు నిచ్చారు. మాతృభాష ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం ఆదివాసి గిరిజన సంఘం పోరాడుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లాలో 676 మంది మాతృభాష విద్య వాలంటీర్ల నేటివ్ స్పీకర్స్ ఉన్నారని మాతృభాషలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడు తున్నారని వీరికి 2024 ఫిబ్రవరి 29వ తేదీ న రెన్యువల్ ముగుస్తుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పాడేరు ఐటిడిఏ జోక్యం చేసుకొని 2024 మార్చి ఏప్రిల్ నెలలకు రెన్యువల్ చేసి యధావిధిగా కొనసాగించాలని ప్రతి ఏడాది విద్యాసంస్థలకు సరిపడా బడ్జెట్ కేటాయింపులు చేయాలని టైం స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. భాష ఉపాధ్యాయుల సంఘం పోరాటానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్న అప్పడాలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృభాష ఉపాధ్యాయుల సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర శ్రీను జిల్లా నాయకులు చంద్రయ్య సత్తిబాబు చంద్రమ్మ చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారికి పుష్పాభిషేకం...

నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణం శివారులో ఉన్న చేనేత కాలనీ వద్ద అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలు మూడో రోజు ఘనంగా జరుగుతున్నాయి. ఈ మేరకు బుధవారం ప్రతిష్టించే విగ్రహాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి పూజా కార్యక్రమాలు నడుమ పుష్పాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం వేలాది మంది భక్తుల నడుమ తిరుమల తిరుపతి దేవస్థానంకి చెందిన ప్రముఖ చిత్రకారులచే చెక్కబడిన విగ్రహాలను ప్రతిష్టించేందుకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రముఖులు హాజరుకానున్నారు.

## వేలాడుతున్న వైర్లను సరి చేయండి.. డిఎల్ పురం గ్రామస్తులు వినతి

నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నిత్యము రాకపోకలు కొనసాగిస్తున్న మండలంలోని డీఎల్ పురం-నెల్లిపూడి రహదారి మార్గాల్లో విద్యుత్ వైర్లు బాగా క్రిందికి వేలాడబడి ఉంటున్నాయని, తక్షణమే వాటిని సరి చేయాలని లేకపోతే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఆ గ్రామస్తులు ఎలక్ట్రికల్ అధికారులకు విన్నవించుకున్నారు. మంగళవారం మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ డిఎల్ పురం జిడిపిక్కలు పరిశ్రమ నుంచి శిరిడి సాయిబాబా ఆలయం వరకు ఎల్టి లైన్స్ కిందికి వేలాడి ఉన్నాయని నిత్యం రహదారి మార్గంలో స్కూల్ బస్సులతో పాటు ఇతర వాహనాలు కూడా తిరుగుతున్నాయని, దీని దృష్టిలో ఉంచుకొని తక్షణమే వైర్లు సరిచేయాలని లేకపోతే ప్రమాదాలు సంభవిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా మేల్కొనకపోతే తర్వాత ప్రమాదాలు జరిగిన ఏమీ చేయలేమని తక్షణమే ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణ దృష్టి పెట్టాలని కోరారు.

## ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను పాయకరావుపేట నియోజకవర్గం కేంద్రమైన నక్కపల్లిలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ మురళీకృష్ణతో కలిసి మంగళవారం పరిశీలించారు. పాయకరావుపేట నియోజకవర్గం అవసరమైన ఈవీఎంలు ముందుగా భద్రపరిచేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌గా గుర్తించిన నక్కపల్లి జూనియర్ కళాశాల ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అప్పటికే విద్యుత్తు, ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్, ఇంజనీరింగ్, ఫైర్ తదితర శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ఇక్కడకు చేరుకొని ముందుగా పరిశీలించిన మేరకు స్ట్రాంగ్ రూముల పరిస్థితులను తెలియజేసిన మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కే.గీతాంజలి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈవీఎంలు భద్రపరిచే గదులతో పాటు అందుకు అవసరమైన భద్రత సిబ్బంది ఉండేందుకు కూడా గదులను కేటాయించమని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇక్కడి నుంచి డిస్ట్రిబ్యూషన్ ఏ విధంగా చేయవచ్చు జోన్లు వారీగా వాహనాలు వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు ఏ విధంగా చేయాలనేది నివేదిక తయారు చేయమని సంబంధిత అధికారులతో పాటు ఆర్.ఓ గీతాంజలికి ఆదేశించారు. ముందుగా జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ కలసి కళాశాల ప్రాంగణం అంతా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచే విషయంలో ఏ శాఖల అనుసంధానం చేసుకోవాలో ఆ మేరకు అనుసంధానం చేసుకొని నిర్లక్ష్యం లేకుండా పనుల్లో నిమగ్నం కావాలని ఆదేశించారు. జూనియర్ కళాశాలలో కేటాయించిన రూములను పరిశీలించి విద్యుత్ సౌకర్యం ఉందా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పటిలోగా వస్తదో తెలియదు కానీ ముందుగా సిద్ధపడి ఉండాలని అధికారులకు సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సంబంధించి ఈవీఎంల భద్రపరిచే విషయం అన్ని నివేదికల సిద్ధం చేసి తెలియజేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత జిల్లా అధికారులు సర్వేర్లు బృందం పంచాయితీరాజ్ అధికారులతోపాటు ఎలక్ట్రికల్ ఈఈ రాజశేఖర్, సిఐలు అంబటి విజయకుమార్, అప్పన్న, ఎండిఓ వి. శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్, విబిఎస్ సత్యనారాయణ, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఈవోపి ఆర్‌డి సత్యనారాయణ, ఎంఈఓ నరేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, సర్వేరు మూర్తి, ఆర్ఐ కన్నబాబు, ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణ, నీటి పారుదల శాఖ జెఈ నాగభూషణం, వీఆర్వో కామరాజు, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, ఇంజనీరింగ్ సిబ్బంది వెంకటేష్‌తో పాటు పలువురున్నారు.

## టిడిపి మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం..

నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



శంఖారావం కార్యక్రమంలో భాగంగా మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ అది టిడిపి లక్ష్యం అంటూ టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో నక్కపల్లి పట్టణంలోని ఇంటింటికి శంఖారావం కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున టిడిపి మేనిఫెస్టో వివరిస్తూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే మీ భవిష్యత్తుకు మేము గ్యారెంటీ అంటూ పథకాలు వివరించి వారిని సంతృప్తి పరుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకమైన ఒక బాండ్‌పై సంతకం చేసి ఓటర్లకు తెలిపారు. మాజీ సర్పంచ్ మీసాల ఉమా మహేశ్వర రావు, కొప్పిశెట్టి వీరబాబు, పట్టణ దేశం అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, మునుకోటి అప్పన్న, నగిరెడ్ల రమణ, గిడుతూరి బాబ్జి, అల్లాడ తాతారావు నున్న కాశీ విశ్వనాథ్, మాడెం రాము ఉన్నారు.

## నక్కపల్లి ఉప తహశీల్దార్‌గా విబిఎస్ సత్యనారాయణ

నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నక్కపల్లి మండల ఉప తహశీల్దార్‌గా విబిఎస్ సత్యనారాయణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఇక్కడ పనిచేసిన ఎంవీఎస్ నీరజ అచ్యుతాపురం బదిలీపై వెళ్లారు. కలెక్టరేట్లో పనిచేసి ఇక్కడికి వచ్చిన సత్యనారాయణ విధుల్లో చేరారు.



పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల్లో ఉపయోగించే ఈవీఎంలను భద్రపరచడంతోపాటు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కూడా క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జిల్లా ఎస్పీ మురళీకృష్ణతోపాటు ఆర్వో గీతాంజలి, ఇతర శాఖల అధికారులు ఉన్న దృశ్యం.... (నక్కపల్లి, ప్రభాతవార్త)

## పాఠశాలను సందర్శించిన డివైఈవో పెన్నాడ అప్పారావు

నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



స్థానిక బాలికోన్నతపాఠశాలను డివైఈవో పెన్నాడ అప్పారావు ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి సంసిద్ధతా పరీక్షలను పరిశీలించారు. ఎంతమంది వెనుకబడి ఉన్నారో అడిగి తెలుసుకుని వారికి మెరుగైన ఫలితాలు సాధనకోసం చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్నారు. పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గరపడుతుండడంతో ఉపాధ్యాయులు మరింత కృషి చేసి మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. ఫార్మేటివ్ పరీక్షా సమాధాన పత్రాలను, నోట్స్‌లను పరిశీలించారు.

### లిప్ టీమ్ పరిశీలన..

స్థానిక బాలురు, బాలికల హైస్కూలులో లిప్ మండలస్థాయి బృందం పరిశీలించారు. విద్యార్థులు అభ్యసన స్థాయిలను పరిశీలించారు. రికార్డులను చూశారు. బోధన, సాధనా పీరియడ్స్ పరిశీలించారు. వీరి వెంట మండల విద్యాశాఖాధికారి కె.నరేష్, దేవవరం హైస్కూలు హెచ్. ఎమ్. వేమగిరి నూకరాజు, పెదరామభద్రపురం హైస్కూలు హెచ్.ఎం.కోడి శ్రీనివాసరావు, హెచ్.ఎం.అసోసియేషన్ ప్రతినిధి శాస్త్రిలతో పాటు లిప్ మండల బృందం ఉన్నారు.

## నారా భువనేశ్వరుని కలిసిన టిడిపి రాష్ట్ర మహిళా నేత వంగలపూడి అనిత..



నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరుని విశాఖ ఎయిర్ పోర్టులో నిజం గెలాలి అనే కార్యక్రమంలో భాగంగా నెలిమర్ల వెళ్తున్న సందర్భంలో మర్యాదపూర్వకంగా టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట నియోజకవర్గపు టిడిపి అభ్యర్థి వంగలపూడి అనిత మంగళవారం కలిశారు. తనకు టికెట్ కేటాయించడం పట్ల భువనేశ్వర్‌తో కొంతసేపు మాట్లాడారు పాయకరావుపేట నియోజకవర్గం సంబంధించిన పలు విషయాలు ఆమె దృష్టిలో ఉంచారు. అందర్నీ కలుపుకొని ముందుకు సాగాలని అనితకు భువనేశ్వరి చెప్పారు.

## హెటిరో సంస్థ ప్రతినిధులను అభినందించిన గ్రామస్తులు

నక్కపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో ఉన్న వేంపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసిన హెటిరో యాజమాన్యానికి చైర్మన్ డా.బండి పార్థసారథి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని దళితుల నివసించే ఇండ్ల మీదుగా కొన్ని సంవత్సరాలుగా కొరుప్రోలు నుండి పాయకరావుపేట వెళుతున్న 33/11కేవీ హైటెన్షన్ ఎలక్ట్రికల్ వైర్లలైన్ ఉంటూ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ ఉన్న సమయంలో ఈ సమస్యను గడప గడప కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట శాసన సభ్యులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఆయన స్థానిక హెట్రో గ్రూప్ ఆఫ్ కంపెనీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేశారని పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారాజు (మణిరాజు) తెలిపారు. ఎలక్ట్రికల్ అధికారులతో దీనికి అయ్యే ఖర్చు అంచనా వేసిన మీదట కంపెనీ ఫైనాన్స్ డైరెక్టర్ ఎం.సుబ్బారెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.సురేష్ రాజు, పి.నగేష, వై.సూరిబాబు, డి.నానాజీ, ఎం.గుర్రయ్య పాల్గొన్నారు.

## పేదల పాలిట వరంగా వికసిత భారత్



గాజువాక, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

పేదలు, రైతులు, మహిళలు, యువజనులు సాధికారత సాధించిన నాడే భారత్ సాధికారతను సాధించినట్లవుతుందని భాజపా గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. జీవీఎంసీ 87వ వార్డు, వడ్లపూడి ఆరోగ్య కేంద్రం ఆవరణలో వికసిత భారత్ సంకల్ప యాత్రనుద్దేశించి ఆయన ప్రసంగించారు. అర్హులైన ప్రభుత్వ పథకాల లబ్ధిదారులందరినీ గుర్తించేలా చూడడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని చెప్పారు. వికసి భారత్ సంకల్ప యాత్ర ఆయుస్మాన్ భారత్ పథకం ద్వారా పేదల ఆరోగ్యానికి సంజీవనిగా మారిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ సోంబాబు, గూటూరు శంకర రావు, బొండా ఎల్లాజీ, కట్టా పద్మ, నాగేశ్వరరావు, భువనేశ్వరి, సీడీఓ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిజిటల్ స్క్రీన్‌పై మోదీ ప్రసంగాన్ని వీక్షించారు.

## యువత కలలను సాకారం చేయాలి

గాజువాక, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త




స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు అయ్యేనాటికి అంటే 2047కి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చూడాలని దేశ ప్రజలందరూ ముఖ్యంగా యువతరం ఆశిస్తున్నారని జాతీయ సేవా పథకం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.ఎస్. హరినాథ్ అన్నారు. యువ సంవాద్ అనే కార్యక్రమాన్ని యూనివర్సిటీలో ఆయన నిర్వహిస్తూ యువత కలలను సాకారం చేయవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అన్నారు. దేశాభివృద్ధి గురించి దాదాపు 30 మంది యువత తమ అభిప్రాయాలను యువ సంవాద్‌లో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీ.వీ.ఎల్.నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేసిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవిని అంతా అభినందించారు. ఈ సందర్భంగా యువ సంవాద్ లో నిర్వహించిన వక్తృత్వ పోటీలో విజేతలైన సెయింట్ ఆన్స్ విద్యార్థినులను ప్రశంసా పత్రాలతో, బహుమతులతో సత్కరించారు. వీరందరికీ సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రేమకుమారి శుభాకాంక్షలు తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్స్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



యలమంచిలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి యలమంచిలి పట్టణంలో గల డిగ్రీ కళాశాల ఆవరణలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బ్యాలెట్ బాక్స్ (ఈవీఎం) భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్స్‌కు భద్రతకు మరింత కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని గ్లాస్ డోర్ ఉన్న ప్రాంతంలో ప్లే వుడ్ షీట్స్‌ని అమర్చాలని సూచించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్స్‌ను పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మురళీకృష్ణ డి.ఎస్.పి ఆర్డీవోలు ఈఆర్ఓ మనోరమ, ప్రభుత్వ అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన పరవాడ డి.ఎస్పీ కెవి సత్యనారాయణ

యలమంచిలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త




యలమంచిలి పట్టణంలో గల ప్రభుత్వ, జిల్లాపరిషత్ పాఠశాలలను పరవాడ డీఎస్పీ కేవీ సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో విద్య నేర్చుకుని మంచి లక్ష్యాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. మైనర్లు బైక్ నడపకూడదని మొబైల్స్ చదువుకోసం ఉపయోగించాలని అన్నారు. ఆకతాయిలుగా తయారు కాకూడదని, అమ్మాయిలు బాల్య వివాహాలకు స్వస్తి పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్, టౌన్ ఎస్ఐ పాపినాయుడు, ఎం.ఈ.ఓ మీనాక్షి, ఉపాధ్యాయులు, నాగేశ్వరరావు, ఇన్‌చార్జి హెచ్.ఎం.శ్రీనివాసు పి.డి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## లైనుకొత్తూరులో గ్రామసభ

యలమంచిలి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



యలమంచిలి మండలం లైను కొత్తూరు గ్రామంలో పరవాడ డిఎస్పి కేవీ సత్యనారాయణ యలమంచిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గఫూర్ మంగళ వారం గ్రామసభ ఏర్పాటు చేశారు. పరవాడ డిఎస్పి కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రజలకు తెలిపారు. ఎలక్షన్ సందర్భంగా ఎటువంటి ఘర్షణ వాతావరణం లేకుండా మంచి వాతావరణంలో ఎలక్షన్లను నిర్వహించుకోవాలని కోరారు. రూరల్ ఎస్సై సింహాచలం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

28-2pg7exHMNWJQE.qxd:28-2pg7exHMNWJQE.qxd 1/1/02 7:24 AM Page 1



# వైఎస్ఆర్ కాంగ్రెస్ అహంకారం.. యువత క్రీడా స్ఫూర్తికి విఘాతం :

## టిడిపి కోశాధికారి, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్



విలేకరుల సమావేశంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో అహంకారం, నిరంకుశత్వం, ప్రజావ్యతిరేక విధానాలతో కొనసాగుతున్న వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతల దురహంకారం వలన యువత క్రీడా స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజగోపాల్ మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి నాయకుల ఒత్తిళ్ళతో తెలుగుతేజాలు పక్క రాష్ట్రాలకు వెళ్ళి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయన్నారు. తనదైన శైలిలో ప్రత్యర్థులకు చుక్కలు చూపించే క్రికెటర్ హనుమ విహారి ఒత్తిళ్ళకు బలికావాల్సి వచ్చిందన్నారు. వైఎస్ఆర్‌సిపి నేత కుమారుడిని మందలించిన పాపానికి విహారిని ఆంధ్ర రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుండి తొలగించేలా కుట్ర చేశారని ఆరోపించారు. విహారి తప్పేమి లేదని, టీమ్ సభ్యులు ఒకవైపు స్పష్టంగా చెప్పినా వైఎస్ఆర్‌సిపి నేతల వేధింపులు ఆగలేదని అన్నారు. విహారిని కెప్టెన్‌గా కొనసాగించాలని అశ్విన్ సహా అనేక మంది మద్దతుగా నిలిచారన్నారు. పాలకులు రాజారెడ్డి రాజ్యాంగాన్ని క్రికెట్‌లో కూడా అమలుచేస్తున్నారని ఆరోపించారు. క్రీడలను క్రీడలుగానే చూడాలని అప్పుడే అసలైన ఆణిముత్యాలు బయటకి వస్తాయని అన్నారు. ఒకవైపు ఆడుదాం ఆంధ్రా అంటూ మరోవైపు క్రీడాకారులను అణగదొక్కుతున్న ఈప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. క్రీడాభివృద్ధికి 56 నెలల పరిపాలనాకాలంలో ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. క్రీడాకారులకు నాశిరకం క్రీడా వస్తువులు ఇచ్చారని, అందులో కూడా అవినీతి జరిగిందని ఆరోపించారు. క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను దిగజారుస్తున్నారన్నారు. హనుమ విహారికి మంత్రి రోజా క్షమాపణ చెప్పాలని, తిరిగి కెప్టెన్సీ ఇచ్చి రాష్ట్ర క్రీడాభివృద్ధికి తోడ్పాడలని డిమాండ్‌చేశారు.

కాగా ఈనెల 28వ తేదీన తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ప్రత్తిపాడులో నిర్వహించ తలబెట్టిన తెలుగుదేశం-జనసేన ఉమ్మడి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెద్దసంఖ్యలో నియోజకవర్గం నుండి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.



# ఇంద్రకీలాద్రి వైభవాన్ని చాటిన మహాశతావధానం

## - అవధాన ప్రక్రియకు పునఃవైభవాన్ని తెచ్చిన బ్రమ్మశ్రీ డా మాడుగుల నాగఫణిశర్మ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 27, ప్రభాత'వార్త' :** అవధానాలకు సాహిత్యదీప్తిని, పునఃవైభవాన్ని కల్పించిన మహాకవి అవధాన సరస్వతి పీఠాధీశుడు, బృహత్ ద్విసహస్రావధాని డా. మాడుగుల నాగఫణి శర్మ అని డా. యల్లాప్రగడ శ్రీ సూర్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవదాయ శాఖ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన నిర్వహణలో విజయవాడ శ్రీ తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో డా మాడుగుల నాగఫణి శర్మ నేతృత్వంలో శ్రీ దుర్గాసౌందర్య లహరి మహాశతావధానం రెండోరోజు వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ సరస్వతి దేవి నాగఫణిశర్మను ఆవహించిందని ప్రశంసల జల్లు కురిపించారు. శతావధానానికి సంచాలకులుగా వ్యవహరించిన బ్రహ్మశ్రీ డా పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ మహావధాని మాట్లాడుతూ పద్యానికి తిలోదకాలిస్తున్న నేటి రోజుల్లో నాగఫణిశర్మ వినూత్న ప్రయోగాలతో అవధానాలను రసప్లావితం చేస్తున్నారన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కెఎస్ రామారావు సభను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ దుర్గామాతను సాహితీ రూపంలో శర్మ అవదాన పద్య కుసుమాలతో ఆరాధించడం ఒక అధికారిగా తనకు ఎంతో పుణ్యఫలమన్నారు. ఈ సందర్భంగా మొత్తం 30 దత్తపదులు, 30 సమస్య పూరణలు, కొన్ని వర్ణనలు, విశేషంగా ఆశువుల పూర్వార్ధములు పూరించి ఆహుతులను మంత్రముగ్దులను చేశారు. ఈ కార్యక్రమంలో అష్టావధానుల్లో యల్లాప్రగడ సూర్యనారాయణ, లోకా జగన్నాథశాస్త్రి, మాడుగుల శివశ్రీ శర్మ, మొల్ల సాహితీపీఠం అధ్యక్షులు విద్వాన్ గానుగ పెంట హనుమంతరావు, నేషనలిస్ట్ హబ్ ఛానల్ సిఇఒ సాయికృష్ణ, కెబిఎన్ కాలేజ్ సెక్రటరీ జె శ్రీనివాస్, నగర మాజీ మేయర్ జంధ్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్ణన విభాగంలో పృఛ్చకులు అడిగిన ప్రశ్నలకు అవధాని మాడుగుల నాగఫణిశర్మ ఇంద్రకీలాద్రి మహోన్నత్యాన్ని చాటింది. ఇఒ కెఎస్ రామారావు దుర్గా పరివేష్టిత క్షేత్రాల గురించి వర్ణించమని, పి సుధారాణి అమ్మవారి ఆదిశంకరాచార్యులు ప్రతిష్టించిన శ్రీ చక్రం విశిష్టతను వర్ణించమని, డా కొచ్చెర్ల గంగాధర్ మహాభక్తుడైన కీలుడు అనే యక్షుడు దుర్గమ్మను ప్రసన్నం చేసుకొనిన విదానం వర్ణించమని, డా సుధా మైథిలి ఇంద్రకీలాద్రిపై కొలువైన మల్లేశ్వరుని విశిష్టతను తెలుపమని,
డా రంగనాయకి పాశుపతాస్త్రం అర్జునునికి అనుగ్రహించే ముందు కిరాత రూపంలో వున్న శివుని అర్జునునితో సంవాదం వివరించమని, వేలూరి సుధారాణి శ్రీ కనకదుర్గ స్వర్ణగోపురం గురించి వర్ణించమని అడుగగా అన్నింటికి అలవోకగా తనదైన శైలిలో రక్తికట్టిస్తూ డా మాడుగుల నాగఫణి శర్మ వివరిస్తూ రాగయుక్తంగా వర్ణిస్తూ ఆహుతుల మన్ననలందుకున్నారు. కార్యక్రమంలో మోదుమూడి సుధాకర్ కీర్తనలు ఆలపించగా, వాటికి నాగఫణిశర్మ పదవిన్యాసాలు చేసి మురిపించారు.

# రేణిగుంటలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకులు మృతి

**రేణిగుంట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్‌స్టేషన్ పరిధిలో మొలగమూడి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా... చిత్తూరు జిల్లా నారాయణ వనంకు చెందిన హరీష్(21), ఏర్పేడు మండలం అంజిమేడుకు చెందిన చరణ్(29) ద్విచక్ర వాహనంలోపుత్తూరు వైపు నుంచి రేణిగుంటకు వైపుగా వస్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం పుత్తూరు-రేణిగుంట జాతీయ రహదారిపై వస్తుండగా మొలగమూడి సమీ పంలో ముందు వెళుతున్న ట్రాక్టర్ రివర్స్ వస్తుండగా ఢీకొంది. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. గాజులమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జ్యోతుల నెహ్రూకి ఓట్లు వేయనివ్వం

## - జగ్గంపేట జనసేన ఇన్‌చార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** గోకవరం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయనివ్వమని జనసేన ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర వెల్లడించారు. జనసేన టిడిపి పొత్తులో భాగంగా జగ్గంపేట అసెంబ్లీ అభ్యర్థిగా జ్యోతుల నెహ్రూని ప్రకటించినప్పటి నుండి పాఠంశెట్టి దంపతులు గోకవరం మండలం, అచ్చుతాపురంలో చేపడుతున్న నిరాహార దీక్ష నాలుగవ రోజుకు చేరుకుంది. మంగళవారం సాయంత్రం దీక్షా శిబిరం వద్ద పాఠంశెట్టి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠంశెట్టి మాట్లాడుతూ తన వద్ద డబ్బు లేని కారణంగా టిక్కెట్టు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ పొత్తు ధర్మాన్ని తప్పకుండా నేటి వరకు టిడిపికి అనుకూలంగానే ఉన్నానన్నారు. దీక్ష చేపట్టి నాలుగు రోజులు గడుస్తున్న జ్యోతుల నెహ్రూ కనీసం పరామర్శించకపోవడం దారుణం అన్నారు. జ్యోతుల నెహ్రూ పొత్తు ధర్మాన్ని పాటించమని, జనసేనకు ఓటు వేయబోమని గతంలోనే అన్న విషయాన్ని గుర్తు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జగ్గంపేట నుండి పోటీ చేస్తే, లక్ష మెజార్టీతో గెలుపును బహుమతిగా ఇస్తానన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి కుటుంబ సభ్యులతో కలిసి, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూని ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవనివ్వబోమని ఉద్ఘాటించారు. పవన్ కళ్యాణ్ జగ్గంపేట నుండి పోటీ చేసే నిర్ణయాన్ని త్వరితగతిన వెల్లడించాలని, అప్పటివరకు దీక్ష కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత క్రికెటర్ కంటే.. వైఎస్సార్సీ నాయకుడే ముఖ్యమా?

## -జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

**అమరావతి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత క్రికెటర్, ఆంధ్ర రంజీ జట్టు మాజీ కెప్టెన్ హనుమ విహారికి సంఘీభావం తెలియజేస్తూ జనసేన అధ్యక్షుడు మంగళవారం ట్వీట్ చేశారు. వివరాలిలా ఉన్నాయి. భారత క్రికెట్ జట్టుకి 16 టెస్టు మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం , 5 హాఫ్ సెంచరీలు , ఒక సెంచరీ సాధించి, ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ టెస్టులో కనబర్చిన ఆయన క్రీడా పటిమ మరువలేనిదన్నారు.. ఆంధ్ర ప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్‌గా, గత ఏడేళ్లలో ఆంధ్ర జట్టు అయిదు సార్లు నాకౌట్‌కు అర్హత సాధించటంలో సహాయపడిందన్నారు. కాగా నేడు ఒక వైకాపా కార్పొరేటర్ కారణంగానే, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు విహారి తన కెప్టెన్సీకి రాజీనామా సమర్పించాల్సి వచ్చిందన్నారు. మన ఆంధ్రా క్రికెట అసోసియేషన్‌కు, భారత క్రికెటర్ , ఆంధ్రప్రదేశ్ రంజీ టీమ్ కెప్టెన్ కంటే ఎటువంటి క్రికెట్ బ్యాగ్రౌండ్ లేని స్థానిక వైకాపా రాజకీయ నాయకుడు చాలా విలువైన వ్యక్తిగా మారటం ఎంతో అవమానం అని పేర్కొన్నారు. మన ఆంధ్రా క్రికెట్ జట్టు కెప్టెన్‌ను రాష్ట్ర క్రికెట్ సంఘం దారుణంగా అవమానించినపుడు , ఆడుదాం.ఆంధ్రా లాంటి కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయల సొమ్ము ఖర్చుచేస్తే లాభమేంటి ? అంటూ సిఎంను ప్రశ్నించారు

# 'భక్తుల సేవే, స్వామి సేవ' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



**విజయవాడ,షిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి సేవ తరలించాలని భక్తులు ఆతృతపడుతుంటారని. స్వామి సన్నిదిలో తన్మయం చెందుతారని ఏపీ ఉపముఖ్యమంత్రి (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణఅన్నారు.తన భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని సేవలు అందుబాటులో ఉండాలని స్వామి ఆకాంక్షిస్తారన్నారు.భక్తునికి,భగవంతునికి నడుమ అనంత ప్రేమానురాగాలుంటాయన్నారు.మంగళవారం సీఎం జగన్‌కు పూర్వపు సీపీఆర్వోగా పని చేసిన డాక్టరు విజయకుమార్ రచించిన " భక్తుల సేవే, స్వామి సేవ" అనే పుస్తకాన్ని వెలగపూడి సచివాలయంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్ళ తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకు అందుతున్న సేవలను ప్రాతిపదికగా తీసుకుని రాసిన ఈ పుస్తకంలో మంచి విశేషాలను భక్తులకు తెలిపారన్నారు.ఇటీవల కాలంలో టీటీడీలో పెద్ద ఎత్తున భక్తులకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుంతోందని పేర్కొన్నారు.ముఖ్యంగా విద్యుత్తు బస్సులు ఏర్పాటు చేయడం టీటీడీలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించడం ,పవిత్ర ఉద్యానవనాలు శ్రీవారి కోసం పుష్పతోట,గోసంరక్షణ శాలలు, అభివృద్ధి.గోఆధారిత ఉత్పత్తులతో శ్రీవారికి నైవేద్యం,రికార్డు సమయంలో ఘాట్ రోడ్డు పునర్నిర్మాణం,మరిన్ని అన్న ప్రసాద కేంద్రాలు ఏర్పాటు వంటి అనేక రకాల సేవలను అందించడం ద్వారా దేశవిదేశాల నుండి వచ్చే శ్రీవారి భక్తుల మన్ననలు పొందడం జరుగుతుందన్నారు.అటువంటి ప్రపంచ ప్రసిద్ధ పుణ్య క్షేత్రంపై రచించిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా తనకు చాలా సంతోషంగా ఉందన్నారు.పుస్తక రచయిత డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ గతంలో శ్రీవెంకటేశ్వర భక్తి ఛానల్ సీఇవోఓగా కుడా పనిచేయడంతో టీటీడీలో జరుగుతున్న అనేక సేవా కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకుని వెళ్ళాలనే ప్రయత్నంలో భాగంగానే ఈ పుస్తకాన్ని ఆంగ్ల భాషలో రచించడం జరిగిందన్నారు.పుస్తక రచనలో సహకరించిన విజయవాడ ప్రెస్ క్లబ్బు అధ్యక్షులు కె.జయరాజు,సీనియర్ పాత్రికేయుడు జి,నాగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చీటీల పేరుతో బురిడి.. సుమారు రూ.3కోట్లతో మహిళ పరార్

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** చుట్టు పక్కల వారితో ఎంతో నమ్మకంగా ఉంటూ చీటీలు నిర్వహిస్తూ చీటీల సొమ్ముతో ఓ మహిళ పరారైన సంఘటన మంగళవారం నగరంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు... స్థానిక బుజబుజ నెల్లూరు పరిధిలోని రాజారాంనగర్‌లో లలితమ్మ దంపతులు ఎంతో కాలంగా నివసిస్తున్నారు. లలితమ్మ స్థానికంగా అందరితోనూ కలివిడిగా ఉంటూ చీటీ పాటలు నిర్వహించేవారు. ఎన్నో ఏళ్ల తరబడి స్థానికంగా ఉండే మహిళ చుట్టు పక్కల వారు ఆమె వద్ద చీటీలు కడుతుండేవారు. చీటీలు పాడుకునే వారి నుండి తానే ఆ మొత్తాన్ని అధిక వడ్డీ ఆశ చూపి తన వద్ద ఉంచుకునేది. ఈ క్రమంలో ఎవరికి తెలియకుండా తన ఇంటిని అమ్మేసిన లలితమ్మ చీటీల సొమ్ముతో పరారైంది.

# కుప్పం ప్రజలను అవమానించిన జగన్

## ఎంపి కనకమేడల ధ్వజం

**అమరావతి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** తాజాగా కుప్పం సభలో సిఎం జగన్ ప్రతిపక్షనేత చంద్రబాబు, కుప్పం ప్రజలపై చేసిన వ్యాక్యలు ఆయన మానసిక వైకల్యానికి ప్రతీకగా నిలిచాయని టిడిపి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ అన్నారు.. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. కుప్పం బ్రాంచి కెనాల్ ప్రారంభోత్సవం పేరిట జరిపిన సభలో సిఎం కుప్పం-నాడు-నేడు అంటూ అసత్యాలు వల్లెవేశారన్నారు.. కుప్పం సభలో గంటపాటు సాగిన ఈ ప్రసంగంలో వందసార్లకు పైగా చంద్రబాబు పేరు తీసుకుని ఆయన్ని దూషించిన వైనం సిఎం మానసిక వ్యాధితో బాధపడుతున్నారని సూచిస్తోందని అన్నారు.. వరుసగా 7 సార్లు భారీ మెజారిటీతో చంద్రబాబును గెలిపించిన కుప్పం ప్రజల్ని అవమానించే విధంగా జగన్ రెడ్డి మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పి ప్రజల్ని మభ్యపెట్టే మరో ప్రయత్నం జగన్‌రెడ్డి కుప్పంలో చేవారన్నారు. ఆయన ఎన్ని పన్నాగాలు వచ్చినా రానున్న ఎన్నికల్లో కుప్పం నుంచి చంద్రబాబు విజయాని అడ్డుకోలేరని కనకమేడల పేర్కొన్నారు.

# భిన్న సంస్కృతుల మేళవింపు ఆస్ట్రేలియన్ సదస్సు

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గ్లోబల్ సదస్సులో ప్రొఫెసర్లు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** భిన్న సంస్కృతుల మేళవింపుగా రెండు రోజులుగా జరుగుతున్న గ్లోబల్ సదస్సు నిలుస్తుంది.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆస్ట్రేలియన్ స్టడిస్ విభాగం ఆధ్వర్యంలో "మార్జినాలిటి అండ్ మల్టి కల్చరల్ లిటరరీ నేటివ్ ఆస్ట్రేలియా అండ్ ఇండియా" అనే అంశంపై జరుగుతున్న అంతర్జాతీయ (గ్లోబల్) సదస్సులో ఆస్ట్రేలియా నుంచి వచ్చిన పలువురు ప్రొఫెసర్లు,ఆన్‌లైన్ ద్వారా మరికొందరు ప్రసంగించారు.ముందుగా ప్రొఫెసర్ సిడియోల్ ఫ్రాంక్ హెచ్.దీన మాట్లాడుతూ సమాజంలో వివక్ష రూపుమాపడానికి ప్రేమ,విలువ,వ్యవస్థ ఎంతో ముఖ్యమన్నారు.ఈ సందర్భంలో కరేబియన్ డియా స్పోరిక్‌ను ఉద్దేశించి ఉద్వేగ భరితంగా ప్రసంగించారు.ప్రొఫెసర్ పాల్ శరద్ తన ప్లీనరీ ప్రసంగంలో కీలకమైన అంతర దృష్టిలను వివరించారు.తాను రాసిన ఏ షార్ట్ హిస్టరీ ఆఫ్ ఆస్ట్రేలియన్ లిటరేచర్ అనే పుస్తకాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు.ప్రొఫెసర్ షమీం బ్లాక్ దయాసో ప్రరిక్ సంక్షోభం నేపథ్యంలో సాధ్యాయన యోగ సూత్రం యొక్క సాంస్కృతిక,సామాజిక చిక్కులను కూలంకూషంగా వివరించారు.డాక్టర్ క్రిస్టియన్ విలియమ్స్ ఆస్ట్రేలియా దక్షిణాసియా డయాస్పరిక్ సాహిత్యాన్ని అన్వేషించిన ఆయన దాని ప్రాముఖ్యత వెలుగునిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.న్యూయార్క్‌కు చెందిన ప్రొఫెసర్ నికోలస్ బిర్న్స్ సాంస్కృతికతపై పెట్టుబడిదారీ విధానం,వలసవాద ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు.ప్రొఫెసర్ రాజేష్ కర్నకల్ మాట్లాడుతూ దళిత సాహిత్యాన్ని సంప్రదాయ సాహిత్య సిద్ధాంతాల ద్వారా అంచనా వేయలేమన్నారు.అయితే ఈ అవగాహనలో ఒక నమూనా మార్పును అందజేస్తుందని పేర్కొన్నారు.ఇండియాకు చెందిన ప్రొఫెసర్ సుజా కురుప్ మాట్లాడుతూ బహుళ సాంస్కృతికత ప్రపంచీకరణ యొక్క పర్యాయపదాలను వివరించారు.ఆమె తన ప్రసంగంలో ప్రస్తుత దృక్పధాన్ని అందించారు.ప్రొఫెసర్ వైఎస్ శరత్ మాట్లాడుతూ హిజ్రా గుర్తింపు సాహిత్యంపై వెలుగునిస్తుందన్నారు.అట్టడుగు వర్గాలను బాగా అర్థం చేసుకోవడానికి ఈ సాహిత్యాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రొఫెసర్ వి.నిర్మల అనువాద రచన ఫైర్ ప్లైస్ పై విమర్శనాత్మక సమీక్షను వివరించారు.కాగా ప్లీనరీ చర్చల్లో పాల్గొన్న వారి మధ్య ఉత్పాదకత చర్చలు రేకెత్తించాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

# గుంటూరు ప్రభుత్వవైద్యశాల నాట్కోక్యాన్సర్ కేంద్రానికి 120పోస్టుల మంజూరు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** గుంటూరులోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గల నాట్కో క్యాన్సర్ కేంద్రానికి 120 పోస్టులు మంజూరు చేసినట్లు వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు తెలిపారు. నాట్కో సెంటర్‌ను లెవల్-1 క్యాన్సర్ కేంద్రంగా ఇటీవల ప్రభుత్వం ప్రకటించింది. దీంతో క్యాన్సర్ సెంటర్‌లో ఇప్పుడున్న 100పడకలకు అదనంగా మరో 100 పడకలు ఏర్పాటు చేసేందుక నూతన భవన నిర్మాణం కోసం ఈకేంద్రాన్ని ఆనుకుని ఉన్న 1500 గజాల స్థలాన్ని నాట్కోట్రస్ట్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబందించి మంగళగిరిలోని ఏపిఐఐసి టవర్స్‌లోని సిఎస్ చాంబర్‌లో మంగళవారం అవగాహనా ఒప్పంద పత్రాల్ని కృష్ణబాబు సమక్షంలో నాట్కోఫార్మా వ్యవస్థాపకులు, మేనేజింగ్ ట్రస్టీ వి.సి.నన్నపనేని, డిఎంఈ డాక్టర్ నరసింహాలు మార్చుకున్నారు. ఈసందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ ఈక్యాన్సర్ సెంటర్‌లో రేడియేషన్, మెడికల్, సర్జరీ విభాగాల్ని ఏర్పాటు చేయడం వల్ల క్యాన్సర్ రోగులకు సమగ్రచికిత్స అందుతుం దన్నారు. క్యాన్సర్ నిర్ధారణ కోసం అవసరమైన పెట్‌సిటీ యంత్రం కొనుగోలుకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఈసెంటర్‌లో శిక్షణ పొందిన నర్సులు మాత్రమే పనిచేసే విధంగా 30 ప్రత్యేక పోస్టుమంజూరు చేసినట్లు ఆయన వివరించారు.

# అనంతపురం టిడిపి ఎంపి అభ్యర్థిగా బి.కె.పార్థసారథి

## - పుట్టపర్తి టిడిపి అభ్యర్థిగా పల్లె సింధూర ? - టిడిపి ఐవిఆర్ఎల్ సర్వేతో చర్చ

**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాజాగా గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఐవిఆర్ఎల్ సర్వే రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టిడిపి అభ్యర్థుల ఎంపికలో భాగంగా వివిధ సర్వే నివేదికలతో పాటు తాజాగా ఐవిఆర్ఎల్ సర్వే తెలుగుదేశం అధిష్టాన వర్గం చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా బి.కె.పార్థసారధి పేరును, పుట్టపర్తి శాసన సభా నియోజకవర్గం టిడిపి టికెట్‌ను పల్లె సింధూర పేరుపై ఐవిఆర్ఎల్ సర్వేను తెలుగుదేశం నిర్వహిస్తోంది. ఐవిఆర్ఎల్ సర్వేలో భాగంగా వీరి పేర్లు చెప్పి వీరు అభ్యర్థిగా అయితే బాగుంటుందనుకుంటే ఒకటి నొక్కండి, వద్దనుకుంటే నోటా నొక్కండి అంటూ ఫోన్ కాల్స్ సామాన్య జనానికి ఐవిఆర్ఎల్ సర్వేలో భాగంగా ఫోన్లు వస్తుండడం చర్చనీయాంశంగా మారింది. పెనుకొండ స్థానం టికెట్ కోసం మాజీ ఎంఎల్ఏ బి.కె.పార్థసారధి తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఐవిఆర్ఎల్ సర్వేవల్ల బి.కె.పార్థసారధికి అనంతపురం సీటుఇచ్చే అవకాశం కనిపిస్తోందన్నారు.

# సోమిరెడ్డిపై హత్యాయత్నం వైఎస్సార్సీ అరాచకాలకు పరాకాష్ట

**నెల్లూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై హత్యాయత్నం జరగడం వైసీపీ పార్టీ అరాచకాలక పరాకష్టని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. సర్వేపల్లిలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో గూండారాజ్యమేలుతోందన్నాడు. ఈ హత్యాయత్నానికి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బాధ్యత వహించాలన్నాడు. వైసీపీ మూకల ఆగడాలకు హద్దులేకుండా పోతోందని మండిపడ్డాడు. సామాన్య కార్యకర్త మొదలుకుని పొలిట్‌బ్యూరో స్థాయివరకు ఏ ఒక్కరిని వదలడం లేదన్నాడు. గడ్డపార, కర్రలతో సోమిరెడ్డిపై వైసీపీ నేత వెంకటయ్య, వైసీపీ మూకలు విరుచుకుపడిన తీరు రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏస్థాయిలో ఉన్నాయో స్పష్టం చేస్తోందన్నాడు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతికే ఉందా అనే సందేహం కలుగుతోందన్నాడు. రోజుకో దాడి జరుగుతున్నా పోలీసువ్యవస్థ చేవచచ్చి చేష్టలుడిగి చూస్తోందన్నాడు. జగన్‌మోహన్‌రెడ్డి ఉద్రేకంతో, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో, స్థానిక నేతల ప్రోద్భలంతో వైసీపీ అల్లరి మూకలు రాష్ట్రనలుమూలలా పెట్రేగి పోతున్నారని ధ్వజమెత్తాడు.

# తెలుగుదేశంలో బుజ్జగింపుల పర్వం - నేతలతో చర్చిస్తున్న చంద్రబాబునాయుడు

## - అందరూ పార్టీ కోసం పని చేయాల్సిందేనని దిశా నిర్దేశం


**అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పార్టీలో అసంతృప్తితో ఉన్న నేతలను విజయవాడకు పిలిపించుకుని వారితో చర్చ జరిపి పార్టీ అభ్యర్థుల విజయానికి పని చేసి తీరాల్సిందేనంటూ చెబుతున్నారు. టికెట్లు రాలేదని అసంతృప్తితో ఉండకుండా పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పని చేస్తే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు ఇస్తామని నేతలకు చంద్రబాబు హితవు చెబుతున్నట్లు తెలిసింది. అనంతపురం జిల్లాకు సంబంధించి పలువురు టీడీపీ నేతలు విజయవాడలోని పార్టీ కార్యాలయానికి మంగళవారం పిలిపించుకుని సమాలోచనలు చేయడంతోపాటు పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పని చేయాలని, దిశ నిర్దేశం చేసినట్లు తెలియవచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి, పెనుకొండ టిడిపి టికెట్ ఆశించాడు. టిడిపి అధికారంలోకి వస్తే పెనుకొండ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ఒక్కసారి అయినా మంత్రి కావాలని ఆశించారు. అయితే పెనుకొండ టికెట్‌ను సబితమ్మకు మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి తీవ్ర నిరాశకు గురికాగా, ఆయన మద్దతు దారులు పెద్ద ఎత్తున నిరసన చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధిని సోమవారం పార్టీ కార్యాలయానికి పిలిపించుకుని టిడిపి అధినేత చంద్రబాబు బుజ్జగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం పెనుకొండ టిడిపి అభ్యర్థి సవితమ్మను విజయవాడకు రమ్మని టిడిపి కార్యాలయం నుంచి కబురు వచ్చిందని బికె మద్దతు దారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం రోజు టిడిపి అధినేత చంద్రబాబునాయుడును ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మడకశిర టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అనంతపురం పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ పవన్‌రెడ్డి, శింగనమల నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలు కలిసినట్లు జిల్లా కేంద్రానికి సమాచారం అందింది. అనంతపురం పార్లమెంట్ లేదా అనంతపురం అర్బన్ స్థానం నుంచి టిడిపి తరుపున పోటీ చేయాలని ఆశిస్తున్న జెసి పవన్‌రెడ్డి చంద్రబాబును కలియడంలో ఆంతర్యం ఏమిటని తెలియరావడం లేదు. పార్టీ అధినేత చంద్రబాబును జెసి పవన్‌రెడ్డి ఏం అడిగారు, ఏమి హామీ ఇచ్చారో తెలియాల్సి ఉంది. మడకశిర శాసనసభ స్థానంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్నల మధ్య వర్గ రాజకీయాలు చాలా కాలం నడుస్తూ వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్‌కు తెలుగుదేశం టికెట్‌ను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మద్దతు దారులు తీవ్ర నిరసనగకు దిగిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని పార్టీ కార్యాలయానికి పిలిపించుకుని టిడిపి అధినేత బుజ్జగించి పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పని చేయాలని సూచించినట్లు సమాచారం. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన గుర్తింపు ఇస్తానని తిప్పేస్వామికి చంద్రబాబు గట్టి హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇదే విధంగా శింగనమల టిడిపి టికెట్ బండారు శ్రావణిశ్రీకి పార్టీ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో బండారు శ్రావణి వర్గం, టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, నరసనాయుడు మధ్య గ్రూపు తగాదాలు ఉంటూ వచ్చాయి. ఈ నేపథ్యంలో బండారు శ్రావణి గెలుపుకోసం పని చేయాలని పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు ప్రత్యేక గుర్తింపు ఇస్తానని ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సూచించినట్లు తెలియవచ్చింది.

# జగ్గయ్యపేట నుండి విజయవాడకు వెళ్ళి రక్తదానం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మానవత్వాన్ని మేలుకొలుపుతూ ఆపదలోవున్న వారికి సకాలంలో రక్తదానంచేసి ప్రాణాలను కాపాడటంలో, యువతకు స్ఫూర్తిని అందించటంలో విశేష పరిశ్రమ చేస్తున్న జగ్గయ్యపేట బ్లడ్ డోనర్స్ సభ్యులకు అభినందనల వెల్లువెత్తుతున్నాయి.

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నుండి నలుగురు యువకులు విజయవాడ వెళ్ళి రక్తదానంచేసి పేషంట్లను ఆదుకున్నారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన దంతవైద్య నిపుణులు బొజ్జా రాజేష్ 55వ సారి రక్తదానం చేశారు.

## ఏడు ప్రాంతాల్లో ఎన్టీఆర్ హెల్త్ క్లినిక్‌లు :నారా భువనేశ్వరి



**సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా) ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** త్వరలో ఏపీలోని ఏడు ప్రాంతాల్లో ఎన్టీఆర్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయనున్నామని నారా భువనేశ్వరి వెల్లడించారు. పాకాల, పాలకొండ, పోలవరం, కురుపాం, పాడేరు, రంపచోడవరం, అరకు ప్రాంతాల్లో త్వరలో ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌ను ఆమె మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. క్లినిక్‌కి వచ్చే ప్రతీ ఒక్కరికీ మెరుగైన వైద్యం అందచేయాలని ఆమె క్లినిక్ సిబ్బందికి సూచించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు నేటికీ మెరుగైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారని, వీటిని నిత్యం చూస్తూనే ఉన్నామని అన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## గజపతినగరంలో నారా భువనేశ్వరికి ఘన స్వాగతం



**గజపతినగరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పర్యటనకు వెళ్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరికి గజపతినగరంలో మంగళవారం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు పార్టీ మహిళా నాయకులు ఆమెకు స్వాగతం పలికారు. కొద్దిసేపు ఆమెతో మాట్లాడారు పార్టీ ప్రస్తుత పరిస్థితులను ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు మహిళా నాయకురాళ్లు మాజీ ఎంపీపి గంట్యాడ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో టిడిపి అభ్యర్థి శ్రీనివాస్ ప్రచారం



**గజపతినగరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో టిడిపి కి ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. మండలంలోని గంగచోల్లపెంట, సీతారాంపురం గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి తెలుగుదేశం, జనసేన కూటమి అవసరంపై వివరించారు. వైసిపి హయాంలో రాష్ట్రాభివృద్ధి చతికిల పడిందని ఆయన విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు అమలుచేసిన నిరుద్యోగ భృతి, అన్నా క్యాంటిన్‌లు తదితర సంక్షేమ పథకాలను జగన్మోహనరెడ్డి ఎత్తివేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ౦ంగువ మాజీ ఎంపీటీసి మజ్జి గోవి ౦ద, బోడసింగిపేట సర్పంచ్, దత్తిరాజేరు మండల కమిటి మాజీ అధ్యక్షుడు చప్పచంద్రశేఖర్‌పాల్గొన్నారు

## పేద ప్రజల కంటి చూపు కోసం జగనన్న ఆరోగ్య సురక్ష



**కురుపాం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

30 మందిని అవ్వాతాతలకు బుధవారం తరలించి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కంటి సమస్యలు పరిష్కరించాలని ధ్యేయంగా కంటి సమస్యలు ఉన్న వారికి కళ్ల జోళ్ల అందించడం, శస్త్ర చికిత్సలు చేయించడంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్షలో నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు నేత్ర పరీక్షలు, వైద్య చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ, దృష్టిదోషం ఉన్నవారికి ఉచితంగా కళ్ల జోళ్లు పంపిణీ, ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసినట్లు ఆయన అన్నారు. ఇంకా కొంతమంది కళ్లజోళ్లు పంపిణీ శస్త్ర చికిత్సలు నిర్వహించి కంటి చూపు కాపాడాల్సిన బాధ్యత జిల్లా అంధత్వ నివారణ సంస్థ చేపడతామని మన్యం జిల్లా కంటి వెలుగు నేత్ర వైద్య అధికారి నగేష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యరకమంలో భాగంగా కురుపాం మండల సచివాలయ పరిధిలో ఉన్న గ్రామాలలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలలో కేటారాక్ట్, టేరిజియం ఉన్నవారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి పుష్పగిరి కంటి ఆసుపత్రికి విజయనగరానికి చెందిన 30 మందిని తరలించి బుధవారం శస్త్ర చికత్సలు నిర్వహిస్తామని నేత్ర వైద్యాధికారి జీరు నగేష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు ఉమా మహేశ్వరి కెఎంఇ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబుష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ



**విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

విజయనగరం పట్టణంలో 17,21 డివిజన్‌లో గల నాగవంశపు, ఆశపువీధి, మేదరవీధి, కాలనాయుడు జంక్షన్, జరజాపు వీధి, అరకాలగెడ్డవీధి తదితర ప్రాంతాల్లో తెలుగుదేశం, జనసేనపార్టీల ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితిగజపతిరాజు ఇంటింట ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్-6 హామీలను ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి ఆశీర్వదం పొందారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ, జనసేన ఏర్పడాలని సైకిల్ గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర అనే పేరుపెట్టి వైకాపా ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్‌లో ఆడుకుంటుందని అందుకు ఉదాహరణ క్రికెట్ టీంలో 17వ స్థానంలో ఉన్న వైకాపా నేత కుమారుడుని తెలుగుతేజం టీమిండియా టెస్ట్ స్పెషలిస్టు హనుమవిహారి మందలించాడనే కారణంతో అతనని ఆంధ్ర రంజీ కెప్టెన్సీ నుంచి వైదొలిగించడం బాధకరమన్నారు. ఈ విషయంలో అనేక మంది విహారికి సంఘీభావం ప్రకటించారని ఆంధ్ర అసోసియేషన్‌లో తనకు జరిగిన అన్యాయానికి మనస్థాపం చెందిన హనుమ విహారి ఇకపై తాను ఆంధ్ర టీమ్‌కు ఆడనని పోస్టుచేశారన్నారు. జగన్ ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్‌తో ఆడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టన దిగజార్చుతుందన్నారు. పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగాలు పెంచారన్నారు. అలాగే నేటి క్రీడాకారుడైన విహారిని పొరుగు రాష్ట్రానికి వెళ్లే విధంగా అనుచిత చర్యలు చేపడుతుంది రాజకీయాల్లో కాకుండా చివరకు క్రీడారంగాన్ని కక్షిసాధింపు చేసే ఇలాంటి సైకో పాలనను అంతం చేయాలని నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని అందుకు చంద్రబాబును గెలిపిస్తే బాగుంటుందన్నారు. టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## డీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**వేపాడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**




జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వేపాడ బ్రాంచ్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిఎం జి.బి.రవికిరణ్ విజ్ఞప్తి చేశారు. కార్యాలయంలో తనను కలిసిన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండల కేంద్రమైన వేపాడలో ఇటీవల నూతన బ్రాంచ్‌ను ప్రారంభించడం జరిగిందని అన్ని బ్యాంకులు కన్నా ఈ బ్యాంకు ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పంట రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు తక్కువ వడ్డీకే ఇస్తున్నామని తెలిపారు. ఇలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అన్ని బ్యాంకు కన్నా అధిక వడ్డీని ఇస్తున్నామని, లాకర్ సౌకర్యం కూడా ఉందని, ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.

## టాటా మోటారు వెహికల్ ఢీ కొన్న సంఘటనలో మృతి



**గుర్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మండలంలోని ఎస్ఎస్ఆర్‌పేట గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గరికివలస గ్రామానికి చెందిన కనిమెరక సన్యాసప్పలనాయుడు (48) మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు అందించిన వివరాలు మేరకు గరికివలస గ్రామానికి చెందిన సన్యాసి అప్పలనాయుడు కూలి పనులకు వెళుతుంటాడు. సోమవారం ట్రాక్టర్‌కి గడ్డి ఎక్కించడానికి ఎస్.ఎస్.ఆర్.పేట వెళ్ళాడు. పనులు పూర్తయిన తరువాత టి.తాగడానికి వెళ్ళే ప్రయత్నంలో రోడ్డు దాటుతుండగా చీపురుపల్లి నుంచి విజయనగరం వెళ్ళే టాటా మోటారు వెహికల్ ప్రమాద వశాత్తూ ఢీ కొంది. ఈ సంఘటనలో కనిమెరక సన్యాసి అప్పలనాయుడుకు తీవ్రంగా గాయాలు పాలయ్యాడు. స్థానికులు సమాచారం మేరకు 108 వాహనంలో చికిత్స నిమిత ౦తం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇంటింకి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. గ్రామంలో విషాద చాయలు అలుమకున్నాయి. ఎస్.ఐ బాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శిథిలావస్థలో ఉన్న దేవాలయానికి వితరణ



**విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

విజయనగరం మండలం దుప్పాడ గ్రామంలో శిధిలావస్థలో ఉన్న దేవాలయానికి జనసేన నేత గురాన అయ్యలు తమ వంతు సహాయ సహకారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ దర్మకర్తకు 25 వేల రూపాయలు విరాళాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ప్రతీ ఒక్కరూ సంపాదించిన సంపాదన సమాజ హితం కోసం ఖర్చు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ దైవ చింతనతో ఉండి ఆలయాల అభివృద్ధికి తమవంతు కృషి అందజేయాలని కోరారు.

## మర్రిపల్లి పాఠశాలను పరిశీలించిన ఎండిఎం



**గజపతినగరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మండలంలోని మర్రిపల్లి క్లస్టర్‌లో గల మోడల్ స్కూల్ కేజీబివి, ఎంపిపి పాఠశాలను అడిషనల్ డైరెక్టర ఎ.సుబ్బారెడ్డి సందర్శించారు. మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించారు. ఎండిఎం రికార్డ్స్ అన్ని పరిశీలించి సంతృప్తి చెందారు. వీరితో పాటు ఎంఈఓ విమలమ్మ, చక్రదర్ పాల్గొన్నారు.

## జిల్లాలో మంత్రి బొత్స పర్యటన

**విజయనగరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బుధవారం నుంచి జిల్లాలో పర్యటించనున్నారు. బుధవారం ఉదయం నగరంలోని తన నివాసానికి చేరుకుని 10 గంటలకు సెంచూరియన్ యూనివర్సిటీలో జరిగే రైతు సమ్మేళనంలో పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు గరివిడి మండలం దువ్వాం గ్రామానికి చేరుకుని గ్రామ భవన, సచివాలయాలను ప్రారంభిస్తారు. అనంతరం దేవాడ చేరుకుని గ్రామ సచివాలయం ఆరోగ్య కేంద్ర భవనాలను ప్రారంభిస్తారు. సాయంత్రం విశాఖ చేరుకుని హైదరాబాద్ వెళతారు. 29న మధ్యాహ్నం గుర్ల మండలం చింతపల్లి పేట చేరుకుని గ్రామ సచివాలయం భవనాలను ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు పాలవలసలో, ఆరోగ్య కేంద్రం భవనాలను ప్రారంభిస్తారు. రాత్రి విజయవాడ బయలుదేరి వెళతారు.

## అందరం కలిసి పని చేద్దాం : సంధ్యారాణి



**మక్కువ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మండలంలోని టీడీపీ పార్టీ ముఖ్య నేతలను సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి మంగళవారం కలిశారు. శంబర ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, బంగారువలస మత్స బాస్కరరావు, వెంకటబైరిపురం దాకేటి దేవకి వరహాసంను కలిసి రాబోయే ఎన్నికల్లో సమిష్టిగా అందరూ కలిసి పని చేద్దామని ఆమె అన్నారు. ఎన్నికల్లో తన గెలుపు కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల పార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలరావు, బొంగు వాసుదేవరావు, మల్లేశ్వరరావు, చింతల తవిటినాయుడు, అక్కెన తిరుపతిరావు, గొంగాడ భూషన్, రౌతు రామారావు నాయకులు పాల్గొన్నారు.

## టెస్ట్ హానుమవిహారీ తప్పించటం మంచిదికాదు

**బొబ్బిలి:పిబ్రవరి27ప్రభాతవార్త**

క్రికెట్ టీమిండియాలో కెప్టెన్ హానుమవిహారిని తప్పించడం పై బొబ్బిలి తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి బేబినాయన తప్పుబట్టారు. టీమిండియా డ్రెస్సింగ్‌రూంలో మందలించాడని అతనిని కెప్టెన్సీ నుంచి తప్పంచండం 17వ స్థానంలో ఉన్న వైకాపానాయకుని కుమాడిని తెలుగుతేజం, టీమ్ ఇండియా టెస్ట్ స్పెషలిస్టు నుమ విరి మందలించాడనే కారణంతో అతన్ని ఆంధ్రా రంజీ కెప్పెప్సీ నుంచి బాధ్యతల నుంచి వైదోలగేలా ఒత్తిడి చేసిన ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ . తనకు జరిగిన అన్యాయానికి మనస్థాపం చెందిన క్రిడాకారుడు ఒకపై తాను ఆంధ్రాకు ఆడనని సోషల్ మిడియా ద్వారా తెలియజేసాడన్నారు. వైసీపీ ప్రభుత్వంలో క్రీడా వ్యవస్థను నీరు కారుస్తున్నానన్నారు. 56 నెలల పాలనలో చేసిందేమి లేదన్నారు. యువతలో తీవ్ర వ్యతిరేఖత ఎక్కువైందన్నారు. ప్రభుత్వం క్రీడాకారుల జీవితాలతో ఆడుకుంటుందరన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చుతుందన్నారు.

## త్వరలో ఏడు ప్రాంతాల్లో ఎన్టీఆర్ హెల్త్ క్లినిక్‌లు

**నారా భువనేశ్వరి**



**సాలూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

త్వరలో ఏపీలోని ఏడు ప్రాంతాల్లో ఎన్టీఆర్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయనున్నామని నారా భువనేశ్వరి వెల్లడించారు. పాకాల, పాలకొండ, పోలవరం, కురుపాం, పాడేరు, రంపచోడవరం, అరకు ప్రాంతాల్లో త్వరలో ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌ను ఆమె మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. క్లినిక్‌కి వచ్చే ప్రతీ ఒక్కరికీ మెరుగైన వైద్యం అందచేయాలని ఆమె క్లినిక్ సిబ్బందికి సూచించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు నేటికీ మెరుగైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారని, వీటిని నిత్యం చూస్తూనే ఉన్నామని అన్నారు. ఈ నేపథ్యంలోనే సాలూరు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో క్లినిక్‌ను ప్రారంభించామని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ అందచేస్తున్న వైద్య సేవలు, సామాజిక సేవలను ఆమె ఈ సందర్భంగా ఉదహరించారు.

## ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉండాలి

**నారా భువనేశ్వరి పిలుపు**



**సాలూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఓటును ఆయుధంగా ఉపయో గించాలని నారా భువనేశ్వరి కోరారు. త్వరలో జరుగనున్న ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. సాలూ రులో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌ను ఆమె మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి ప్రజలను, టీడీపీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ళుగా వైసీపీ ప్రభుత్వం టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించిందని ఆరోపించారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్నారనే అక్కసుతో సాక్షాత్తూ నారా చంద్రబాబునాయుడినే అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో నిర్బంధించారని కూడా ఆరోపించారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని, ఓటును ఆయుధంగా మలుచుకుని వైసీపీని ఇంటికి సాగనంపాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చంద్రబాబు పాలన వస్తేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొంటూ పోలింగ్ సమయంలో అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వాటిని ఛేదిస్తూ ముందుకెళ్ళాలని ఆమె టీడీఈ క్యాడర్‌కు సూచించారు. సాలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గుమ్మిడి సంధ్యారాణి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నార

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



**దత్తిరాజేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అనిన గ్రామాలను అభివృద్ధి చేస్తానని తెలుగుదేశంపార్టీ గజపతినగరం నియోజకవర్గ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఇంగిలాపల్లి తాడెందొరవలస, మరడాం గ్రామాల్లో పర్యటించి నాయకులు కార్యకర్తలు కలిసి మాట్లాడారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేని కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని మీకు ఏ అవసరం వచ్చిన మీకు తోడుగా ఉంటానని భరోసా కల్పించారు. చిన్నాన్న కె.ఎ.నాయుడుతో ఎటువంటి విబేదాలు లేవని కలిసికట్టుగా పని చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. కార్యకర్తలందరూ ఇంటింటికి వెళ్ళి సూపర్‌సిక్ పథకాలను తెలియజేయాలని పార్టీ శ్రేణులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ పార్టీ నాయకులు కృష్ణ రమేష్ దుషిడి వేణు పాల్గొన్నారు.


## పదోతరగతి విద్యార్థుల పరీక్ష సమయాల్లో ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

**విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



విజయనగరం జిల్లాలోగల విద్యార్థులకు మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరగబోవు పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత ప్రయాణాన్ని కల్పించిందని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ప్రజా రవాణా అధికారి సి.హెచ్ అప్పలనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఒక ప్రకటనన విడుదల చేశారు. విద్యార్థులు తమ నివాసం నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్ళే పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సులలో తమ హాల్ టిక్కెట్లను కండక్టర్‌కు చూపించి ఉచితంగా ప్రయాణీంచవచ్చనన్నారు. ఈ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించందన్నారు. రవాణా సౌకర్యం పరీక్షలలో జరిగే రోజుల్లో మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సకాలంలో హాజరై ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# మేకప్ లేకుండా నాచురల్ ఫేస్‌తో..



హీరోయిన్లు నాచురల్ బ్యూటీతో కన్పించటం చాలా అరుదు.. మేకప్‌లో ఎంత అందంగా కన్పిస్తారో? మేకప్ లేకుండా అంతకు మంచి ఆశ్చర్యానికి గురిచేసేలా భామలు చాలా మంది ఉన్నారు.. సహజ అందంతో అలరించిన భామల్లో బాలీవుడ్ యంగ్ బ్యూటీ ఆలియాభట్ కూడ ఉంది. తాజాగా విడుదలైన ఆమె ఫొటోలో ఆలియాభట్ ఎలాంటి మేకప్ లేకుండా కన్పించింది.. నాచురల అందంతో ఆ ఫొటోని లీక్ చేసింది.. అందులో ఆలియా ఫేస్ అంతా రెడీష్‌గా కన్పించింది.. ముఖమంతా కందిపోయినట్టు పోకస్ అవుతోంది.. ఇది పూర్తిగా మేకప్‌లెస్ స్టిల్ కావటం విశేషం. విషయం ఏంటంలో ఆ పక్కనే మేకప్‌తో ఉన్న ఆమె పొటో ఉంది.. అందులో అలియా ఎంత అందంగా ఉందో కన్పిస్తోంది.. కాగా గతంలో ఆమె గర్భవతిగా ఉన్నపుడు ఆమె పొటోలు కొన్ని వైరల్ అయ్యాయి.. ఆమె ప్రసవం తర్వాత శరీరంలో , ముఖంలో ఒకింత మార్పులు వచ్చినట్టు తెలుస్తోంది.. తాజాగా ఈ ఫొటోలు వైరల్ అవ్వటంతో నెటిజన్లు రకరకాల ఆసక్తికరమైన కామెంట్లు చేస్తూ ఉన్నారు.



# కాబోయే భర్త ఎలా ఉండాలంటే..

స్టార్‌భామ రష్మిక మందన్న తాజాగా 'యానిమల్' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత మరిన్నిచిత్రాలు చేస్తూ బిజీగా ఉంది.. పుష్ప2 ది రూల్‌లో కూడ కన్పించనుంది.. సోషల్‌మీడియాలో ఒక అభిమాని చేసిన పోస్ట్‌కు ఈ భామ స్పందించింది.. రష్మిక మందన్నకు కాబోయే భర్త ఎలా ఉండాలి.. అంటూ అభిమానికి చెప్పింది.. తను నేషనల్ క్రష్ ఆఫ్ ఇండియా.. తనకు రాబోయే భర్త మరింత స్పెషల్‌గా ఉండాలి.. కాబోయే భర్త విడిలా ఉండాలి, డేరింగ్‌గా, తనను ప్రొటెక్ట్ చేసేలా అంటూ.. చెప్పుకొచ్చింది.. మేం తనను క్వీన్ అని పిలుస్తాం.. అపుడు అతను కింగ్ లాగా ఉండాలి అని అన్నారు.. ఈ పోస్ట్‌కి స్పందిస్తూ, అది కచ్చితంగా నిజం అంటూ చెప్పుకొచ్చిది రష్మిక... ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది.

# 96వ 'ఆస్కార్' వేడుక స్ట్రీమింగ్ వివరాలు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సినిమా అవార్డుల వేడుక 'ఆస్కార్'.. 96వ ఈవెంట్‌కు కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉంది.. భారత కాలమానం ప్రకారం మార్చి 11న ప్రారంభం కానుంది... జిమ్మీ కిమ్మెల్ మరోసారి ఈ అవార్డుల వేడుకలను నిర్వహిస్తున్నారు. హాలీవుడ్‌లోని




ఓవేషన్‌లోని డాల్బీ థియేటర్‌లో అకాడమీ అవార్డుల ప్రదానం జరగనుంది.. ఎబిసి, యుఎస్‌ఎ లోని వినియోగదారుల కోసం ప్రత్యేక్ష ప్రసార ఈవెంట్‌ను ప్రసారం చేస్తుంది... భారతీయ ప్రేక్షకులు ప్రముఖ ఓటిటి ఫ్లాట్‌ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ద్వారా ఈ ఈవెంట్‌ను వీక్షించవచ్చు..భారతకాల మానం ప్రకారం మార్చి 11 ఉదయం 4.30 గంటలనుంచి లైవ్ స్ట్రీమింగ్ కోసం అందుబాటులో ఉంటుంది. 96వ ఆస్కార్‌కు సంబంధించిన తొలి సమర్పకుల జాబితాను అకాడమీ మంగళవారం ప్రకటించింది.. మహర్షలా అలీ, నికోలస్ కేజ్, జామీ లీ కర్టిస్, బ్రెండర్ ఫ్రేజర్, జెస్సీకా లాంగే, మాథ్యూ మెక్‌కోనామే, లుపిటా న్యోంగో, అల్ పాసినో, మిచెల్ ఫైఫర్, కె.హుయ్ క్వాన్, సామ్ రాక్‌వెల్, మిచెల్ యెహ్, జెండయా అదనపు సమర్పకుల జాబితాలో ఉన్నారు.

# 43వసంతాల వైవాహిక జీవితం


సూపర్ స్టార్ హీరో సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా ఇపుడు పలుచిత్రాల్లో నటిస్తున్న సంగతి విదితమే.. రీసెంట్‌గా ఆయన గెస్ట్‌రోల్‌లో కన్పించిన చిత్రం లాల్ సలామ్.. విడుదలైంది కూడా. ఈచిత్రం తర్వాత మళ్లీ ఆయన 'వెట్టాయన్'తో బిజీగా మారారు.. కాగా మంగళవారం



ఆయనకు ఓ స్పెషల్ డే.. రజనీకాంత్ కూతురు ఐశ్వర్య రజనీకాంత్ తన తల్లిదండ్రుల పిక్‌ను షేర్చ్ఏసి తన ఆనందాన్ని పంచుకుంది.. ' ఈరోజుతో తన అమ్మ నాన్న 43 వసంతాలు భార్యాభర్తలుగా పూర్తిచేసుకున్నారని, అలాగే ఆ 43 ఏళ్ల క్రితం ఇద్దరు మార్చుకున్న ఉంగరాలు గొలుసు మా అమ్మ ఇప్పటికీ పదిలంగా దాచింది అని.. గొలుసు మెడలో వేసుకున్న రజనీ , అలాగే తన ఉంగరాన్ని చూపిస్తున్న లతా రజనీకాంత్‌లు ఫోజు ఇచ్చారు. దీంతో ఈ స్పెషల్ పిక్ అభిమానుల్లో బెస్ట్ మూమెంట్స్‌లో ఒకటిగా నిలిచింది.. ఐశ్వర్య పోస్టు, పిక్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

# తండేల్ ...ఓవర్సీస్ రైట్స్

అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం తండేల్ మూవీ చేస్తున్నారు. ఈసినిమాపైనే ఆయన ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌లో బన్నీవాసు ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. శ్రీకాకుళం బ్యాక్‌డ్రాప్లఓ తెరకెక్కుతున్న ఈసినిమాలో నాగచైతన్య సరసన సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది.. తండేల్ సినిమా నుంచి రీసెంట్‌గా వచ్చిన టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది.. అందుకు తగ్గట్టుగానే బిజినెస్ కూడా చేస్తోంది.. తండేల్ సినిమా ఓవర్సీస్ రైట్స్ డీల్ క్లోజ్ అయి నట్టు తెలిసింది.. ఈచిత్రం తెలుగులోనే కాకుండా కన్నడ,



మలయాళ భాషలతోపాటు హిందీలో కూడా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లో చేస్తున్న మొదటి పాన్‌ఇండియా సినిమాగా తండేల్ సూపర్ క్రేజ్ సొంతం చేసుకుంది... ఈసినిమా విషయంలో మేకర్స్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కిస్తున్నారు. కథ డిమాండ మేరకు సినిమాలో కొన్ని సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఆడియెన్స్‌కు విజువల్ ఫీస్ట్ అందిస్తాయని అంటున్నారు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యంత హయ్యస్ట్ బడ్జెట్‌తో వస్తున్న తండేల్ ప్రిరిలీజ్ బజ్‌తోనే సినిమాపై ఒక మంచి పాజిటివ్ వైబ్ ఏర్పడుతోంది.. ఈసినిమాలో నాగచైతన్య ఫిషర్‌మెన్‌గా కన్పిస్తారని తెలుస్తోంది.

**మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఎయిర్‌ఫోర్స్ యాక్షనర్ ఆపరేషన్ వాలెంటైన్.. శక్తిప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించాయి.. ఈచిత్రం మార్చి 1న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరో వరుణ్‌తేజ్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



## బాబాయ్ మాటలకు ఆనందం కల్గింది

**ఈ ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

దర్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ 2020లో ఈ కథతో సంప్రదించారు.. నాకు కథ చాలా నచ్చింది.. నేను సోనీ పిక్చర్స్‌లో అంతకు ముందు ఓ సినిమా చేయాలి, కానీ కుదర లేదు.. ఈ కథను వారికి పంపినపుడు వారికి నచ్చింది.. నేషనల్ అప్పీల్ ఉన్న కంటెంట్ ఇది.. గ్రాండ్ బడ్జెట్‌తో పక్కాగా ప్లాన్‌చేసిన సినిమా ఇది. ప్రతి సీన్ తెలుగు, హిందీ రెండుభాషల్లో చేశాం..

**కొత్త దర్శకులతో పనిచేయటం ఎలా అన్పించింది?**

దర్శకుడిలో చాలా పాషన్ ఉంది.. ఏదో ఒక సినిమా చేయాలనే ఆలోచన తనలో లేదు.. ప్రత్యేకంగా ఈ కథనే నా ద్వారా చెప్పాలని అనుకున్నారు.. ఈ పాషన్, నమ్మకం తనలో కన్పించాయి.. ఈ సినిమా కోసం చాలా రీసెర్చ్‌చేశారు. అంతకు ముందు తను చేసిన షార్ట్‌ఫిల్మ్ చాలా వైరల్ అయ్యింది. ఎయిర్‌ఫోర్స్ అధికారులు కూడా అది చూసి ఆశ్చర్యపోయారు. దీనిపై సినిమా చేయాలనుకున్నపుడు ఇంకా కావాల్సిన సమాచారం ఇస్తామని వారు చెప్పారు.. ఈ కథను చాలా పాషన్‌తో చేశారు. తనకి విఎఫ్ఎక్స్‌పై కూడా మంచి పట్టు ఉంది.

**'ఆపరేషన్ వాలెంటైన్' అనే పెట్టటానికి కారణం ఏంటి?**

2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందారు.. దానికి కారణమైన శత్రువులపై ప్రతీకారం తీర్చుకునేందుకు భారత వైమానిక దళం ఆపరేషన్ నిర్వహించింది.. ఫిబ్రవరి 14న ఈ సర్జికల్ స్ట్రయిక్స్ చోటుచేసుకుంది.. వాలెంటైన్ డే రోజున జరిగింది కాబట్టి, ఈసినిమాలో వాలెంటైన్ అంటే ప్రతి ఒక్కరికీ దేశం మీద ప్రేమ , ఎయిర్‌ఫోర్స్ అధికారులకు ఈసినిమా చూపించాం. ది బెస్ట్ అని వారు ప్రశంసించారు. ప్రతి భారతీయుడు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యే సినిమా ఇది.

**ఒక నటుడిగా ఇది మీకు సవాల్ అన్పించలేదా?**

అంతరిక్షం సినిమా సమయంలో తొలిసారి విఎఫ్ఎక్స్ ఎక్స్‌పీరియన్స్ చేశా. ఈ సినిమా విషయానికొస్తే అసలు ఫైటర్ ఫ్లైట్ ఎలా పనిచేస్తుంది? ఎంత స్పీడ్‌లో వెళుతుంది.. ఎలా మలుపులు తిరుగుతుంది.ఇవన్నీ ముందే ఒక పైలెట్నుఉ అడిగి తెలుసుకున్నా., ఆయన చాలా ప్రోత్సహించారు.. ఫ్లైట్ సిమ్యులేటర్‌పై కూర్చొబెట్టి రియల్ లైఫ్ ప్రాజెక్షన్ అనుభూతిని ఇచ్చేలా చేశారు.. అందులో కూర్చుంటే రియల్‌గా ఫ్లైట్ నడిపినట్టుగా ఉంటుంది.. ఆ అనుభవం చాలా ఉపయోగపడింది.. ఇలాంటి పాత్రలు చేయటం ఒక ఛాలెంజ్. ముఖం మొత్తం ఆక్సిజన్ మాస్క్‌తో కప్పబడి ఉంటుంది.. ఎమోషన్‌ను కళ్లతోనే పలికించాలి.. ఇందులో రుద్ర పాత్రలో కన్పిస్తాను.. నా పాత్రను దర్శకుడు అద్భుతంగా డిజైన్ చేశారు.

**హీరోయిన్ మానుషి చిల్లర్ గురించి చెప్పండి?**


మానుషి చిల్లర్ మిస్‌వరల్డ్ విన్నర్‌గా దేశానికి మంచి పేరు తీసుకొచ్చారు.. ఈ సినిమా కోసం చాలా హార్డ్‌వర్క్ చేశారామె. తన పాత్రపై చాలా ఫోకస్‌గా ఉంటుంది.. రాడర్ ఆఫీసర్గఆ కన్పించటానికి చాలా హోంవర్క్‌చేశారు.

**ఈచిత్రం మీరు చేయటంపై పవన్‌కల్యాణ్ ఎలా స్పందించారు?**

టీజర్ రిలీజ్ అయిన తర్వాత బాబాయ్‌ను కలవటం జరిగింది. ఆయన సినిమా గురించి పెద్దగా మాట్లాడరు.. బావుంది, గుడ్, అంతవరకే ఉంటుంది... ఆయన రియాక్షన్. అలాంటి ఆయన ఆపరేషన్ వాలెంటైన్ టీజర్‌ను ఐదారుసార్లు చూశారు. చాలా బాగుంది.. ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా చాలా బాగా కన్పిస్తున్నావ్.. సినిమా చూడాలని ఎదురుచూస్తున్నాను అని అన్నారు. ఆయన అలా చెప్పటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. ఆయన అలా చెప్పటం చాలా అరుదు.. ఇలాంటి సినిమాలు బాబాయ్‌కి చాలా ఇష్టం.

**'మట్కా' మూవీ ఎలా ఉండబోతోంది?**

మట్కాలో ఎక్కువ పెర్ఫామెన్స్‌కి స్కోప్ ఉన్న క్యారెక్టర్ చేస్తున్నాను. ఇది మంచి కమర్షియల్ రివెంజ్ డ్రామా.



లేటెస్ట్ ఫొటో షూట్
రాయ్ లక్ష్మి

# 'చారి 111' మంచి ఫన్ ఫిల్మ్

వెన్నెల కిశోర్ హీరోగా నటించిన సినిమా చారి 111. టీజీ కీర్తికుమార్ దర్శకత్వం వహించారు. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మించారు.. సంయుక్తా విశ్వనాధన్ హీరోయిన్. మురళీశర్మ ప్రధాన పాత్రలో నటించారు. మార్చి1న థియేటర్లలో ఈసినిమా రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా మంగళవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది. రామజోగయ్యశాస్త్రి,



దర్శకుడు టీజీ కీర్తికుమార్ ప్రసంగించార. నిర్మాత ఆదితిసోనీ మాట్లాడుతూ, నిర్మాతగా నాకు తొలి చిత్రమన్నారు. కొత్తగా ట్రై చేశామన్నారు. మంచి టీం కుదిరింది అని అన్నారు. వెన్నెల కిశోర్‌తో సినిమా చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మార్చి 1న విడుదల కానుందని అన్నారు. సంయుక్తా విశ్వనాధన్, సంగీత దర్శకుడు సైమన్ కొకింగ్ మాట్లాడారు.

# 'భవానీ వార్డు' అందరికీ నచ్చేలా ఉంటుంది:

గాయత్రీ గుప్తా, గణేష్‌రెడ్డి, పూజా కింద్రే, సాయిసతీష్, జబర్దస్త్ అప్పారావు తదితరులు నటించిన హారర్ , థ్రిల్లర్ మూవీ భవానీ వార్డు.. అవి క్రియేషన్స్, విభు ప్రొడక్షన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీని కల్యాణ్‌చక్రవర్తి , చంద్రకాంత్ సోలంకి నిర్మిస్తున్నారు.. ఈమూవీకి జీడీ నరసింహ దర్శకత్వం వహించారు.. ఈమూవీకి సంబందించిన ఫస్ట్‌లుక్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ, కథను ఒప్పుకుని నటించిన



గాయత్రిగుప్తా గారికి థాంక్స్ అన్నారు. ఆమె ఎంతగానో సహకరించారని అన్నారు. హీరోగా అద్భుతంగా చేశా రన్నారు. అందరి సహకారంతో సినిమాను బాగా తీశామని తెలిపారు.. హారర్ సినిమాలను ఇష్ట పడేవారికి ఎక్కువగా నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో నిర్మాణ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, చిన్న చిత్రాలకు సపోర్ట్‌చేయాలనే ఉద్దేశ్యంతోనే నేను ఈచిత్రాన్ని నిర్మించటం జరిగిందని తెలిపారు.. మా సినిమాను ఆదిరించాలని కోరుకుంటున్నానని అన్నారు. గాయ త్రీ గుప్తా, హీరో గణేష్‌రెడ్డి, పూజా కేంద్రే, సాయి సతీష్ తదితరులు మాట్లాడారు.

# 'లవ్ మీ' టైటిల్ లాంచ్ ఈవెంట్

యంగ్ హీరో ఆశిష్, వైష్ణవి చైతనయ నటించిన చిత్రాన్ని శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించారు.. ఈచిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి లవ్‌మీ అనే టైటిల్ పెట్టారు.. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హిట్ చిత్రాల నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఆశిష్ ప్రస్తుతం




తిరుమలలో ఉన్నారన్నారు..ఈ సినిమా స్క్రిప్టు బాగా నచ్చిందని తెలిపారు.. ఇదొక న్యూఏజ్ ఫిల్మ్ అని అన్నారు. కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయాలనే ఈ బ్యానర్‌ను స్థాపించినట్టు తెలిపారు. ఈసినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందనే నమ్మకంతోఉన్నామన్నారు.. ఏప్రిల్ 27న సినిమాను రిలీజ్ చేయబోతున్నామని తెలిపారు.. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో వైష్ణవి చైతన్య తదితరులు మాట్లాడారు.


# ఇంతవరకూ ఎక్కడాచూడని సినిమా

'ఓంభీమ్ బుష్' లాంటి సినిమాను ఇంతవరకు ఎవ్వరూ తీయలేదని రెండు గంటలపాటు పొట్టచెక్కలయ్యేలా నవ్వుపుట్టిస్తుందని టీజర్ లాంచ్‌లో హీరో శ్రీవిష్ణు అన్నారు. శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీ హర్ష కొనగంటి, యువి క్రియేషన్స్, విసెల్యూలాయిడ్ ఓంభీమ్ బుష్ టీజర్ లాంచ్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.. శ్రీవిష్ణు మాట్లాడుతూ, ఈసినిమాను పూర్తిగా



ఇంగ్లీషు తీసి హాలీవుడ్‌లో విడుదల చేయాలని అనుకున్నామని, ఇలాంటి పాయింట్ ఇప్పటివరకు ఎ క్కడా రాలేదన్నారు.. మా ముగ్గురు పాత్రలకు ప్రేక్షకులు విపరీతంగా కనెక్ట్ అవుతారని అన్నారు. గుప్త నిధుల కోసం దాని కోసం ముగ్గురు శాస్త్రవేత్తలు ఏం చేశారనేది చాలా ఆసక్తిగా ఉంటుందన్నారు. ఈసినిమా చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రియదర్శి మాట్లాడుతూ, ట్రైలర్, సినిమా ఇంకా బాగుంటాయన్నారు. మార్చి 22న సినిమా వస్తుందని తెలిపారు.. కార్యక్రమంలో రాహుల్ రామకృష్ణ, దర్శకుడు శ్రీహర్ష కొనగంటి మాట్లాడారు.

# ఆఫర్ల జోరు!



తెలుగు సినిమా విశ్వవ్యాప్త స్థాయికి చేరుకోవటంతో ఇతర భాషల నటీనటులు తెలుగు సినిమాల్లో నటించేందుకు ఆసక్తిచూపుతున్న సంగతి విదితమే.. ఇప్పటికే పలువురు బాలీవుడ్ స్టార్‌భామలు తెలుగులో ఎంట్రీ ఇచ్చారు.. ఇపుడు మరికొందరు తెలుగు సినిమాల్లో స్పెషల్‌సాంగ్స్‌లో మెరుస్తున్నారు.. ఈ జాబితాలో మరో బాలీవుడ్ భామ చేరింది.. ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మ అయేషా కాన్ తెలుగులో వరుస ఆఫర్స్‌ను అందిపుచ్చుకుంటోంది.. హిందీ బిగ్‌బాస్ సీజన్ 17 ద్వారా బాగా పాపులర్ అయ్యింది. అంతకు ముందు పలు హిందీ సీరియల్స్‌లో నటించింది కూడా.. ఇపుడు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ అందుకునే దిశగా అడుగులు వేస్తోంది.. అమ్మడు ముఖచిత్రం అనే సినిమా ద్వారా తెలుగువారికి పరిచయం అయ్యింది విశ్వక్ సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో స్పెషల్ సాంగ్‌లో నటించింది.. తాజాగా యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో శ్రీ విష్ణు హీరోగా నటిస్తున్న ఓం భీమ్ బుష్ లో హీరోయిన్‌గా నటిస్తోంది.. తాజాగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో దుల్కర్ సల్మార్ నటిస్తున్న లక్కీ భాస్కర్ మూవీలో సెకండ్ హీరోయిన్ ఆఫర్ దక్కించు కుంది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మరో సినిమా ఆఫర్ అందుకున్నట్టు తెలిసింది.. అన్నట్టు ఆమె చేస్తున్న ఈ ప్రాజెక్టులన్నీ ఈ ఏడాదిలో విడుదల కానుండటం విశేషం.

# ముంబై బ్యూటీ పెళ్లి ఫొటోలు వైరల్

క్యూట్‌లుక్స్ భామ, ముంబై బ్యూటీ అక్ష పార్థసాని.. రామ్ సరసన కందిరీగ బ్లాక్‌బస్టర్‌లో నటించి మెప్పించిన సంగతి తెలిసిందే.. అంతేకాదు రైడ్, బెంగాల్‌టైగర్ , డిక్టేటర్ వంటి చిత్రాల్లో నటించింది.. 2008లోనే 'యువత' అనే మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.. అంతేకాదు కొన్ని వెబ్‌సిరీస్‌ల్లో నటించింది.. అయితే ఖాట్మండూ కనెక్షన్ వెబ్‌సిరీస్‌తో మంచి పాపులర్ అయ్యింది.. తన అభిమానులకు ఈ



భామ శుభవార్త చెప్పింది... ప్రముఖ సినిమాటో గ్రాఫర్ కౌశల్‌ను ప్రేమించి పెళ్లిచేసుకున్నారు.. అందుకు సంబంధించిన పొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్‌గా మారాయి.. ఇటీవల నిశ్చితార్థం జరిగినప్పటి ఫొటోలు కూడ ఇంటర్నెట్‌లో కన్పించాయి.. అయితే పెళ్లి తర్వాత వెబ్‌సిరీస్‌లు, సినిమాల్లో నటించే ఆలోచన ఉన్నట్టు ఈముద్దుగుమ్మ చెప్పుకొచ్చింది.. కాగా కౌశల్‌షా సినిమాటో గ్రాఫర్‌గా ముండై డైరీస్, బాడీస్ ఆఫ్ డిజైర్ , బటర్ ఫ్లైస్‌తోపాటు పలు చిత్రాలకు సినిమాటో గ్రాఫర్‌గా పనిచేశారు..

## ఘనంగా గంగాదేవి గావు సంబరాలు

కంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



కంచిలి పంచాయతీ పరిధిలో గొల్లకంచిలి గ్రామంలో గంగాదేవి గావు డొక్కరి వంశస్తుల సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం రాత్రి నుంచి బుధవారం వరకు గంగాదేవి గావు సంబరాలు జరుపుతుననట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం రోజు సంబరాల్లో పాల్గొన్న భక్తులందరికీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంబరాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, కవిటి ఎఎంసి చైర్మన్ నూతలపాటి బాబూరావు, కొల్లి తాతాజీ, మాజీ ఎంపీటీసీ మురళీమోహన్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.60లక్షలతో ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు భూమిపూజ

కంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



కంచిలి మండలం ఎంఎస్‌పల్లి పంచాయతీ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ప్రాంగణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఒడ్డి సహకారంతో ప్రభుత్వ నిధులు 50లక్షల వ్యయంతో కంప్యూటరైజ్డ్ లేబొరేటరీ, 10లక్షల వ్యయంతో ఆరు బెడ్ల ఐసోలేటెడ్ గది అదనంగా మంజూరైనందున స్థానిక సర్పంచ్ కొనవల సురేష్ ఆధ్వర్యంలో ఎంపీపీ దేవదాసురెడ్డి పునాది పనులు ప్రారంభించారు.

## విశాఖ-బరంపురం పాసింజర్‌కు రైల్వేశాఖ ఆమోదం

ఆముదాలవలస, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



జిల్లా ప్రజలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న విశాఖ పట్నం-బరంపురం రైలుకు ఆ శాఖాధికారులు ఆమోదం తెలిపారు. ఇప్పటి వరు విశాఖ-పలాస మధ్య నడుస్తున్న రైలు 08531, 08532 డిఎంయూను ఇచ్ఛాపురం మీదుగా బరంపురం వరకు కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే జీఎం మనోజ్‌శర్మ, ఖుర్దా డిఎం హెచ్‌ఎం బజ్వాతో పాటు ఇతర రైల్వేఅధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఈ రైలు కోసం కేంద్ర మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్, వివిధ రైల్వే బోర్డు డివిజనల్ సమావేశాల్లో అధికారులను కలిసి రామ్మోహన్‌నాయుడు వినతిపత్రాలు అందజేసిన విషయం విధితమే. తన ప్రతిపాదనలకు ఆమోదం తెల్పడంతో జిల్లాకు చెందిన ఉద్యోగులు, చిరు వ్యాపారులకు ప్రయోజనం చేకూరిందని, ఇందుకు సహకరించిన రైల్వే అధికారులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

## నిధులు కోసం మార్కెటింగ్ కమిషనర్‌ను కలిసిన రామిరెడ్డి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



గుంటూరులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ కమిషనర్ పి.ప్రశాంతిని కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి, డీజీపురం సర్పంచ్ మార్పు అశోక్ చక్రవర్తి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చి కోరారు. ఆమె సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## సార్వత్రిక ఎన్నికల్లో క్లీన్ స్వీపే లక్ష్యం

### ఎన్నికల వ్యూహంపై నేతలకు దిశా నిర్దేశం చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి

పాతపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో 175కు 175 శాసనసభ, 25 లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా మంగళవారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మేము సిద్ధం మా బూత్ సిద్ధం వైఎస్సార్‌సీపీ కీలక సమావేశంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి నియోజకవర్గ పరిలోని వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కీలక సమావేశంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు, మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ మండల జగనన్న సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు

జలుమూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలంలోని శ్రీముఖలింగేశ్వరస్వామి హుం డీని గురువారం లెక్కిస్తున్నట్లు ఆలయ ఈవో ప్రభాకరరావు తెలిపారు. ఉదయం 11 గంటలకు దేవస్థానం వద్ద దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ పాలక మండలి అధ్యక్షులు పంచిరెడ్డి లింగమూర్తి, గ్రామపెద్దల సమక్షంలో హుండీని తెరిచి లెక్కిం చుటకు నిర్ణయించడం అయ్యిందని తెలిపారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు కంట్రోల్ రూం ఏర్పాటు

వీరఘట్టం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

జిల్లాలో వేసవి దృష్ట్యా ఏర్పడే తాగునీటి ఎద్దడి నివారణకు, సమస్యలను పర్యవేక్షించేందుకు గాను జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కంట్రోల్‌రూంను జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేశామని తెలిపారు. కంట్రోల్ రూం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పని చేస్తుందని ఆయన చెప్పారు. కంట్రోల్ రూంకు సహాయ ఇంజనీర్ ఆర్.బసవరాజు (9100120735) ఇన్‌చార్జ్ అధికారిగా వ్యవహరిస్తారని చెప్పారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు జి.అనూష (9618477479), ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పి.వసంతకుమార్ (8500895315), సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు ఎస్.శ్రీనివాసరావు (9493822074)లు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ప్రజలు తాగునీటి సమస్యలు వుంటే తెలియజేయాలని ప్రభాకరరావు కోరారు.

## గూనభద్ర ఆర్‌ఆర్ కాలనీలో 16వ సామాజిక తనిఖీ సమావేశం

కొత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త




మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ సామాజిక తనిఖీ సమావేశం 2022-23 సంవత్సరానికి సంబంధించి కాంక్రీట్ ఆడిట్ పనులపై స్థానిక సర్పంచ్ పెదకోట సాధుబాబు అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. వంశధార నిర్వాసిత నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు తర్వాత ఈ పంచాయతీకి ఇదే మొదటి ఆడిట్‌గా సర్పంచ్ సాధుబాబు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెదకోట సాధుబాబు సామాజిక తనిఖీ జిల్లా రిసోర్సు పర్సన్ సతీష్ పంచాయతీ సెక్రటరీ జ్యోత్స్న, టెక్నికల్ అసిస్టెంట్ టి.అరుణలతో సహా గ్రామ పెద్దలు యర్లంకి వెంకటరావు, బర్రి ఆనందరావు, మేట్‌లు వేతనదారులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## రత్తకన్నలో ప్రజాపోరు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి రత్తకన్న 18వ వార్డులో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో రెండో విడత ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి ఆదేశాల మేరకు ఆశి సత్యం, బోర తులసీరావు, రామ్మూర్తి, దుష్యంత్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమం నిర్వహించారు.

## వైద్య కళాశాల ప్రకటనపై 'పూజారి' హర్షం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



శ్రీకాకుళంలో సోమవారం సాయంకాలం జరిగిన రా కదలిరా బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు టీడీపీ విజయం అనంతరం టెక్కలికి వైద్య కళాశాల మంజూరు చేస్తామని ప్రకటించడంపై హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఆమె మంగళవారం మాట్లాడుతూ 2014 నుంచి 2019వరకు ఎన్నడూ లేని విధంగా టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. ఆనాడు అశోకచక్రవర్తి రహదారులు వేయించి చెట్లు నాటించిన విషయం అందరికీ తెల్సిందే. టీడీపీ హయాంలో అచ్చెన్నాయుడు రాష్ట్ర మంత్రిగా రామ్మోహన్‌నాయుడు పార్లమెంట్ సభ్యునిగా టెక్కలి నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యం, నీరుచెట్టు పథకం ద్వారా చెరువు గట్లపైన మొక్కలు నాటించి రహదారులకు ఇరువైపులా చెట్లు నాటించడం జరిగిందన్నారు. ఇదంతా నియోజకవర్గంలోని ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టెక్కలి శాసనసభ్యుడిగా అచ్చెన్నాయుడును శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యునిగా రామ్మోహన్‌నాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

## ఘనంగా ప్రతిష్ట మహోత్సవాలు

వజ్రపుకొత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



వజ్రపుకొత్తూరు మండలం బైపల్లి, అక్కుపల్లి, పెదవంక గ్రామాల సమీపంలో శ్రీనీలకంఠేశ్వర స్వామి జీర్ణోద్దరణ శివలింగ పునఃప్రతిష్ట సహిత, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం ఉదయం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన శారదాపీఠం వ్యవస్థాపకులు, సహస్ర చండి మహాయజ్ఞ బిరుదాంకితులు అంపోలు రుద్ర కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు ధర్మపురం వాయునంద శర్మ నేతృత్వంలో దేవి ఉపాసకులు నగరంపల్లి విశ్వనాథశర్మ ఆచార్యత్వంలో మకర కుండల బిరుదాంకితులు అంపోలు రామప్రసాద్ శర్మ బ్రహ్మాతంలో శ్రీనీలకంఠేశ్వర అభయ గణపతి ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యుల పర్యవేక్షణలో 15 మంది రుత్వికులతో పునఃప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రకోటేశ్వర శర్మ, రామప్రసాద్ శర్మ, విశ్వనాథశర్మ, వాయునందశర్మలు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శ్రీనీలకంఠేశ్వరస్వామి జీర్ణోద్దరణ, శివలింగ పునఃప్రతిష్ట సహిత శ్రీసుబ్రహ్మణ్యస్వామి ప్రతిష్ట మహోత్సవములు సోమవారం నుంచి ప్రారంభించడం జరిగిందని ఈ వేడుకలు బుధవారంతో ముగించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, మండప ఆరాధనలు, తదితర ఘట్టాలతో కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే శ్రీనీలకంఠేశ్వరస్వామి, శ్రీసుబ్రహ్మణ్యస్వామి, నాగబంధం, శిఖర కలస, నెమలి వాహనం, తదితర విగ్రహాలతో 1100 మంది మహిళలు కలశాలతో బైపల్లి, బాతుపురం, పెదవంక, అక్కుపల్లి, తదితర గ్రామాల్లో గ్రామ ప్రదక్షిణ కార్యక్రమం మేళతాళాలు, వేదమంత్రాల నడుమ నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రదక్షిణ అనంతరం జలాదివాసం, అగ్నిప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే మంగళవారం ఉదయం వేద పారాయణ అలాగే క్షీరాదివాసం, సూర్య నమస్కారాలు, మహిళలచే సామూహిక కుంకుమపూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే మంగళవారం సాయంత్రం ధాన్యాధివాసం, సయ్యాధివాసం, తదితర పూజా ఘట్టాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే బుధవారం మమాపూర్ణాహుతి కార్యక్రమంతో పునఃప్రతిష్ట ఆలయ మహోత్సవాలు ముగించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమం అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనీలకంఠేశ్వర అభయ గణపతి ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు బైపల్లి, బాతుపురం, పెదవంక, అక్కుపల్లి, గ్రామపెద్దలు, 15 మంది రుత్వికులు, భక్తులు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీకోదండరామస్వామి దేవాలయ 32వ వార్షికోత్సవం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలంలోని శ్రీజగన్నాధపురం పంచాయతీ పరిధి పొడుగుపాడు గ్రామంలో శ్రీకోదండ రామస్వామి దేవాలయ 32వ వార్షికోత్సవం మంగళవారం నుంచి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి 3 రోజుల పాటు జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు ఉదయం 4.30 గంటల నుంచి సుప్రభాతసేవ, 5.30 గంటలకు నిత్యార్చన, 8 గంటలకు విఘ్నేశ్వరపూజ తదితర కార్యక్రమాలు సాయంత్రం 3 గంటలకు శ్రీసీతారామస్వామి వారి వార్షిక శాంతికళ్యాణ మహోత్సవం, 4 గంటలకు స్వామి వారి పల్లకిసేవ (తిరువీధి)మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ మామిడి లక్ష్మికాంత్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. బ్రహ్మశ్రీ మామిడి రామశర్మ బ్రహ్మశ్రీ అరవెల్లి రమేష్‌శర్మలు కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమం

### స్వామ్నా రాష్ట్రష అధ్యక్షుడు నల్లి ధర్మారావు డిమాండ్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రాజీకయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని చేర్చాలని చిన్న, మధ్య తరహా వార్తాపత్రికల సంఘం (స్వామ్నా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్లి ధర్మారావు, సిహెచ్.రమణారెడ్డి విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అక్రిడేషన్ నిబంధనలు సడలించాలని, హెల్త్ కార్డుల పథకం పటిష్టంగా అమలు చేయాలని, ప్రమాద బీమా, సంక్షేమ నిధి, ఉత్తమ జర్నలిస్టుల అవార్డులు పునరుద్దరణకు మేనిఫెస్టోలో హామీ ఇవ్వాలని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుత ఇళ్ల స్థలాలు జీవోను సవరించి, సీనియారిటీ ప్రాతిపదికన నామమాత్రపు ధరకు మంజూరు చేయాలని కోరారు. ప్రొఫెషనల్ కమిటీలు పునరుద్ధణకు నిధులు కేటాయించి ప్రెస్ అకాడమీని పని చేయించాలని, వెటరన్ జర్నలిస్టులకు ఫించన్లు ఇవ్వాలని ఈ మేరకు మేనిఫెస్టోల్లో పై అంశాలను చేర్చి పార్టీల నాయకత్వాలు జర్నలిస్టుల పట్ల గల గౌరవం నిరూపించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో వేలాది మంది జర్నలిస్టుల కుటుంబాలకు కూడా ఓట్లు ఉన్నాయనే వాస్తవాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తున్న శ్రామిక వర్గ కమ్యూనిస్టు పార్టీలు తమ మేనిఫెస్టోలతో పాటు ఇతర పార్టీలపై కూడా ఒత్తిడి తేవాలని సూచించారు.

## ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి ఏడి లక్ష్మణరావు

బూర్జ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలని భూగర్భ జలశాఖ ఏడి డి.లక్ష్మణ రావు అన్నారు. మంగళవారం కురుంోె ఎట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీరు వ్యవసాయ పరివర్తన పథకంలో భాగంగా యూత్‌క్లబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంట నీరు ప్రణాళికపూ కాశీసాగరం ఆయకట్టు రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ నీటితో పండించిన పంటలను వేసుకుని రైతులు ఉత్పత్తి, ఉత్పాదకతను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఫిజయో మేటర్ ద్వారా ప్రతినెల భూగర్భజల స్థాయిని తెలుసుకోవచ్చని తద్వారా ఆ నేలపై ఏ రకమైన పంటలను వేసుకోవచ్చో అవగాహన కల్పించారు. చెరువుల్లో కుంటల్లో నీరు నిల్వ చేసుకుని చివర ఆయకట్టుదారునికి నీరు అందించేలా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జియాలజిస్ట్ రమాశ్రీదేవి, ఏపిడి లక్ష్మణరావు, సర్పంచ్ కొరికాన వెంకట శివసాయి సీతారామరాజు, మాజీ సర్పంచ్ కొరికాన వెంకటరావు, రైతులు కత్తిర నర్సింగరావు, విక్రమ్ వాసు, అశోక్‌కుమార్, యూత్‌క్లబ్ ప్రతినిధులు కె.లక్ష్మణరావు, ఉమామహేశ్వరరావు, కె.శ్రీరామ్, పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి మృతునికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



స్థానిక బెల్లుపడకు చెందిన తెలుకల కేశవ సాహు అనే యువ కుడు గత కొన్నేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నాడు. కిడ్నీ ట్రాన్స్ ఫంటేషన్ అనంతరం కోలుకుని వివాహం కూడా చేసుకున్నాడు. ఏడాది బాబు కూడా ఉన్నాడు. ఇటీవల కిడ్నీ ఇన్‌స్పెక్షన్‌కు గురై డయాలసిస్ చేసుకుంటూ మృతి చెందాడు. రెండు నెలల క్రితం సిఎం రిలీప్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకోగా లక్షా 50వేల రూపాయలు మంజూరయ్యాయి. సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గువ్వాడ దిలీప్‌కుమార్, గవరయ్య, తెలుకల శ్రీనివాస్‌సాహు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## సీఎం జగన్‌పాలనలో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు : మాజీ మంత్రి కోండ్రు

రాజాం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



రాజాం మండలం శ్యాంపురం తేదేపా క్యాంపు కార్యాలయంలో యుటిఎఫ్ రాజాం నియోజకవర్గం ఉపాధ్యాయులు, మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఐదున్నర లక్షల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అతి తక్కువ వేతనాలతో పాటు రిటైర్మెంట్ తదుపరి ఎటువంటి పెన్షన్ సౌకర్యం లేని విషయాన్ని కోండ్రు దృష్టికి తీసుకుని వెళ్లారు. వారి సర్వీసును రెగ్యులరైజ్ చేసి పెన్షన్, గ్రాడ్యూటీ వంటి సౌకర్యాలను కల్పించాలని ఉపాధ్యాయులు కోరారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకోచ్చిన కొత్తపెన్షన్ విధానంతో ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఎటువంటి మేలు కలగకపోగా తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోండ్రు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. మళ్లీ చంద్రబాబు పాలన వస్తేనే ఉద్యోగులకు భవిష్యత్తు ఉంటుందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వరం రోజుల్లోనే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను తీసుకువచ్చి ఇచ్చిన హామీని నెరవేరుస్తామని మాట ఇచ్చి మడం తిప్పారన్నారు. ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వంకు రాష్ట్రంలో ఉపాధ్యాయులందరూ గుణపాఠం చెప్పాలని అన్నారు. పాదయాత్రలో మోసపూరిత హామీలను ఇచ్చి ఉపాధ్యాయుల నడ్డి విరిచారన్నారు. ఉద్యోగుల ఓపిఎస్ విధానంపై చంద్రబాబు కట్టుబడి ఉన్నారని కోండ్రు అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం జరజాన మాస్టర్, ఉమా, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డిమోహన్, జిల్లా సెక్రటరీ పక్కి వాసు, గిరడ చంద్రశేఖర్, బి.నాగేశ్వరరావు, ఎం.రమేష్, జి.రమేష్, వి.శివరామ నాయుడు, కె.బాలమురళి, కృష్ణమూర్తి, వి.సత్యంనాయుడు, తదితర నియోకవర్గ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యారంగం అభివృద్ధికి కోట్లాది రూపాయల వినియోగం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యారంగం అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారని రాష్ట్ర పాఠశాల మౌళిక వసతుల అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు మున్సిపల్ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. నాడు నేడు అభివృద్ధిపనులు పరిశీలించారు. విద్యార్థులతో పాఠశాల మౌళిక వసతులుగురించి అడిగి తెలుసుకున్నారు. ఈఈ బివిఎన్.మూర్తి, జెఈ సునీల్‌కుమార్‌లకు సూచనలు చేశారు. ఈ పర్యటనలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, ఎంపీపీ బోర పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో శానిటేషన్ డ్రైవ్


ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 21వ వార్డులో శానిటేషన్ డ్రైవ్ పనులు చేపట్టారు. శాంతినికేతన్ స్కూల్ వీధిలో కాలువలో పేరుకు పోయిన మురికిని తొలగించారు. కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్‌యాదవ్ సచివాలయం వార్డు శానిటేషన్ సెక్రటరీ బొడ్డేపల్లి ప్రియాంక పర్యవేక్షణలో ఈ పనులు జరిగాయి.

## పని వేళల్లో వెలుగు కార్యాలయానికి తాళం

గరుగుబిల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



కార్యాలయ పనివేళల్లో తాళం వేసి వెళ్లకూడదన్న నిబంధన షరు మండల వైఎస్సార్ క్రాంతి పదం సిబ్బంది మరిచారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గరుగుబిల్లి మండలం ఉందనన విషయం వెస్సార్ క్రాంతి పదం అధికారులు మరచి తాము ఆడిందే ఆట పాడిందే పాట అనన నానుడిని నిజం చేశారు. తమకు ఎవరు ఏమీ చేస్తారన్న దీమాతో మంగళవారం సిబ్బంది మొత్తం కార్యాలయానికి తాళంవేసి బయటకు వెళ్ళారు. ఉన్నతాధికారులు ఎక్కడైనా సమావేశం నిర్వహించిన, ఏ పథకం ప్రారంభించిన సమయంలో సమావేశం నిర్వహించినప్పుడు సిబ్బంది ఇతరత్రా ఏ కార్యక్రమంకు హాజరైనా కనీసం కార్యాలయంలో ఒకరిద్దరైన ఉండాల్సి ఉంది. అయితే మంగళవారం మండల వెఎస్సార్ క్రాంతి పదం సిబ్బంది తమకు ఎవరు ఏమీ చేస్తారన్న దీమాతో ఏకంగా కార్యాలయానికి తాళం వేసి సిబ్బంది మొత్తం బయటు వెళ్లారు. ఈ సమయంలో వైఎస్సాఆర్ క్రాంతి పదం కార్యాలయానికి వెళ్ళిన పలువురు సిబ్బంది ఎవరు లేకుండా ఉండటం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సిబ్బందిని అడిగిన దాఖలాలు లేవు. మంల స్థాయి అధికారి మెతక వైఖరి వహిస్తూ దిగువ స్థాయి సిబ్బంది విదులను సక్రమంగా నిర్వహించాలన్న విషయాన్ని చెప్పిన దాఖలాలు లేవని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా డిఆర్‌డిఎ అధికారులు పట్టించుకుని మండల వెఎస్సార్ క్రాంతి పదం అధికారులు పనితీరు మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## కె.ఎ.నాయుడును అభ్యర్థిగా ప్రకటించాలి


గజపతినగరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



టీడీపీ మండల నాయకుల డిమాండ్ గజపతినగరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి విషయంలో పార్టీ అదిష్టానం మరోసారి పున: పరిశీలన చేసి, మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడును అభ్యర్థిగా ప్రకటించాలని గజపతినగరం మండల టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యకు దీటైన అభ్యర్థి కె.ఎ.నాయుడు మాత్రమేనన్నారు. డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు అదికారం ఉన్నప్పుడు లేనప్పుడు కూడా నాయకులకు కార్యకర్తలకు అండగా ఉన్నారన్నారు. ప్రతిపక్షంలో నాలుగేళ్ళ పది నెలల ప్రజా సమస్యలపై పోరాటం చేసిన కె.ఎ.నాయుడు కాదని, పలు పార్టీలు మారి బొత్స అనుచరుడిగా ఉన్న కొండపల్లి శ్రీనివాస్‌ను అభ్యర్థిగా ప్రకటించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఈ విషయంలో అదిష్టానం పున: పరిశీలన చేయాలన్నారు. ఈ మేరకు మండల నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీంగా తీర్మానం చేశారు. ఈ తీర్మాన కాపీలను పార్టీ అదిష్టానానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు అట్టాడ లక్ష్మనాయుడు, వైకుంతం ప్రదీప్‌కుమార్, లంక స్వామినాయుడు, గొర్లె బంగారునాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వైకాపా పార్టీ సోషల్‌మీడియా పాత్ర ఎంతో కీలకమైంది.

గజపతినగరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



త్వరలో జరగనున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలో వైకాపా పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ల పాత్ర ఎంతో కీలకమైందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య తనయుడు బొత్స సాయి అన్నారు. తన స్వగృహంలో నియోకజ వర్గ పరిధిలోని గల ఐదు మండలాల సోషల మీడియా కన్వీనర్లతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో ఏ విధంగా వ్యవహరించాలి, ఇప్పటి వరకు చేసిన పనితీరున సమీక్షించారు. కన్వీనర్లకు దిశ,నిర్దేశం చేశారు.కన్వీనర్ల ఉత్తమ ప్రతిభను ప్రశంసిస్తూ ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు.అయితే అప్పలనరసయ్య తనయుడు సాయి గత కొద్ది రోజులుగా పలు కార్యక్రమాలలో తండ్రితో పాటు పాల్గొంటూఈ సమావేశం నిర్వహించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు,సోసల్ మీడియా నియోజకకవర్గ కన్వీనర్ పి.నారా యణమూర్తి పాల్గొన్నారు.

28-2pg10exHMNWJQER.qxd:28-2pg10exHMNWJQER.qxd 1/1/02 6:00 AM Page 1



## ఎసిఎపై చర్చకు తెరలేపిన విహారి పోస్టు

### హనుమకు అండగా నిలిచిన అశ్విన్




**అమరావతి:** టీమిండియా క్రికెటర్ తెలుగు బ్యాటర్ గాదె హనుమవిహారి సోషల్ మీడియాలో చేసిన పోస్టు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌పై చర్చకు తెరలేపింది. గత కొన్నేళ్లుగా ఆంధ్రజట్టు విజయాల్లో కీలకపాత్రపోషిస్తున్న హనుమ విహారి ఈసీజన్‌ప్రారంభంలో కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పడం తాజాగా సీజన్‌ముగిసాక జట్టుకు వీడ్కోలు పలకడం చర్చనీయాంశంగా మారింది. జట్టులో రాజకీయ జోక్యం పెరిగిందని, ఆత్మగౌరవం దెబ్బతీసిన చోట ఆడలేనని సోషల్‌మీడియాలో పోస్టుచేసి సంచలనం కలిగించాడు. వివాదం నేపత్యంలో హాణుమ విహారికి టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అండగా నిలిచాడు. రంజీ ట్రోఫీ 2023-2024లో ఆంధ్రజట్టు పోరాటం క్వార్టర్‌ఫైనల్‌లోముగిసింది. మ్యాచ్ అనంతరం హనుమ విహారి సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. పొలిటికల్‌బ్యాక్‌గ్రౌండ్ ఉన్న ఒక క్రికెటర్‌ను మందలించాననే కారణంతో తనను కెప్టెన్సీ నుంచి తప్పించారని, తనను ఎంతోబాధించిందని విహారి చెప్పాడు. భవిష్యత్తులో ఆంధ్రజట్టు తరపున ఆడబోనన్నాడు. అయితే జాతీయ జట్టుకు ఎంపికయ్యే అవకాశం ఉన్నందువల్లనే విహారిని జట్టుకెప్టెన్సీ నుంచి తప్పించామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వెల్లడించింది. విహారి ఆరోపణలు అవాస్తవమని క్రికెటర్‌తనను వ్యక్తిగతంగా దూషించాడని ఫిర్యాదుచేసినందువల్లనే చర్యలు తీసుకున్నట్లు తెలిపాడు.

## నేపాల్‌కు చుక్కలు చూపించిన నమీబియా నికోల్!



**ఖాట్మండు:** నమీబియా క్రికెటర్ జాన్ నికోల్ లోఫ్టీ ఈటన్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ బాదిన బ్యాటర్‌గా అవతరించాడు. నేపాల్ వేదికగా జరిగినత్రైపాక్షిక సిరీస్‌లో ఈఘనతసాధించాడు. కేవలం33 బంతుల్లోనే వందపరుగులు పూర్తిచేసి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. ఖాట్మండులో జరిగిన నేపాల్,నమీబియా, నెదర్లాండ్స్ జట్లమధ్య సిరీస్‌జరుగుతోంది. మంగళవారం నేపాల్ నమీబియాలమధ్య తొలి టి20 జరిగతే 11వ ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన ఈ 22 ఏళ్లకుర్రాడు బౌలర్లకు చుక్కలు చూపించాడు. 11 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లు బాది కేవలం 33 బంతుల్లోనే శతకం పూర్తిచేసాడు. దీనితో అంతర్జాతీయ టి20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ఆటగాడిగా అవతరించాడు. నికోల్‌ధనాధన్ బ్యాటింగ్‌తో ఈమ్యాచ్‌లో నమీబియా నెగ్గితే ఆతడు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇప్పటివరకూ నేపాల్ ఆటగాడు కుశాల్‌మల్లాపేరిట ఉన్న ఈరికార్డును నికోల్ అధిగమించాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో నేపాల్ మంగోలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో కుశాల్ వేగవంతమైన సెంచరీని సాధించాడు. 34 పరుగుల్లో శతకం పూర్తిచేసాడు. ఇందులో ఎనిమిది ఫోర్లు 12 సిక్స్‌లున్నాయి. పురుషుల టి20ల్లో వేగవంతంగాచ ఏసిన సెంచరీలు నేపాల్‌పై 33 బంతుల్లో నమీబియా క్రికెటర్ జాన్ నికోల్‌చేసాడు. 2023లో మంగోలియాపై నేపాల్ ఆటగాడు కుశాల్‌మల్లా 34 బంతుల్లోచేస్తే 2017లో బంగ్లాజట్టుపై దక్షిణాఫ్రికా క్రికెటర్ డేవిడ్ మిల్లర్ 35 బంతుల్లోను, 2017లో శ్రీలంకపై 35 బంతుల్లో భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ, 2019లో తుర్కియేపై 35 బంతుల్లోచెస్ రిపబ్లిక్ ఆటగాడు సుదేశ్ విక్రమశేఖర ఆటగాళ్లు సెంచరీలుచేసారు.




## కష్టకాలంలో నాకు అండ ద్రవిడ్‌జీ: గిల్

**న్యూఢిల్లీ:** నాలుగో టెస్టులో విజయం సాధించి టీమిండియా సిరీస్ సొంతంచేసుకున్న సందర్భంగా భారత యువ బ్యాటర్ శుభ్‌మన్‌గిల్ ప్రధాన కోచ్ రాహుల్‌ద్రవిడ్‌గురించి ఆసక్తికర అంశంపంచుకున్నాడు. తనను నిరంతరం ప్రోత్సహించేది ఆయనే అంటూ ద్రవిడ్ చెప్పిన మాటలను సామాజికమాధ్యమాల్లో పోస్టుచేసాడు. మీరుకాకపోతే ఎవరు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు రాహుల్‌ద్రవిడ్ అని అందులో ఉంది. ఈసిరీస్‌కు ముందు గిల్ గత 12 ఇన్నింగ్స్‌లో కనీసం అర్ధశతకం కూడా చేయలేకపోయాడు. వరుసగా విఫలం అవుతూ వచ్చాడు. అనేక శుభారంభాలను పెద్దస్కోర్లుగా మలచలేకపోయాడు. అయినా కోచ్‌ద్రవిడ్ ఆతడికి అండగా నిలిచారు. అనంతరం వైజాగ్ టెస్టులో సెంచరీచేసి తిరిగి గాడినపడ్డ గిల్ ఆ తర్వాత మూడో టెస్టులో 90 పరుగులతోపాటు తప్పక గెలవాల్సిన కీలకమైన నాలుగో టెస్టులో ఒత్తిడిని ఎదుర్కొంటూ అర్ధశతకంతో జట్టును గెలిపించాడు. దీనిపై పలువురు ఆటగాళ్లు ఆతడినిప్రశంసిస్తున్నారు. ఈ సిరీస్‌లో శుభ్‌మన్‌గిల్ 48 సగటుతో 342 పరుగులుచేసాడు. 2021లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు తర్వాత గిల్‌నిలకడగా ఆడలేకపోయాడు. ఈ ఏడాది పది ఇన్నింగ్స్‌లో 43 సగటుతో 388 పరుగులుచేసాడు. రాంచీ టెస్టులో 120 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన కీలకదశలో ఒత్తిడిని తట్టుకుని అర్ధశతకంతో జట్టును గెలిపించాడు.

## పేసర్‌షమీకి సర్జరీ విజయవంతం

### మడమ గాయంనుంచి కోలుకుంటున్న పేసర్



**న్యూఢిల్లీ:** గాయం కారణంగా వన్డేప్రపంచకప్ 2023 ఫైనల్ తర్వాత మైదానానికి దూరం అయ్యాడు. టీమిండియా స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ వన్డే ప్రపంచకప్ 2023 సందర్భంగా షమీ కాలిమడమకు గాయం అయింది. అయితే జట్టుకోసం అదే గాయంతో ఆటను కొనసాగించాడు. జట్టుకు టైటిల్ అందించే లక్ష్యంతో టాబ్లెట్లు వేసుకుంటూ మైదానంలో ఆడాడు. టోర్నీ ముగిసిన తర్వాత మహ్మద్‌షమీ గాయానికి చికిత్స ప్రారంభించాడు. కానీ గాయమైనప్పటికీ ఆటను కొనసాగించడంతో తీవ్రతపెరిగిందని వైద్యులునిర్ధారించారు. తొలుత మెడిసిన్‌లు, ఇంజెక్షన్లతో నయం అవుతుందనిభావించినత తర్వాత ఆపరేషన్ తప్పలేదు. తనకు సర్జరీ జరిగిన అంవాన్ని తానే స్వయంగా సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. మడమ ఆపరేషన్ పూర్తిగా విజయవంతం అయింది. కోలుకోడానికి కొంత సమయం పడుతుంది నాకాళ్లపై నా అంతట నేనుగా నడిచి రావడానికి ఎదురుచూస్తున్నానని ట్వీట్‌చేసాడు. సర్జరీ తర్వాత ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫోటోలను షేర్‌చేసాడు.

## కెప్టెన్ రోహిత్‌కు అరుదైన గౌరవం




**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకు అరుదైన గౌరవం దక్కింది. తమిళనాడు 11వ తరగతి మ్యాథ్స్ సిలబస్‌లో హిట్‌మ్యాన్‌పేరిట ఉన్న 35 బంతుల టి20 సెంచరీని పాఠ్యాంశంగా పొందుపరిచారు. రోహిత్ శతకాన్ని ఉదాహరణగా తీసుకుని గణితశాస్త్రంలోని ఫంక్షన్స్, అండ్ రిలేషన్స్ కాన్సెప్ట్‌పై పలు ప్రశ్నలు వేసారు. రోహిత్‌క్రికెటింగ్ కెరీర్‌లోని ఘనతలను పాఠ్యాంశంగా పొందుపరచడం ఇది కొత్తేమీ కాదు. గతంలోనూ ఒక ప్రాథమికోన్నత పాఠశాల పాఠ్యపుస్తకంలో రోహిత్ అంశాలను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టారు. రోహిత్ టి20 సెంచరీ 2017 డిసెంబరులోచేసాడు. ఇండోర్ వేదికగా శ్రీలంకతో జరిగిన ఆమ్యాచ్‌లో హిట్‌మ్యాన్ 35 బంతుల్లో పదిఫోర్లు, 12 సిక్సర్ల సాయంతో సెంచరీచేసాడు.
కొద్దినెలలకిందటివరకూ ఇది అంతర్జాతీయ టి20ల్లో జాయింట్ ఫాస్టెస్ట్ సెంచరీగా చెలామణి అయింది. గత ఏడాదిచివరిలోజరిగిన ఆసియా క్రీడల్లో నేపాల్ బ్యాటర్‌కుశాల్‌మల్లా రోహిత్; డేవిడ్‌మిల్లర్లపేరిట ఉన్న వేగవంతమైన సెంచరీ రికార్డు అధిగమించాడు.

## హాకీ ఇండియా సిఇఒ ఎలెనా నోర్మాన్ రాజీనామా

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియాకు మరో షాక్ తగిలింది. హాకీ ఇండియా సిఇఒ ఎలెనా నోర్మాన్ తన పదవికిరాజీనామాచేసారు. 13 ఏళ్లపాటు సిఇఒగా హాకీ ఇండియాకు సేవలందించిన ఆమె ఉక్కిరిబిక్కిరి పని వాతావరణంలో చేయలేనని తన బాధ్యతలనుంచి తప్పుకున్నారు. భారత మహిళల హాకీ జట్టు చీఫ్‌కోచ్ జన్నెకెస్కాప్‌మన్ తన పదవికిరాజీనామాచేసిన సంగతి తెలిసిందే. ఈక్రమబంలోనే ఎలెనా నోర్మాన్‌కూడా తన పదవికి రాజీనామాచేయడంచర్చనీయాంశంగా




మారింది. హాకీ ఇండియాలో నెలకొన్న అంతర్గత వివాదాలతో తాను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఎలెనా నోర్మాన్ తెలిపింది. ఇరువర్గాలపోరులో నలిగిపోయానని, ఇక్కడిపనివాతావరణం తనకు నచ్చలేదని తెలిపింది. రెండువర్గాలుగా చీలిపోయిందని, హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ, సెక్రెటరీ భోలనాథ్‌సింగ్; ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ శ్రీవాతవ్స ట్రెజరర్ శేఖర్‌లు రెండుగ్రూప్‌లుగా చీలిపోయారు. మూడునెలలుగా జీతం ఇవ్వలేదని, ఆర్థికసమస్యలు కూడాపెరిగాయని అందుకే తప్పుకోవాలని అనుకున్నట్లు నోర్మాన్ తెలిపింది.

# వాణిజ్యం

## రూ.59 వేల కోట్లు పెరిగిన టాటాగ్రూప్ స్టాక్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** టాటాగ్రూప్ స్టాక్స్ భారీగా పెరగడంతో స్టాక్ ఎక్చేంజీల్లో గ్రూప్ కంపెనీలకు 56 వేల కోట్లు అదనంగా మార్కెట్ విలువలు పెరిగాయి. టిసిఎస్, టాటా మోటార్స్, టాటాస్టీల్, టైటాన్ కంపెనీలు సెన్సెక్స్‌లో భారీ లాభాలను నమోదు చేసాయి. టిసిఎస్‌పరంగా అయితే 2.86శాతం పెరిగి 4114.95 రూపాయలకు చేరింది. రేటింగ్ సంస్థ యుబిఎస్ స్టాక్‌ను బైరేటింగ్ ఇచ్చింది. ఆ తర్వాత స్థానంలో టాటామోటార్స్ 2.81శాతం పెరిగి 963 రూపాయలు చేరింది. కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ టాటా మోటార్స్‌కు బై రేటింగ్ ఇచ్చింది. జెఎల్‌ఆర్ పనితీరు స్థిరంగా ఉందని, 1.48 లక్షల యూనిట్లు విక్రయించడంతో కంపెనీ ఆర్థిక పరిపుష్టి పెరిగిందని తెలిపింది. కంపెనీ పరంగా రానున్న కాలంలో మరింత మెరుగు పడుతుందని, 30 బిలియన్ బ్రిటిష్ పౌండ్ల స్థాయికి చేరుతుందని అంచనా వేసింది. ఇక టాటాస్టీల్ పరంగాచూస్తే 1.09శాతం పెరిగి 144.15కి చేరింది. టైటాన్ కంపెనీ పరంగా 0.91శాతం పెరిగి 3654 రూపాయల స్థాయిలో ఉంది. నిఫ్టీలో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ 0.79శాతం పెరిగి 1185.95 రూపాయలుగా ఉంది. టాటాగ్రూప్‌లోని టాప్ ఐదు స్టాక్స్ మార్కెట్ విలువల పరంగా చూస్తే 59 వేల కోట్లు అదనంగా పెంచుకోగలిగాయి.




టిసిఎస్, టాటామోటార్స్, టాటాస్టీల్, టైటాన్ కంపెనీల షేర్లు ఈక్విటీల్లో ప్రకాశించాయి. ఒకేవారంలో టాటాగ్రూప్ షేర్లు ప్రకాశించడం వాటిల్లో కూడా టిసిఎస్, టైటాన్ షేర్లు మరింతగా భారీగా ఉండటంపై ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు.

## అమెజాన్‌పేకి ఆర్‌బిఐ గ్రీన్‌సిగ్నల్..

**ముంబై, ఫిబ్రవరి 27:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం అమెజాన్ ఫిన్ టెక్ విభాగం అమెజాన్ పే. భారతదేశంలో కొనసాగుతున్న డిజిటల్ చెల్లింపుల విప్లవంలో తాజాగా పెద్ద పాత్ర పోషించాలని కంపెనీ చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం అవుతున్నాయి. అమెజాన్ పేకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ లభించింది. చెల్లింపుల వ్యాపారంలో కంపెనీకి ఇదొక పెద్ద మైలురాయిగా చెప్పుకోవచ్చు. ఫిబ్రవరి 20న అమెజాన్ దీనికి సంబంధించిన రెగ్యులేటరీ అనుమతులను పొందింది. ఇది తన వినియోగదారులకు యాప్ ద్వారా ఇ-కామర్స్ లావాదేవీలను సులభతరం చేయడానికి అధికారం ఇస్తుంది. 2024 ప్రారంభం నుంచి 10 కంపెనీలకు ఇలాంటి లైసెన్స్ ఆర్‌బిఐ నుంచి అందుకోగా వాటిలో అమెజాన్‌పే కూడా ఒకటి. పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ పొందిన వాటిలో జొమాటో, జస్‌పే, డీసెంట్రో, ఎమ్‌స్వైప్, జోహో, స్ట్రైప్ వంటి ప్రముఖ కంపెనీలున్నాయి. పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ అనేది వ్యాపారులు, పేమెంట్ ప్రాసెసర్‌లు లేదా బ్యాంకుల మధ్య మధ్యవర్తిగా పనిచేసే కంపెనీని అనుమతిస్తుంది. ఈ మోడల్ తరచుగా ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లను నిర్వహించే వ్యాపారాలు లేదా బహుళ విక్రేతలు వస్తువులు లేదా సేవలను అందించే ప్లాట్‌ఫారమ్‌లచే ఉపయోగించబడుతుంది. అమెజాన్ పే తాజాగా పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ పొందగా, గతంలో ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ లైసెన్స్‌ని కలిగి ఉంది. జీవితాలను సరళీకృతం చేయడానికి, వ్యాపారులు-కస్టమర్‌ల ఆకాంక్షలను నెరవేర్చడానికి, వినియోగదారు అనుభవాలను మెరుగుపరచడంలో అంకితభావాన్ని కంపెనీ ప్రతినిధి వ్యక్తం చేశారు. ఇవి కంపెనీ పంపిణీ ఛానెల్‌లను మరింత బలోపేతం చేయడానికి, మా వ్యాపారులు -వినియోగదారుల కోసం వినూత్న పరిష్కారాలను అందించడానికి అనుమతిస్తుందన్నారు.




## 2 ఐపిఒలతో రూ.664 కోట్ల నిధుల సమీకరణ

**ముంబై, ఫిబ్రవరి 27:** పివిసి స్టెబిలైజర్ల తయారీ సంస్థ ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 29 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని రూ.162-171గా నిర్ణయించారు. గరిష్ట ధర వద్ద రూ.235.52కోట్లు సమీకరించనుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,877తో 87 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలి. రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు 50శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఈ ఐపిఒలో మొత్తం 1.38 కోట్ల కొత్త షేర్లను జారీచేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి వాటాలు అందుబాటులో లేవు. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో లిస్టవుతాయి. ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను 2016లో స్థాపించారు. పివిసి స్టెబిలైజర్లు, సిపివిసి అడిటివ్‌లు, ల్యూబ్రికెంట్లను తయారు చేస్తుంది. పివిసి పైపులు, ప్రొఫైళ్లు, ఫిట్టింగులు, ఎలక్ట్రికల్ వైర్లు, కేబుళ్లు, ఎస్‌పిసి ఫ్లోర్ టైల్లు, రిజిడ్ పివిసి ఫోమ్ బోర్డులు, ప్యాకేజింగ్ మెటీరియళ్లలో ఈ కంపెనీ ఉత్పత్తులను వినియోగిస్తారు. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో కంపెనీ తయారీ కేంద్రం ఉంది. జులై 2023 నాటికి ఈ సంస్థకు 12 పంపిణీ కేంద్రాలున్నాయి. ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ ఐపిఒఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్ ఐపిఒ కూడా మంగళవారమే ప్రారంభమైం ది. గురువారం వరకు షేర్లను బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని రూ.135-142గా నిర్ణయించారు. గరిష్ట ధర వద్ద రూ.429 కోట్లు సమీకరించనుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,200తో 100 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో మొత్తం రూ.329 కోట్లు విలువ చేసే




షేర్లను కొత్తగా జారీచేస్తున్నారు. మరో రూ.100 కోట్లు విలువ చేసే 70.42 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తున్నారు. ఈ షేర్లు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో లిస్టవుతాయి. ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్‌ను 1994లో స్థాపించారు. పవర్ సిస్టమ్స్, విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ సంబంధిత వసతులను కల్పిస్తోంది. ఇప్పటి వరకు ఈ కంపెనీ భారత్ సహా ఆగ్నేయాసియాలో 61వేల డిసి, ఎసి ఛార్జర్లను ఏర్పాటు చేసింది. 2023 సెప్టెంబర్ నాటికి 15 ప్రముఖ వాహన తయారీ సంస్థలు దీనికి కస్టమర్లుగా ఉన్నాయి.

## గ్యాసోలిన్ ఎగుమతులు నిషేధించిన రష్యా

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయంగా వేసవిలో పెరుగుతున్న అవసరాల మేరకు వినియోగ దారుల నుంచి వస్తున్న డిమాండ్ కారణంగా గ్యాసోలిన్ ఎగుమతు లపై ఆరు నెలల పాటు నిషేధాన్ని విధించినట్లు రష్యా మంగళ వారం ప్రకటించింది. మార్చి 1 నుంచి రష్యా గ్యాసోలిన్ ఎగుమతు లను నిలిపివేయనున్నారు. ఈ విషయాన్ని రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ ప్రతినిధి మంగళ వారం విలేకరులతో చెప్పారు. స్టాక్ ఎక్చేంజీలో డీజిల్ అమ్మకాల రేటును 16శాతానికి పెంచడానికి మరొక సాధ్యమైన చర్య అని ప్రతినిధి తెలిపారు. అయితే యురేషియన్ ఎకనామిక్ యూనియన్‌లోని దేశాలకు ఈ పరిమితి వర్తించదని నివేదిక పేర్కొంది. ఇంతకుముందు దేశీయ మోటార్ ఇంధన మార్కెట్లో ధరల పరిస్థితిని స్థిరీకరించడానికి రష్యా 2023లో సెప్టెంబర్ 21 నుంచి నవంబర్ 17 వరకు గ్యాసోలిన్ ఎగుమతులపై నిషేధాన్ని తీసుకొచ్చింది. దేశీయ ఇంధన మార్కెట్ సంతృప్తి స్థాయికి చేరుకోవడం, సరఫరా మిగులు ఏర్పడిన తర్వాత నిషేధాన్ని తొలగించారు.




## జెరోదా సిఇఒకి పక్షవాతం..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జెరోదా సహ వ్యవస్థాపకుడు, కంపెనీ సిఇఒ నితిన్ కామత్ అనారోగ్యానికి గురయ్యా రు. కొద్ది వారాల క్రితం తనకు పాక్షిక పక్ష వాతం వచ్చినట్లు ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. విరామం తీసుకోవాలని నితిన్‌ను కోరుతూ పలువురు వ్యాపారవేత్తలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. 'దాదాపు ఆరు వారాల క్రితం అనూహ్యంగా నేను స్వల్ప పక్షవాతానికి గురయ్యాను. మా నాన్న మరణం, నిద్రలేమి, తీవ్ర మానసిక అలసట, డీహైడ్రేషన్, పనిఒత్తిడి వీటిల్లో ఏదైనా నా అనారోగ్యానికి కారణం కావొచ్చు. దీని వల్ల నా ముఖం వంకర తిరిగి చదవడం, రాయడం వంటివి కూడా చేయలేకపోయా. ఇప్పుడు కాస్త నయమైంది. పూర్తిగా కోలుకోవ డానికి 3 నుంచి 6 నెలలు పడుతుంది. ఆరోగ్యం, ఫిట్‌నెస్ గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకునే నాకు ఇలా ఎలా జరిగిందని ఆశ్చర్యపోయా. పని ఒత్తిడిని ఎప్పుడు తగ్గించుకోవాలో తెలుసుకోవాలని వైద్యులు చెప్పారు. కాస్త అనారోగ్యంగా ఉన్నా ట్రెడ్‌మిల్‌పై రన్నింగ్ చేయగలుగుతున్నా' అని 44 యేళ్ల నితిన్ కామత్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫోటోను షేర్ చేశారు. ఆయన ఆరోగ్యం గురించి తెలియగానే ప్రముఖ వ్యాపారవేత్త అష్నీర్ గ్రోవర్ స్పందిం చారు. 'డ్యాడ్ కాస్త జాగ్రత్తగా ఉండండి. నాకు తెలిసి మీ తండ్రి మరణమే మీ ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపించి ఉంటుంది. మా నాన్న చనిపోయిన ప్పుడు కూడా నాకుఇలాంటి పరిస్థితే ఎదురైంది. కాస్త బ్రేక్ తీసుకోండి' అని సూచించారు. 'మీ మానసికసామర్థ్యం, శారీరకదృఢత్వం వల్ల త్వర గా కోలుకుంటారు' అంటూ కిరణ్ మజుందార్ షా పేర్కొన్నారు. వ్యాపార రంగాని కి చెందిన పలువురు ప్రముఖులు కూడా నితిన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళ వారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం స్వల్పలాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే కొనసాగాయి. ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో లాభాల్ని నమోదు చేసుకున్నాయి. ఉదయం 72,723.53 పాయింట్లతో స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత ఇంట్రాడేలో 73,161.30 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరకు 305.09 పాయింట్లు పెరిగి 73,095 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 76.30 పాయింట్లు పెరిగి 22,198.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ రూ.82.90 గా ఉంది. టాటా మోటార్స్, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ చమురు ధర 82.69 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2045.10 వద్ద ట్రేడవుతోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.